అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

బుధవారం 05-03-2025

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 11 | సంచిక : 63 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 16 పేజీలు | వెల : 6.50

పోలీసుల పైశాచికం



ఇది ముమ్మాటికీ ముస్లిం వ్యతిరేక ఎజెండానే : బృందాకరత్ 3లో..

రాజస్థాన్‌లో ఖాకీ జులుంతో చిన్నారి మృతిపై సీపీఐ(ఎం) దిగ్భ్రాంతి



ప్రయివేటు చేతికి యుద్ధ విమానాల తయారీ

రక్షణ ప్యానెల్ సిఫారసు

దేశరక్షణకు తగదంటున్న రక్షణ శాఖ నిపుణులు

కమీషన్ల కోసమే ప్రభుత్వరంగం నిర్వీర్యం : ప్రతిపక్షాలు

న్యూఢిల్లీ : తేలికపాటి యుద్ధ విమానాలు (ఎల్‌సీఏ) ఎంకె-1ఎ తయారీకి ప్రయివేటు రంగాన్ని అనుమతించాలని రక్షణ సాధికారతా కమిటీ సిఫారసు చేసింది. యుద్ధ విమానాల ఉత్పత్తిని వేగిరపరిచేందుకు దశలవారీగా చర్యలు తీసుకోవాలని సూచించింది. ఐఎఎఫ్ స్క్వాడ్రన్ బలాన్ని, కార్యాచరణ సంసిద్ధతను మరింత పెంచడంలో ప్రయివేటు రంగం పాత్ర వుండాల్సిన అవసరాన్ని కమిటీ నొక్కి చెప్పింది. దీంతో భారత యుద్ధ విమానాల తయారీ కార్యక్రమంలో ప్రయివేటు రంగం భాగస్వామ్యానికి మార్గాన్ని సుగమమైంది. ఎల్‌సీఏ కార్యక్రమంలోని జాప్యాలను పరిష్కరించేందుకు రక్షణ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్ నేతృత్వంలో ఐదుగురు సభ్యులతో ఏర్పడిన ఈ కమిటీ తన నివేదికను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు అందచేసింది. కమిటీ చేసిన సిఫారసుల అమలును దశలవారీగా నిర్దిష్ట కాలపరిమితిలో చేపట్టాలని మంత్రి కోరారు. ఈ మేరకు సంబంధిత అధికారులు తెలిపారు. ఎల్‌సీఏ డెలివరీల్లో అసాధారణ జాప్యాల పట్ల ఐఎఎఫ్ చీఫ్ అమర్ ప్రీత్‌సింగ్ ఆందోళనలు వ్యక్తం చేయడంతో గత నెల్లో ఈ కమిటీని ఏర్పాటు చేశారు. తక్షణమే కార్యాచరణకు దిగగల స్క్వాడ్రన్ల సంఖ్య తగ్గిపోతున్న నేపథ్యంలో వాటి సంఖ్యను ...15లో

బకాయిలు చెల్లించండి

మిల్లింగ్ గడువు పెంచండి

కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషికి సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ వినతి



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఎఫ్‌సీఐ 2014-15 ఖరీఫ్ కాలంలో సరఫరా చేసిన బియ్యానికి సంబంధించి తెలంగాణకు బకాయి పడిన రూ.1,468.94 కోట్లను వెంటనే విడుదల చేయాలని కేంద్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం కేంద్ర మంత్రిని ఆయన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కలిశారు. నాడు అదనపు లెవీ సేకరణకు సంబంధించిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించిందని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. బకాయిలు పెట్టి పదేండ్ల యిందని, వాటిని వెంటనే విడుదల చేయాల ని కోరారు. ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన కింద 2021 మే నుంచి 2022 మార్చి వరకు సరఫరా చేసిన అదనపు బియ్యం, 2022 ఏప్రిల్‌లో సరఫరా చేసిన బియ్యానికి సంబంధించిన ఉత్తర్వులను ధ్రువీకరించుకొని, అందుకు సంబంధించిన బకాయిలు రూ.343.27 కోట్లను విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. 2021 జూన్ నుంచి 2022 ఏప్రిల్ వరకు నాన్ ఎన్ఎఫ్ఎస్ఏ (నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్) కింద పంపిణీ చేసిన బియ్యానికి సంబంధించిన బకాయిలు రూ.79.09 కోట్లు వెంటనే విడుదల చేయాలని కోరారు. సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) గడువును నెలా నెలా కాకుండా కనీసం నాలుగు నెలలు పొడిగించాలని, అప్పుడే సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తవని తెలియజేశారు.

4 వేల మెగావాట్ల సోలార్ విద్యుదుత్పత్తికి అనుమతులు పునరుద్ధరించండి : సీఎం

తెలంగాణ రాష్ట్రానికి పీఎం కుసుమ్ కింద గతంలో ఇచ్చిన 4 వేల మెగావాట్ల సోలార్ విద్యుదుత్పత్తికి అనుమతులను పునరుద్ధరించాలని కేంద్ర పునరుత్పాదక ఇంధన వనరుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణకు గతంలో నాలుగు వేల మెగావాట్లకు అనుమతులు ఇచ్చిన కేంద్రం తర్వాత దానిని వెయ్యి మెగావాట్లకు కుదించిందని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రంలో మహిళా సంఘాలతో సోలార్ విద్యుదుత్పత్తిని ప్రోత్సహిస్తున్నామని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. వారి విజ్ఞప్తులపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు. సమావేశంలో ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శి మాణిక్‌రాజ్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్ చౌహాన్, తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

బడ్జెట్లో మేమెక్కడ?

ఆశగా ఎదురు చూస్తున్న పేదలు

- ఏండ్ల తరబడి పెండింగ్‌లోనే ఇండ్లు, రేషన్ కార్డులు
- బీఆర్ఎస్ హయాంలో సాగదీత
- కాంగ్రెస్ సర్కారుకు నిధుల గోస

బి.వి.యన్.పద్మరాజు

సమస్యలెన్నో.. తీరేదెన్నడో..

'తెలంగాణ వస్తే ధర్నాచౌక్‌లో టెంట్లు వేసే అవసరమే ఉండదు..ఎలాంటి ఆందోళనలు లేకుండా అన్ని సమస్యలు పరిష్కారమైపోతాయి...' ఉద్యమ నాయకుడిగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దాదాపు పన్నెండు పదమూడేండ్ల కిందట చెప్పిన మాట ఇది. 'రాబోయేది ప్రజా ప్రభుత్వం. ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటా సౌభాగ్యం వెల్లివిరుస్తుంది...' రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ నేతలు చేసిన ప్రకటనలివి. కేసీఆర్ చెప్పినట్టు తెలంగాణ వచ్చింది, ఆ తర్వాత 2023లో హస్తం పార్టీ కూడా అధికారంలోకి వచ్చింది. కానీ రాష్ట్రంలోని పేదలు, సామాన్యుల సమస్యలు మాత్రం పరిష్కారం కాలేదు. బీఆర్ఎస్ పదేండ్ల కాలంలో వీటిపై అంతులేని నిర్లక్ష్యాన్ని ప్రదర్శించి, కాలయాపన చేయగా.. నిధుల లేమి సాకుతో నేటి కాంగ్రెస్ సర్కారు సైతం వాటికి తగిన ప్రాధాన్యత నివ్వటం లేదు. ఈ నేపథ్యంలో కనీసం రాబోయే బడ్జెట్‌లోనైనా తమ సమ స్యలను పరిష్కరించేందుకు వీలుగా కేటాయింపులు చేస్తారా? లేదా? అని పేదలు ఎదురు చూస్తున్నారు.



రాష్ట్రంలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న (బీపీఎల్) వారు ప్రధానంగా ఇండ్లు, రేషన్ కార్డులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.18,520 కోట్లతో 2,80,616 డబుల్ బెడ్ రూం ఇండ్లను నిర్మిస్తామంటూ ప్రకటించింది. అయితే వాటికి చాలినన్ని నిధులను కేటాయించకపోవటంతో నిర్మాణాలు వివిధ దశల్లో ఆగిపోయాయి. దీంతో అనుకున్న లక్ష్యంలో 50 శాతం కూడా ఇండ్ల నిర్మాణం పూర్తి కాలేదు. కేంద్ర ప్రభుత్వం ...15లో

రెండు దఫాలా? ఒకేసారా?

8లో.. అసెంబ్లీ సమావేశాలపై తర్జనభర్జన... రేపు రాష్ట్ర మంత్రివర్గ సమావేశం

కులగణన, ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత, బడ్జెట్‌పై చర్చించనున్న క్యాబినెట్

ఫీజులతో బెంబేలెత్తుతున్న తల్లిదండ్రులు

రాష్ట్రంలో ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలల ధాటికి తల్లిదండ్రులు బెంబేలెత్తుతున్నారు. ఎల్‌కేజీ ఫీజులే రూ.50 వేల నుంచి లక్షన్నర ఉండటంతో వారు తమ ఆదాయంలో 50 శాతం నుంచి 60 శాతం వరకూ ఫీజుల కోసమే కేటాయించాల్సిన పరిస్థితి. రాష్ట్ర స్థాయి నుంచి మండల స్థాయి వరకూ విస్తరించిన ఈ స్కూళ్లు విద్యాహక్కు చట్టం నియమ నిబంధనలను యథేచ్ఛగా ఉల్లంఘించినా గత సర్కారు పట్టించుకోలేదు. దాదాపు 11 వేల ప్రయివేటు స్కూళ్లను తన నియంత్రణలోకి తీసుకుంటానని చెప్పినా అమలు చేయలేకపోయింది. ఫీజులపై మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించినప్పటికీ ఫలితం లేకపోయింది. ప్రస్తుత కాంగ్రెస్ సర్కార్ ఏర్పాటు చేసిన విద్యా కమిషన్ ద్వారానైనా ఫీజుల నియంత్రణ సాధ్యమవుతుందా? లేదా? అనేది చూడాలి. మార్చితో ముగియనున్న ప్రస్తుత బడ్జెట్‌లో విద్యా రంగానికి రూ.21,292 కోట్లను కేటాయించారు. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయటం ద్వారానే 'ప్రయివేటు, కార్పొరేట్ వ్యామోహం' నుంచి తల్లిదండ్రులను బయటపడేయొచ్చని విద్యారంగ నిపుణులు చెబుతున్న క్రమంలో ఈసారి ఆ మొత్తాన్ని ఎంతమేరకు పెంచుతారనేది ఆసక్తికరంగా మారింది.

పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో సుప్రీం నోటీసులు



22లోపు సమాధానమివ్వాలని ఆదేశం

25కు తదుపరి విచారణ

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

తెలంగాణలో పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో అసెంబ్లీ స్పీకర్ కార్యాలయానికి, రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల సంఘంతో పాటు, ప్రతివాదులకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ నెల 22 లోపు ఈ నోటీసులపై సమాధానమివ్వాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. తదుపరి విచారణను 25కు వాయిదా వేసింది. పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈ ఏడాది జనవరి 15న ప్రతిపక్ష బీఆర్ఎస్ సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావ్, దానం నాగేందర్‌లపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానంద్‌లు స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్పీ)ను దాఖలు చేశారు. మిగిలిన ఏడుగురు ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఎం.సంజయ్‌కుమార్, కాలె యాదయ్య, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ప్రకాష్‌గౌడ్, గూడెం మహిపాల్ రెడ్డి, అరెకపూడి గాంధీలపై కేటీఆర్ రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై ...15లో



ఫోర్త్ సిటీ పేరుతో భూములు గుంజుకుంటుండ్రు

బలవంతపు భూసేకరణ ఆపకపోతే సీఎం ఇంటిని ముట్టడిస్తాం

- తక్షణమే హైకోర్టు తీర్పును అమలు చేయాలి
- నిషేధిత జాబితా నుంచి రైతుల పేర్లను తొలగించాలి
- వారికి రైతు భరోసా, రైతు బీమా, పంట లోన్లు ఇవ్వాలి
- మార్కెట్ రేటు ప్రకారం భూమిని కొనుగోలు చేయాలి : మేడిపల్లిలో ఫార్మాసిటీ బాధిత రైతులను కలిసిన సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

నవతెలంగాణ-యాచారం

ఫోర్త్ సిటీ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూములను లాగేసుకుంటోందని, ఈ బలవంతపు భూసేకరణను ఆపకపోతే సీఎం ఇంటిని ముట్టడిస్తామని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ విమర్శించారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా యాచారం మండల పరిధిలోని మేడిపల్లి, నక్కర్తలో ఫార్మాసిటీ బాధిత రైతులను జాన్‌వెస్లీ కలిశారు. ఇంటింటికీ తిరుగుతూ గ్రామంలో స్థానిక సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ...15లో

సహాయక చర్యల్లో పురోగతి

ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో కన్వేయర్ బెల్ట్ పునరుద్ధరణ

- పనుల్లో వేగం
- గంటకు 800 టన్నుల మట్టిని బయటికి తరలించే అవకాశం
- ఢిల్లీ నుంచి నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ ప్రతినిధుల బృందం
- జీపీఆర్ స్కాన్ గుర్తించిన ప్రదేశాల్లో ఏమీ తేలని వైనం



నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాద స్థలంలో సహాయక చర్యల్లో వేగం పుంజుకుంది. కన్వేయర్ బెల్ట్‌కు మరమ్మతు పూర్తవ్వడంతో బురద, మట్టి తొలగింపు, టీబీఎం మిషన్ ముక్కలను సైతం బయటకు పంపడం సులభతరం కానుంది. కన్వేయర్ బెల్ట్ పని ...6లో

మినీ అంగన్‌వాడీల పెండింగ్ జీతాలు చెల్లించాలి



- పీఎంశ్రీ పథకాన్ని రద్దు చేయాలి
- బేగంపేట మెట్రో నుంచి ప్రజాభవన్ వరకు ర్యాలీ
- మూడు దఫాలుగా అధికారుల చర్చలు
- త్వరలో జీతాలతో పాటు ఇతర సమస్యలు పరిష్కరిస్తామని సర్కార్ హామీ

6లో..

మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులు



- ఉత్తర్వులు జారీ
- మార్చి 8న సీఎం ఆవిష్కరణ

వివరాలు 6లో..

ప్రభుత్వ భూముల అమ్మకానికి సర్కారు కుట్ర



- నాడు సుద్దులు... నేడు టెండర్లు
- అసెంబ్లీని తప్పుదోవ పట్టించిన వైనం : మాజీ మంత్రి హరీశ్‌రావు ఫైర్

వివరాలు 15లో..

రాష్ట్రాల తీరువల్లే వైద్యం అందట్లే

- ప్రయివేటు ఆస్పత్రులకు ప్రోత్సాహకంగా మారింది
- ఔషధ ధరలు పెరిగాయి : సుప్రీంకోర్టు

వివరాలు 15లో..

సీతారామ ప్రాజెక్ట్ కాలువ పరవళ్లు



నవతెలంగాణ-అన్నపురెడ్డిపల్లి

సీతారామ ప్రాజెక్ట్ కాలువలో నీళ్ళు ఎప్పుడు పారతాయా అని ఎదురు చూసిన రైతుల కోరిక మంగళవారం నెరవేరింది. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రెండు రోజులు క్రితం భద్రాద్రి ...15లో

అమెరికాపై టారిఫ్ వార్

15 శాతం సుంకాలు పెంచిన చైనా | అదే బాటలో కెనడా

- తమ వద్దా ప్లాన్లు ఉన్నాయన్న మెక్సికో
- యూఎస్‌తో ఢీ అంటే ఢీకి మూడు దేశాలు
- కుప్పకూలిన ప్రపంచ మార్కెట్లు
- ట్రంప్‌ను తప్పుబట్టిన వారెన్ బఫెట్

అమెరికా అసంబద్ధ వాణిజ్య సుంకాలపై చైనా ప్రతికార యుద్ధాన్ని ప్రకటించింది. అదే బాటలో కెనడా, మెక్సికో దేశాలు డోనాల్డ్ ట్రంప్ విధానాలపై ఢీ అంటే ఢీ అన్నట్లుగా దీటుగా బదులిచ్చాయి. కెనడా, మెక్సికో, చైనా దిగుమతులపై తమ ప్లాన్ ప్రకారం మంగళవారం నుంచే సుంకాలను అమలు చేయనున్నట్లు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. కెనడా, మెక్సికో నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై 25 శాతం టారిఫ్‌లు అమల్లోకి వస్తాయని సోమవారం వైట్‌హౌస్‌లో ట్రంప్ తెలిపారు. చైనా దిగుమతులపై ప్రస్తుతమున్న 10 శాతం సుంకాలను 20 శాతానికి చేర్చుతున్నామన్నారు.



న్యూఢిల్లీ : అమెరికాకు దీటుగా చైనా ప్రతికార చర్యలను ప్రారంభించింది. అమెరికా నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై మార్చి 10 నుంచి అదనంగా 10-15 శాతం సుంకాలను విధించనున్నట్టు చైనా ఆర్థిక శాఖ వెల్లడించింది. చికెన్, గోధుమలు, మొక్కజొన్న, పత్తి సహా అన్నింటిపై సుంకాలు పెంచుతున్నట్టు స్పష్టం చేసింది. దీంతో ప్రపంచంలోనే రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య వాణిజ్య యుద్ధానికి తెరలేపినట్లయ్యింది. వాషింగ్టన్ నుంచి ఎదురయ్యే వాణిజ్య సుంకాల బెదిరింపును ఎదుర్కోవడానికి తమ వద్ద ప్లాన్ బీ,సీ,డీ ఉన్నాయని మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షీన్‌బామ్ పేర్కొన్నారు. అయితే అమెరికా చర్యలపై కొంత వేచి చూసే ధోరణితో ఉన్నామన్నారు. అమెరికాలోకి అక్రమ వలసలను ఆపాలని మెక్సికోకు, ఫెంటానిల్ డ్రగ్స్ అక్రమ రవాణాను నిలిపివేయాలని చైనాకు ఇచ్చిన గడువు ముగియడంతో సుంకాల పెంపును అమలు చేస్తున్నట్లు ట్రంప్ తెలిపారు. సుంకాలు ఉండకూడదు అనుకుంటే ...8లో

ట్రంప్ నిర్ణయాలు ప్రమాదం

వారెన్ బఫెట్



అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చైనా, కెనడా, మెక్సికో దేశాలపై భారీగా సుంకాలు పెంచి వాణిజ్య యుద్ధానికి దారి తీయడంపై ఆ దేశ బడా కార్పొరేట్ వారెన్ బఫెట్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ట్రంప్ ప్రారంభించిన వాణిజ్య యుద్ధం ప్రమాదకరమైందని హెచ్చరించారు. ట్రంప్ దుందుడుకు చర్యలకు పాల్పడుతున్నారన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో అమెరికా ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో అత్యంత ఆసక్తికరమైన అంశంగా మారిందన్నారు. కాగా.. తాను దాని గురించి ఇప్పుడే మాట్లాడనన్నారు.

ప్రపంచ మార్కెట్లు బెంబేలు

ప్రణాళిక ప్రకారమే టారిఫ్‌లను అమలు చేస్తున్నట్టు ట్రంప్ ప్రకటించడం.. ప్రతీకారంగా చైనా, కెనడాలు సుంకాలను పెంచడంతో ప్రపంచ మార్కెట్లు కుప్పకూలాయి. ట్రంప్ నిర్ణయాలతో యూఎస్ మార్కెట్లు ఒత్తిడిలోకి జారుకున్నాయి. డౌజోన్స్ ఇండస్ట్రియల్ 649 పాయింట్లు లేదా 1.48 శాతం నష్టపోయింది. ఎస్అండ్‌పీ 500 సూచీ 104 పాయింట్లు లేదా 1.76 శాతం పతనం కాగా.. నాస్‌డాక్ 497 పాయింట్లు లేదా 2.64 శాతం క్షీణించింది. ఈ ప్రభావం ఆసియా, పసిఫిక్, ఆస్ట్రేలియా మార్కెట్లపైనా పడింది. జపాన్ నిక్కీ స్టాక్ ఎక్స్ఛేంజీ నేల చూపులు చూసింది. వరుస అమ్మకాల ఒత్తిడితో బీఎస్ఈ సెన్సెక్స్ 73వేల దిగువకు పడిపోయింది. సెన్సెక్స్ తుదకు 96 పాయింట్ల నష్టంతో 72,989కు దిగజారింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 36.65 పాయింట్ల నష్టంతో 22,082.65 వద్ద ముగిసింది.

నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

కలెక్టర్లకు సీఎస్ శాంతికుమారి ఆదేశం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మే 4వ తేదీన జరగనున్న జాతీయ అర్హత, ప్రవేశ పరీక్ష (నీట్) నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్లను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) శాంతికుమారి ఆదేశించారు. పరీక్షల నిర్వహణలో రాష్ట్రానికి మంచి ట్రాక్ రికార్డు ఉందనీ, మౌలిక సదుపాయాలు, తగిన భద్రతా ఏర్పాట్లు ఉన్న ప్రభుత్వ భవనాలను గుర్తించి నీట్ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని కోరారు. మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి నీట్ పరీక్ష ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, సీపీలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ఆమె సమీక్షించారు. కేంద్రీయ విద్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు వంటి ప్రభుత్వ భవనాలను వెంటనే గుర్తించి పరీక్ష నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి

భూ క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్) పురోగతిని కూడా సీఎస్ శాంతికుమారి సమీక్షించారు. ఇప్పటి వరకు అందిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్లను ఆమె ఆదేశించారు. ఈనెల 31 వరకు క్రమబద్ధీకరణ రుసుము చెల్లించిన దరఖాస్తులకు రిబేట్ (రాయితీ)పై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. గతంలో నామమాత్రపు ఫీజులు చెల్లించిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి ఆ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. జిల్లా కలెక్టర్లు ఎప్పటి కప్పుడు టెలికాన్ఫరెన్స్ నిర్వహించి పురోగతిని కూడా పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, లా అండ్ ఆర్డర్ ఏడీజీపీ మహేశ్ భగవత్, ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చొంగ్తు, ఆరోగ్య శాఖ కమిషనర్ ఆర్వీ కర్ణన్, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి, పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈవీ నరసింహారెడ్డి, వైద్య విద్య సంచాలకులు నరేందర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ధనబలం ముందు ఓడిన ఉపాధ్యాయుల ఆత్మగౌరవం

టీఎస్‌పీటీఏ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో జరిగిన శాసనమండలి ఎన్నికల్లో ధనబలం, ప్రలోభాల ముందు ఉపాధ్యాయుల ఆత్మగౌరవం ఓడిపోయిందని టీఎస్‌పీటీఏ అభిప్రాయపడింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ షౌకత్‌అలీ, ఆర్ రోహిత్ నాయక్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇలాంటి పరిణామాలు ఉపాధ్యాయుల విశాల ప్రయోజనాలు హరిస్తాయని తెలిపారు. గడిచిన పదేండ్లుగా ఉపాధ్యాయలోకం ఎంతో కోల్పోయిందని పేర్కొన్నారు. వాటిని నిలబెట్టిన అమరుల త్యాగాలను పోరాటాలను ప్రస్తుత ఫలితాలు అపహాస్యం చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు ఉపాధ్యాయ నియోజకవర్గాల్లో ఉపాధ్యాయుల ఆత్మగౌరవం దెబ్బతీసిన టీచర్లు ఆత్మవిమర్శ చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడానికి ప్రజాస్వామ్య, గణతంత్ర శక్తులు ఐక్యంగా నిలబడాలని సూచించారు.

ఫారం నెం.యుఆర్‌సి-2

చట్టంలోని ఛాప్టర్ XXI యొక్క పార్ట్ I క్రింద రిజిస్ట్రేషన్ గురించిన నోటీసు ఇవ్వవలసిన ప్రకటన

(కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 374 (బి) మరియు కంపెనీస్ (రిజిస్టర్ చేయుటకు అధికారం ఇవ్వబడిన) రూల్స్, 2014లోని రూల్ 4(1)నకు అనుగుణంగా)

1) ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా వాటాల ద్వారా కంపెనీ లిమిటెడ్‌గా కంపెనీల చట్టం, 2013 లోని ఛాప్టర్ XXI లోని పార్ట్ I క్రింద భాగస్వామ్య సంస్థగా నమోదుకాబడుతున్న మెసర్స్ మాక్సిమియస్ ఇక్విప్‌మెంట్స్‌కు సంబంధించి రిజిస్ట్రార్, సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్ (సిఆర్‌సి) వారికి దరఖాస్తు చేయుటకు ప్రతిపాదించనున్నదని కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 366 యొక్క ఉప-సెక్షన్ (2)నకు అనుగుణంగా ఇందుమూలంగా తెలియజేయడమైనది.
2) కంపెనీ యొక్క ప్రధాన ఉద్దేశ్యాలు దిగువ విధంగా కలవు : డ్రై మిక్స్ ప్లాంట్లు, మిక్సింగ్ టవర్లు, వివిధ బ్యాచింగ్ ప్లాంట్లు, యంత్రాలు లేదా పరికరాలు, ట్రక్ క్యారీయింగ్ పరికరాలు లేదా ట్రక్ లోడింగ్ పరికరాలు, కన్వేయర్లు, సిలోలు, డస్ట్ కలెక్టర్లు, వివిధ పదార్థాల నిర్వహణ పరికరాల తయారీ మరియు వ్యాపారం.
3) ప్రతిపాదిత కంపెనీ యొక్క డ్రాఫ్ట్ మెమొరాండం మరియు ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ యొక్క ముసాయిదా ప్రతిని ఆఫీసు: 1-58/2/1, జవహర్ కాలనీ, చందానగర్ జిహెచ్ఎంసి, శేరిలింగంపల్లి, హైదరాబాద్-500050, తెలంగాణ, ఇండియా వద్ద పరిశీలించుకోవచ్చును.
4) ఈ దరఖాస్తును వ్యతిరేకించదలచిన ఏ వ్యక్తి అయినా వ్రాతపూర్వకంగా వారి అభ్యంతరాలను సంస్థకు దీని రిజిస్టర్డు ఆఫీసు వద్ద ఒక ప్రతితో ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి **21 (ఇరవై-ఒకటి) రోజుల్లోగా** రిజిస్ట్రార్, సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్ (సిఆర్‌సి), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్‌అఫైర్స్ (ఐఐసిఏ), ప్లాట్ నెం.6,7, 8, సెక్టార్ 5, ఐఎంటి మనేసర్, జిల్లా గుర్గాం, హర్యానా- 122050 వారికి తెలియజేయవలెను.

మెసర్స్ మాక్సిమియస్ ఇక్విప్‌మెంట్స్ కొరకు

తేదీ: 05-03-2025 నందం లాల్ ప్రసాద్ పార్ట్‌నర్ నందం శ్రీ వాస్తవ్ పార్ట్‌నర్

ప్రదేశం: హైదరాబాద్

బీజేపీ ప్రభుత్వం మోసం

ఆదిలాబాద్ సీసీఐ ఫ్యాక్టరీని తుక్కుగా అమ్మేందుకు కుట్ర

రాష్ట్ర ప్రయోజనాలు పట్టని బీజేపీ : కేటీఆర్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆదిలాబాద్‌లోని సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ఫ్యాక్టరీని తుక్కు కింద తెగనమ్మేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సిద్ధమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు విమర్శించారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. సీసీఐని తిరిగి ప్రారంభిస్తామని పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చి, ఓట్లు దండుకున్న బీజేపీ, ఆ సంస్థను స్క్రాప్ కింద అమ్మాలనుకోవడం ప్రజలను వంచించడమే అని ఆగ్రహం వ్యక్తం చేశారు. "బీజేపీ అంటే నమ్మకం కాదు... అమ్మకం" అని దుయ్యబట్టారు. ఆ ఫ్యాక్టరీని తిరిగి ప్రారంభించాలని ఉద్యోగులు, కార్మికులు చేస్తున్న నిరసనలు, వారి ఆర్తనాదాలు కేంద్ర ప్రభుత్వానికి వినిపించడం లేదా అని కేటీఆర్ ప్రశ్నించారు. 772 ఎకరాల భూమి, 170 ఎకరాల టౌన్‌షిప్, 48 మిలియన్ టన్నుల లైమ్‌స్టోన్ నిల్వలతో సకల వనరులు కలిగిన ఈ సంస్థను అంగడి సరుకుగా మార్చిన పాపం మోడీ సర్కారుదేనని మండిపడ్డారు. విలువైన యంత్ర పరికరాలను పాత ఇనుప సామాన్ల కింద లెక్క కట్టి ఆన్‌లైన్‌లో అమ్మడానికి టెండర్లు పిలవడం బీజేపీ ప్రభుత్వ దగుల్బాజీ తనానికి నిదర్శనమన్నారు. నిర్మాణ రంగంలో సిమెంట్‌కు ఉన్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని సీసీఐని తిరిగి ప్రారంభించి కార్మికులను ఆదుకోవాలని పదుల సార్లు కేంద్ర మంత్రులను తమ ప్రభుత్వం కోరినా, కనీసం వారు కనికరించకపోవడం ఆదిలాబాద్ ప్రజలకు వెన్నుపోటు పొడవడమే అన్నారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి సీసీఐని తిరిగి ప్రారంభించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందని కేటీఆర్ గుర్తుచేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీతో మాజీ సీఎం కేసీఆర్ పలుమార్లు చర్చలు జరిపారని తెలిపారు. ఇంతేకాదు తానే స్వయంగా కేంద్ర మంత్రులైన నిర్మలా సీతారామన్, మహేంద్రనాథ్ పాండే, పీయూష్ గోయల్‌లను పలుమార్లు కలవడంతో పాటు కేంద్ర ప్రభుత్వానికి లేఖలు కూడా రాశానని గుర్తుచేశారు. పబ్లిక్- ప్రయివేట్ భాగస్వామ్యం లేదా జాయింట్ వెంచర్ రూపంలో సీసీఐ యూనిట్‌ను తిరిగి తెరిచే విషయాన్ని పరిశీలిస్తామని 2016లో నాటి కేంద్ర భారీ పరిశ్రమలు, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ మంత్రి అనంత్ గీతే ప్రకటించారని కేటీఆర్ గుర్తుచేశారు. అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించి రాష్ట్ర ప్రభుత్వం తరుపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చినా.. బీజేపీ ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన రాలేదని విమర్శించారు. 2018 ఎన్నికల ప్రచారంలో సీసీఐని తెరుస్తామని హామీ ఇచ్చిన బీజేపీ, ఇప్పుడు ఆ సంస్థను స్క్రాప్‌గా అమ్మేందుకు ఆన్‌లైన్ టెండర్లు పిలవడం ఆదిలాబాద్ ప్రజలకు చేసిన మోసమేనని కేటీఆర్ ఆరోపించారు. ఆదిలాబాద్ వచ్చిన ప్రతి సందర్భంలో బీజేపీ నాయకులు సీసీఐని తెరిపిస్తామని ఇచ్చిన హామీలను విస్మరించారని విమర్శించారు. కేంద్ర మంత్రులు అమిత్ షా నుంచి మొదలుకుని హంసరాజ్ గంగారం వరకు ప్రతి ఒక్కరు ఎన్నికల్లో లబ్ధి కోసం సీసీఐ తెరిపిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకునే వరకు కార్మికులతో కలిసి ఉద్యమిస్తామనీ, సంస్థ పరిరక్షణ కోసం పోరాడతామని కేటీఆర్ ప్రకటించారు.

టీచర్ల గొంతుకగా పనిచేస్తా



- ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తనపై విశ్వాసంతో విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులు, కలిసి పనిచేసిన మిత్రులకు వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇది ఉపాధ్యాయులందరి విజయమని పేర్కొన్నారు. తనకు వచ్చిన ఈ అవకాశాన్ని ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం వినియోగిస్తానని తెలిపారు. శాసనమండలిలో ఉపాధ్యాయుల గొంతుకగా పనిచేస్తానని పేర్కొన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు తమ సమస్యలను ఏ సమయంలోనైనా తన దృష్టికి తేవచ్చని కోరారు. అన్ని వేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. తన నియోజకవర్గం పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులను కలిసే ప్రయత్నం చేస్తానని పేర్కొన్నారు. తనకున్న అనుభవాన్ని రాష్ట్ర విద్యాభివృద్ధికి వినియోగిస్తానని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా రాష్ట్ర విద్యా వ్యవస్థలోనూ సరికొత్త మార్పులను తెచ్చేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. తన విజయానికి కృషి చేసిన ప్రతీ ఒక్కరినీ స్వయంగా త్వరలోనే కలుస్తానని తెలిపారు. పీఆర్‌టీ యూటీఎస్ నాయకుడిగా ఇంతకాలం ఉపాధ్యాయులతో మమేకమయ్యాననీ, ఇక ముందు కూడా విద్యారంగ నిపుణులు, టీచర్లు, మేధావుల అభిప్రాయాలను చట్టసభల్లో వినిపించేందుకు ప్రయత్నిస్తానని పేర్కొన్నారు.

ప్రముఖ సింగర్ కల్పన ఆత్మహత్యాయత్నం..



నవతెలంగాణ-దుండిగల్/కేపీహెచ్‌బీ

ప్రముఖ సింగర్ కల్పన ఆత్మహత్యాయత్నం చేసుకున్నారు. ఆమె నిద్రమాత్రలు మింగినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం ఆమెను ప్రయివేటు ఆస్పత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నిజాంపేటలోని వర్టెక్స్ ప్రీవిలేజ్ అపార్ట్‌మెంట్‌లో కల్పన ప్రస్తుతం నివసిస్తున్నారు. అయితే రెండ్రోజులుగా ఆమె ఇంటి డోర్ ఓపెన్ చేయకపోవడంతో అపార్ట్‌మెంట్ వాసులు అనుమానంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు అపార్ట్‌మెంట్‌కు చేరుకుని కల్పన ఉంటున్న ఇంటి తలుపులు పగులగొట్టి చూడగా ఆమె అపస్మారక స్థితిలో ఉన్నారు. దాంతో కల్పనను నిజాంపేటలోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమెకు ప్రాణపాయం తప్పినట్టు పోలీసులు తెలిపారు. ఆత్మహత్యాయత్నానికి కారణాలు తెలియరాలేదు. అయితే, అనారోగ్య సమస్యలతో నిద్రమాత్రలు మింగినట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

తెలంగాణ ప్రభుత్వం
గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఇ.ఇ., సర్కిల్-30, బేగంపేట, సికింద్రాబాద్ జోన్

'ఇ' ప్రొక్యూర్‌మెంట్ నోటీసు

నిట్ నెం. 31/EE-30/SDZ/GHMC/2024-25., తేది : 04-03-2025., 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారంపై ప్రచురించబడినది. వివరాలు @https://tender.eprocurement.gov.in లాగిన్ చేయుట ద్వారా చూడవచ్చును. ఈవెంట్ల తేదీ వివరాలు క్రింద ఇవ్వబడినవి : నిట్ నెం. 31/EE-30/SDZ/GHMC/2024-25., తేది : 04-03-2025 పని యొక్క పేరు 1.సీనియర్ సిటిజెన్ హాల్ కొరకు ప్రస్తుతమున్న గ్రౌండ్ ఫ్లోర్ యొక్క మరమ్మతు మరియు పునరుద్ధరణ, మయూరి మార్గ్ వద్ద, వార్డు-149లో-బేగంపేట సర్కిల్ 30-బేగంపేట, సికింద్రాబాద్ జోన్, జిహెచ్ఎంసి-1 వర్క్ **అంచనా మొత్తం లక్షల్లో** 5.50 బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ **ప్రారంభ తేదీ & సమయం/ బిడ్ సమర్పణకు ముగింపు తేదీ & సమయం** 05-03-2025 మ. 12.00 గం. 10-03-2025 మ.12.00 గం. **ఆఫీసర్ పేరు & చిరునామా**, సెల్ నెం. ఇ.ఇ., సర్కిల్-30, జిహెచ్ఎంసి, సికింద్రాబాద్, సెల్ నెం : 7331181428/ 7995468066. సంబంధిత అధికారి చిరునామా:- శ్రీ.సుబ్రమణ్య, ఎస్ఎల్ఆర్ఎస్ఆర్‌టి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-30, బేగంపేట, సికింద్రాబాద్ జోన్, జిహెచ్ఎంసి. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ @https:// tender.telangana.gov.in వద్ద చూడగలరు.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-30, బేగంపేట.

DIPR R.O.No.10875-PP/CL/ADVT/1/2024-25, Dt:04.03.2025

హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై & సీవరేజ్ బోర్డు
చీఫ్ జనరల్ మేనేజర్ (ఇంజి.) కార్యాలయం, ఓ & ఎం సర్కిల్-5, సైనిక్‌పురి, సికింద్రాబాద్-94

ఇ-టెండర్ ప్రకటన

ఇ-టెండర్ ప్రకటన నెం. & తేది	పని యొక్క పేరు	కాంట్రాక్ట్ విలువ అంచనా
300 to 308/ CGM(E)/ O&MC-V/ 2024-25, Dt: 05.03.2025	200/250/300 మి.మీ. వ్యాసం ఎస్‌డబ్ల్యూజి మురుగునీటి పైప్ లైన్ వేయడం, గ్రీన్‌హిల్స్ కాలనీ వద్ద, రోడ్ నెం.09, సుభాష్‌నగర్, బ్రహ్మపురి కాలనీ, రాఘవేంద్రనగర్, రోడ్ నెం.07, నాచారం సెక్షన్ క్రింద, శ్రీనిలయం నుంచి కృష్ణానగర్, రోడ్ నెం.04, బక్షీగూడ, తురుమల్‌నగర్ నుంచి పార్క్ గవర్నమెంట్ స్కూల్, కృష్ణానగర్, రోడ్ నెం.5కె, హౌసింగ్ బోర్డు సెక్షన్ క్రింద & డ్యామేజ్ అయిన 200 మి.మీ. వ్యాసం ఎస్‌డబ్ల్యూజి లైన్ పునస్థాపన, ఇందిరానగర్ రోడ్ నెం.4 మరియు 6 లో, చెర్లపల్లి సెక్షన్, వివిధ సెక్షన్ల క్రింద, ఓ & ఎం డివి. నెం.14 క్రింద.	రూ.9.65 లక్షలు నుంచి రూ.5.93 లక్షలు

(1) ఆన్‌లైన్‌లో టెండర్ డాక్యుమెంట్ అందుబాటులో నుండి **తేది : 05.03.2025 సా.5.00** నుంచి మరియు టెండర్ల స్వీకరణ కొరకు చివరి **తేది : 12.03.2025.**, (2) చీఫ్ జనరల్ మేనేజర్ (ఇంజి.) యొక్క పేరు & చిరునామా, సంబంధిత-**చీఫ్ జనరల్ మేనేజర్ (ఇంజి.), ఓ & ఎం సర్కిల్-5, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బి, సైనిక్‌పురి, సికింద్రాబాద్-500094.**, (3) "జిప్" ఫార్మాట్‌లో సమాచారాన్ని అప్‌లోడ్ చేసుకోవాల్సిందిగా కాంట్రాక్టర్లు/ఫర్మ్‌లను కోరుతున్నాం., (4) తదుపరి వివరాలను @http:// tender.telangana.gov.in పై చూడవచ్చును.

సం./- చీఫ్ జనరల్ మేనేజర్ (ఇంజి.), ఓ & ఎం సర్కిల్-5, సైనిక్‌పురి, సికింద్రాబాద్-94

SPHOORTHY DEGREE & P.G COLLEGE
(Affiliated to Osmania University)
Opp: Near SBI Bank, Shalivahana Nagar, Dilsukhnagar, Hyderabad. Ph: 9000705750

WANTED

PRINCIPAL and LECTURERS

Computer Science, Statistics, Physics, Electronics, Mathematics, Commerce, Management, English, Telugu, Hindi & Sanskrit, Programmer, Accountant, Computer Operator, Librarian, Physical Director, Personality Development Trainer, Aptitude, Logic Reasoning Trainer, Front office Executive (Lady), Training & Placement Officer(TPO), Accounts Manager, Tele Caller, **BBA & B.COM** Faculty.

ELIGIBILITY: As per UGC, O.U and Govt, of T.S. norms. P.G with minimum 55% in the concerned subject.

Interested candidates may send their resumes within 7 days to
E-mail to: hr.sphoorthydegreecollege@gmail.com

A.P. JANATA CO-OPERATIVE URBAN BANK LTD.
T.A.No. 1472/1999, # 43-44, Basement, Minerva Complex, S.D. Road, Secunderabad - 500003. Ph: 040-27892866, 27892377 & 27890117

NOTICE OF THE SECOND ANNUAL GENERAL MEETING

The Second Annual General Meeting of **A.P. Janata Co-operative Urban Bank Ltd.**, (TA No.1472/1999) for the year 2024-25 will be held at **5.00 PM** on **Friday the 21st March, 2025** at the Bank Premises, Minerva Complex, SD Road, Secunderabad-500003 to transact the business as per the following Agenda.

AGENDA

1. Confirmation of the minutes of the last General Body Meeting held on 24-08-2024.
2. To note and ratify the admission of new members, allotment of shares, allotment of Additional Shares, Share transfers and withdrawal/refund of Share Capital from 01-08-2024 to 28-02-2025.
3. To note and ratify all the Investments and Withdrawals/Redemptions made during the period from 01-08-2024 to 28-02-2025.
4. To note and ratify the Loans and Advances sanctioned including Cheques/ DDs/BCs discounted/purchased during the period from 01-08-2024 to 28-02-2025.
5. To approve the Annual Budget estimates for the year 2025-26.
6. Appointment of Statutory Auditors for Audit of our Bank accounts for the financial year 2024-25.
7. Any other matter with the permission of Chair.

(BY ORDER OF THE BOARD OF DIRECTORS)

Place : Secunderabad Sd/- (G.Haridhar)
Date : 04-03-2025 Chief Executive Officer

SOUTH INDIAN Bank

బ్రాంచ్ చిరునామా : బిజిఆర్ ఆర్కేడ్, 3-93/4/డి, గండిమైసమ్మ × రోడ్, ఖుతుబుల్లాపూర్ మండలం, హైదరాబాద్.
బ్రాంచ్ మెయిల్ ఐడి : br0598@sib.co.in

బ్యాంక్ వద్ద తనఖాపెట్టిన బంగారం వేలం కొరకు

ఏదైతే, ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, రుణగ్రహీత అతను పొందిన బంగారు రుణానికి సంబంధించి బకాయిలను క్లియర్ చేయాలని కోరుతూ అమ్మకపు నోటీసు(లు) జారీచేశారు. బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో రుణగ్రహీత విఫలమయ్యారు, ఇందుమూలముగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు ఇవ్వడమేమనగా క్రింది సంతకందారులు "ఏదైతే ఉన్నదో అదే ప్రాతిపదికన" & "ఎక్కడ ఏదైనా ప్రాతిపదికన" & "రికోర్స్ లేకుండా ప్రాతిపదికన" కచ్చితంగా బంగారు ఆభరణాల యొక్క ఆన్‌లైన్ వేలంను నిర్వహిస్తారు. రుణగ్రహీత శ్రీమతి. తుమ్మ లువిజ, **ఖాతా నెంబర్ : 0598653000085894** కొరకు **07-03-2025**న మ.12.00గం.ల నుండి సా.03.00గం.ల వరకు https://egold.auctiontiger.net ద్వారా ఆన్‌లైన్‌లో వేలం నిర్వహించబడును.
మరింత సమాచారం కోసం ఆక్షన్ టైగర్‌ను 6352632523 వద్ద సంప్రదించగలరు.

సం/- మేనేజర్, ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్.

COROMANDEL INTERNATIONAL LIMITED
Regd. Office: "Coromandel House", 1-2-10, Sardar Patel Road, Secunderabad - 500003 CIN: L24120TG1961PLC000892;
E-mail ID: investorsgrievance@coromandel.murugappa.com web: www.coromandel.biz Tel No.: 040-66997000

ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా దిగువ వివరించినట్లుగా దిగువ తెలిపిన షేర్‌హోల్డర్లు వారి షేర్ సర్టిఫికేట్లు పోయినట్లుగా రిపోర్టు చేశారు మరియు డూప్లికేట్ షేర్ సర్టిఫికేట్ల జారీ కొరకు దరఖాస్తు చేసుకున్నారు.

క్ర. సం	ఫొలియో నెం.	షేర్‌హోల్డర్ పేరు	సర్టిఫికేట్ నెం.లు	వరుస సంఖ్యలు		వాటాల సంఖ్య
1	CFL129892	ప్రకాష్ ఐచ్చారం హద్కర్, స్నేహలతా ఐచ్చారం హద్కర్ & స్మితా ఐచ్చారం హద్కర్	11221	6006761	6007360	600
2	CFL122455	మిస్ ప్రమీలా జైన్	542	205773	208472	2700
3	CFL124695	కిషన్‌భాయ్ మణిలాల్ పటేల్	3517	2852579	2852878	300
4	A 000398	ఆలపాటి శ్రీలత	14132	7024355	7025524	1170
5	CFL130441	విజయ్ ఆనంద్ సఖర్దాండే & స్మితా విజయ్ సఖర్దాండే	12434	6354071	6354970	900

పై పేర్కొన్న షేర్ సర్టిఫికేట్లతో ఏదేని రూపంలో లావాదేవీలు జరపరాదని లేదా కొనుగోలు చేయరాదని ఇందుమూలంగా ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది. సదరు వాటాలపై క్లెయింలను కలిగియున్న ఎవరైనా వ్యక్తి(లు), ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 15 రోజుల్లోపు పై పేర్కొనబడిన చిరునామా వద్ద కంపెనీకి సదరు క్లెయింలను దాఖలు చేయాలి, విఫలం చెందినచో పైన పేర్కొనబడిన సదరు హక్కుదారుల పేరున ధృవీకరణ లేఖల జారీకి కంపెనీ ముందుకు సాగుతుంది మరియు క్లెయిం చేయని డివిడెండ్, ఏదైనా వుంటే, ఏదేని తదుపరి నోటీసు లేకుండా వారికి చెల్లించబడును.

పైన పేర్కొన్న ఈక్విటీ షేర్ల కొరకు డూప్లికేట్ షేర్ సర్టిఫికేట్‌కు బదులుగా కన్ఫర్మేషన్ లెటర్ జారీ చేయడం వల్ల కలిగే ఏదైనా నష్టానికి లేదా ఏదైనా క్లెయిమ్‌లకు కంపెనీ ఎవరికీ బాధ్యత వహించదు.

For Coromandel International Limited
బి.షణ్ముగ సుందరం
కంపెనీ సెక్రటరీ & కంప్లియన్స్ ఆఫీసర్

ప్రదేశం: సికింద్రాబాద్
తేది: 04 మార్చ్, 2025

Chola Enter a better life

చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పోరేట్ కార్యాలయం: చోళ క్రెస్ట్, సూపర్ బి, సి54& సి55, 4, తిరు వి కా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.

స్వాధీనతా ప్రకటన (అనుబంధం-4) (రూల్ 8(1) ప్రకారం)

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా మెసర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్& అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (54 ఆఫ్ 2002) మరియు పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(12) ద్వారా సంక్రమించిన అధికారాలు మరియు దీనితో పాటు చదవదగిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్,2002లోని రూల్3 ప్రకారం రుణగ్రహీతలకు బకాయిలు చెల్లించమని కోరుతూ డిమాండ్ నోటీసు పంపడం జరిగింది. సదరు యాక్ట్‌లోని సెక్షన్ 13(2) ప్రకారం దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు (పేరు మరియు చిరునామా దిగువ పేర్కొనబడినవి) బకాయి ఉన్న మొత్తాన్ని డిమాండ్ నోటీసు ముట్టిన తేదీ నుంచి బకాయిని 60రోజుల్లోపు చెల్లించాలని కోరడమైనది. దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు, ఇందుమూలంగా రుణగ్రహీతలకు ప్రత్యేకించి మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్13(4) తో పాటు చదవదగిన నిబంధన 8 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని దిగువ పేర్కొన్న అధీకృత అధికారి తనఖాపెట్టిన ఆస్తిని దిగువ పేర్కొన్న తేదీల్లో స్వాధీనం చేసుకున్నారు. ఇందుమూలంగా రుణగ్రహీతలకు ప్రత్యేకంగా మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమేమనగా దిగువ పొందుపర్చిన ఆస్తులకు సంబంధించి ఎలాంటి లావాదేవీలు నిర్వహించొద్దు మరియు సదరు ఆస్తి మెసర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్& అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క ఛార్జీకు లోబడి మరియు వడ్డీతో పాటుగా కలుపుకొని బకాయి చెల్లింపునకు లోబడి ఉంటుందని తెలియజేయనైనది. పైన పేర్కొన్న యాక్ట్‌లోని సెక్షన్13(8)ప్రకారం, తనఖాపెట్టిన ఆస్తులను విడిపించుకునేందుకు లభ్యమయ్యే కాలపరిమితి, పూర్తి బకాయి చెల్లింపులు అనగా కాస్ట్, ఛార్జీలు, వ్యయాలను విక్రయ ప్రకటన నోటిఫికేషన్ కంటే ముందుగా చెల్లింపు లోబడి ఉంటుంది.

క్ర సం.	రుణగ్రహీత/లు పేరు మరియు చిరునామా & లోన్ అకౌంట్ నెంబర్	డిమాండ్ నోటీసు తేది	బకాయి ఉన్న మొత్తం	స్వాధీనం చేసుకున్న ఆస్తి యొక్క వివరాలు	స్వాధీనతా తేది
1.	లోన్ అకౌంట్ నెంబర్లు X0HLHBD00001896674 శ్రీ/శ్రీమతి అంది భాగ్యలక్ష్మి, శ్రీ/శ్రీమతి చేవల్ల వెంకటరమణ, ఇరువురి చిరునామా: 5-3-340/2, లక్ష్మీ నగర్, కూకట్‌పల్లి, బాలానగర్, హైదరాబాద్, కెవి రంగారెడ్డి, తెలంగాణ-500072. మరో చిరునామా: ఫ్లాట్ నెం.303, ప్లాట్ నెంబర్-18, పిఆర్ రెసిడెన్సి, బాలాజీనగర్, కూకట్‌పల్లి, బాలానగర్, హైదరాబాద్, వైఎస్ఆర్ విగ్రహం, కెవి రంగారెడ్డి-500072.	18-12-2024	రూ. 20,13,571/- (రూపాయలు ఇరవై లక్షల పదమూడు వేల ఐదు వందల డెబ్బై ఒకటి మాత్రమే) తేది: 17-12-2024 నాటికి వడ్డీతో పాటుగా	ఆస్తి-ఎ యొక్క షెడ్యూల్: ఆస్తికి సంబంధించి ఫ్లాట్ నెం.303, మూడో అంతస్తు మున్సిపల్ నెం.15-21-170/303, (పిటిఐఎన్ నెం.1141514331) "పిఆర్ రెసిడెన్సి" నిర్మిత విస్తీర్ణం 885.00చ.అ. (కామన్ ఏరియాతో పాటుగా) దీనితో పాటుగా అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 27.50చ.గ లేదా 22.99చ.మీ. (మొత్తం విస్తీర్ణం 289.00చ.గ.) ప్లాట్ నెం.బి-18, సర్వే నెం.1090, బాలాజీ నగర్, కూకట్‌పల్లి గ్రామం, మండలం మరియు జిహెచ్ఎంసి సర్కిల్, మేడ్చల్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం మరియు హద్దులు: మొత్తం స్థలం యొక్క హద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.బి-19 యొక్క నివాసం, దక్షిణం: 30'-0 వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం.బి-17లోని నివాసం, పడమర: 30'-0" వెడల్పు రోడ్డు. ఫ్లాట్ యొక్క హద్దులు: ఫ్లాట్ నెం.303, ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: కారిడార్/ ఫ్లాట్ నెం.302.	స్వాధీనతా తేది: 28.ఫిబ్రవరి.2025

తేది: 28,ఫిబ్రవరి,2025 అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ కొరకు

Chola

చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ కార్యాలయం: "చోళ క్రెస్ట్", సి54& 55, సూపర్ బి-4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
బ్రాంచ్ కార్యాలయం: ఇ2 నెం.1-8-384/385, గౌర గ్రాండ్, 3వ అంతస్తు, ఎస్‌పి రోడ్డు, రసూల్‌పూర, సికింద్రాబాద్-500003.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

మీరు, దిగువ పేర్కొన్న రుణగ్రహీత/తనఖా పెట్టినవారికి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 క్రింద మీపై ప్రొసీడింగ్స్‌ను కంపెనీ ప్రారంభించింది మరియు రుణగ్రహీత/ల కొరకు రిజిస్టర్డు పోస్టు అక్నాలెడ్జ్‌మెంట్ డ్యూ ద్వారా చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద మీకు పంపబడిన నోటీసు చేరకుండానే వెనుదిరిగింది. కావున, మిమ్మల్ని కోరడమేమనగా ఈ ప్రచురణ తేది నుండి 60 రోజుల్లోపు వడ్డీతో సదరు ఖాతాపై పేర్కొన్న బాకీపడిన రుణం మొత్తాలను చెల్లించుటకు నోటీసు స్వీకరించగలరు, విఫలం చెందిన విషయంలో, వడ్డీతో పాటు కాస్ట్‌లతో పాటుగా దీని బకాయిలను రాబట్టుటకు దిగువ పేర్కొన్న సెక్యూరిటీ ఎన్‌ఫోర్సింగ్‌చే చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (4) క్రింద దీని హక్కును వినియోగించుట ద్వారా మీపై కంపెనీ చర్యలను ప్రారంభించును. బ్యాంకుకు అందుబాటులోఉన్న ఏదేని ఇతర అవసరాలకు నిస్పక్షపాతంగా మీకు ఈ నోటీసు పంపబడినదని పేర్కొనడం అనవసరం. కంపెనీకి అందుబాటులోన్న ఏదేని ఇతర రెమెడీకు దురభిప్రాయం లేకుండా ఈ నోటీసు పంపబడినదని పేర్కొనడం అనవసరం.

క్ర.సం.	లోన్ అకౌంట్ నెం.& రుణగ్రహీత/లు యొక్క పేరు మరియు చిరునామా	రుణ మొత్తం	బకాయి ఉన్న మొత్తం
1	లోన్ అకౌంట్ నెంబర్:.X0HEHYD00003275266 డిమాండ్ నోటీసు తేదీ: 13-02-2025 1) పద్మజ రాణీ పార, భర్త: డాక్టర్ పివి లక్ష్మయ్య, (దరఖాస్తుదారు) డాక్టర్ పి.వి.లక్ష్మయ్య, తండ్రి: పెద్ద రామయ్య పార, (సహ-దరఖాస్తుదారు) ఇరువురి చిరునామా: ఇంటి నెం.1-1-785/2/ఎబి, ఫ్లాట్ నెం.103, వైష్ణవి ఎస్టేట్, గాంధీనగర్, హైదరాబాద్, తెలంగాణ-500020. మరో చిరునామా: ఫ్లాట్ నెం.304, నెం.1-10-233/ఎ/304, నిశ్చింత్ టవర్ అపార్ట్‌మెంట్స్, అశోక్‌నగర్,హైదరాబాద్, తెలంగాణ-500020. మరో చిరునామా: ఫ్లాట్ నెం.406, నెం.1-10-233/ఎ/406, నిశ్చింత్ టవర్ అపార్ట్‌మెంట్స్, అశోక్‌నగర్,హైదరాబాద్, తెలంగాణ-500020. మరో చిరునామా: డోర్ నెం.640, శ్రీ బ్రహ్మర కెనీక్, తిమ్మాయపాలెం, వినుకొండ, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522647. 2) ఒట్ల విజయ లక్ష్మి, (తండ్రి: లామ్ లక్ష్మయ్య), (సహ-దరఖాస్తుదారు), ఇంటి నెం.1-1-785/2/ఎబి, ఫ్లాట్ నెం.103, వైష్ణవి ఎస్టేట్, గాంధీనగర్, హైదరాబాద్, తెలంగాణ-500020. 4) డాక్టర్ లక్ష్మయ్య ఐఎఎస్ స్టడీ సర్కిల్ (సహ-దరఖాస్తుదారు), దీన్ని రిప్రెజెంట్ చేస్తున్నవారు: పద్మజా రాణీ పార, భర్త: డాక్టర్ పివి లక్ష్మయ్య, నెం.1-10-233/ఎ/406, నిశ్చింత్ టవర్ అపార్ట్‌మెంట్స్, అశోక్‌నగర్,హైదరాబాద్, తెలంగాణ-500020. మరో చిరునామా: ఫ్లాట్ నెం.304, నెం.1-10-233/ఎ/304, నిశ్చింత్ టవర్ అపార్ట్‌మెంట్స్, అశోక్‌నగర్,హైదరాబాద్, తెలంగాణ-500020. మరో చిరునామా: ఫ్లాట్ నెం.406, నెం.1-10-233/ఎ/406, నిశ్చింత్ టవర్ అపార్ట్‌మెంట్స్, అశోక్‌నగర్,హైదరాబాద్, తెలంగాణ-500020.	Rs. 80,00,000/-	13-02-2025 నాటికి రూ. 61,63,707/- వడ్డీతో పాటుగా తిరిగి చెల్లించాలి.

ఆస్తి యొక్క షెడ్యూల్: ఆస్తి నెం.1: ఆస్తికి సంబంధించి రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.406, ప్రత్యేక మున్సిపల్ నెం.1-10-233/ఎ/406 (పిటిఐఎన్ నెం.115010566) నాలుగో అంతస్తు, విస్తీర్ణం 1550చ.అ. రెండింటిని కలుపుకొని స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 25.70చ.గ. నిశ్చింత్ టవర్ అపార్ట్‌మెంట్స్, ఎంసిహెచ్ నెం.1-10-233/ఎ, అశోక్ నగర్, హైదరాబాద్, టిఎస్, మరియు **హద్దులు:**ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఫ్లాట్ నెం.405, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: కారిడార్& డక్ట్. **ఆస్తి నెం.2:** ఆస్తికి సంబంధించి ఫ్లాట్ నెం.304, ప్రత్యేక మున్సిపల్ నెం.1-10-233/ఎ/304 (పిటిఐఎన్ నెం.115010566) మూడో అంతస్తు, విస్తీర్ణం 1110చ.అ. రెండింటిని కలుపుకొని స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 17.95చ.గ. నిశ్చింత్ టవర్ అపార్ట్‌మెంట్స్, ఎంసిహెచ్ నెం.1-10-233/ఎ, అశోక్ నగర్, హైదరాబాద్, టిఎస్, మరియు హద్దులు:ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: కారిడార్, తూర్పు: ఫ్లాట్ నెం.306, పడమర: ఫ్లాట్ నెం.302.

క్ర.సం.	లోన్ అకౌంట్ నెం.& రుణగ్రహీత/లు యొక్క పేరు మరియు చిరునామా	రుణ మొత్తం	బకాయి ఉన్న మొత్తం
2	లోన్ అకౌంట్ నెంబర్:.HE01HYR00000031120. డిమాండ్ నోటీసు తేదీ: 13-02-2025 1) అంకం అపర్ణ, భర్త: అంకం నరహరి (దరఖాస్తుదారు) 2. నరహరి అంకం, తండ్రి: అంకం వెర్సయ్య (సహ-దరఖాస్తుదారు) ఇరువురి చిరునామా: ఇంటి నెం.13-6-250/3/12ఎ, జాఫర్‌గూడ, కార్వాన్, హైదరాబాద్, తెలంగాణ-500067. మరో చిరునామా: నెం.9-1-91& 92/1, కాళిదాస్‌పుర, లంగర్‌హౌస్, హైదరాబాద్, తెలంగాణ-500008. 3) శ్రీ ఫ్యాషన్స్ ద బోటిక్స్, దీన్ని రిప్రెజెంట్ చేస్తున్న యజమాని: అపర్ణ అంకం (సహ-దరఖాస్తుదారు), షాపు నెం.105, 106, మొదటి అంతస్తు, డోరా టు అవెన్యూ , గుడిమల్కాపూర్ రోడ్డు, మెహిదీపట్నం, హైదరాబాద్, తెలంగాణ-500028.	Rs. 37,00,000/-	13-02-2025 నాటికి రూ.38,63,091/ - వడ్డీతో పాటుగా తిరిగి చెల్లించాలి.

ఆస్తి యొక్క షెడ్యూల్ : ఆస్తికి సంబంధించి మున్సిపల్ పరిధిలోని కొత్త నెం.9-1-91& 9211, (పాత ఇంటి నెం.9-1-92 యొక్క పోర్షన్ మరియు దీని యొక్క పాత ఇంటి నెం.9-1-91/92), గ్రౌండ్ ఫ్లోర్,మొదటి అంతస్తు, రెండో మరియు మూడో అంతస్తు, విస్తీర్ణం 73.0చ.గ. లేదా 61.02చ.మీ. కాళిదాస్ పుర, లంగర్ హౌస్, హైదరాబాద్, టిఎస్ మరియు హద్దులు: ఉత్తరం: దారి, దక్షిణం: ఎం.గజానంద్ సింగ్‌కు చెందిన పాత ఇంటి యొక్క భాగం, తూర్పు: రోడ్డు, పడమర: దారి.

క్ర.సం.	లోన్ అకౌంట్ నెం.& రుణగ్రహీత/లు యొక్క పేరు మరియు చిరునామా	రుణ మొత్తం	బకాయి ఉన్న మొత్తం
3	లోన్ అకౌంట్ నెంబర్:X0HEHYD00002094153 డిమాండ్ నోటీసు తేదీ: 13-02-2025 1) రాచమళ్ల విక్రమ్ గౌడ్ (దరఖాస్తుదారు), తండ్రి: స్వర్గీయ లక్ష్మయ్య, 2. రాచమళ్ల షాలిని (సహ-దరఖాస్తుదారు), భర్త: రాచమళ్ల విక్రమ్ గౌడ్, ఇరువురి చిరునామా: ఇంటి నెం.1-40, మియాపూర్, హనుమాన్ టెంపుల్ ఎదురుగా, మదీనగూడ, శేరిలింగంపల్లి మండలం, కెవిరంగారెడ్డి, తెలంగాణ-500049. 3) పూర్ణ ఎలక్ట్రానిక్స్ (సహ-దరఖాస్తుదారు), 8-3-114, స్టేషన్ రోడ్డు, వరంగల్, తెలంగాణ-506002.	Rs. 50,00,000/-	తేది: 13-02-2025 నాటికి రూ. 38,59,727/- వడ్డీతో పాటుగా

ఆస్తి యొక్క షెడ్యూల్: ఆస్తికి సంబంధించి ప్లాట్ నెం.1లోని డూప్లెక్స్ నివాసం, సర్వే నెంబర్లు 189, 190& 191, విస్తీర్ణం 511చ.గ. లేదా 427.19చ.మీ. గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తు, దీని యొక్క ప్లింత్ ఏరియా 2800 చ.అ. మదీనగూడ గ్రామం, శేరిలింగంపల్లి మండలం మరియు మున్సిపాలిటీ, రంగారెడ్డి జిల్లా. యూనిట్ యొక్క హద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.8, దక్షిణం: నీలిమా గ్రీన్ లేఅవుట్‌లోని ప్లాట్ నెం.23, తూర్పు: 40-0 వెడల్పు రోడ్డు, పడమర: పొరుగువారి స్థలం.

తేది:05-03-2025 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: హైదరాబాద్ మెసర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

తెలంగాణ ప్రభుత్వం
సౌతర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ ఆపరేషన్, సిద్దిపేట సర్కిల్

టెండర్ ప్రకటన

టెండర్ స్పెసిఫికేషన్ నెం. కొరకు టెండర్ ప్రకటన : T-28/24-25, T-33/24-25 & T-45/24-25 (Extended) మరియు T-47/24-25 to T-59/24-25 (New) of SE/Op/Siddipet., సిద్దిపేట సర్కిల్‌లో వివిధ ఎలెక్ట్రికల్ & సివిల్ పనుల కొరకు, బహిరంగ టెండర్ల కొరకు. బిడ్ల అమ్మకం ప్రారంభం నుండి 05.03.2025 మరియు ముగియునది 13.03.2025న 17:00 గం.కు. బిడ్ల సమర్పణకు చివరి తేదీ 15.03.2025న 14:00 గం.కు మరియు తెరుచునది 15.03.2025న 15:00 గం.కు. టెండర్ వివరాలను www.tgsouthernpower.com లో చూడవచ్చును. ఫోన్: 7382943946.

సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆపరేషన్ సర్కిల్‌సిద్దిపేట, టిజిఎస్‌పిడిసిఎల్.

DIPR R.O.No.10864-PP/CL/ADVT/1/2024-25, Dt:04.03.2025

ఫారం నెం.ఐఎన్‌సి-26
(కంపెనీస్ (ఇన్‌కార్పొరేషన్) రూల్స్, 2014లోని రూల్ 30ను అనుసరించి)
ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీసు మార్పు కొరకు దినపత్రికలో ప్రచురించబడు ప్రకటన

రీజినల్ డైరెక్టర్, సౌత్‌ఈస్ట్ రీజియన్, తెలంగాణ వారి సమక్షంలో

కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 13 యొక్కఉప-సెక్షన్ (4) మరియు కంపెనీస్ (ఇన్‌కార్పొరేషన్) రూల్స్, 2014లోని రూల్ 30 యొక్క సబ్-రూల్(5) క్లాజు (ఎ) విషయంలో

మరియు

సెందా హోరైజా ప్రైవేట్ లిమిటెడ్, దీని రిజిస్టర్డు ఆఫీసు: ఇ.నెం.ఎ502, అదిత్య హిల్స్ టాప్ అపార్ట్‌మెంట్, షేక్‌పేట్, గోల్కొండ, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-500008 కలిగియున్న విషయంలో పిటిషనర్

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి ప్రకటన ఇవ్వడమేమనగా, "తెలంగాణ రాష్ట్రం" నుండి "నేషనల్ క్యాపిటల్ టెరిటరీ ఆఫ్ ఇండియా (రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, ఢిల్లీ మరియు హర్యానా అధికార పరిధిలోని) కంపెనీ దీని రిజిస్టర్డు ఆఫీసును మార్పు ఉద్దేశ్యంతో మంగళవారం, 11 ఫిబ్రవరి, 2025న నిర్వహించబడిన అసాధారణ సర్వసభ్య సమావేశంలో ఆమోదించిన ప్రత్యేక తీర్మానపు నియమాలలో కంపెనీ యొక్క మెమోరండం ఆఫ్ అసోసియేషన్‌లో మార్పు నిర్ధారణ కోరుతూ కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 13 క్రింద కేంద్ర ప్రభుత్వం (రీజినల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్, హైదరాబాద్) వారికి కంపెనీ దరఖాస్తు చేయుటకు ప్రతిపాదిస్తున్నది.

కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీసు ప్రతిపాదిత మార్పుకు సంబంధించి ప్రభావితం అయ్యే అవకాశంఉన్న ఎవరైనా వ్యక్తి, అతని/ఆమె ఆసక్తి స్వభావం మరియు అభ్యంతరాలకుగల కారణాలు చూపుతూ అఫిడవిట్ మద్దతు ద్వారా అతని/ఆమె అభ్యంతరాలను దిగువ పేర్కొన్న చిరునామా వద్ద దరఖాస్తుదారైన కంపెనీకి దీని రిజిస్టర్డు ఆఫీసు వద్ద ఒక కాపీతో ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి పద్నాలుగు రోజుల్లోగా రీజినల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్ చిరునామా: 3వ అంతస్తు, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టిఅన్నారం గ్రామం, హయత్‌నగర్ మండలం, రంగారెడ్డిజిల్లా, హైదరాబాద్-500068, తెలంగాణ వారికి రిజిస్టర్డు పోస్టు ద్వారా పంపవచ్చును లేదా **ఇన్వెస్టర్ ఫిర్యాదు ఫారం దాఖలుచేయుట ద్వారా ఎంసిఏ-21 పోర్టల్** (www.mca.gov.in) పై బట్వాడా చేయవచ్చును.

దరఖాస్తుదారు తరఫున మరియు కొరకు
సెందా హోరైజా ప్రైవేట్ లిమిటెడ్ కోసం
సం/- రిదా తివారి, డైరెక్టర్, డిఐఎన్: 09663344

తేది: 19 ఫిబ్రవరి, 2025
ప్రదేశం: హైదరాబాద్

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ IDFC FIRST Bank
(ఇంతకుముందు క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమాల్గమేట్ చేయబడింది)
CIN : L65110TN2014PLC097792
రిజిస్టర్డ్ కార్యాలయం: కెజిఎం టవర్స్, 8వ అంతస్తు, హారింగ్‌టన్ రోడ్డు, చెట్‌పట్, చెన్నై-600031.
TEL: +91 44 4564 4000 | FAX: +91 44 4564 4022.

బహిరంగ ప్రకటన
బంగారు వేలంతో పాటుగా ఆహ్వాన ప్రకటన

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న రుణగ్రహీతకు బంగారు ఆభరణంపై పొందిన రుణాన్ని తిరిగి చెల్లించాలని కోరుతూ ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ వారు నోటీసులు పంపించడం జరిగింది.
రుణగ్రహీత బ్యాంక్ నుంచి పొందిన రుణాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ఇందుమూలంగా మా వద్ద తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాలను 13-03-2025 తేదీన వేలం నిర్వహించి విక్రయించబడును. ఈ వేలం ద్వారా ఒకవేళ రుణ బకాయి మొత్తం పోగా మిగతా మొత్తాన్ని సంబంధిత రుణగ్రహీతకు తిరిగి ఇవ్వబడును మరియు ఒకవేళ వేలం నిర్వహించిన తర్వాత కూడా రుణగ్రహీత నుంచి రావాల్సిన బకాయి మొత్తం రికవరీ కాకపోయినట్లయితే రుణగ్రహీత నుంచి సదరు మొత్తాన్ని రాబట్టేందుకు అవసరమైన చట్టపరమైన చర్యలు చేపట్టబడును. ముందస్తుగా ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ వారికి దిగువ పేర్కొన్న అకౌంట్‌ను వేలం నుంచి తొలగించే పూర్తి హక్కును కలిగి ఉన్నారని తెలియజేయనైనది. ఇంకనూ, ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం తేదీలో మార్పు చేసే అధికారం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ వారికి ఉంటుందని తెలియజేయనైనది.

లోన్ అకౌంట్ నెంబర్	కస్టమర్ పేరు	బ్రాంచ్ పేరు
159230837	సమ్మెట ఈశ్వర్ కుమార్	హైదరాబాద్-కొత్తపేట్ బ్రాంచ్
159576726	పాటిబంద నాగ పావని	హైదరాబాద్-కొత్తపేట్ బ్రాంచ్
160873918	సమ్మెట ఈశ్వర్ కుమార్	హైదరాబాద్-కొత్తపేట్ బ్రాంచ్
135091301	మన్నెం శ్రీకాంత్	ఎస్ఆర్ నగర్ హైదరాబాద్
138022573	మన్నెం శ్రీకాంత్	ఎస్ఆర్ నగర్ హైదరాబాద్
143558619	మన్నెం శ్రీకాంత్	ఎస్ఆర్ నగర్ హైదరాబాద్
127690855	పిల్ల హేమంత్ సాయి	హైదరాబాద్ జెఎన్‌టీయూ బ్రాంచ్

ఆన్‌లైన్ విధానం ద్వారా వేలాన్ని తేది:13-03-2025న మ.గం.12-00 నుంచి మ.గం.2-00 వరకు https://idfcegold.auctiontiger.net ద్వారా నిర్వహించబడును/ https://gold.samil.in వద్ద తేది:13-03-2025న మ.గం. 3-00 నుంచి సా.గం.5-00 వరకు నిర్వహించబడును. ఇందుమూలంగా మరోసారి చివరి అవకాశంగా రుణగ్రహీతకు ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా తమరు బకాయి ఉన్న మొత్తాన్ని వడ్డీ మరియు ఛార్జీలతో కలుపుకొని వేలం తేదీ యొక్క షెడ్యూల్ కంటే ముందుగా చెల్లించాలని చివరి అవకాశంగా కోరడమైనది, ఒకవేళ నిర్దేశ తేదీ కంటే ముందుగా బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించకపోయినట్లయితే తాకట్టుపెట్టబడిన బంగారు ఆభరణం వేలం నిర్వహణ తేదీలో వేలం వేయబడును. దయచేసి తమరు గమనించాల్సిన విషయం ఏమిటంటే, ఒకవేళ పైన పేర్కొన్న తేదీ రోజున వేలం ముగియకపోయినట్లయితే బ్యాంక్ వారు మరుసటి 7రోజుల్లో అవే షరతులు మరియు నిబంధనలకు అనుగుణంగా తాకట్టుపెట్టబడిన బంగారు ఆభరణాలపై మళ్లీ వేలం నిర్వహించనున్నారని తెలియజేయనైనది. ఒకవేళ కస్టమర్ మృతి చెందినట్లయితే అతడి యొక్క చట్టబద్ధమైన వారసులకు వేలంలో ఉన్న అన్ని షరతులు వర్తిస్తాయని తెలియజేయనైనది.

తేది:05-03-2025, ప్రదేశం: తెలంగాణ


అక్కడ అలా... ఇక్కడ ఇలా!

ట్రంప్, మోడీ ఆలోచనా ధోరణుల్లో సామీప్యతలు

రెండు దేశాల్లోనూ వివక్ష, మతోన్మాదం, అప్రజాస్వామిక విధానాలు

అమెరికాలో ఇటీవలి కాలంలో 'మేక్ అమెరికా గ్రేట్ అగైన్' (మగా) పేరిట ఓ ఉద్యమం ఊపందుకుంటోంది. ఇది జాతి వివక్షకు, స్త్రీ ద్వేషానికి, మతోన్మాదానికి, అప్రజాస్వామిక ధోరణులకు ఓ వేదికగా మారింది. ఇటీవల అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ కూడా ఇవే ధోరణులను ప్రదర్శిస్తున్నారు. వలసవాదుల విషయంలో కఠిన వైఖరి అవలంబిస్తున్నారు. భారతీయులు సహా దేశంలో ఉన్న మైనారిటీలకు వ్యతిరేకంగా శ్వేత జాతీయులను రెచ్చగొడుతూ రాజకీయ ప్రయోజనం పొందుతున్నారు. ఇక మన దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ తరచూ 'మేక్ ఇండియా గ్రేట్ అగైన్' (మిగా) అనే నినాదాన్ని వినిపిస్తున్నారు. మగా ఉద్యమానికి, మిగా నినాదానికి మధ్య కొన్ని సామీప్యతలు కన్పిస్తున్నాయి. మన దేశంలో కూడా మైనారిటీల పట్ల వివక్ష కొనసాగుతోంది. వారిపై హిందూత్వ శక్తులను ఉసిగొలుపుతూ పబ్బం గడుపుకుంటున్నారు. ఇక మతోన్మాద, అప్రజాస్వామిక ధోరణులను గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరమే లేదు.

మైనారిటీలపై ఇరువురు నేతలదీ ఒకే వైఖరి



బానిసలుగా ఆఫ్రికన్-అమెరికన్లు

స్వాతంత్ర్యం వచ్చిన సమయానికి అమెరికాలో 19.3 శాతం మంది ఆఫ్రికన్-అమెరికన్లే ఉన్నారు. వీరిలో ఏడు లక్షల మంది బానిసలుగా జీవనం సాగించారు. ప్రచ్ఛన్న యుద్ధ సమయం నాటికి బానిసల సంఖ్య 40 లక్షలకు చేరింది. ఆ యుద్ధం కారణంగా బానిసత్వం నుండి వారికి విముక్తి లభించింది. అయినా వారికి నష్టపరిహారం అందలేదు. ప్రస్తుతం అమెరికా జనాభాలో ఆఫ్రికన్-అమెరికన్లు 14.16 శాతం మంది ఉన్నారు.

న్యూఢిల్లీ : రెండు వారాల క్రితం త్రివిధ దళాల ఛైర్మన్, వైమానిక దళ జనరల్ సీక్యూ బ్రౌన్‌ను ట్రంప్ పదవి నుండి తొలగించారు. ఆయన త్రివిధ దళాలకు నేతృత్వం వహించిన తొలి ఆఫ్రో అమెరికన్ అధికారి. అమెరికా సైన్యంలో అత్యున్నత స్థాయి అధికారి అయిన బ్రౌన్ చేసిన తప్పేమిటంటే ఆయన సమానత్వాన్ని, వైవిధ్యాన్ని గురించి తరచుగా చెబుతుండడమే. అదే ట్రంప్ ఆగ్రహానికి కారణమైంది. అమెరికా వైమానిక దళానికి బ్రౌన్ నిరుపమాన సేవలు అందించారు. గత వారం మరో ఆఫ్రో-అమెరికన్‌పై కూడా ట్రంప్ కన్నెర్ర చేశారు. అమెరికా డిఫెన్స్ హెల్త్ ఏజెన్సీకి నేతృత్వం వహిస్తున్న లెఫ్టినెంట్ జనరల్ టెలిటా క్రాస్‌లాండ్ పదవిని కూడా ఆయన ఊడబెరికారు. అమెరికాలో పెరుగుతున్న జాతి వివక్షకు ఇవి ఉదాహరణలు మాత్రమే.

దేశంలో కొనసాగుతున్న జాతి వివక్ష గురించి ట్రంప్ పెద్దగా మాట్లాడరు. సమానత్వం, వైవిధ్యం అనే పదాలు ఆయనకు రుచించవు. అమెరికాలో నివసిస్తున్న ఆఫ్రికన్-అమెరికన్ ప్రజలకు జరుగుతున్న చారిత్రక అన్యాయాన్ని కప్పిపుచ్చేందుకు ట్రంప్ ప్రయత్నిస్తుంటారు. మహిళలు, ఇతర మైనారిటీల విషయంలో కూడా అక్కడ వివక్ష కొనసాగుతోంది.

ఏమిటీ 'మగా' ?

అమెరికా ప్రభుత్వంలో సమానత్వాన్ని, వైవిధ్యాన్ని కోరుకుంటున్న అధికారులందరినీ తొలగించడానికి ప్రభుత్వ సమర్ధతా శాఖను (డోగ్)ను ట్రంప్ వాడుకుంటున్నారు. డోగ్‌కు ట్రంప్ సన్నిహితుడైన ఎలన్ మస్క్ నేతృత్వం వహిస్తున్న విషయం తెలిసిందే.

వాస్తవానికి మగా ఉద్యమం ట్రంప్ తొలిసారి అమెరికా అధ్యక్షుడైనప్పుడే మొదలైంది. ఈ ఉద్యమం శ్వేత జాతీయులు, పురుషుల ఆధిపత్యాన్ని కోరుకుంటోంది. మైనారిటీలు, వలసవాదుల కారణంగా అమెరికా సమాజంలో తమ ప్రతిపత్తికి ముప్పు వాటిల్లుతోందని మగా మద్దతుదారులు భావిస్తున్నారు. అందుకే వలసవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని, అమెరికాలో ప్రవేశిస్తున్న ముస్లింలను అడ్డుకోవాలని వారు గట్టిగా కోరుతున్నారు. డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వ విధానం కూడా అదే. ముస్లింలు అధికంగా నివసిస్తున్న దేశాల నుండి శరణార్థుల ప్రవేశాన్ని నిషేధించే కార్యనిర్వాహక ఆదేశాలపై ట్రంప్ ఇప్పటికే సంతకం చేశారు.

హిందూత్వ గ్రూపుల సమర్థన

అమెరికాలోని అనేక హిందూత్వ గ్రూపులు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాలను సమర్థిస్తున్నాయి. ఇదేమీ ఆశ్చర్యం కలిగించే విషయం కాదు. ఎందుకంటే భారత్‌లోని హిందూత్వ సంస్థలు వలసవాదాన్ని, రిజర్వేషన్లను వ్యతిరేకిస్తుంటాయి. అవి మైనారిటీ... ముఖ్యంగా ముస్లిం వ్యతిరేక విధానాలను సమర్థిస్తున్నాయి. అమెరికాలో ఊపందుకుంటున్న మగా ఉద్యమానికి, భారత్‌లో మోడీ ప్రవచిస్తున్న మిగాకు సామీప్యతలు ఉన్నాయి. దీనికి మద్దతు ఇస్తున్న భారతీయులు అగ్రరాజ్యంలో జరుగుతున్న పరిణామాలను అధ్యయనం చేసి, వివేకవంతమైన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉంది.

ట్రంప్ ఏం చేశారు ?

శ్వేత జాతి ఆఫ్రికన్ల పట్ల దక్షిణాఫ్రికా వివక్ష చూపుతోందని ఆరోపిస్తూ ఫిబ్రవరిలో ఆ దేశానికి ట్రంప్ సాయాన్ని నిలిపివేశారు. దేశంలో శ్వేత జాతీయులైన రైతులను పెద్ద ఎత్తున చంపేస్తున్నారని 2018లో అబద్ధాలు వల్లె వేశారు. అమెరికాలో ఆఫ్రికన్-అమెరికన్ ప్రజలు ఎదుర్కొంటున్న వివక్షను బయటపెట్టిన చరిత్ర పైన, పౌర హక్కుల పైన ట్రంప్ ప్రభుత్వం అనేక సాంస్కృతిక యుద్ధాలు సాగించింది. శ్వేత జాతీయులపై వివక్ష జరుగుతోందన్న ఆరోపణలను తిప్పికొట్టేందుకు ట్రంప్ తన ప్రధాన సలహాదారైన స్టీఫెన్ మిల్లర్‌ను పురమాయించారు. జన్మతః లభించే పౌరసత్వ హక్కును నిషేధించాలన్న ట్రంప్ ఆలోచన వెనుక అమెరికాలో ఆఫ్రికన్-అమెరికన్, లాటిన్, ఆసియన్ల జనాభా పెరగకుండా చూడాలన్న లక్ష్యం ఉంది. ట్రంప్ విధానాలు కేవలం ఆఫ్రికన్-అమెరికన్లనే గురి పెట్టలేదు. అవి భారతీయులు సహా మైనారిటీలను లక్ష్యంగా ఎంచుకున్నాయి.

ట్రంప్‌దీ అదే చరిత్ర

వ్యక్తిగతంగా కూడా జాతి వివక్ష ప్రదర్శించిన చరిత్ర డొనాల్డ్ ట్రంప్‌కు ఉంది. 1970వ దశకం ప్రారంభంలో ఆఫ్రికన్ అమెరికన్ అద్దెదారుల పట్ల ఆయన కంపెనీ వివక్ష ప్రదర్శిస్తోందంటూ న్యాయ శాఖ కేసు పెట్టింది. అప్పటి అధ్యక్షుడు బారక్ ఒబామా అసలు అమెరికాలోనే జన్మించలేదంటూ ట్రంప్ ఓ కుట్ర సిద్ధాంతాన్ని లేవదీశారు. అమెరికా తొలి ఆఫ్రికన్-అమెరికన్ అధ్యక్షుడుగా ఒబామా పదవీకాలానికి గండి కొట్టడానికి ట్రంప్ చేసిన ప్రయత్నంగా దీనిని చూడవచ్చు. 2016లో అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచారం సందర్భంగా ట్రంప్ పలు సందర్భాలలో ఒబామాపై ఆరోపణలు సంధించారు. గత సంవత్సరం జరిగిన అధ్యక్ష ఎన్నికల సందర్భంగా చేసిన ప్రచారంలోనూ ఆయన హైతీలపై విషం చిమ్మారు. వారు పిల్లులు, కుక్కలను తింటారంటూ అబద్ధాలు ఆడారు. దేశంలో శ్వేత జాతీయులకు వ్యతిరేకంగా అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయని ఆయన టైమ్ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు కూడా.



జీతాలు పెంచాలి

బెంగళూరులో మధ్యాహ్న భోజన కార్మికుల డిమాండ్

బెంగళూరు: మిడ్ డే మీల్ కార్మికుల జీతాలు పెంచాలని బెంగళూరులో అఖిల కర్నాటక అక్షర దాసోహ ఎంప్లాయీస్ అసోసియేషన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో మంగళ వారం ధర్నా నిర్వహించారు. భారీ సంఖ్యలోఈ కార్యక్రమానికి హాజరైన సభ్యులు నినాదాలు చేశారు. అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించేలా సిద్ధరామయ్య సర్కార్ చర్యలు తీసుకోవాలని వక్తలు డిమాండ్ చేశారు.



వంతరాలో పక్షులు, జంతువులతో ప్రధాని

ప్రజాసమస్యలు వదిలి వనవాసమా... : ప్రతిపక్షాలు

జామ్‌నగర్. తన సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో ప్రధాని మోడీ బిజీగా గడుపుతున్నారు. జామ్‌నగర్‌లో 'వంతరా' ప్రారంభోత్సవం సందర్భంగా ప్రధాని మోడీ ఒరంగుటాన్‌లతో సమయం గడుపుతున్నారు.పక్షులు, జంతువులతో సేద దీరుతున్నారు. ప్రజాసమస్యలు వదిలి ఈ వనవాసమేంటని ప్రతిపక్షాలు ప్రశ్నిస్తున్నాయి.

ఇంజినీరింగ్ ఫీజులను పెంచొద్దు

టీఏఎఫ్ఆర్సీ హడావుడిగా విచారణ చేయొద్దు

ఆడిట్ నివేదికలను సునిశితంగా పరిశీలించాలి: ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో రానున్న మూడేండ్ల కాలానికి ప్రయివేటు ఇంజినీరింగ్‌తో పాటు వృత్తి విద్యా కోర్సుల కళాశాలల్లో ఫీజుల పెంపు కోసం తెలంగాణ అడ్మిషన్ అండ్ ఫీజు రెగ్యులేటరీ కమిటీ (టీఏఎఫ్ఆర్సీ) హడావుడిగా విచారణ చేయొద్దని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఇంజినీరింగ్ ఫీజులను పెంచొద్దని కోరింది. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, కార్యదర్శి టి నాగరాజు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కాలేజీల ఆడిట్ నివేదికలను సునిశితంగా పరిశీలించాలని సూచించారు. గత ఫీజుల కోసం లక్షలాది రూపాయలు పెంచుకొని కనీస సదు పాయాలను కాలేజీలు కల్పించ లేదని విమర్శించారు. నకిలీ ఆడిట్ నివేదికలను సమర్పించి, కోర్సులు కొత్తగా వచ్చాయనీ, తరగతులు పెంచామనీ, జీతాలు, మౌళిక వసతులు పెరిగాయనే పేరుతో, ల్యాబ్, లైబ్రరీ, పుస్తకాల కొనుగోలు, లెక్చరర్స్ జీతాలు ఎక్కువ ఇచ్చినట్టు చూపించి, తర్వాత వారినుంచి తర్వాత తీసుకుం టున్నారని తెలిపారు. ఆయా ఖర్చులు వివరాలు తప్పులు ఇచ్చి కాలేజీలు ఫీజులు పెంచుకోవాలని చూస్తు న్నాయని పేర్కొన్నారు. ఈ వివరాలుపై క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే ఫీజుల పెంపు నిర్ణయం తీసుకోవాలని తెలిపారు. సక్రమంగా ఆడిట్ చేసి, కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించిన తర్వాతే ఫీజుల పెంపు ఆలోచన చేయాలని సూచించారు. గతంలో కూడా హడావుడి విచారణ చేసి, భారీగా ఫీజులను పెంచి, మళ్లీ తగ్గించడంతో కొన్ని కళాశాలలు విద్యార్థులను వేధించాయని గుర్తు చేశారు. విద్యార్థులకు నష్టం చేసే చర్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. బి-కేటగిరి ప్రవేశాలను కూడా ఆన్‌లైన్ ద్వారా భర్తీ చేసి అక్రమ పద్ధతిలో డొనేషన్లు తీసుకోకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఫీజులను ఏకపక్షంగా పెంచితే ఆందోళనలు చేస్తామని వారు హెచ్చరించారు.

పోలీసుల పైశాచికం

ఇది ముమ్మాటికీ ముస్లిం వ్యతిరేక ఎజెండానే :బృందాకరత్



సీపీఐ(ఎం) డిమాండ్లు ఇవే..

- హత్య ఆరోపణల్లో ఉన్న పోలీసు సిబ్బందిని వెంటనే అరెస్టు చేయాలి.
- సంఘటనకు కారణమైన థాణా ఇన్‌చార్జిని వెంటనే సస్పెండ్ చేసి, కఠినంగా శిక్షించాలి.
- బాధిత కుటుంబానికి తక్షణ పరిహారం ఇవ్వాలి.
- చట్టాన్ని రక్షించాల్సిన పోలీసులే.. ఇలాంటి చట్టవిరుద్ధమైన , క్రూరమైన చర్యలు పునరావృతం కాకుండా చూడాలి.

● రాజస్థాన్‌లో ఖాకీ జులుంతో చిన్నారి మృతిపై సీపీఐ(ఎం) దిగ్భ్రాంతి

అల్వార్: బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ముస్లిం వ్యతిరేక ఎజెండాను అమలు చేస్తున్నారన టానికి తాజా ఘటనే నిదర్శనమని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యురాలు బృందాకరత్ అన్నారు. పోలీసుల దాడిలో మరణించిన అల్వార్‌లోని రఘునాథ్‌గఢ్ గ్రామంలోని నెల రోజుల చిన్నారి అలిష్టా కుటుంబాన్ని బృందాకరత్, కిషన్ పారీఖ్ (రాజస్థాన్ కార్యదర్శి), సుమిత్రా చోప్రా (రాజస్థాన్ రాష్ట్ర కమిటీ కార్యదర్శి), రైసా (జిల్లా కార్యదర్శి)లతో కూడిన సీపీఐ(ఎం) ప్రతినిధి బృందం పరామర్శించింది. వారికి సంఘీభావం వ్యక్తం చేస్తూ.. పోలీసు దమనకాండపై త్వరితగతిన నిష్పాక్షిక న్యాయం చేయాలని రాజస్థాన్ సర్కార్‌ను డిమాండ్ చేసింది.

ఏం జరిగింది..?

ఈ నెల 2వ తేదీన ఉదయం 6 గంటలకు పోలీసుల బృందం ఇమ్రాన్ ఇంటికి వచ్చి అమాంతంగా బయటి గోడను బలవంతంగా కూల్చివేసింది. దీంతో తల్లి రజీదా తలుపు తెరవగా మగ పోలీస్ అధికారులు ఆమెపై జులుం ప్రదర్శించారు. సాధారణంగా మహిళలుంటే.. లేడీ పోలీసులను తీసుకురావాలి. కానీ మగ పోలీసులే బలవంతంగా ఆమెపై దాడి చేసి బయటకు లాక్కొచ్చారు. అంతేకాక బూట్లు వేసుకుని పాప అలిష్టా నిద్రిస్తున్న మంచంపైకి పోలీసులు అమాంతంగా దూకారు.

దీంతో మంచంపై నిద్రి స్తున్న అలిష్టాపై వారు పడ టంతో.. ఆ చిన్నారి అక్కడికక్కడే చనిపోయింది. పోలీసులు వారెంట్ లేదా ముందస్తు నోటీసు లేకుండా అమానుషంగా వ్యవహరిం చారని స్థానికులు తెలిపారు. అయితే ఎలాంటి నేర చరిత్ర లేని దినసరి కూలీ ఇమ్రాన్, వారి కుటుంబం పోలీసుల అకృత్యాలకు ఊహించని విషాదాన్ని మూటగట్టుకుంది. ఖాకీ ఆటవిక చర్య పేద , అణగారిన కుటుంబాల దుర్బలత్వాన్ని ఎత్తి చూపుతోందని సీపీఐ(ఎం) బృందం విమర్శించింది.

ఎన్నికల్లో సహకరించిన అందరికీ కృతజ్ఞతలు : టీపీటీఎఫ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి పోటీచేసిన టీపీటీఎఫ్ అభ్యర్థి వై అశోక్ కుమార్‌కు నెలరోజులపాటు సహకరించిన ప్రతిఒక్కరికీ తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) రాష్ట్ర కమిటీ కృతజ్ఞతలు తెలిపింది.

ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ అనిల్‌కుమార్, ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రచార అంశాలను ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రచురించి, ప్రసారం చేసిన మీడియా మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు. మద్దతు తెలిపిన ఎమ్మెల్సీలు కోదండరామ్, అలుగుబెల్లి నర్సిరెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రియాజ్, టివివి అంబటి నాగయ్యకు కృతజ్ఞతలు ప్రకటించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రతిరోజూ ఇంటిం టి ప్రచారంలో పాల్గొన్న పౌర, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. అశోక్‌కుమార్‌కు మద్దతిచ్చిన టీఎస్‌యూటీఎఫ్‌తోపాటు ఇతర ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల నాయకులు, కార్యకర్తలు ధన్యవాదాలు తెలిపారు.

రాజీనామా చేయించండి : కేటీఆర్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీకి సిగ్గుంటే ఫిరాయించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలచే రాజీనామా చేయించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీని ఉద్దేశిస్తూ ఎక్స్‌లో ఆయన ట్వీట్ చేశారు. ఫిరాయించిన వారు తాజాగా ప్రజల ఆదేశాన్ని కోరుకోవాల్సిందేనని తెలిపారు. లేకపోతే రాహుల్ గాంధీ ఫిరాయింపుల నిరోధానికి రాజ్యాంగాన్ని సవరించాలని చెప్పడం మానుకోవాలని డిమాండ్ చేశారు.

'లడ్కీ బహెన్' అమలుకు నిధుల కొరత

మహారాష్ట్రలో ఆపసోపాలు పడుతున్న ఎన్డీఏ ప్రభుత్వం ● లబ్దిదారుల జాబితాలో కోతలు

నమ్మక ద్రోహం అంటున్న మహిళలు

ముంబయి : లడ్కీ బహెన్ పథకం అమలులో మహారాష్ట్ర ప్రభుత్వం ఆపసోపాలు పడుతోంది. శాసనసభ ఎన్నికల్లో ఎన్డీఏ ఘన విజయం సాధించడానికి ఈ సంక్షేమ పథకం ఎంతగానో ఉపకరించింది. అయితే ఇప్పుడు ఆర్థిక ఇబ్బందుల కారణంగా దానిని అమలు చేయడం కష్టతరం కావడంతో లబ్దిదారుల సంఖ్యను ప్రభుత్వం కుదిస్తోంది. దీనిపై మహిళా లోకం ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. తమ ఖాతాలో సొమ్ము ఎప్పుడు జమ అవుతుందంటూ మహిళలు బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఇచ్చిన హామీని ప్రభుత్వం ఏర్పడిన రెండు నెలలకే తుంగలో తొక్కిందని, ఇది నమ్మకద్రోహం కాక మరేమిటని వారు నిలదీస్తున్నారు.

లడ్కీ బహెన్ పథకం కింద ఆర్థిక సాయం పొందాలంటే కుటుంబ వార్షిక ఆదాయం రెండున్నర లక్షల రూపాయలకు మించకూడదు. ఈ పథకం కింద నెల నెలా అందుతున్న ఆర్థిక సాయంతో పేదలు కుటుంబ అవసరాలను కొంత మేర తీర్చుకునే వారు. అయితే లబ్దిదారుల జాబితాను కుదించడంతో చాలా మంది అర్హులకు సైతం ఆర్థిక సాయం అందడం లేదు. ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని బీజేపీ, శివసేన, ఎన్సీపీ సంకీర్ణ ప్రభుత్వం గత ఆగస్టులో ఈ నగదు బదిలీ పథకాన్ని ప్రారంభించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ఈ పథకం కోసం రూ.35,000 కోట్ల రూపాయల బడ్జెటరీ కేటాయింపులు జరిపింది. కుటుంబ వార్షిక ఆదాయం రూ.2.5 లక్షల లోపు ఉండి, ఏ ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకం ద్వారా ప్రయోజనం పొందని 18-65 సంవత్సరాల మధ్య వయస్కులైన మహిళలకు ఈ పథకం కింద నెలకు రూ.1,500 ఆర్థిక సాయాన్ని అందజేస్తారు. లబ్దిదారులు ప్రభుత్వ శాశ్వత ఉద్యోగులు అయి ఉండకూడదు. వారికి నాలుగు చక్రాల వాహనమూ ఉండరాదు.

గత నవంబరులో మహారాష్ట్రలో శాసనసభ ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. ఎన్నికల్లో రాజకీయ ప్రయోజనం పొందాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం అర్హతల్ని పక్కన పెట్టి ఈ పథకం కింద దరఖాస్తు చేసుకున్న ప్రతి మహిళ ఖాతాలో నగదు జమ చేసింది. మళ్లీ అధికారంలోకి వస్తే లబ్దిదారులకు అందిస్తున్న మొత్తాన్ని రూ.1,500 నుండి రూ.2,100కు పెంచుతామని ఏక్‌నాథ్ షిండే ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చారు. గత అక్టోబర్ వరకూ మహిళల బ్యాంక్ ఖాతాల్లో దంచనుగా సొమ్ము జమ అయింది. అప్పటి వరకూ 2.46 కోట్ల మంది మహిళల బ్యాంక్ ఖాతాల్లో ఆరు వేల రూపాయల చొప్పున జమ చేశారు.

ఎన్నికలు ముగిసిన తర్వాత ప్రభుత్వం కళ్ల ముందు ఏడాదికి రూ.43,380 కోట్ల ఆర్థిక భారం కన్పించింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన రూ.2,100 హామీ సంగతి దేవుడెరుగు...గతంలో ఇచ్చిన రూ.1,500 కోసం కండ్లు కాయలు కాచేలా ఎదురు చూడాల్సి వస్తోందని పలువురు లబ్దిదారులు వాపోయారు. ఇప్పటికే జమ చేసిన సొమ్మును అర్హులు కాని వారి నుండి వాపసు తీసుకుంటారంటూ వస్తున్న వార్తలు వారిలో మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. అదీకాక మహారాష్ట్ర ఆర్థిక పరిస్థితులను ఈ పథకం తల్లకిందులు చేసింది. ఇతర సంక్షేమ పథకాల లబ్దిదారులు కూడా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. రాష్ట్ర మహిళ, శిశు సంక్షేమ శాఖ జనవరిలో లడ్కీ బహెన్ లబ్దిదారుల జాబితాను జల్లెడ పట్టింది. లబ్దిదారుల సంఖ్యను 2.46 కోట్ల నుంచి 2.41 కోట్లకు తగ్గించింది. అంటే ఐదు లక్షల మంది మహిళలను అనర్హులుగా గుర్తించిందన్న మాట.

అనేక ప్రాంతాలకు చెందిన లబ్దిదారులకు ఇప్పటికీ జనవరి సొమ్మే అందలేదు. అనర్హుల నుంచి సొమ్మును రికవరీ చేసే ఉద్దేశమేమీ లేదని మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి అదితి తత్కరే భరోసా ఇస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక మంత్రిత్వ శాఖ కింద ఒక ప్రత్యేక పద్దును సృష్టించింది. డబ్బు వాపసు ఇవ్వాలని అనుకునే వారు అందులో జమ చేయవచ్చునని చెప్పింది.



'పరీక్షా' కాలం

సాధారణంగా మార్చి అనగానే మనకు గుర్తొచ్చేది వేసవికాలం. విద్యార్థులకు మాత్రం 'పరీక్షా' కాలం. నేటి నుంచి ఇంటర్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. షెడ్యూల్ ప్రకారం ఈనెల ఇరవైఐదు వరకు కొనసాగుతాయి. ఈ పరీక్షలు నడుస్తుండగానే ఇరవై ఒకటి నుంచి ఎస్సెస్సీ ఎగ్జామ్స్ స్టార్ట్ అవుతాయి. ఇవి ఏప్రిల్ నాలుగుతో ముగుస్తాయి. పరీక్షలనగానే విద్యార్థులను సహజంగానే ఒక భయం వెంటా డుతుంది. అనవసరపు ఆందోళన శారీరక, భావోద్వేగ ప్రతికూలతలకు దారితీస్తుంది. ముఖ్యంగా తల్లితండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలపై అతిగా ఆశలు పెట్టుకోవడం, సహచరుల ఫలితాలను చూసి ఆత్మన్యూనతకు గురికావడం సాధారణం. ప్రతికూల ఒత్తిడి పెరిగిన విద్యార్థుల్లో ఏకాగ్రత సడలడం, టెన్షన్ పెరగడం, అనుకున్న స్థాయిలో రాణించకపోవడం జరిగేదే. అంతమాత్రాన జీవితమంతా ఏదో అయిపోయిందనే భ్రమలో వారిని ముంచకూడదు. దీంతో పరీక్షలు సరిగా రాయనివారు, ఫెయిల్ అవుతామేమోనన్న ఆందోళనలో ఉన్నవారు మరింత కుంగుబాటుకు లోనవుతారు. అలాంటి పరిస్థితి రాకుండా చూడాలి.

> ఇటీవల వికారాబాద్‌లో జరిగిన ఓ ఘటన టీచర్ల బాధ్యతారహిత్యాన్ని బహిర్గతపరిచింది. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో జరిగిన టెన్త్‌క్లాస్ ఫేర్‌వెల్ పార్టీలో పెద్దయ్యాక ఏమవుదామనుకుంటున్నావు? అని ఓ బాలికను టీచర్ ప్రశ్నించగా వెటర్నరీ డాక్టర్‌ను అవుతానని బదు లిచ్చింది. 'నీ ముఖానికి డాక్టర్‌వు అవుతావా? మెడికల్ షాపు పెట్టుకుని బతుకు' అని చిన్నతనంగా మాట్లాడటంతో బాలిక స్కూల్ బిల్డింగ్‌పై నుంచి దూకగా కాలు విరిగింది.



నేడు విద్యార్థులు చిన్నచిన్న కారణాలకే దారుణమైన నిర్ణయాలు తీసుకుంటున్నారు. పరీక్షలు తప్పుతామేమోనని, లేదంటే ఫెయిల యామని క్షణికావేశానికి లోనై బలవన్మరణాలకు పాల్పడు తున్నారు. ఎన్నో ఆశలతో కనిపెంచిన తల్లిదండ్రులకు కడుపుకోతను మిగులుస్తున్నారు. గతేడాది ఇంటర్ ఫెయిలయ్యామని ఎనిమిది మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. హాస్టల్ బాత్రూం గదిలో ఉరేసుకుని, రైలుపట్టాలపై పడి, గడ్డి మందుతాగి, సూసైడ్ నోట్‌రాసి ఇలా అర్ధాంతరంగా తనువులు చాలించారు. ఇది అత్యంత బాధాకరం. ఈ చావులన్నింటికీ మూలాన్ని పరిశీలిస్తే మానసిక ఒత్తిడి ఒకటైతే, తల్లిదండ్రులు ఏమంటారోనన్న భయం, యాజమాన్యాల వేధింపులు మరోటి. పోయిన సం వత్సరం అనుశ్రీ అనే విద్యార్థి ఇంగ్లీష్ రావడం లేదని సూసైడ్ చేసుకుని తల్లిదండ్రులకు తీరనివేదన మిగిల్చింది. ఇంగ్లీష్ అనేదే జీవితమా? అది లేకుంటే బతకలేమా? తెలుగులో చదువుకున్న వారికి ఉద్యోగాలు రావా, లేవా? మిమ్మల్ని పెంచిపెద్ద చేసిన తల్లిదండ్రులకు ఎందుకీ శోకం? ఒక్కసారైనా వారి స్థానంలో ఉండి ఆలోచించారా? శివ కుమార్ అనే విద్యార్థి కూడా 'క్షమించండి నాన్న. మీరు నాకోసం ఎన్నో చేశారు. కానీ నేను పరీక్షకు హాజరు కాలేకపోయాను' అని సూసైడ్‌నోట్ రాసి కెనాల్‌లో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

ఎందుకీ అఘాయిత్యం? కారణాలేవైనా ఉండొచ్చు. పరీక్షకు హాజరు కాకపోవడం చనిపోయేంత పెద్దతప్పా? సప్లిమెంటరీ రాసుకోవచ్చు, లేదంటే మరో ఏడాది అను కున్న ఫలితాలు సాధించవచ్చు. రెండు పదులు కూడా నిండని వయసు, అప్పుడే జీవితం అయిపోదు కదా.

లక్ష్యసాధనలో కొందరు తొందరగా, మరికొందరు ఆలస్యంగా చేరుకుంటారు. అంతమాత్రనా తమ జీవితమే వ్యర్థమనే స్థాయికి రావడం, అలా ఆలోచించడం, కొత్తదారుల్ని అన్వేషించకపోవడమే. 'ఏది తనంతట తన దరికి రాదు, శోధించి సాధించాలి' అంటారు శ్రీశ్రీ. మనిషి జీవితంలో ముఖ్యమైన కాలాన్ని సద్వినియోగం చేసుకోవడంతో పాటు సరైనమార్గాన్ని ఎంచుకోవడం కీలకం. చక్కని ప్రణాళికతో పాటు ఒత్తిడికి అధిగమించడం ప్రధానం. మరో అంశం విద్యార్థులను ప్రోత్సహించడం. ఇది ఉపాధ్యాయ, అధ్యాపకుల కర్తవ్యం. ఎందుకంటే, ఇటీవల వికారాబాద్‌లో జరిగిన ఓ ఘటన టీచర్ల బాధ్యతారహిత్యాన్ని బహిర్గతపరిచింది. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో జరిగిన టెన్త్‌క్లాస్ ఫేర్‌వెల్ పార్టీలో పెద్దయ్యాక ఏమవుదామనుకుంటున్నావు? అని ఓ బాలికను టీచర్ ప్రశ్నించగా వెటర్నరీ డాక్టర్‌ను అవుతానని బదు లిచ్చింది. 'నీ ముఖానికి డాక్టర్‌వు అవుతావా? మెడికల్ షాపు పెట్టుకుని బతుకు' అని చిన్నతనంగా మాట్లాడటంతో బాలిక స్కూల్ బిల్డింగ్‌పై నుంచి దూకగా కాలు విరిగింది. దీనికి బాధ్యతెవరిది? సమాజాన్ని ప్రభావితం చేసే వృత్తిలో ఉండి ఇలా అవమానించడం సహేతుకం అనిపించుకోదు.

ఇంకో విషయం విద్యాసంస్థల యాజమాన్యం. పోటీ ర్యాంకులతో తమకే అడ్మిషన్లు ఎక్కువగా రావాలని ఆ భారమంతా విద్యార్థుల మీద వేయడం. విద్యార్థి చురుకుదనంగా ఉండాలంటే ఒక్క చదువే కాదు, ఆటాపా టలతో పాటు ఉల్లాసంగా,ఉత్సాహంగా పెరిగే వాతావరణం కూడా అవసరం. విద్యార్థులను ర్యాంకులు తెచ్చే యంత్రాలుగా చూస్తే వారికి కూడా లైఫ్ అంటే చదువులు, ర్యాంకులు అనే భావన కలుగుతుంది. వీరి ఎదుగుదలలో తల్లిదండ్రులది ముఖ్యపాత్ర. తమ పిల్లలు ఉన్నతమైన చదువులు చదివి పెద్ద ఉద్యోగంలో స్థిరపడాలని కలలు కంటారు. ఫలితాలు తారుమారైతే మాత్రం సహించరు. ఇది వారి పిల్లల్ని దూరం చేసుకోవడమే. ఏం జరిగినా ఫర్వాలేదనే భరోసానివ్వాలి. పరీక్షలనేవి ముగింపు కాదు, అలాగని ప్రారంభమూ కాదు. ఎన్నో అవకాశాలు వస్తుంటాయి, పోతుంటాయి. బాగా రాసినా, రాయకపోయినా ఉండాల్సింది ఆత్మవిశ్వాసం. ఇదిఉంటే చాలు ఈరోజు ఓడినా రేపు గెలుస్తామన్న ఆశ నిన్ను నిరంతరం శ్రమించేలా, తపించేలా చేస్తుంది. నేటి విద్యార్థి లోకానికి మనం ఇవ్వాల్సిందిదే.

సంపాదకీయం

ఉక్రెయిన్‌కు అమెరికా మిలిటరీ సాయం నిలిపివేత!





ఎం కోటేశ్వరరావు
8331013288

అమెరికా అధినేత డోనాల్డ్ ట్రంప్-ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లదిమిర్ జెలెన్‌స్కీ మధ్య ఫిబ్రవరి 28 శుక్రవారం వైట్‌హౌస్‌లోని అధ్యక్షుడి కార్యాలయం ఓవల్ హౌస్‌లో పది నిమిషాల పాటు సాగిన తీవ్ర వాగ్వివాదం యావత్ ప్రపంచాన్ని కుదిపేసింది. రెండవసారి అధికారానికి వచ్చిన వందరోజులు కూడా గడవక ముందే అనేక వివాదాస్పద నిర్ణయాలు, తనకు లొంగని దేశాల వస్తు దిగుమతులపై సుంకాలు విధింపు ప్రకటనలు తెలిసిందే. పదవిని స్వీకరించిన 24 గంటల్లోనే ఉక్రెయిన్ సంక్షోభాన్ని పరిష్కరిస్తానని ప్రకటించాడు. సుంకాల సమస్య వెంటనే అందరికీ కనిపించే ప్రభావం చూపలేదు గానీ 'జోశ్యం చెప్పేబల్లి కుడితి తొట్టిలో పడినట్లు' పరిష్కరిస్తానన్న పెద్ద మనిషి తానే ఒక పెద్ద వివాదంలో ఇరుక్కుపోవటం నిజంగా అనూహ్య పరిణామమే. ఆ ఉక్రోషంతో ఉక్రెయిన్‌కు తాత్కాలికంగా మిలిటరీ సాయాన్ని నిలిపి వేస్తున్నట్లు సోమవారంనాడు ప్రకటించాడు. ఇది వంద కోట్ల డాలర్ల వరకు ఉంటుందని, జెలెన్‌స్కీ ఒప్పందానికి వచ్చేంత వరకు కొనసాగుతుందని అధికారులు వెల్లడించారు. అంతకు ముందు ఆదివారం నాడు లండన్‌లో సమావేశం జరిపిన ఐరోపా పెద్దలు నాలుగు అంశాల శాంతి ప్రతిపాదన గురించి చర్చించారు. తర్వాత బ్రిటన్, ఫ్రాన్సు నేతలు నెల రోజుల కాల్పుల విరమణకు రష్యా ముందు ఒక ప్రతిపాదన పెట్టారు. మొత్తం మీద జెలెన్‌స్కీ బుర్రలో ఏముందో సిఐఏ పసిగట్టలేకపోయిందా? అమెరికా బలవంతంగా ఖనిజాల ఒప్పందాలను రుద్దాలనుకుందా?అహంకారంతో తానే ఊబిలో దిగిందా? అసలేం జరిగింది ?

ఓవల్ ఆఫీసులో అధ్యక్షుడు ట్రంప్, ఉపాధ్యక్షుడు జెడి వాన్స్, జెలెన్‌స్కీ ఆసీనులయ్యారు." శాంతికి దారి మరియు సంపద్వంతం కావటానికి మార్గం బహుశా దౌత్యంలో పాల్గొనటం ద్వారా సాధ్యం కావచ్చు, దాన్నే అధ్యక్షుడు ట్రంప్ చేస్తున్నారు" అని జెడి వాన్స్ అన్నాడు. దాంతో జెలెన్‌స్కీ అందుకొని " ఎలాంటి దౌత్యం, జెడీ మీరు దేని గురించి మాట్లాడుతున్నారు, దాని భావమేమిటి " అన్నాడు. దీంతో మాటా మాటా పెరిగింది. మంచీ మర్యాద లేకుండా అమెరికా మీడియా ముందు వివాదాన్ని సృష్టిస్తున్నారని వాన్స్ అన్నాడు. మిలిటరీతో సమస్యలను ఎదుర్కొంటున్నారని కూడా అన్నాడు. 'యుద్ధ సమయంలో ప్రతి ఒక్కరికీ సమస్యలుంటాయి, మీకంటే చాలా ఉంది, ఇప్పుడు మీకు అవగతం కాదు, కానీ భవిష్యత్‌లో తెలుస్తుందని' జెలెన్‌స్కీ అనటంతో ట్రంప్‌కు మండిపోయింది. 'మాకేం జరుగుతుందో నువ్వు మాకు చెప్పవద్దంటూ' రంకెలు వేశాడు. 'జూదం ఆడటానికి నీ దగ్గర తురుపు ముక్కలేమీ లేవని, లక్షలాది మంది ప్రాణాలతో చెలగాటమాడుతున్నావని' అన్నాడు. 'ఇలాంటి సందర్భాల్లో మంచి కోటు వేసుకొని రావాలని తెలీదా, అసలు కోటు ఉందా?' అని అమెరికన్లు అవమానించారు. అమెరికన్ విలేకరి జెలెన్‌స్కీని కోటు గురించి అడగ్గానే జెడి వాన్స్ నవ్వాడు. యుద్ధం ముగియగానే నేను ధరిస్తాను, బహుశా అది మీరు వేసుకున్నటువంటిది లేదా అంతకంటే మెరుగైంది వేసుకుంటాను అని జెలెన్‌స్కీ సమాధానమిచ్చాడు. వాగ్వాదం తరువాత చివరికి జెలెన్‌స్కీ లేచి వెళ్లిపోయాడు. ముగ్గురిలో పెద్దవాడు ట్రంప్. జెలెన్‌స్కీ-జెడివాన్స్ మధ్య గొడవ ప్రారంభం కాగానే ఉపశమింపచేయాల్సింది పోయి తానే తగాదాకు ఉపక్రమించటం గమనించాల్సిన అంశం. ఉక్రెయిన్ విఫలమైందంటే దాని అర్ధం పుతిన్ విజయం సాధించినట్లు కాదు, అది ఐరోపాకు, అమెరికాకూ వైఫల్యమే అని తర్వాత జెలెన్‌స్కీ అన్నాడు. మొత్తమ్మీద అమెరికన్లు అతి తెలివి ప్రదర్శించినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. రచ్చకు కొద్ది గంటల ముందే ఎక్కువగా మాట్లాడవద్దని అమెరికా జెలెన్‌స్కీకి స్పష్టం చేసిందా? అంటే అవుననే వెల్లడైంది. బహుశా అదే జెలెన్‌స్కీని ప్రేరేపించి ఉన్నట్లు కనిపిస్తోంది. ఓవల్ ఆఫీసుకు రాగానే దక్షిణ కరోలినా రాష్ట్ర రిపబ్లికన్ పార్టీ సెనెటర్ లిండ్సే గ్రాహమ్ జెలెన్‌స్కీతో మాట్లాడుతూ రక్షణ ఒప్పందాల గురించి వాదోపవాదాలకు దిగవద్దని హెచ్చరించినట్లు న్యూయార్క్‌టైమ్స్ పత్రిక పేర్కొన్నది. గ్రాహమ్ స్వయంగా ఆ పత్రికతో ఈ విషయాన్ని చెప్పాడు.

జోర్డాన్ రాజు అబ్దుల్లా ఇటీవల అమెరికా పర్యటన జరిపి ట్రంపుతో భేటీ అయ్యాడు.ఇద్దరూ కలసి పత్రికా గోష్టి నిర్వహించారు. గాజాలోని పాలస్తీనియన్లకు జోర్డాన్‌లో నివాసం కల్పించేందుకు రాజు అబ్దుల్లా అంగీకరించాడంటూ డోనాల్డ్ ట్రంప్ ప్రకటించేశాడు. అక్కడే అది అవాస్తవం అంటే పరువు పోతుందని అనుకున్నాడేమో తమాయించుకొని ట్రంప్ పరువు కాపాడేందుకు అబ్దుల్లా మౌనంగా ఉన్నాడు. తర్వాత అలాంటిదేమీలేదని, తమకు అంగీకారం కాదని కూడా ప్రకటించాడు. అలాగే జెలెన్‌స్కీని ఇరికించాలన్న దుష్టాలోచనతో ట్రంప్ అదే మాదిరి పత్రికాగోష్టి ఏర్పాటు చేశాడు. అయితే అనుకున్నదొకటి, అయ్యింది ఒకటి. జెలెన్‌స్కీ ప్రశ్నించకపోతే తాను ఇబ్బందుల్లో పడతాడు. తమ దేశ రక్షణ హామీ సంగతి ఏమిటని ప్రశ్నిస్తాడని అమెరికన్లు ఊహించలేకపోయారు. దౌత్య మర్యాదలు, సంస్కారాన్ని పక్కనపెట్టి అవమానించటంతో జెలెన్‌స్కీ ఖనిజాల ఒప్పందంపై సంతకాలు చేయకుండానే లేచి వెళ్లిపోయాడు. శాంతి ఒప్పందానికి అంగీకరిస్తేనే తిరిగి రా అని ట్రంప్ ప్రకటిస్తే, మీరు పిలిస్తేనే వస్తా, భద్రతకు హామీనిస్తే ఖనిజాల ఒప్పంద పత్రం మీద సంతకం చేస్తానంటూ బంతిని జెలెన్‌స్కీ అవతలివైపు నెట్టాడు. సోమవారం నాడు లండన్‌లో కెనడాతో సహా పద్దెనిమిది ఐరోపా దేశాల నేతలు సమావేశమై పరిస్థితిని సమీక్షించి 'పాము చావకుండా కర్ర విరగకుండా' అన్నట్లు అమెరికాకు మరింత ఆగ్రహం కలగకుండా, నట్టేట వదిలేదని ఉక్రెయిన్‌కు ఊరట పలుకుతూ ఒక ప్రకటన చేశారు. అవ్వా, బువ్వా రెండూ కావాలంటే కుదరదు అన్నట్లుగా పరిస్థితి ఉంది, ఏం జరగనుందన్నది యావత్ ప్రపంచంలో తలెత్తిన ఆసక్తి. ఎందుకిలా జరిగింది, పరిణామాలు, పర్యవసానాలేమిటి?

ఉక్రెయిన్ శాంతికి హామీ ఇచ్చేందుకు సుముఖంగా ఉన్న కూటమి నాలుగు అంశాలతో ప్రతిపాదన రూపొందించినట్లు బ్రిటన్ ప్రధాని కెయిర్ స్టార్మర్ లండన్ సమావేశం తర్వాత ప్రకటించాడు. ఈ క్రమంలో అమెరికా భాగస్వామి కావాలని కోరుతున్నట్లు, ఈ మేరకు ప్రయత్నాలను ముమ్మరం చేస్తామని కూడా చెప్పాడు."ఈ రోజు మేమ చరిత్ర కూడలిలో ఉన్నాము.దీర్ఘకాలం తర్వాత ఐరోపా ఐక్యత ఇంత ఉన్నత స్థాయిలో ఉండటం చూడలేదు "అన్నాడు. నిజమైన శాంతి, హామీతో కూడిన భద్రతకు అమెరికా సహకారం కోసం ఐరోపాలో మేమంతా ఒక ప్రాతిపదికను కనుగొనేందుకు పని చేస్తున్నామని జెలెన్‌స్కీ చెప్పాడు. నాలుగు అంశాలు ఏవంటే, ఉక్రెయిన్‌కు సహాయం కొనసాగింపు-రష్యా మీద ఆర్థిక ఒత్తిడి పెంపు, శాంతి ఒప్పందం కుదిరితే అది ఉక్రెయిన్ భద్రత, సార్వభౌమత్వాన్ని కాపాడేదిగా ఉండేట్లు చూడాలి-శాంతి చర్చల్లో ఉక్రెయిన్‌కు భాగస్వామ్యం విధిగా ఉండాలి. శాంతి ఒప్పందం కుదిరితే అది భవిష్యత్‌లో ఏదైనా దురాక్రమణను ఎదుర్కొనే విధంగా రక్షణ సామర్ధ్యాలను పెంచాలి. ఉక్రెయిన్ ఒప్పందాన్ని బలపరిచేందుకు, తరువాత శాంతికి హామీగా ఉండేందుకు కలసి వచ్చే వారితో ఒక కూటమిని అభివృద్ధి చేయాలి. స్తంభింప చేసిన రష్యా ఆస్తుల నుంచి వచ్చే వడ్డీ మొత్తం నుంచి 2.4 బిలియన్ డాలర్లను ఉక్రెయిన్ మిలిటరీ అవసరాల కోసం ఇవ్వాలని, ఇది గాక తాము మరో రెండు బిలియన్ డాలర్ల మొత్తాన్ని ఐదువేల గగనతల రక్షణ క్షిపణుల కొనుగోలు రుణం ఇవ్వాలని నిర్ణయించినట్లు బ్రిటన్ ప్రధాని చెప్పాడు. గతం నుంచి తాము పాఠాలు నేర్చుకున్నామని, రష్యా సులభంగా ఉల్లంఘించేందుకు అవకాశమిచ్చే బలహీన ఒప్పందాన్ని తాము అంగీకరించబోమన్నాడు. ప్రతిపాదిత ఐరోపా కూటమిలో ఏయే దేశాలు ఉన్నదీ చెప్పలేదు. ఒప్పందం కుదరాలన్న ట్రంప్‌తో ఏకీభవిస్తున్నామని, దాన్ని అందరం కలసి చేయాలన్నాడు. గత శుక్రవారం జరిగిందాన్ని చూడాలని ఎవరూ కోరుకోలేదని, అమెరికా నమ్మదగిన దేశం కాదంటే తాను అంగీకరించనని కెయిర్ చెప్పాడు. ఐరోపాను తిరిగి సాయుధం కావించటం తక్షణ అవసరమని ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాండెర్ లియాన్ చెప్పగా, ఉక్రెయిన్ ఎంతకాలం ప్రతిఘటిస్తే అంతకాలం మద్దతు ఇవ్వాలని భావించినట్లు నాటో ప్రధాన కార్యదర్శి మార్క్ రూటే చెప్పాడు. సముద్ర, గగనతల దాడులు, మౌలిక సదుపాయాల ధ్వంస దాడులు నెల రోజులు ఆపాలని బ్రిటన్, ఫ్రాన్సు ప్రతిపాదించాయి. అయితే భూతల దాడుల విరమణ అంశం లేదు.

> గాజాలో శాంతి ఒప్పందాన్ని ఏ క్షణంలోనైనా ఉల్లంఘించేందుకు చూస్తున్న ఇజ్రాయిల్‌కు అన్ని రకాలుగా ట్రంప్ మద్దతు తెలుపుతున్నాడు. మధ్య ప్రాచ్యం, పశ్చిమాసియాలో తిష్టవేయటం అమెరికా లక్ష్యం. దానికి పావుగా ఇజ్రాయిల్ ఉంది. ఐరోపాలో పరిస్థితి వేరు. మిత్ర వైరుధ్యం ఉన్నప్పటికీ యావత్ ఐరోపా అమెరికా ప్రభావంలో ఉంది, కొత్తగా అమెరికా కాలూనాల్సిన అవసరం లేదు. నాటో విస్తరణ పేరుతో రష్యా ముంగిట ఆయుధాలతో తిష్టవేయాలని చూసిన అమెరికాకు అనూహ్యంగా ఎదురుదెబ్బ తగిలింది. ఎన్ని ఆయుధాలు, ఎంత డబ్బు అందించినా పుతిన్ సేనలపై ఉక్రెయిన్ గెలిచే అవకాశాలు లేవని స్పష్టమైంది. రష్యా కమ్యూనిస్టు లేదా వామపక్ష శక్తుల పాలనలో లేదు. కమ్యూనిస్టుల పరిభాషలో చెప్పాలంటే అది ఒక బూర్జువా దేశం. అందువలన చైనాకు వ్యతిరేకంగా దాన్ని దగ్గరకు తీసుకోవాలని, చైనాతో ప్రచ్ఛన్న యుద్ధం కొనసాగించాలన్నది అమెరికన్ల తాజా ఎత్తుగడగా కనిపిస్తున్నది.

ఈ పూర్వరంగంలో పరిణామాలు, పర్యవసానాల గురించి రకరకాల చర్చలు మొదలయ్యాయి. జెలెన్‌స్కీ దిగివచ్చేంత వరకు మిలిటరీ సాయాన్ని నిలిపివేసినట్లు ప్రకటించిన పూర్వరంగంలో ఐరోపా ఆ మేరకు భర్తీ చేస్తుందా ? పరిమితంగానే అయినప్పటికీ ట్రంప్ వైఖరిని నిరసిస్తూ అమెరికాలో కొన్ని చోట్ల ప్రదర్శనలు జరిగాయి.అధికార రిపబ్లికన్, ప్రతిపక్ష డెమోక్రటిక్ పార్టీలోనూ భిన్నాభిప్రాయాలు వెల్లడయ్యాయి. ట్రంప్ గద్దె దిగేంత వరకు అమెరికా మిలిటరీ నౌకలకు ఒక్క లీటరు కూడా విక్రయించేది లేదని నార్వే చమురు కంపెనీ హాల్ట్‌బాక్ బంకర్స్ యజమాని ప్రకటించాడు. 2024లో ఈ కంపెనీ మూడు మిలియన్ లీటర్లు విక్రయించింది.అయితే అమెరికాతో తమ సంబంధాలకు ఎలాంటి ఇబ్బంది లేదని నార్వే ప్రభుత్వం ప్రకటించింది. లండన్‌లో సమావేశమైన దేశాలు ఉక్రెయిన్‌కు మద్దతు ఇవ్వాలని సంకల్పం చెప్పుకున్నప్పటికీ అమెరికాతో ఘర్షణకు సిద్ధంగా లేవు. కొందరి విశ్లేషణ ప్రకారం అమెరికా-ఐరోపా మధ్య విభేదం పెరిగిందని, ట్రంప్ వైఖరి యూరోపియన్లను చైనా వైపు మొగ్గుచూపేందుకు దోహదం చేసేదిగా ఉందని గాభరాపడుతున్నారు. కమ్యూనిస్టు సోవియట్ యూనియన్‌కు వ్యతిరేకంగా అమెరికాతో చేతులు కలిపిన ఐరోపా ఇప్పుడు అంతకంటే బలమైన కమ్యూనిస్టు చైనాతో చేతులు కలుపుతుందా ! గాజాలో శాంతి ఒప్పందాన్ని ఏ క్షణంలోనైనా ఉల్లంఘించేందుకు చూస్తున్న ఇజ్రాయిల్‌కు అన్ని రకాలుగా ట్రంప్ మద్దతు తెలుపుతున్నాడు. మధ్య ప్రాచ్యం, పశ్చిమాసియాలో తిష్టవేయటం అమెరికా లక్ష్యం. దానికి పావుగా ఇజ్రాయిల్ ఉంది. ఐరోపాలో పరిస్థితి వేరు. మిత్ర వైరుధ్యం ఉన్నప్పటికీ యావత్ ఐరోపా అమెరికా ప్రభావంలో ఉంది, కొత్తగా అమెరికా కాలూనాల్సిన అవసరం లేదు. నాటో విస్తరణ పేరుతో రష్యా ముంగిట ఆయుధాలతో తిష్టవేయాలని చూసిన అమెరికాకు అనూహ్యంగా ఎదురుదెబ్బ తగిలింది. ఎన్ని ఆయుధాలు, ఎంత డబ్బు అందించినా పుతిన్ సేనలపై ఉక్రెయిన్ గెలిచే అవకాశాలు లేవని స్పష్టమైంది. రష్యా కమ్యూనిస్టు లేదా వామపక్ష శక్తుల పాలనలో లేదు. కమ్యూనిస్టుల పరిభాషలో చెప్పాలంటే అది ఒక బూర్జువా దేశం. అందువలన చైనాకు వ్యతిరేకంగా దాన్ని దగ్గరకు తీసుకోవాలని, చైనాతో ప్రచ్ఛన్న యుద్ధం కొనసాగించాలన్నది అమెరికన్ల తాజా ఎత్తుగడగా కనిపిస్తున్నది. అమెరికా, ఐరోపాల నుంచి ముప్పు ఉంది గనుకనే రష్యా ఒక ప్రత్యర్థిగా ఉంది. అది తొలిగితే వాటితో చేతులు కలపటానికి ఎలాంటి అభ్యంతరమూ ఉండదు. గతంలో జి7 కూటమిని విస్తరించి జి8గా మార్చేందుకు అవకాశమిచ్చినపుడు చేరిన సంగతి, 2006 సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో కూటమి సమావేశాలను కూడా నిర్వహించిన సంగతి తెలిసిందే. తిరిగి అంతలోనే కుట్రల కారణంగా రష్యా ఆ కూటమికి ప్రత్యర్థిగా మారింది. చేతులు కలపాలంటే తేలాల్సిన లెక్కలు చాలా ఉన్నందున, చైనాకు వ్యతిరేకంగా వెంటనే మారుతుందని చెప్పలేము. అయితే ప్రతిదేశం తన ప్రయోజనాలకు పెద్ద పీట వేస్తున్నపుడు అనూహ్య పరిణామాలు జరిగితే, ఏం జరుగుతుందో ఎలా చెప్పగలం! ■

సమాచార కమిషనర్ల నియామకమేది?

పాలనలో పారదర్శకతను జవాబుతారితనాన్ని పెంపొందించ డంతోపాటు ప్రజలకు ప్రశ్నించేతత్వాన్ని నేర్పింది సమాచార హక్కు చట్టం. వ్యవస్థను గాడిలో పెట్టేందుకు మార్గదర్శిగా నిలిచింది. గ్రామపంచాయతీ మొదలుకొని పార్లమెంట్ వరకు ఒక్క దరఖాస్తుతో కావలసిన సమాచారం పొందే హక్కును కల్పించింది. కానీ అమలు చేయాల్సిన అధికార యంత్రాంగం ఒకపక్క చట్టాన్ని చుట్టబండలు చేయడానికి ప్రయత్నిస్తుంటే మరోపక్క ప్రజా సమాచార అధికారులకు మొట్టికాయ వేసి సమాచారం ఇప్పించాల్సిన తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ గత రెండేండ్లుగా సమాచార కమిషనర్లను నియమించడం లేదు. దీంతో సామాన్యుడికి సమాచారం అందడం గగనంగా మారింది.రాష్ట్రంలో సమాచార హక్కు చట్టం 15(1) ప్రకారం సమాచార కమిషన్ 2017 సెప్టెంబర్ 13న ఏర్పడింది. ప్రధాన కమిషనర్‌గా రాజా సదారం కమి షనర్‌గా బుద్ధ మురళిని నియమించారు. 2020 ఆగస్టులో రాజ సదారం పదవి విరమణ పొందడంతో ప్రధాన కమిషనర్‌గా మురళిని నియ మించారు. ఆ తర్వాత 2022 సెప్టెంబర్‌లో కట్టా శేఖర్ రెడ్డి, గుగులోత్ శంకర్ నాయక్, సయ్యద్ ఖలీలుల్లా, నారాయణరెడ్డి మహమ్మద్ అమీర్ కమిషనర్లుగా నియమింపబడ్డారు. 2023 ఫిబ్రవరి 24 నాటికి అందరూ పదవి విరమణ పొం దడంతో సమాచార కమిషన్ ఖాళీ అయింది. ఆ తర్వాత గత ప్రభుత్వం 2023 జూలైలో నోటిఫికేషన్ జారీ చేయగా దాదాపుగా 350 దరఖాస్తులు వచ్చాయి.ఎన్నికలు రావడంతో ఆ ప్రక్రియ అంతటితో ఆగిపోయింది. నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా ఇంతవరకు సమాచార కమిషనర్ల నియామకం గురించి పట్టించుకోవడం లేదు. దీంతో సమాచార కమిషన్లు అప్పీలు ఫిర్యాదులు కొండల్లా పెరిగిపోతున్నాయి. సమాచార కమిషన్ ఖాళీ అయిన తర్వాత ప్రస్తుతం కమిషన్‌లో 10930 అప్పీళ్లు 5635 ఫిర్యాదులు విచారణ కోసం ఎదురుచూస్తున్నాయి.

సమాచారం తెలుసుకోవడం పౌరుల హక్కు. సమాచార హక్కు చట్టం సెక్షన్ 6 కింద దరఖాస్తు చేస్తే సెక్షన్ 7(1) ప్రకారం 30 రోజుల్లో సమాచారం ఇవ్వాలి. కానీ రాష్ట్రంలో సింహభాగం ప్రభుత్వ కార్యాలయాల్లో మొదటి అప్పీల్ చేసిన స్పందన ఉండడం లేదు. అలాగే సమాచార హక్కు చట్టంలోని సెక్షన్4(1) బి అన్నది చట్టానికి గుండెకాయ వంటిది. ఇందులో పదిహేడు అంశాలుంటాయి. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలోని అధికారుల వివరాలు, వారి విధులు నిర్వర్తించాల్సిన బాధ్యతలు, ఆ కార్యాలయానికి వస్తున్న నిధులు వాటి ఖర్చు వివరాలు వీటిని అన్నిటి సంబంధిత ప్రభుత్వ యంత్రాంగమే ప్రజలకు స్వచ్ఛందంగా ఈ పదిహేడు అంశాల ద్వారా తెలియజేయాలి. రాష్ట్రంలో దాఖ లవుతున్న సహ దరఖాస్తుల్లో 60 శాతం ఈ సెక్షన్ పరిధిలో సమాచారం కోరుతూ వస్తున్నవే. కానీ జిల్లా మండల స్థాయిలలో ప్రజా సమాచార అధికారులు 4(1) బి ని సరిగా అమలు చేయడం లేదు. ప్రతి ఏడాది పదిహేడు అంశాలను అప్‌డేట్ చేయడం లేదు. కొన్ని జిల్లాల్లో సమీకృత కలెక్టర్ భవన సముదాయంలోని వివిధ ప్రభుత్వ యంత్రాంగాలు వారి కార్యాలయం ముందు కనీసం స.హ.బోర్డులు కూడా ఏర్పాటు చేయడం లేదంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. సహ చట్టంపై జిల్లాస్థాయిలో మూడు నెలలకు ఒకసారి సమీక్ష చేయాల్సిన అధికారులు అటువైపు దృష్టి సారించడం లేదు. ఉత్తర్వు నంబర్1185 ప్రకారం జిల్లా స్థాయిలో సమాచార హక్కు చట్టం పక్కాగా అమలుపరచడం కోసం అధికా రులు సహోద్యమకారులతో జిల్లా కమిటీలు ఏర్పాటుచేయాలి. కానీ రాష్ట్రంలో ఎక్కడ కూడా జిల్లా కమిటీలు ఇంతవరకు ఏర్పడలేదు. సమాచార కమిషనర్ల నియామకం జరిగి అప్పీళ్లు, ఫిర్యాదులు విచారణకు వచ్చినప్పుడే ప్రజా సమాచార అధికారులు సకాలంలో సమాచారం అందిం చగలుగుతారు. అలాగే జిల్లా స్థాయిలో సమాచార హక్కు చట్టంపై అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ సామాన్యులకు సమాచారం ఇచ్చేలా చూసినప్పుడే సమాచార హక్కు చట్టం మనుగడ సాధ్యం.


- అంకం నరేష్, 6301650324

మూఢ నమ్మకాల్లో మునకలేస్తున్నాం

-సత్య

జనవరి 13నుంచి ఫిబ్రవరి 26 వరకు ప్రయాగ్‌రాజ్ (అలహాబాద్)లో మహా కుంభమేళా, ఫిబ్రవరి 28న జాతీయ సైన్సు దినోత్సవం జరిగింది. మీడియా దేనికి ఎంత ప్రచారమిచ్చింది? కుంభమేళాకు ఇచ్చిన ప్రచారంలో వెయ్యో వంతైనా శాస్త్ర విజ్ఞానం, మూఢవిశ్వాసాలు సంబంధిత లాభనష్టాల గురించి పాఠకులు, వీక్షకులకు చెప్పిందా? కుంభమేళా స్నానాలకు- ప్రవచనాలకు ఎక్కడలేని ప్రాధాన్యత ఇచ్చారు. ప్రభుత్వం చెబుతున్న దాని ప్రకారం 66 కోట్ల మంది గంగ, యమున, అంతర్వాహిని అని చెబుతున్న సరస్వతి నది త్రివేణీ సంగమంలో మునకలేసి స్నానాలు చేశారు.

అమెరికా చాట్ జిపిటి, చైనా డీప్ సీక్‌లో మునిగి తేలుతుంటే మనం గంగలో మునక లేస్తున్నాం. మన వారు డీప్ సీక్ రూపొందించలేక పోవటానికి మన దేశాన్ని విదేశీ పాలకులు ఆక్రమించుకోవటమేనంటూ ఆరెస్సెస్ పత్రిక ఆర్గనైజర్‌లో మతకోణాన్ని జోడించి విశ్లేషణ చేశారు. వేదాల్లోనే అన్నీ ఉన్నాయష అని లొట్టలేసుకుంటూ చెబుతారు. గత పదేండ్లుగా పురాణాల్లో చెప్పిన పుక్కిటి కబుర్లను వల్లె వేస్తున్నారు. మన దేశంలో ఎప్పుడో అవయవ మార్పిడి జరిగిందనటానికి వినాయకుడికి ఏనుగు తొండం అమర్చటమనీ, కృత్రిమ గర్భం ద్వారా జన్మించిన పిల్లలకు ఉదాహరణ కౌరవులనీ, ఎంత మంది ఎక్కినా ఒకరికి చోటుండే పుష్పక విమానాలను రూపొందించారని కాకమ్మ కబుర్లు చెబుతు న్నారు తప్ప వేదాల్లో ఉన్నవాటిని వెలికి తీసింది లేదు. శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలని మన రాజ్యాంగం నిర్దేశించగా దానికి విరుద్ధంగా సిలబస్ నుంచి డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతాన్ని తొలగించారు. మనుషులు బ్రహ్మ ముఖం, కాళ్ల చేతులు, ఇతర భాగాల నుంచి పుట్టారని టీచర్లు చెప్పాలన్నమాట. ఎలాంటి వారి చేతుల్లో చిక్కుకున్నాం! రాజ్యాంగాన్ని దెబ్బ తీయటం అంటే ఇదే. ఇలాంటి పాలకులు సైన్సు గురించి జనానికి ఎందుకు బోధిస్తారు? పరిశోధనలకు నిధులు ఎందుకు కేటాయిస్తారు?



నేషనల్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ రిసర్చ్ ఫౌండేషన్ ఏర్పాటు చేయాలని 2005లో నాటి ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు జాతీయ సైన్సు సలహా మండలి సిఫార్సు చేసింది. 2008లో ఆమోదం తెలిపారు. ఆ మేరకు ఒక చట్టాన్ని చేశారు. తరువాత మోడీ సర్కార్ అనుసంధాన్ నేషనల్ రిసర్చ్ ఫౌండేషన్ (ఎన్.ఆర్.ఎఫ్) పేరుతో 2023లో ఒక చట్టాన్ని తెచ్చింది. అంతకు ముందు ఎన్ని కబుర్లు చెప్పినా ఇక చూడండి అంటూ 2023 నుంచి 2028 కాలంలో 50 వేల కోట్ల రూపాయలతో పరిశోధనలు చేపడతామని చెప్పారు. ఈ మొత్తాన్ని సమీకరించేందుకు ప్రయివేటు, ప్రభుత్వరంగ సంస్థలను ప్రోత్సహిస్తామన్నారు. డెబ్బయి శాతం నిధులు ప్రయివేటు రంగం నుంచి సేకరిస్తామన్నారు. దీనికి ప్రధాన మంత్రే అధ్యక్షత వహిస్తారు. త్వరలో దేశాన్ని అమెరికా, చైనాల సరసన నిలబెడతామంటున్నారు. మహానుభావులు ఊరికే కబుర్లు చెప్పకూడదు కదా! ఆ స్థాయికి చేరటానికి ఒక మార్గం పరిశోధనా రంగానికి పెద్ద మొత్తంలో కేటాయించాలి. ప్రపంచంలో ఈ కేటాయింపు జిడిపిలో సగటున రెండు శాతం ఉంది. మన దేశంలో 2009-10లో గరిష్టంగా 0.82 శాతం ఉండగా అది మోడీ అధికారానికి వచ్చేనాటికి 0.7 శాతానికి తర్వాత 2024-25 ఆర్థిక సర్వే పేర్కొన్నదాని ప్రకారం 0.64 శాతానికి దిగజారింది. ఎన్.ఆర్.ఎఫ్ ద్వారా ఐదేళ్లలో ఏడాదికి పదివేల కోట్ల రూపాయలు కేటాయించాల్సి ఉండగా 2023-24లో రూ.2,000 కోట్లు కేటాయించి తరువాత దాన్ని కేవలం రూ.258.6 కోట్లకు సవరించారు. వీరు దేశాన్ని ఉద్ధరిస్తారు, యువ పరిశోధకులను ప్రోత్సహిస్తారని ఆశించి భజన చేయాలి.

చైనాను త్వరలో అధిగమిస్తామని, ప్రపంచ వస్తు ఉత్పత్తిదారుగా మారతామని కొంత మంది చెబుతుంటారు. మంచిదే, కానీ ఆచరణ ఏమిటన్నది ప్రశ్న.1990 దశకంలో భారత్-చైనా రెండూ కూడా పరిశోధనలకు జీడీపీలో కేటాయించిన మొత్తం 0.7 శాతమే. కానీ నేడు చైనా 2024లో 2.68 శాతం ఖర్చు చేసింది. 2025-26 మన కేంద్ర బడ్జెట్ డాలర్లలో 584 బిలియన్లు కాగా 2024లో చైనా ఒక్క పరిశోధనకు ఖర్చు చేసిన మొత్తమే 496 బిలియన్ డాలర్లు. అర్థం అవుతోందా! కేంద్ర ప్రభుత్వం 2024 నవంబరు 29న పార్లమెంటులో వెల్లడించిన సమాచారం ప్రకారం పదేండ్లలో మన పరిశోధన ఖర్చు జీడీపీలో 0.6-0.7 శాతం మధ్య ఉండగా ఇజ్రాయిల్ 5.4, అమెరికా 3.5 శాతాల చొప్పున ఖర్చు చేస్తున్నాయి. 'మా తాతలు నేతులు తాగారు. కావాలంటే మా మూతులు వాసన చూడండి' అన్నట్లు కబుర్లు చెబితే దేశం ముందుకు పోదు. అన్నీ నెహ్రూయే చేశారు అని చెప్పే పెద్దలు పరిశోధనకు నిధులు పెంచకుండా ఎవరు అడ్డుకున్నారు?

పోనీ మన దేశం పరిశోధనలకు దూరంగా ఉందా అంటే లేదు. గోమూత్రంలో బంగారం ఎంతుంది, పేడలో ఏముంది? అంటూ శోధిస్తున్నారు. సంఘపరివార్ భావజాలానికి అనుగుణంగా ప్రోత్సహిస్తున్నారు. ఉదాహరణకు జన్యు పరిశోధనలు చేసి దేశంలో ఉన్న జనాభాలో 'శు ద్ధమైన జాతి' ఏదో తేల్చేందుకు 2022లో కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వశాఖ నిధులు ఇస్తున్నదనే వార్తలొచ్చాయి. ఇది ప్రమాదకరమని, విరమించాలని జన్యుశాస్త్ర నిపుణులు, చరిత్రకారులు, సామాజిక శాస్త్రవేత్తలు 120 మంది నాడు కేంద్రానికి లేఖ రాశారు. జన్యు చరిత్రను తెలుసుకోవటం అనే కారణాన్ని ప్రభుత్వం చెప్పింది. వివిధ ప్రజా సమూహాల నుంచి గతంలో డిఎన్‌ఏలను సేకరించి చేసిన విశ్లేషణ ప్రకారం అనేకవాటి సమ్మిళితం అని తేలింది. ఫలానా జన్యువులు ఉన్నవారు పరిశుద్ధులు అంటే మిగతావారిని అవమానించే తీర్పు తప్ప సైన్సు కాదు.

ఇలాంటి గురువుల శిష్యులు చేస్తున్నదేమిటి? సంఘపరివార్ ఏర్పాటు చేసిన అనేక సంస్థల్లో ఆరోగ్యభారతి ఒకటి. అది గర్భ విజ్ఞాన సంస్కార్ పేరుతో ఒక ప్రాజెక్టు నడుపుతున్నది. ఆజాను బాహులు, మంచి రంగు, రూపుతో ఉండే పిల్లలను పుట్టిస్తామని అబద్ధాలు చెప్పుకుంది. గుజరాత్‌లో మొదలెట్టి దేశమంతటా దీన్ని విస్తరించేందుకు తలపెట్టారు. అనేక చోట్ల ఈ మేరకు సభలు, సమావేశాలు కూడా నిర్వహిస్తుంటారు. జర్మన్ హిట్లర్ ఆర్య జాతి ఉత్తమమైనదని చెప్పినట్లుగానే ఉత్తమ హిందూజాతిని, హిందూ దేశభక్తులను రూపొందిం చేందుకు ఈ ప్రయత్నాలని జనాలను నమ్మిస్తున్నారు. జర్మన్ కాని సైన్సు పుస్తకాలను 1933లో నాజీలు తగులబెట్టారు. వాటిలో నాజీల భావజాలానికి వ్యతిరేకంగా ఉన్నవాటితో పాటు యూదు రచయితలు రాసినవి ఉన్నాయి.

మనదేశంలో అలాంటి ఉదంతాలు చోటు చేసుకుంటున్నాయి. ఇటీవల హైదరాబాద్‌లో బుక్‌ఫెయిర్‌లో రచయితపై దాడికి పాల్పడ్డారు. నెల్లూరులో, తిరుపతి పుస్తక మహోత్సవంలో కాషాయ మూకలు దాడులకు పాల్పడ్డాయి. అలాగే విశాలాంధ్ర స్టాల్ మీద దాడి చేశారు. చాలా సంవత్సరాల క్రితం హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలో ఉన్న సుందరయ్య విజ్ఞాన కేంద్రం మీద దాడి చేశారు. చరిత్రలో యంత్ర విధ్వంసకుల గురించి చదివాం. కొన్నింటిని నాశనం చేస్తే తరువాత వేలాది యంత్రాలు వచ్చాయి, వస్తాయి. అలాగే పుస్తకాలను అడ్డుకుంటే భావజాల వ్యాప్తి ఆగుతుందా? పురాతన తక్షశిల విద్యాకేంద్రాన్ని ధ్వంసం చేసినంత మాత్రాన మన దేశంలో భావజాల వ్యాప్తి ఆగిందా! అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపాలని చూసే బాపతు గురించి వేరే చెప్పాలా? ఇలాంటి వారు అజ్ఞానాన్ని తప్ప విజ్ఞాన శాస్త్రాలను ప్రోత్సహిస్తారా? పరిశోధన, అభివృద్ధికి నిధులు కేటాయిస్తారా? దేశాన్ని మధ్యయుగాల నాటికి తప్ప ముందుకు తీసుకుపోతారా ? ■

ప్రజా హక్కుల పరిరక్షణకు బలమైన ఉద్యమాలు

దేశంలో పెరిగిన హింస, అణచివేతను ఎదుర్కొందాం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దేశంలో ప్రజా హక్కుల పరిరక్షణకు బలమైన ఉద్యమాలు నిర్వహించాల్సిన అవసరముందని పలువురు వక్తలు సూచించారు. ప్రజా ఉద్యమాల జాతీయ వేదిక 30వ వార్షికోత్సవ జాతీయ సదస్సును మంగళవారం హైదరాబాద్‌లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో "రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని రక్షించడంలో పార్టీలు, ప్రజా ఉద్యమాల పాత్ర" అనే అంశంపై వేదిక నాయకురాలు మేధాపాట్కర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సదస్సులో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజా ఉద్యమకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో పెరిగిన హింస, అణచివేతను ఎదుర్కొందా మని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగ రక్షణకు ఒక్కటిగా నిలబడదామన్నారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రజా ఉద్యమకారులు, రాజకీయ కార్యకర్తలు కలిసి పని చేయాలని సూచించారు. దేశంలో మతోన్మాదం పెరుగుతున్న సమయంలో వివక్ష కూడా పెరుగుతున్నదని తెలిపారు. దేశంలో అసలైన సమస్యలు చర్చకు రానివ్వ కుండా పాలకులు కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ నాయకురాలిగా, సర్వోదయ కార్యకర్తగా తన వంతుగా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. నోరు లేని గిగ్ వర్కర్ల వంటి వారి కోసం జరిగే ఉద్యమాలు ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రంలోనే పరిమితం కాకుండా జాతీయ ఉద్యమంగా మారాలని ఆకాంక్షించారు.

సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు అశోక్ ధావ్లే మాట్లాడుతూ ఆర్‌ఎస్‌ఎస్‌కు వ్యతిరేకంగా పోరాడి విజయం సాధిద్దామని సూచించారు. సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్కేఎం) రైతు వ్యతిరేక నల్లచట్టాలపై చేసిన 13 నెలల పోరాటంలో ప్రజా ఉద్యమాల వేదిక భాగస్వామిగా ఉందని గుర్తుచేశారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలపై, మనువాదం, ఫాసిజానికి వ్యతిరేకంగా ఉద్యమాలను తీవ్రతరం చేద్దామన్నారు. రైతులకు కనీస మద్దతు ధర, పెన్షన్లు తదితర డిమాండ్లను సాధించుకోవాల్సి ఉందని తెలిపారు. నాలుగు లేబర్ కోడ్‌లను ఏప్రిల్ నుంచి కార్మికులపై రుద్దేందుకు కేంద్రం సిద్ధమైందనీ, దానికి వ్యతిరేకంగా కార్మికులు చేపట్టబోయే భారత్ బంద్‌లో ఎస్కేఎం భాగస్వామి అవుతుందని చెప్పారు. ఉద్యమాలతో తిప్పికొట్టిన నల్ల చట్టాలను తిరిగి దొడ్డిదారిన తెచ్చేందుకు మోడీ సర్కార్ ప్రయత్నిస్తున్నదని తెలిపారు.

సీపీఐ జాతీయ నాయకురాలు అనీరాజా మాట్లాడుతూ ఆర్‌ఎస్‌ఎస్ విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. నయా ఆర్థిక విధానాలతో నిర్లక్ష్యానికి గురవుతున్న సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం పోరాడాలని సూచించారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన ఎన్నికల్లో మహిళల హక్కులపై కాకుండా మహిళలకు తాయిలాలు ప్రకటించే దానిపైనే చర్చ జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. సామాజిక ఉద్యమాలకు సీపీఐ ఎప్పుడు అండగా ఉంటుందని చెప్పారు.

టీజేఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ ఉద్యమకారులు - రాజకీయ పార్టీల మధ్య చర్చలు విస్తృతంగా జరగాలని తెలిపారు. అన్ని సమస్యలపై బలమైన ఉద్యమాలు నిర్మాణం కావాలన్నారు. సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ సెంట్రల్ కమిటీ మెంబర్ క్లిఫ్టన్ మాట్లాడుతూ ఫాసిజం పెరిగి దేశంలో అన్ని వర్గాలు బాధితులుగా మారారని తెలిపారు. దేశంలో జనగణన జరగాలనీ, అణగారిన కులాల రిజర్వేషన్లు పెరగాలని అన్నారు. కర్నాటకలో 3 శాతం ఉన్న అగ్రకులాలకు 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలవుతుంటే 97 శాతమున్న బలహీనుల రిజర్వేషన్లు 50 శాతానికి పరిమితం చేశారని విమర్శించారు. 50 శాతం పరిమితిని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ జావెద్ అలీ మాట్లాడుతూ బలమైన ప్రజా ఉద్యమాలతోనే రాజకీయ నిర్ణయాల్లో మార్పులు వస్తాయని తెలిపారు.

మేధా పాట్కర్ మాట్లాడుతూ యూపీఏ హయాంలో ప్రజల హక్కులకు సంబంధించిన అనేక చట్టాలు వచ్చాయని గుర్తుచేశారు. ఆ చట్టాల అమలు కోసం కాంగ్రెస్ పోరాడితే ప్రజలు కాంగ్రెస్ వెంట ఉంటారని తెలిపారు. 2013 భూసేకరణ చట్టం తదితర చట్టాలను ఆమె ఉటంకించారు. ప్రజా ఉద్యమాల జాతీయ వేదిక అన్ని రకాల హింసలకు వ్యతిరేకంగా గళమెత్తుతుందని తెలిపారు. వేదిక నాయకులు విస్సా కిరణ్ మాట్లాడుతూ నదుల పరిరక్షణ కోసం ఒక నమూనా చట్టాన్ని తీసుకురానున్నట్టు తెలిపారు. భూసేకరణ బాధితులకు న్యాయం చేసేలా దేశంలో ఒక కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.



ప్రజాస్వామ్యం, రాజ్యాంగ రక్షణకు ఒక్కటిగా నిలబడదాం : ప్రజా ఉద్యమాల జాతీయ వేదిక 30వ వార్షికోత్సవ జాతీయ సదస్సులో వక్తలు

బలమైన ఉద్యమాలు నిర్మాణం

ప్రజా సమస్యల పరిష్కారం కోసం బలమైన ఉద్యమాలను నిర్మించాలని సదస్సు తీర్మానించింది. నదుల పరిరక్షణ, పర్యావరణ పరిరక్షణతో పాటు మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటాలను తీవ్రతరం చేయనున్నట్టు నాయకులు తెలిపారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ జాతీయ సదస్సులో 22 రాష్ట్రాల నుంచి పాల్గొన్న ప్రతినిధులు ఆయా రాష్ట్రాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించినట్టు తెలిపారు.

ప్రజలను పోలీసులు ఆపడం సమర్థనీయం కాదు

మూసీ ప్రజలను కలిసేందుకు వెళ్లిన మేధాపాట్కర్‌ను పోలీసులు ఆపడం సమర్థనీయం కాదని రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ వ్యాఖ్యానించారు. మేధాపాట్కర్‌నే కాదు... రాజ్యాంగ పరిధిలో ప్రజలందరూ స్వేచ్ఛగా తిరిగే హక్కు కలిగి ఉన్నారని ఆమె గుర్తుచేశారు.

రాజకీయాల్లో యువత రాణించాలి

- 'యంగ్ ఇండియా కీ బోల్' కార్యక్రమంలో శివచరణ్‌రెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

నేటి యువత రాజకీయాల్లోకి రావడమే కాకుండా రాణించాలని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్‌రెడ్డి సూచించారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో నిర్వహించిన 'యంగ్ ఇండియా కీ బోల్ - సీజన్ 5 రాష్ట్రస్థాయి కాంపిటేషన్ నిర్వహించారు. కార్యక్రమాన్ని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్, ఏఐసీసీ సభ్యులు కోట నీలిమా, సీనియర్ జర్నలిస్టు పిల్లలమర్రి శ్రీనివాస్, రాష్ట్ర ఇన్‌చార్జి సురభి ద్వివేది, యంగ్ ఇండియా కీ బోల్ రాష్ట్ర ఇన్‌చార్జి నీతు తదితరులు పర్యవేక్షించారు. నౌక్రి దో నషా నహి అంటూ రాష్ట్ర ఫైనల్ కాంపిటీషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత రాజకీయంగా ఎదుగుతూ వారి వాయిస్‌ను వినిపించేందుకు యంగ్ ఇండియా కీ బోల్ గొప్ప అవకాశమన్నారు. కార్యక్రమం ద్వారా దేశ ప్రజానీకానికి ఎంతో మంది యువతీ, యువకులను పరిచయం చేస్తున్నామని తెలిపారు.

సమాధానాలిచ్చేలా అధికారులను ఆదేశించండి

అసెంబ్లీ స్పీకర్‌కు ఎమ్మెల్యే హరీశ్‌రావు లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



తాను శాసనసభలో అడిగిన ప్రశ్నలకు సమాధానాలిచ్చేలా సంబంధిత అధికారులను ఆదేశించాలని అసెంబ్లీ స్పీకర్‌ను బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు కోరారు. ఈ మేరకు మంగళవారం ఆయన స్పీకర్‌కు లేఖ రాశారు. అసెంబ్లీ బిజినెస్ రూల్స్ 52(1) ప్రకారం, శాసనసభ్యులు అడిగిన నక్షత్రం గుర్తు లేని ప్రశ్నలకు రాతపూర్వక సమాధానాలను సభా టేబుల్‌పై అందుబాటులో ఉంచాల్సి ఉంటుందని ఆ లేఖలో గుర్తు చేసారు. అయితే గడిచిన అసెంబ్లీలో తాను అడిగిన ప్రశ్నలకు ఇప్పటి వరకు సమాధానాలు రాలేదని లేఖలో పేర్కొన్నారు. రాష్ట్ర, నియోజకవర్గం ప్రయోజనాల కోసం అసెంబ్లీలో ప్రశ్నలు అడగటం, సకాలంలో వాటికి సమాధానాలు పొందటం శాసనసభ సభ్యుల హక్కు అని పేర్కొన్నారు.

టైర్ కార్టెల్ దోపిడీపై ఏఐకేఎస్ న్యాయ పోరాటం

నవతెలంగాణ - న్యూఢిల్లీ బ్యూరో

రబ్బరు రైతులకు సంబంధించి టైర్ కార్టెల్ దోపిడీపై అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) న్యాయ పోరాటానికి సిద్ధమైంది. ఎంఆర్‌ఎఫ్, అపోలో, సీఈఏటీ, బిర్లా, జేకే టైర్స్ వంటి టైర్ల కంపెనీలు రబ్బరు రైతులను దోపిడీ చేస్తున్నాయని సుప్రీం కోర్టులో కిసాన్‌సభ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై ఇప్పటికే పోరాడుతున్న రబ్బరు రైతులను ఏఐకేఎస్ అభినందిస్తోందని అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అశోక్ దావలే, విజూ కృష్ణన్ మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నలుగురు రబ్బరు రైతులతో కలిసి ఏఐకేఎస్ కేరళ విభాగం, కేరళ కర్షక సంఘం పిటిషన్ దాఖలు చేసినట్టు వారు తెలిపారు. ప్రముఖ టైర్ తయారీ కంపెనీల కార్టెలైజేషన్‌కు సంబంధించిన తీర్పు పెండింగ్‌లో ఉందని పేర్కొన్నారు. టైర్లలో ప్రధానమైన సహజ రబ్బరు ఉత్పత్తిదారులుగా ఉన్న టైర్ కార్టెల్ అక్రమ కార్యకలాపాల వల్ల రైతులు తీవ్రంగా ప్రభావితమవుతున్నారని తెలిపారు. కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ), కార్టెల్‌ను నడుపుతున్న టైర్ తయారీ కంపెనీల మధ్య కొనసాగుతున్న వ్యాజ్యంలో ఏఐకేఎస్, ఇతర పిటిషనర్లను పార్టీలుగా పరిగణించాలని కిసాన్ సభ సుప్రీంకోర్టును అభ్యర్థించిందని పేర్కొన్నారు.

వైవాహిక లైంగికదాడి నేరంకాదా?

నిర్దోషిగా తేల్చిన చత్తీస్‌గఢ్ హైకోర్టు తీర్పుపై ఐద్వా ఆందోళన

న్యూఢిల్లీ : భార్య ఇష్టానికి వ్యతిరేకంగా భర్త అసహజ రీతిలో లైంగిక దాడి జరిపి, ఆమె మృతికి కారణమైన కేసులో భర్తను నిర్దోషిగా ప్రకటిస్తూ చత్తీస్‌గఢ్ హైకోర్టు ఇచ్చిన తీర్పు పట్ల ఐద్వా తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ కేసులో లైంగిక చర్య వల్ల ఆమె అంతర్గత అవయవాలు తీవ్రంగా గాయపడడంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కొన్ని రోజుల తర్వాత మరణించింది. పోస్టుమార్టం నివేదికలో కూడా ఇదే విషయాలు వెల్లడయ్యాయి. మృతురాలు మరణ వాంగ్మూలాన్ని కూడా నమోదు చేశారు. తన భర్త బలవంతంగా సెక్స్ చేయడంతో తాను తీవ్ర అస్వస్థతకు గురయ్యానని ఆమె స్వయంగా వెల్లడించింది. దాడి జరిగిన మరుసటి రోజే బాధితురాలు తన ఇంటి పక్కనున్నవారికి, బంధువులకు తెలియచేయడంతో వారు ఆమెను ఆస్పత్రిలో చేర్చారు. కానీ ఆమె వాంగ్మూలంలో చిన్న తప్పులు వున్నందుకు ఏకంగా బాధితురాలి వాంగ్మూలం పట్లనే చత్తీస్‌గఢ్ హైకోర్టు సందేహం వ్యక్తం చేసింది. తన ఇష్టానికి వ్యతిరేకంగా భర్త అసహజ రీతిలో లైంగిక దాడి చేశాడని పదే పదే బాధితురాలు చెప్పినప్పటికీ కోర్టు దాన్ని పరిగణనలోకి తీసుకోలేదని ఐద్వా పేర్కొంది. ఈ మేరకు ఒక ప్రకటన జారీ చేసింది. ఐపిసిలోని సెక్షన్ 377 (అసహజ సెక్స్)ను సుప్రీంకోర్టు కొట్టివేయకుండా, పరస్పర సమ్మతితో సెక్స్ జరిపే వారికి ఇది వర్తించదని మాత్రమే చెప్పినప్పటికీ చత్తీస్‌గఢ్ హైకోర్టు మాత్రం ఈ సెక్షన్‌ను తప్పుగా వర్తింపచేసిందని ఐద్వా పేర్కొంది. పైగా అత్యాచారంపై తీసుకువచ్చిన కొత్త సెక్షన్‌కు ఇది పూర్తి విరుద్ధంగా వున్నందున సెక్షన్ 377 వర్తింపచేయలేమంటూ విచిత్రమైన వాదనను తెరపైకి తీసుకువచ్చింది. ఏదేమైనా వైవాహిక లైంగికదాడికి సెక్షన్ 377ను వర్తింపచేయడం సరికాదని పేర్కొంది.



బిఎన్‌ఎస్‌లోని సెక్షన్ 85 (పూర్వపు 498ఎ) వంటి చట్టాలు గృహ హింస ప్రభావాన్ని గుర్తిస్తున్నాయి. శారీరక, మానసిక క్రూరత్వానికి శిక్షించాలనిల పేర్కొంటున్నాయి. ఇళ్లలో హింస, వేధింపులు ఎక్కువైన పక్షంలో విడిగా వుండే హక్కుతో సహా కొన్ని హక్కులను గృహ హింస చట్టం కూడా మహిళలకు ఇచ్చిందని ఐద్వా గుర్తు చేసింది. అందువల్లల వైవాహిక అత్యాచారం మినహాయింపును ప్రభుత్వం తొలగించాలని, భార్యలపై అమ ఆమానుషంగా లైంగిక హింసకు పాల్పడే భర్తలను శిక్షించాలని ఐద్వా డిమాండ్ చేసింది.

పర్యాటక రంగం అభివృద్ధికి ప్రాధాన్యం

ఆదాయం రాని పీపీపీ ప్రాజెక్టులపై సమీక్షించండి : ముందస్తు బడ్జెట్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో పర్యటక రంగాన్ని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి 2025- 26 వార్షిక సంవత్సరానికి సంబంధించిన ఎక్సైజ్, టూరిజం, కల్చర్, ఆర్కియాలజీ శాఖల ముందస్తు బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నూతన టూరిజం పాలసీని తీసుకురావడానికి ప్రభుత్వం చేస్తున్న ఆలోచనకు అనుగుణంగానే బడ్జెట్ ప్రతిపాదనలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. టూరిజం ద్వారా ఆదాయం పెంచుకోవడానికి వనరులు సమృద్ధిగా ఉన్నాయనీ, వాటిని వినియోగంలోకి తీసుకురావడానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎకో, మెడికల్- వెల్‌నెస్, టెంపుల్, ఆధ్యాత్మిక టూరిజం అభివృద్ధి కోసం పర్యటక శాఖ రూపొందించిన ప్రతి పాదనలకు అనుగుణంగా బడ్జెట్లో తగిన ప్రాధా న్యతను ప్రభుత్వం కల్పిస్తుందని చెప్పారు. ప్రభుత్వ, ప్రయివేట్, భాగస్వామ్యం (పీపీపీ) పద్ధతిలో టూరిజం ప్రాజెక్టులను చేపట్టడానికి రాష్ట్రంలో చాలా మంది ఆసక్తిగా ఉన్నారని చెప్పారు. ఇప్పటికే ఈ పద్ధతిలో నడుస్తున్న టూరిజం ప్రాజెక్టుల నుంచి రావాల్సిన ఆదాయం ప్రభుత్వానికి రాని యెడల వాటిని సమీక్షించాలని సూచించారు. ప్రాజెక్టుల వారీగా సమీక్షించి ప్రభుత్వానికి ఆదాయం తీసుకురావడానికి కావలసిన చర్యలను తీసుకోవాలని ఆదేశించారు. హైదరాబాద్ చుట్టూ పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడానికి అటవీ, టూరిజం శాఖలు సమన్వయంతో పని చేస్తే మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. వర్క్‌ఫ్రం హోం పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగులను దృష్టిలో పెట్టుకుని కొత్త ప్రాజెక్టులను తీసుకురావాలని సూచించారు. టూరిజం శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నడుస్తున్న హరిత హోటళ్ల నిర్వాహణ గురించి అడిగి తెలుసుకున్నారు. నష్టాల్లో నడుస్తున్న హోటళ్లను లాభాల బాటలోకి తీసుకురావడానికి అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ రామకృష్ణారావు, టూరిజం ముఖ్య కార్యదర్శి స్మితా సబర్వాల్, కమర్షియల్ టాక్స్ కమిషనర్ సయ్యద్‌అలీ ముర్తుజా రిజ్వీ, ఎక్సైజ్ కమిషనర్ హరికిరణ్ టూరిజం డైరెక్టర్ హనుమంతు జెండగే తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ICICI Bank | బ్రాంచ్ చిరునామా: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్, బొమ్మనహళ్లి హోసూర్ మెయిన్ రోడ్డు, బెంగళూరు-560068.

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న రుణగ్రహీత/లు ఐసిఐసిఐ బ్యాంక్ నుంచి పొందిన రుణాలకు సంబంధించి అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించడంలో విఫలమైన కారణంగా వారి యొక్క రుణాలను నాన్ పెర్ఫామింగ్ అస్సెట్స్ (ఎన్‌పిఎ)గా వర్గీకరించడం జరిగింది. సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం బ్యాంక్ వారి వద్ద ఉన్న వారి యొక్క చివరిగా తెలిసిన చిరునామాలకు నోటీసు పంపడం జరిగింది. ఏదేమైనప్పటికీ, ఇది వారికి చేరకపోయిన కారణంగా ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయనైనది.

క్ర. సం.	రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారుడు పేరు/ (లోన్ అకౌంట్ నెంబర్) & చిరునామా	సెక్యూర్డ్ ఆస్తి యొక్క ఆస్తి చిరునామా/ ఎన్‌ఫోర్స్ చేయాల్సిన ఆస్తి యొక్క వివరాలు	నోటీసు పంపిన తేది/ నోటీసు తేది నాటికి బకాయి ఉన్న మొత్తం	ఎన్‌పిఎ తేది
1.	పోలుకొండ కృష్ణ చైతన్య/ఫ్లాట్ నెం.301, మూడో అంతస్తు, అభిక్య బృందావనం, 4వ వీధి, శ్రీరామ్ నగర్, బ్లాక్ సి, కొండాపూర్, హైదరాబాద్, రంగారెడ్డి, తెలంగాణ, తెలంగాణ,హైదరాబాద్-500084/ LBHYD00006210596 / TBHYD00006195943	షెడ్యూల్-ఎ: ఆస్తికి సంబంధించి ప్లాట్ నెం.108, విస్తీర్ణం 350చ.గ. లేదా 292.60చ.మీ. సర్వే నెం.99(పార్ట్), కొండాపూర్ గ్రామం, శేరిలింగంపల్లి మండలం మరియు జిహెచ్‌ఎంసి సర్కిల్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం మరియు హద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.107,దక్షిణం:ప్లాట్ నెం.109,తూర్పు:ప్లాట్ నెం.103, పడమర: 40 అడుగుల వెడల్పు రోడ్డు. షెడ్యూల్-ఎ: ఆస్తికి సంబంధించి పాక్షికంగా నిర్మాణం పూర్తయిన ఫ్లాట్ నెం.102, మొదటి అంతస్తు, "ఎస్ఎస్ బృందావనం" భవనం, విస్తీర్ణం 1150చ.అ. కామన్ ఏరియా మరియు ఒక కారు పార్కింగ్‌తో పాటుగా దీనితో పాటుగా అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 43.57చ.గ. మొత్తం విస్తీర్ణం 350.0చ.గ. ప్లాట్ నెం.108పై నిర్మించబడిన నిర్మాణం, సర్వే నెం.99(భాగం) కొండాపూర్ గ్రామం, శేరిలింగంపల్లి మండలం మరియు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం మరియు హద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై,దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు:ఓపెన్ టు స్కై, పడమర: కారిడార్,మెట్లు, లిఫ్టు& ఫ్లాట్ నెం.101.	30/12/2024 Rs. 36,89,273.24/-	03/11/2024
2.	షాహెద్‌వుద్దీన్ సయ్యద్/ నాజ్‌నీన్ బేగం/ఫ్లాట్ నెం.207, హ్యాపీ హోమ్స్ ప్యాలస్, బి పిల్లర్ నెం.185, ఉప్పర్‌పల్లి, రాజేంద్రనగర్, హైదరాబాద్, హైదరాబాద్, తెలంగాణ, తెలంగాణ, హైదరాబాద్-500048/ LBHYD00006693683 / TBHYD00006683784	(లోన్ డాక్యుమెంట్‌లోని వివరాల ప్రకారం/ ఆస్తి డాక్యుమెంట్‌లోని వివరాల ప్రకారం ఆస్తికి సంబంధించి ఫ్లాట్ నెం.307(మున్సిపల్ డోర్ నెం.2-4-46/బి/బి/307), (పిటిఐఎన్ నెం.1060202482), మూడో అంతస్తు, హ్యాపీ హోమ్స్ ప్యాలెస్ ప్రెమిసెస్, బ్లాక్ బి, సర్వే నెంబర్లు 26,27,28& 34, సూపర్ బిల్టప్ ఏరియా 611చ.అ. గోడ యొక్క మందంతో పాటుగా కామన్ ఏరియా మరియు టెర్రేస్ యొక్క హక్కులు, అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 24.44చ.గ. స్కూటర్ పార్కింగ్ ఏరియాతో పాటుగా ఎస్-307, విస్తీర్ణం 18 చ.అ. సాగ్‌బౌలి గ్రామం (ఉప్పర్‌పల్లి), జిహెచ్‌ఎంసి, రాజేంద్రనగర్ సర్కిల్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం మరియు హద్దులు: ఉత్తరం:ఫ్లాట్ నెం.308, దక్షిణం: ఫ్లాట్ నెం.306, తూర్పు: కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై.	30/12/2024 Rs. 15,40,583.42/-	27/11/2024
3.	మందన దుర్గా/ మందన సతీష్ కుమార్/ఫ్లాట్ నెం.302, హ్యాపీ హోమ్స్ టవర్, 3వ పిల్లర్ నెం.185, ఉప్పర్‌పల్లి, అత్తాపూర్ ఆర్‌వి రంగారెడ్డి, తెలంగాణ, తెలంగాణ, హైదరాబాద్-500048/ LBHYD00005943026/ LBHYD00005947974	(లోన్ డాక్యుమెంట్‌లోని వివరాల ప్రకారం/ ఆస్తి డాక్యుమెంట్‌లోని వివరాల ప్రకారం ఆస్తికి సంబంధించి రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.302 (మున్సిపల్ డోర్ నెం.2-4-46/11/302), (పిటిఐఎన్ నెం.1060200672), మూడో అంతస్తు, హ్యాపీ హోమ్స్ ప్యాలెస్ ప్రెమిసెస్, బ్లాక్-3, సర్వే నెంబర్లు 35& 36, సూపర్ బిల్టప్ ఏరియా 665చ.అ. గోడ యొక్క మందంతో పాటుగా కామన్ ఏరియా మరియు టెర్రేస్ యొక్క హక్కులు, అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 26.6చ.గ. స్కూటర్ పార్కింగ్ ఏరియాతో పాటుగా ఎస్-.302, విస్తీర్ణం 18 చ.అ. సాగ్‌బౌలి గ్రామం (ఉప్పర్‌పల్లి), జిహెచ్‌ఎంసి, రాజేంద్రనగర్ సర్కిల్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం మరియు హద్దులు: ఉత్తరం: కారిడార్, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఫ్లాట్ నెం.301, పడమర:ఫ్లాట్ నెం.303.	31/12/2024 Rs. 14,21,328.00/-	27/11/2024
4.	అన్నబత్తుల రాజశేఖర్/ అన్నబత్తుల విజయ/ ఇంటి నెం.9-1-54-1-4, ప్రశాంత్ నగర్, ఎన్‌టిఆర్ విగ్రహం దగ్గర, లంగర్ హౌస్,గోల్కొండ, హైదరాబాద్, హైదరాబాద్-500091/ LBHYD00005934694/ LBHYD00006083970/ LBHYD00006419322	(లోన్ డాక్యుమెంట్‌లోని వివరాల ప్రకారం/ ఆస్తి డాక్యుమెంట్‌లోని వివరాల ప్రకారం ఆస్తికి సంబంధించి ఇంటి నెం.9-2/53, ప్లాట్ నెం.53 ఉత్తర భాగం, పిటిఐఎన్ నెం.1260304437, హైదర్‌షాకోటె గ్రామం, సర్వే నెం.34/3, బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, గండిపేట్ మండలం, రంగారెడ్డి, హైదరాబాద్-500091 (విస్తీర్ణం, మొత్తం విస్తీర్ణం 139చ.గ. లేదా 116.2చ.మీ నిర్మిత విస్తీర్ణం 1100చ.అ. హద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.52, దక్షిణం: ప్లాట్ నెం.53/భాగం (దక్షిణ భాగం), తూర్పు: ప్లాట్ నెం.36, పడమర:20'-0" వెడల్పు రోడ్డు.	24/01/2025 Rs. 68,53,407.52/-	04/12/2024
5.	బి.హారిక/18-7-658/62, గౌలిపుర, అయోధ్య నగర్, చార్మినార్, ఫలక్‌నుమ, హైదరాబాద్,హైదరాబాద్-500053/ LBHYD00006369366/ TBHYD00006225629	(లోన్ డాక్యుమెంట్‌లోని వివరాల ప్రకారం/ ఆస్తి డాక్యుమెంట్‌లోని వివరాల ప్రకారం ఆస్తికి సంబంధించి ప్లాట్ నెం.9 దక్షిణ భాగం, సర్వే నెంబర్లు 76 నుంచి 80, బడంగ్‌పేట్ గ్రామం, బండ్లగూడ మండలం, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్, రంగారెడ్డి, జిల్లా ఎస్ఆర్ఓ.ఎల్‌బి నగర్, హైదరాబాద్-501510 (మొత్తం విస్తీర్ణం 199 చ.గ. లేదా 166.38చ.మీ.) మొత్తం విస్తీర్ణం 380చ.గ. దీని యొక్క ఫ్లింత్ ఏరియా 725చ.గ. ఆర్సీసీ పైకప్పుతో కూడిన నిర్మాణం యొక్క పైకప్పు, మిగతా ప్రదేశం యొక్క హద్దులు: ఉత్తరం:ఫ్లాట్ నెం.9 యొక్క ఉత్తర భాగం, దక్షిణం:20' వెడల్పు రోడ్డు, తూర్పు:60' వెడల్పు రోడ్డు, పడమర:ఫ్లాట్ నెం.8 తూర్పుభాగం.	24/01/2025 Rs. 74,50,185.08/-	04/12/2024
6.	చంద్ర శేఖర్ నిర్ని / స్మిత గాజుల/1-4-460/ఎ, సత్య నగర్ కాలనీ, మారుతీ నగర్, సరూర్ నగర్, కెవి రంగారెడ్డి, హైదరాబాద్, హైదరాబాద్-500035/ LBHYD00004736207/ LBHYD00004806561/ LBHYD00005364156	(లోన్ డాక్యుమెంట్‌లోని వివరాల ప్రకారం/ ఆస్తి డాక్యుమెంట్‌లోని వివరాల ప్రకారం ఆస్తికి సంబంధించి ఇంటి నెం.1-4-460/ఎ, ప్లాట్ నెం.85 బ్లాక్ నెం.4, సర్వే నెంబర్లు 77,79, 81 నుంచి 84, భగవతి ఎన్‌క్లేవ్, కొత్తపేట్, జిహెచ్‌ఎంసి పరిధి, ఎల్‌బి నగర్ సర్కిల్, ఉప్పల్ మండలం, మేడ్చల్ మల్కాజ్‌గిరి, హైదరాబాద్-500035(మొత్తం ఏరియా విస్తీర్ణం 200 చ.గ. లేదా 167.2చ.మీ.) హద్దులు:ఉత్తరం:ప్లాట్ నెం.72, దక్షిణం:50' వెడల్పు రోడ్డు, తూర్పు:ప్లాట్ నెం.84, పడమర: ప్లాట్ నెం.86.	27/01/2025 Rs. 81,21,360.40/-	02/12/2024
7.	శ్రీవిద్య శర్మ రాళ్లబండి/ రాళ్లబండి శశిధార శర్మ/ 1-20-291, రోడ్ నెం.9, హనుమాన్ టెంపుల్ దగ్గర, వెస్ట్ వెంకటాపురం, తిరుమలగిరి, హైదరాబాద్-500015, తెలంగాణ, హైదరాబాద్-500015/ LBHYD00005174012/ LBHYD00005511950/ LBHYD00005327710	(లోన్ డాక్యుమెంట్‌లోని వివరాల ప్రకారం/ ఆస్తి డాక్యుమెంట్‌లోని వివరాల ప్రకారం ఆస్తికి సంబంధించి పాక్షికంగా నిర్మాణం పూర్తయిన ఫ్లాట్ నెం.503, ఐదో అంతస్తు, దీని యొక్క ఫ్లింత్ ఏరియా 1150చ.అ. (కామన్ ఏరియా మరియు కారు పార్కింగ్‌తో పాటుగా కలుపుకొని) అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 49.2 చ.గ. లేదా 41.13చ.మీ. (మొత్తం విస్తీర్ణం 738చ.గ.) "అమాన్ తేజ పెరల్" భవనం, ప్లాట్ నెం.21పార్ట్& 22పై నిర్మితమైన నిర్మాణం, సర్వే నెం.22& 23, వార్డు నెం.1 మరియు బ్లాక్ నెం.5, ఓల్డ్ అల్వాల్, అల్వాల్ గ్రామం, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, అల్వాల్ సర్కిల్, కొత్తగా ఏర్పాటైన అల్వాల్ మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, హద్దులు: ఉత్తరం: కారిడార్& మెట్లు, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు:ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై	02/01/2025 Rs. 28,85,830.26/-	05/11/2024
8.	సమైక్య /1-6-102-3/3/డి1, విద్యానగర్, కెఎస్ రెడ్డి మోడల్ స్కూల్ దగ్గర, సూర్యాపేట్, తెలంగాణ, తెలంగాణ, సూర్యాపేట- - 508213 / LBHYD00006699433 / TBHYD00006682335	ఆస్తికి సంబంధించి ప్లాట్ నెంబర్లు 70,71,72& 73, సెక్టర్-1, బి బ్లాక్, సర్వే నెం.135, విస్తీర్ణం 686.00చ.గ. లేదా 573.49చ.మీ. "అల్కాపూర్ టౌన్‌షిప్" నెకనంపూర్ గ్రామం, మణికొండ మున్సిపాలిటీ, గండిపేట్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం మరియు హద్దులు ఉత్తరం:ప్లాట్ నెంబర్లు 26&25, దక్షిణం: 40-0" వెడల్పు రోడ్డు, తూర్పు:30-0" వెడల్పు రోడ్డు, పడమర:30-0" వెడల్పు రోడ్డు, షెడ్యూల్-బి: ఆస్తికి సంబంధించి ఫ్లాట్ పాక్షికంగా నిర్మాణం పూర్తయిన (2బిహెచ్‌కె), ఫ్లాట్ నెం.203, రెండో అంతస్తు, కాలమ్స్ బీమ్స్ మరియు పైకప్పుతోపాటుగా, "టెక్నో ఎన్‌క్లేవ్" నిర్మిత విస్తీర్ణం 1280.0చఅ. (కామన్ ఏరియా మరియు కారు పార్కింగ్ స్థలంతో పాటుగా కలుపుకొని స్టిల్ట్ ఫ్లోర్) దీనితో పాటుగా అవిభ్యాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 39.14చ.గ. (మొత్తం విస్తీర్ణం 686.00చగ.) ప్లాట్ నెంబర్లు 70,71,72& 73, సెక్టర్-1, బి బ్లాక్, సర్వే నెం.135, . "అల్కాపూర్ టౌన్‌షిప్" నెకనంపూర్ గ్రామం, మణికొండ మున్సిపాలిటీ, గండిపేట్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం మరియు హద్దులు: ఉత్తరం:ప్లాట్ నెంబర్లు 202, దక్షిణం:ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: కారిడార్ మరియు మెట్లు.	31/12/2024 Rs. 56,64,050.88/-	01/11/2024
9.	కూర ప్రమోద్/ కూర భూమయ్య/ ఇంటి నెం.3 96, బార్‌దిపూర్, బోధన్, పెంటకలాన్, నిజామాబాద్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, నిజామాబాద్-503235/ LBNZM00005766240/ LBNZM00005777902	(లోన్ డాక్యుమెంట్‌లోని వివరాల ప్రకారం/ ఆస్తి డాక్యుమెంట్‌లోని వివరాల ప్రకారం ఆస్తికి సంబంధించి ప్రస్తుతమున్న ఆర్సీసీ పైకప్పుతో కూడిన నిర్మాణం యొక్క మున్సిపల్ నెం.3-66/1/ఎ/1 (అస్సెస్‌మెంట్ నెం.1044104590) ప్లాట్ నెం.64పై చేపట్టిన నిర్మాణం, బ్లాక్ సి, ఎల్ఐఐఎస్ స్థలం యొక్క సర్వే నెంబర్లు 776, 777, 785, 786,792, 793, 797& 798, బోధన్ తూప్రాన్ పందు శివారు, అచ్చన్‌పల్లి, బోధన్, మండలం: బోధన్, నిజామాబాద్ జిల్లా బోధన్ యొక్క మున్సిపల్ లిమిట్స్ (కొత్తగా మెర్జ్ చేయబడింది) మండలం పరిషత్: బోధన్ మరియు జిల్లా పరిషత్: నిజామాబాద్ (విస్తీర్ణం: 1800చ.గ.) హద్దులు: ఉత్తరం:ప్లాట్ నెం.63-సి, దక్షిణం:20'-0" వెడల్పు రోడ్డు, తూర్పు:36'-0" వెడల్పు రోడ్డు, పడమర:ప్లాట్ నెం.61-సి.	20/01/2025 Rs. 45,24,585.72/-	06/10/2024
10.	యజ్జల విజయ్ సరీవన్/భాను మూర్తి యజ్జల/ 207-209/ఎ, బిఎన్ రెడ్డి నగర్,వనస్థలీపురం, తెలంగాణ, హైదరాబాద్-500070/ LBHYD00006018904/ LBHYD00006020668	(లోన్ డాక్యుమెంట్‌లోని వివరాల ప్రకారం/ ఆస్తి డాక్యుమెంట్‌లోని వివరాల ప్రకారం ఫ్లాట్ నెం.207-209/ ఎ, సర్వే నెం.201/1& 2, విస్తీర్ణం 200చ.గ. లేదా 166చ.మీ సాహెబ్ నగర్ కలాన్, తెలంగాణ రాష్ట్రం, హయాత్‌నగర్, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం, హద్దులు: ఉత్తరం:ప్లాట్ నెం.196-198/డి, దక్షిణం: 30' వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం.204-206/డి, పడమర: ప్లాట్ నెం.207-209/డి.	28/01/2025 Rs. 45,18,768.08/-	03/11/2024
11.	కోల విజేందర్/ కోల రజిత/29-1442/229, లక్ష్మీ నగర్, శ్రీ సాయి నగర్, సైనిక్‌పురి, తెలంగాణ, హైదరాబాద్-500062/ LBHYD00005519973	(లోన్ డాక్యుమెంట్‌లోని వివరాల ప్రకారం/ ఆస్తి డాక్యుమెంట్‌లోని వివరాల ప్రకారం రెసిడెన్షియల్ నివాసం యొక్క ప్లాట్ నెం.7 (పడమటి భాగం) సర్వే నెం.351, విస్తీర్ణం 110చ.గ. లేదా 91.96చ.మీ. దీని యొక్క ఫ్లింత్ ఏరియా 100చ.అ. ఎసిసి పైకప్పుతో కూడిన నిర్మాణం (మొత్తం విస్తీర్ణం 220చ.గ.) బ్లాక్ నెం.1, న్యూ శ్రీనివాస నగర్ కాలనీ, కాప్రా, జిహెచ్‌ఎంసి పరిధి, కాప్రా సర్కిల్& మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, హద్దులు: ఉత్తరం:రోడ్ 20'-0" వెడల్పు, దక్షిణం: ఫ్లాట్ నెం.8, తూర్పు:ప్లాట్ నెం.7 (తూర్పు భాగం), పడమర: రోడ్ 25'-0" వెడల్పు	02/01/2025 Rs. 15,70,931.77/-	03/11/2024
12.	ఎస్ నాగబాబు/ నూకల స్వర్ణ కుమారి/ ఇంటి నెం.7-24/బి, సుభాష్ నగర్, రామాలయం టెంపుల్ దగ్గర, సుభాష్ నగర్, రామాలయం టెంపుల్ దగ్గర, కుతుబుల్లాపూర్ ఐడిఎ జీడిమెట్ల, రంగారెడ్డి, హైదరాబాద్-500055/ LBHYD00005156791	(లోన్ డాక్యుమెంట్‌లోని వివరాల ప్రకారం/ ఆస్తి డాక్యుమెంట్‌లోని వివరాల ప్రకారం ప్లాట్ నెం.68/ భాగం (పడమటి భాగం), విస్తీర్ణం 155.55చ.గ సర్వే నెంబర్లు 8/ఎ, 10, 23/ఎ, 23/బి, 24 మరియు 226/బి, అతివెల్లి గ్రామం యొక్క స్టేషన్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం. మరియు హద్దులు:ఉత్తరం: 30' వెడల్పు రోడ్డు, దక్షిణం: ఫ్లాట్ నెం.67, తూర్పు: ప్లాట్ నెం.68/ భాగం, పడమర: ప్లాట్ నెం.65.	03/01/2025 Rs. 9,67,210.41/-	06/11/2024
13.	కరుణాకర్ మహేశ్వరం/ఎదికోజు దివ్యశ్రీ/ ఇంటి నెం.1-11-197ఎ మరియు బి, అరిహంత్ ఆశ్రయ్, అపార్ట్‌మెంట్స్, ఫ్లాట్ నెం.103, శామ్‌లాల్ బిల్డింగ్స్, బేగంపేట్, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ దగ్గర, హైదరాబాద్, తెలంగాణ, హైదరాబాద్-500016/ LBHYD00005231225	షెడ్యూల్-ఎ : ఆస్తికి సంబంధించి స్థలం యొక్క విస్తీర్ణం 9,680చగ. సర్వే నెం.92/బి మరియు 100/సి, నిజామ్‌పేట్ గ్రామం, నిజామ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్, బాచుపల్లి మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ మరియు హద్దులు: తూర్పు: సర్వే నెంబర్లు 92/ఎ మరియు 100 పార్ట్ లోని స్థలం, పడమర: సర్వేనెం. 95/ మరియు 100 పార్ట్‌లోని స్థలం, ఉత్తరం: 40' వెడల్పు రోడ్డు మరియు ఫ్లాట్ నెం.8 బృందావనం హిల్స్, దక్షిణం: సర్వే నెం.100 భాగం. షెడ్యూల్-బి : ఆస్తికి సంబంధించి రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్ యొక్క పాక్షికంగా నిర్మాణం పూర్తయిన ఫ్లాట్ నెం.బి-306, మూడో అంతస్తు, బ్లాక్-బి, రెసిడెన్షియల్ కాంప్లెక్స్ "సుజా ఎలిసియన్" భవనం నిర్మిత విస్తీర్ణం 1066చ.అ. (కామన్ ఏరియాతో పాటుగా) సింగిల్ కారు పార్కింగ్ మరియు దీని యొక్క విస్తీర్ణం 120చ.అ. రెండింటిని కలుపుకొని అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 52చ.గ. లేదా మొత్తం స్థలం యొక్క విస్తీర్ణం 9,680చగ. సర్వే నెం.92/బి మరియు 100/సి, నిజామ్‌పేట్ గ్రామం, నిజామ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్, బాచుపల్లి మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ మరియు హద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: కారిడార్, ఉత్తరం: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు డక్ట్.	21/01/2025 Rs. 25,59,277.38/-	01/09/2024
14.	కంభమెట్ వెంకటక్రిష్ణ/ కె. అరుణ/ 13-1-241/104, ప్లాట్ నెం.168, బృందావన్, అర్కేడ్ మోతి నగర్, శివా రెడ్డి స్వీట్ షాపు దగ్గర, తెలంగాణ, హైదరాబాద్-500018/ LBHYD00006269912	ఆస్తికి సంబంధించి ఇంటి నెం.12-1-7/4 (పిటిఐఎన్ నెం.1031201751) ఫ్లాట్ నెం.34 తూర్పు భాగం, విస్తీర్ణం 177.78చ.గ. లేదా 148.64చ.మీ. దీని యొక్క ఫ్లింత్ ఏరియా గ్రౌండ్ ఫ్లోర్ ఏరియా 800 సిఐఎల్, మొదటి అంతస్తు విస్తీర్ణం 1000 చ.అ. మొత్తం ఫ్లింత్ ఏరియా 1800చ.అ. సర్వే నెం.20, బండ్లగూడ గ్రామం, ఉప్పల్ రెవెన్యూ గ్రామం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, జిహెచ్‌ఎంసి పరిధి, ఎల్‌బి నగర్ సర్కిల్, సబ్-రిజిస్ట్రార్ ఉప్పల్ జ్యూరిస్డిక్షన్ మరియు హద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం.40, దక్షిణం:20' వెడల్పు రోడ్డు, తూర్పు: ఫ్లాట్ నెంబర్లు 33 మరియు 36, పడమర: ఫ్లాట్ నెం.34 యొక్క భాగం మరియు ప్రత్యేకంగా ప్లాన్‌లో ఎరుపు వర్ణంలో చూపబడింది అనెక్షర్-1 పైకప్పు యొక్క స్వభావం: స్థలం యొక్క విస్తీర్ణం: 177.78చ.గ. ఫ్లింత్ ఏరియా :800చ.అ. గ్రౌండ్ ఫ్లోర్ విస్తీర్ణం 1000చ.అ. మొదటి అంతస్తు మరియు మొత్తం విస్తీర్ణం 1800 చఅ. ఆస్తి యొక్క విలువ: రూ.69,05,000/-	03/12/2024 Rs. 66,64,007.34/-	08/10/2024
15.	వెంకటేష్ అర్వూరి/ అర్వూరి సరిత/ ఇంటి నెం.5-32/2, కోరుట్ల మండలం, చిన్నమెట్‌పల్లి, జగిత్యాల, తెలంగాణ, కరీంనగర్-505453/ TBHYD00006676743	(లోన్ డాక్యుమెంట్‌లోని వివరాల ప్రకారం/ ఆస్తి డాక్యుమెంట్‌లోని వివరాల ప్రకారం ఇంటి నెం.5-33/ఎ/1 (పిటిఐఎన్ నెం.1230120425) ఫ్లాట్ నెం.33, సర్వే నెం.402,403, 404, 405 మరియు 406, పామ్ మెడోస్ అభయా స్కూల్, గుండ్ల పోచమ్మ గ్రామం మరియు మున్సిపాలిటీ, మేడ్చల్ మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, రంగారెడ్డి, తెలంగాణ, రంగారెడ్డి-500043 (విస్తీర్ణం 191.2చ.గ. లేదా 159.84చ.మీ. దీని యొక్క ఫ్లింత్ ఏరియా 1168చ.అ. గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తు మరియు 183చ.అ. రెండో అంతస్తు, మొత్తం ఫ్లింత్ ఏరియా 2546చ.అ. ఉత్తరం: ప్లాట్ నెం.34, దక్షిణం: సౌకర్యాలు, తూర్పు: పొరుగువారి స్థలం, పడమర: 30'-0" వెడల్పు రోడ్డు.	27/01/2025 Rs. 1,30,88,538.18/-	09/12/2024

సబ్‌స్టిట్యూటెడ్ విధానాల ద్వారా నోటీసులు పంపేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడం జరిగింది. పైన పేర్కొన్న రుణగ్రహీత/లు/ మరియు/లేదా వారి యొక్క హామీదారులకు (వర్తింపదగినట్టయితే) ఇందుమూలంగా కోరడమేమనగా నోటీసు ప్రకటన తేదీ నుంచి బకాయి ఉన్న మొత్తాన్ని 60 రోజులలోపు తిరిగి చెల్లించాలి, ఒకవేళ నిర్దిష్ట గడువులోపు బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమైనట్టయితే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేయనైనది.

తేది:05, మార్చి, 2025, ప్రదేశం:హైదరాబాద్ | అధీకృత సంతకందారు, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్



హోరాహోరీ

- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఫలితాల్లో ముగ్గురు అభ్యర్థుల మధ్యే పోటీ
- నాలుగు రౌండ్లు పూర్తయ్యేసరికి వారి మధ్య తేడా 5 వేల ఓట్లే
- ముందంజలో బీజేపీ, తరువాతి స్థానాల్లో కాంగ్రెస్, బీఎస్పీ
- ఆ తర్వాత కమలం, హస్తం మధ్యే పోటీ
- మొదటి ప్రాధాన్యతలో ఏ ఒక్కరికీ రాని మ్యాజిక్ ఫిగర్
- రెండో ప్రాధాన్యతపైనే అభ్యర్థుల ఆశలు

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల్లో ముగ్గురు ప్రధాన అభ్యర్థుల నడుమ పోటీ హోరాహోరీగా సాగుతోంది.

తొలి రోజు సోమవారం చెల్లని ఓట్లను తొలగించిన అధికారులు చెల్లే ఓట్ల లెక్కింపును మంగళవారం ఉదయం 10 గంటల నుంచి ప్రారంభించారు. మొత్తం లెక్కించాల్సిన ఓట్లు 2,24,000కాగా.. ఇప్పటివరకు నాలుగు రౌండ్లలో 84వేల ఓట్లు లెక్కించారు. అయితే నాలుగో రౌండ్ పూర్తయ్యే సరికి బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి ముందు వరుసలో ఉండగా.. కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డి తర్వాతి స్థానంలో, బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ మూడోస్థానంలో ఉన్నారు. మొత్తం 21 టేబుళ్లలో లెక్కిస్తున్న అధికారులు టేబుల్‌కు వెయ్యి చొప్పున ఒక్కో రౌండ్‌లో 21వేల ఓట్ల లెక్కలు తీస్తున్నారు. ఇందులో ప్రతి రౌండ్‌కూ ముగ్గురి మధ్య కేవలం 5వేల చొప్పున ఓట్ల తేడానే కొనసాగింది. మొత్తం ఓట్లు 2.24 లక్షల ఓట్లు కాగా.. ఒక వ్యక్తికి మ్యాజిక్ ఫిగర్ 1.12 లక్షల ఓట్లు రావాల్సి ఉండగా.. మొదటి ప్రాధాన్యత ఓట్లలో ముగ్గురూ తలపడుతున్నారు.

నాలుగు రౌండ్లు పూర్తయ్యే సరికి..

సోమవారం ఉదయం 10గంటల నుంచి అధికారులు మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు ప్రారంభించారు. తొలిరౌండ్ పూర్తయ్యే సరికి బీజేపీకి 6712, కాంగ్రెస్‌కు 6676, బీఎస్పీకి 5867 ఓట్లు మొదటి ప్రాధాన్యత కింద వచ్చాయి. వీరి దరిదాపుల్లో కూడా మిగతా ఏ అభ్యర్థులు కూడా ఓట్లు సాధించలేకపోయారు. రెండో రౌండ్‌లో బీజేపీకి 7979, కాంగ్రెస్‌కు 6522, బీఎస్పీకి 4927 వచ్చాయి.

మూడో రౌండ్‌లో బీజేపీకి 8619, కాంగ్రెస్‌కు 5614, బీఎస్పీకి 5086 ఓట్లు పోలయ్యాయి. రాత్రి 10గంటల వరకు నాలుగో రౌండ్ పూర్తికాగా.. ఈ రౌండ్‌లో బీజేపీకి 7807, కాంగ్రెస్‌కు 6544, బీఎస్పీకి 5271 ఓట్లు వచ్చాయి. మొత్తంగా నాలుగు రౌండ్లు పూర్తయ్యేసరికి బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డికి 31,117, కాంగ్రెస్ అభ్యర్థి వి.నరేందర్‌రెడ్డికి 25,356, బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు 21,151 ఓట్లు వచ్చాయి. మొత్తంగా నాలుగు రౌండ్ల ఫలితాల సరళి పరిశీలిస్తే ముగ్గురు అభ్యర్థుల నడుమ సుమారు 5వేల చొప్పున ఓట్ల తేడా కొనసాగుతోంది. అయితే మ్యాజిక్ ఫిగర్ 1.12లక్షల ఓట్లు సాధించాల్సి ఉండగా.. ఏ ఒక్కరికీ ఆ మొత్తంలో ఓట్లు వచ్చే అవకాశం కనిపించడం లేదు. ఈ ఫలితాల లెక్కింపు బుధవారం అర్ధరాత్రి వరకూ కొనసాగే అవకాశం కనిపిస్తోంది. ఎలిమినేషన్ ప్రక్రియ ప్రారంభమై రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు వచ్చే సరికి ఈ ముగ్గురు అభ్యర్థుల్లో ఎవరికి భవితవ్యం కలిసొస్తుందో మరో రెండురోజులు వేచి చూడాల్సిందే!

ఆ రెండూ చారిత్రాత్మక నిర్ణయాలే

- మెదక్ లోక్‌సభ నియోజకవర్గ సమీక్షలో మహేష్‌కుమార్‌గౌడ్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కులగణన సర్వే, ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నదని టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ చెప్పారు. ఇది దేశానికి ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో నిర్వహిం చిన మెదక్ లోక్‌సభ నియోజకవర్గం కాంగ్రెస్ నేతలతో ఆయన సమీక్షించారు. ఏఐసీసీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, మంత్రులు కొండా సురేఖ, దామోదర రాజనర్సింహ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, డీసీసీ అధ్యక్షులు, పోటీ చేసిన అభ్యర్థులు, పార్టీ అనుబంధ సంఘాల చైర్మెన్లు పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ 14 నెలల ప్రజాపాలనలో నియోజకవర్గ పరిధిలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

సంస్థాగతంగా పార్టీ నిర్మాణం, కమిటీల ఏర్పాటు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై దిశానిర్దేశం చేశారు. పాత, కొత్త నేతల మధ్య సమన్వయం లోపించకుండా చూడాలన్నారు. ఐక్యతతో ముందుకు సాగాలని హితవు పలికారు. పార్టీ లైన్ దాటితే ఎంతటి వారైనా చర్యలు తప్పవని హెచ్చరించారు. నియోజకవర్గ ఇన్‌చార్జీలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. అందరినీ కలుపుకుపోవాలని సూచించారు. నియో జకవర్గ ఎమ్మెల్యేలు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు. ఆ తర్వాత మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గం సమీక్ష నిర్వహించారు.

సహాయక చర్యల్లో పురోగతి

(మొదటిపేజీ తరువాయి)

చేయకపోవడం వల్లే సొరంగంలో కూలిన మట్టి, రాళ్లను బయటకు పంపలేకపోయారు. ప్రధానంగా జీపీఆర్ ద్వారా మెత్తటి ఆనవాళ్లను (కార్మికులుగా భావించారు) గుర్తించి మొదలుపెట్టిన తవ్వకాలు వృథా అయ్యాయి. సుమారు 10 అడుగుల లోతు మట్టిని తవ్వి రాళ్లను తొలగించినా కార్మికుల ఆనవాళ్లు కనిపించలేదు. దీంతో జీపీఆర్ ప్రయోగం విఫలమైనట్టేనని తెలుస్తోంది. టీబీఎం మిషన్ ముందు, వెనుక ఉన్న మట్టిని తొలగించడానికి కన్వేయర్ బెల్ట్ పూర్తిగా సహకరిస్తుంది. దీని ద్వారా గంటకు 800 టన్నుల మట్టిని బయటకు పంపొచ్చు. ప్రమాదం జరిగిన 11 రోజుల అనంతరం మంగళవారం కన్వేయర్ బెల్ట్‌కు మరమ్మతులు పూర్తవ్వడంతో కార్మికులను వెలికి తీసే పనికి ముందడుగు పడినట్టయ్యింది. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్‌పై టన్నెల్ ఇన్ లెట్ ఆఫీస్ వద్ద మంగళవారం డిజాస్టర్ మేనేజ్‌మెంట్ స్పెషల్



చీఫ్ సెక్రెటరీ అరవింద్ కుమార్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీక్షా సమావేశం నిర్వహించారు. సొరంగంలో జరుగుతున్న సహాయక చర్యలపై డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫైర్ సర్వీసెస్ డిజిపి నాగిరెడ్డి, టీఎస్ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఆలీ, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, కల్నల్ పరీక్షిత్ మెహ్రా, ఎన్డీఆర్ఎఫ్ అధికారి ప్రసన్న, హైడ్రా, సింగరేణి మైన్స్ రెస్క్యూ, ఎస్డీఆర్ఎఫ్ అధికారి, ఫైర్ సర్వీసెస్, దక్షిణ మధ్య రైల్వే ప్లాస్మా కట్టర్స్, ర్యాట్ మైనర్స్, ప్రతినిధులు పాల్గొన్నారు.

టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్ పురోగతి, ఎదురవుతున్న సవాళ్లు, మైనింగ్, ఫైర్ సర్వీసెస్ బృందాల కృషి, ర్యాట్ మైనింగ్ ప్రత్యేకతలు, ప్లాస్మా కట్టర్స్ వినియోగం వంటి అంశాలపై సమీక్షించారు. రెస్క్యూ చర్యలను వేగవంతం చేయడం, టీమ్‌ల మధ్య సమన్వయం పెంచడం వంటి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కన్వేయర్ బెల్ట్‌ను పునరుద్ధరించిన కారణంగా గంటకు 800 టన్నుల మట్టిని బయటకు తీసుకురాగలమని అధికారులు వెల్లడించారు. గ్రౌండ్ పేనిట్రేటింగ్ రాడార్ ద్వారా గుర్తించిన ప్రదేశాల్లో తవ్వకాలు జరుగుతున్నాయని, కన్వేయర్ బెల్ట్ సిద్ధంగా ఉండటంతో వీలైనంత త్వరగా మట్టిని బయటకు పంపించే ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. రెండు ఎస్కలేటర్లను సిద్ధం చేసినట్టు చెప్పారు. టన్నెల్ బోరింగ్ మిషన్ చివరి భాగాలను గ్యాస్ కట్టర్‌తో తొలగించి లోకో ట్రైన్ ద్వారా బయటకు తీసుకురానున్నారు. నీటిని ఎప్పటికప్పుడూ పంపుల ద్వారా బయటకు పంపిస్తున్నట్టు వివరించారు.

సహాయక చర్యలు వేగవంతం

బాదావత్ సంతోష్, జిల్లా కలెక్టర్

సొరంగం ప్రమాదంలో సహాయక చర్యలను ముమ్మరం చేశాం. మంగళవారం భారీ యంత్రం కన్వేయర్ బెల్ట్‌ను పునరుద్ధరించడంతో గంటకు 800 టన్నుల మట్టిని బయటకు తీసుకురాగలమని అధికారులు వెల్లడించారు. ఢిల్లీ నుంచి నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ ప్రతినిధుల బృందం సహాయంతో టన్నెల్ సహాయక చర్యలు వేగవంతం చేశాం.

జీపీఆర్ గుర్తించిన ప్రదేశాల్లో ఇనుప రాడ్లు

సొరంగంలో ప్రమాదం జరిగి 11రోజులైనా ఎనిమిది మంది కార్మికుల ఆచూకీ కానరాలేదు. మూడ్రోజుల కిందట జీపీఆర్ స్కాన్ ద్వారా కార్మికుల ఆనవాళ్లు లభించాయని నిపుణులు తెలిపారు. మంగళవారం నాటికి స్కాన్ చేసిన ఐదు ప్రదేశాల్లో మట్టిని తవ్వారు. 8 నుంచి 10 అడుగుల లోతు మట్టిని, రాళ్లను తొలగించారు. చివరకు జీపీఆర్ స్కాన్ చేసిన ప్రదేశంలో ఇనుప రాడ్లు ఉన్నాయని నివేదిక వచ్చింది. దీంతో జీపీఆర్ ద్వారా నాలుగు రోజులుగా చేసిన శ్రమ ఫలించ లేదు. ముఖ్యంగా మట్టి పడే సమయంలో కార్మికులు టీబీఎం మిషన్ దగ్గర ఉంటే మిషన్‌లోనికి వెళ్లి సురక్షితంగా ఉన్నారేమోనన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే, టీబీఎం మిషన్ దగ్గర మట్టిని తవ్విన కొద్దీ గుట్ట కూలినట్టు మట్టి, నీరు వస్తున్నాయి. దీంతో రెస్క్యూ టీమ్‌లు చాలా జాగ్రత్తగా సహాయక చర్యలు చేపడుతున్నాయి.

బీజేపీ, టీఎంసీ మైత్రితో ప్రజాస్వామ్య హక్కులపై దాడులు



- లఖింపూర్ ఘటనను తలదన్నేలా జాదవ్‌పూర్ ఘటన : ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగరాజు

నవతెలంగాణ- సిటీబ్యూరో

పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో బీజేపీ, టీఎంసీ మైత్రితో ప్రజాస్వామ్య హక్కులపై దాడులు చేస్తున్నారని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.నాగరాజు అన్నారు. కలకత్తాలోని జాదవ్‌పూర్ యూనివర్సిటీలో సమస్యలు పరిష్కరించాలని, విద్యార్థి సంఘానికి ఎన్నికలు నిర్వహించాలని నిరసన తెలిపిన విద్యార్థులు, ఉపాధ్యాయులపైకి విద్యాశాఖ మంత్రి బ్రాత బసు కాన్వాయ్‌ను పోనిచ్చి గాయపరచడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇది లకింపూర్‌లో రైతులపైకి బీజేపీ నేత కారును ఎక్కిచ్చిన ఘటనను తలదన్నేలా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం హైదరాబాద్ నారాయణ గూడ సెంటర్‌లో నిరసన తెలిపి, బెంగాల్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో రైతు ఆందోళన నేపథ్యంలో లఖింపూర్ ఖేరీలో రైతులపైకి కాన్వాయ్ ముందుకు కదిలించి బీజేపీ ఎలాగైతే ప్రాణం తీసిందో.. అదే తరహాలో బెంగాల్ విద్యాశాఖ మంత్రి జాదవ్‌పూర్ యూనివర్సిటీలో విద్యార్థుల పైకి కాన్వాయ్ ముందుకు కదిలించి తీవ్రంగా గాయపరిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బెంగాల్ టీఎంసీ ప్రభుత్వం కనీసం ప్రజాస్వామ్యం లేకుండా, విద్యార్థి సంఘాల ఎన్నికలు రద్దు చేయాలనే కుట్రతో నిర్లక్ష్యం చేసిందన్నారు. సమస్యలు పరిష్కరించకుండా.. విద్యార్థుల సమస్యపై మాటాడానికి ప్రతినిధులను ఎన్నుకునే హక్కులు లేకుండా చేస్తోందన్నారు.

విద్యార్థుల, ఉపాధ్యా యులు కలిసి ఆందోళనలు చేస్తుంటే అణచి వేయడానికి పూనుకుంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసు, పారా మిలటరీ ఉపయో గించి, విద్యార్థులపై కేసులు నమోదు చేసి క్యాంప స్‌లో భయానక పరిస్థితి సృష్టించిందని చెప్పారు. తక్షణమే ఈ ఘటనపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందించాలని, విద్యాశాఖ మంత్రిని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లెనిన్ గువేరా, అశోక్ రెడ్డి, ఉపాధ్యక్షులు రమ్య, నాగేందర్, స్టాలిన్, సహాయ కార్యదర్శులు శ్రీమాన్, జిల్లా కమిటీ సభ్యులు సుష్మా నవీన్, సాగర్, అఖిల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

'గాంధీ' వైద్యులపై మంత్రి సీరియస్

డుమ్మా డాక్టర్లకు నోటీసులివ్వాలని ఆదేశాలు

- ఐవీఎఫ్ సేవల్లో జాప్యంపై అసంతృప్తి
- డాక్టర్లు, ఆర్ఎంఓలు గైర్హాజరైతే సహించం : వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ
- సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రిలో ఆకస్మిక తనిఖీలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

గాంధీ ఆస్పత్రి డాక్టర్లపై వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సీరియస్ అయ్యారు. ముందస్తు సమాచారం లేకుండా డ్యూటీకి గైర్హాజరైన డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రిలో మంత్రి దామోదర రాజనర్సింహ మంగళవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. నేరుగా ఔట్ పేషెంట్ వార్డుకు వెళ్లి రోగులతో మాట్లాడారు. డాక్టర్ల అటెండెన్స్ షీట్ తెప్పించుకుని పరిశీలించారు. ఓపీలో ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు లేకపోవడంపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. డుమ్మా డాక్టర్లకు షోకాజ్ నోటీసులిచ్చి వివరణ తీసుకోవాలని డీఎంఈ, హాస్పిటల్ సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. గాంధీలో ఓపీ, ఐపీ, ఎంసీహెచ్, ఐవీఎఫ్, ఓపీ డయాగ్నస్టిక్ సర్వీసెస్, స్కానింగ్ వార్డులను మంత్రి పరిశీలించారు. ఐవీఎఫ్ సేవల్లో జాప్యంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. సంబంధిత డాక్టర్లకు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని డీఎంఈని ఆదేశించారు. విధులకు గైర్హాజరైన డాక్టర్లపై చర్యలుంటాయనీ, డాక్టర్లు, ప్రొఫెసర్లు, ఆర్ఎంఓలు డుమ్మా కొడితే ఉపేక్షించేది లేదనీ హెచ్చరించారు. గాంధీలో వైద్య సేవలపై త్వరలో సీరియస్ రివ్యూ చేస్తామని చెప్పారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు. ఎక్కడా రోగులకు ఇబ్బందులు కలుగొద్దన్నారు. వైద్యులు సకాలంలో డ్యూటీకి రావాల్సిందేనన్నారు. వైద్య సేవలకు అంతరాయం కలగకుండా చూస్తామని, అన్ని ఆస్పత్రులపై నిరంతరం నిఘా పెట్టామని చెప్పారు. మౌలిక వసతులు, ఇతర సౌకర్యాలపై ఆరా తీశారు.

మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సుల్ని కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మొదటి విడతలో 150 మండల సమాఖ్యలకు 150 ఆర్టీసీ అద్దె బస్సుల్ని ఇవ్వాలనీ, ఆ తర్వాత మిగిలిన మండల సమాఖ్యలకు 450 ఆర్టీసీ అద్దె బస్సులు ఇవ్వాలని నిర్ణయించారు. ప్రతి నెల ఒక్కో బస్సుకు అద్దె రూపంలో ఆర్టీసీ రూ.77, 220 చెల్లిస్తుందని పేర్కొన్నారు. బస్సుల కొనుగోలు కోసం మహిళా సంఘాలకు ప్రభుత్వం బ్యాంకు గ్యారంటీ ఇస్తుంది. దేశంలో తొలిసారిగా మహిళా సంఘాలకు అద్దె బస్సుల్ని అందిస్తున్నామని ప్రభుత్వం ప్రకటించింది. ఈనెల 8వ తేదీ మహిళా దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్‌లోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ వేదికగా 50 బస్సులను ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ కూడా పాల్గొంటారని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఒక్కో బస్సు విలువ రూ.36 లక్షలు ఉంటుందనీ, ఒక్కో మండల సమాఖ్యకు ఒక బస్సును కొనుగోలు చేసి ఆర్టీసీకి అద్దె ఇస్తారని వివరించారు. తొలివిడతలో ఉమ్మడి మహబూబ్‌నగర్, ఖమ్మం, వరంగల్, కరీంనగర్ జిల్లాల మహిళా సమాఖ్యలకు 150 అద్దె బస్సులను అప్పగించనున్నారు. ఈ బస్సులపై ఇందిరా మహిళా శక్తి ప్రధాన్యతను చాటి చెప్పేలా డిజైన్లు రూపొందించారు.

అటకెక్కిన క్రిస్టియన్ భవన్ నిర్మాణ పనులు

- 14 నెలలుగా ఏమాత్రం ముందుకు సాగని పనులు
- కులగణనలో క్రిస్టియన్ల జనాభా చూపకుండా అన్యాయం : తెలంగాణ ఫుడ్స్ మాజీ చైర్మెన్ మేడే రాజీవ్ సాగర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంగ్రెస్ సర్కార్ క్రిస్టియన్ ఆత్మ గౌరవ భవన నిర్మాణ పనులను అటకెక్కించిందని తెలంగాణ ఫుడ్స్ మాజీ చైర్మెన్ మేడే రాజీవ్ సాగర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. క్రిస్టియన్లను కాంగ్రెస్ పార్టీ కేవలం ఓట్లు వేసే యంత్రాలుగా చూస్తున్నారని దుయ్యబట్టారు. మంగళవారం ఉప్పల్ భగాయత్‌లో నిర్మాణంలో ఉన్న క్రిస్టియన్ భవన్‌ను ఆయన క్రిస్టియన్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రాజీవ్ సాగర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు క్రిస్టియన్ల ఆత్మగౌరవాన్ని నిలబెట్టాలని ఉప్పల్ భగాయత్‌లో 2 ఎకరాల స్థలం కేటాయించి రూ.10 కోట్లు క్రిస్టియన్ ఆత్మగౌరవ భవన నిర్మాణానికి మంజూరు చేసిందని గుర్తుచేశారు. బీఆర్ఎస్ పార్టీకి పేరు వస్తుందనే అక్కసుతో కాంగ్రెస్ సర్కారు నిర్మాణ పనులు ఆపేసిందని విమర్శించారు. వెంటనే నిధులు మంజూరు భవన నిర్మాణం త్వరతగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర మంత్రివర్గంలో మైనార్టీలకు ప్రాతినిథ్యం ఇవ్వకుండా చిన్నచూపు చూసిందన్నారు. ఎన్నికల సమయంలో మైనార్టీలను అన్ని విధాలుగా ఆదుకుంటామని అధికారంలోకి వచ్చాక మోసం చేశారని చెప్పారు.

ఎన్నికల సమయంలో మైనార్టీల బడ్జెట్‌ను రూ. 4,000 కోట్లకు పెంచుతామని హామీ ఇచ్చి 2024-25 సంవత్సరానికి రూ. 3,003 కోట్లు మాత్రమే కేటాయించిందని తప్పుపట్టారు. అందులోను ఇప్పటి వరకు కేవలం రూ. 750 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని తెలిపారు. ఈ ఏడాది బడ్జెట్‌లో మైనార్టీలకు రూ. 4వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ మైనార్టీ యువత, మహిళలకు సబ్సిడీ రుణాలను అందించడానికి సంవత్సరానికి రూ. 1,000 కోట్లు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. అలాగే పాస్టర్లకు నెలకు రూ. 12 వేల గౌరవ వేతనం ఇస్తామని మత పెద్దలను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సర్కార్ చేపట్టిన కులగణనలో ఉద్దేశపూర్వకంగానే క్రిస్టియన్ల జనాభా చూపిం చకుండా మోసం చేసిందని విమర్శించారు. క్రిస్టియన్ల జనాభా తెలంగాణలో లేనట్టు అసలు క్రిస్టియన్ శాతాన్నే చూపించలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే రీ సర్వే చేసి క్రిస్టియన్ల జనాభాను ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు.



మినీ అంగన్‌వాడీల పెండింగ్ జీతాలు చెల్లించాలి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మినీ అంగన్‌వాడీల పెండింగ్ జీతాలు చెల్లించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది అంగన్‌వాడీలు మంగళవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌కు తరలివచ్చారు. సీఐటీయూ అను బంధ సంఘమైన తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బేగంపేట మెట్రో స్టేషన్ నుంచి ర్యాలీగా తరలివచ్చారు. మెట్రో దాటిన తర్వాత వారిని పోలీసులు మధ్యలో అడ్డుకునే ప్రయత్నం చేశారు. దాంతో పోలీసులకు, అంగన్‌వాడీలకు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ప్రజావాణికి వెళ్లనీయకుండా అడ్డుకుంటే రోడ్డుపై బైఠాయిస్తామని తెగేసి చెప్పడంతో పోలీసులు అనుమతిచ్చారు. ఐసీడీఎస్‌ను నిర్వీర్యం చేసే పీఎంశ్రీ పథకాన్ని రద్దు చేయాలనీ, మొబైల్ సెంటర్లను ఎత్తేయాలనీ, కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయొద్దని డిమాండ్ చేశారు. ప్రతి నెలా ఒకటవ తేదీన వేతనాలు చెల్లించాలనీ, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం, టీచర్లు, హెల్పర్లను రెగ్యులర్ చేయాలనీ, కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో పొందుపర్చిన హామీల ప్రకారం రూ.18వేల వేతనం పెంచడంతో పాటు పీఎఫ్ సౌకర్యం కల్పించాలని ప్లకార్డులు, జెండాలు పట్టుకుని నినాదాలు చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఈ సందర్భంగా వారు ప్రజావాణి నోడల్ అధికారి దివ్య దేవరాజన్‌కు అందజేశారు.

ఇన్‌చార్జీ చిన్నారెడ్డితో పాటు పలువురు అధికారులు మూడు దఫాలుగా అంగన్‌వాడీలతో ప్రజాభవన్‌లో చర్చలు జరిపారు. అనంతరం అధికారులు వారికి నిర్దిష్టమైన హామీలు ఇచ్చారు. మినీ అంగన్‌వాడీ టీచర్లకు 10నెలల పెండింగ్ వేతనాలు చెల్లిస్తామని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల తంతు అయిపోయిన వెంటనే జీవోను జారీ చేస్తామనీ, వారికి హెల్పర్లను నియమించడంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఖాళీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేస్తామని హామీ ఇచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 8న ప్రభుత్వం ప్రకటించే అవ కాశముందని వారికి అధికారులు వివరించారు.

పదవీ విరమణ పొందిన వారికి షరతులు లేకుండా ఆసరా పెన్షన్ వచ్చేలా ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేస్తామనీ, ఉద్యోగంలో కొనసాగుతున్న వారికి ఆసరా పెన్షన్ ఇవ్వడం కోసం ఉన్న అవ కాశాలను ప్రభుత్వం పరిశీలిస్తుందని హామీ ఇచ్చారు. ఇతర డిమాండ్లను ప్రభుత్వంతో చర్చించి పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్య క్రమంలో అంగన్‌వాడీ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షురాలు కె.సునీత, ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి, కోశాధికారి పి. మంగ, రాష్ట్ర ఆఫీస్ బేరర్లు సమ్మక్క, కోటేశ్వరి, రాష్ట్ర నాయకులు వెంకటమ్మ, ఏసు, మణి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా అరెస్టులు

తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌కు తరలివస్తున్న అంగన్‌వాడీలను పోలీసులు రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడ అరెస్ట్ చేశారు. నల్లగొండ, గద్వాల వరంగల్, ఖమ్మం, వనపర్తి, గద్వాల తదితర ప్రాంతాలకు చెందిన వారిని ముందస్తుగా నిర్బంధించి స్థానిక పోలీస్‌స్టేషన్లకు తరలించారు. దాంతో వారు పోలీస్ స్టేషన్లలోనే తమ నిరసనను తెలియజేశారు. అంగన్‌వాడీల అక్రమ అరెస్టులను తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ తీవ్రంగా ఖండించింది.

లంచంతోనే పని

జీఎస్టీ రిజిస్ట్రేషన్ విషయంలో స్టార్టప్ ఫౌండర్‌కు చేదు అనుభవం

తమ పాలనలో అవినీతికి చోటే లేదని మోడీ సర్కారు అంటున్నది. వ్యాపారానికి అనుకూలమైన పరిస్థితులు ఇక్కడ ఉన్నాయనీ, అందుకు తగిన అనుమతులు సులభంగా, వేగంగా లభించేలా వ్యవస్థ పని చేస్తున్నదని చెప్పకుంటున్నది. కానీ.. క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితులు ఇందుకు భిన్నంగా ఉంటున్నాయి. భారత్‌లోని ప్రభుత్వ కార్యాలయాలలో లంచాలు, ఉన్నతాధికారుల వ్యవహారం ఆందోళన కలిగిస్తున్నది. దేశంలోని ప్రతి రంగాన్నీ ఇది తీవ్రంగా ప్రభావితం చేస్తున్నది. దీంతో ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల్లో పనులు కావాలంటే ప్రజలు సదరు అధికారులు,సిబ్బంది చేతులు తడపాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఇది ప్రభుత్వ వ్యవస్థపై ప్రజలకు ఉండే నమ్మకాన్ని సన్నగిల్లేలా చేస్తున్నదని విశ్లేషకులు చెప్తున్నారు.

- 63 రోజులుగా నిలిచిపోయిన దరఖాస్తు
- చేయి తడిపిన తర్వాతే పని పూర్తి
- ఆన్‌లైన్‌లో తన ఆవేదనను పంచుకున్న బాధితుడు
- దేశంలోని అవినీతి, అధికారుల తీరుపై ఆగ్రహం



న్యూఢిల్లీ : జీఎస్టీ రిజిస్ట్రేషన్ విషయంలో తనకు ఎదురైన చేదు అనుభవాన్ని ఒక స్టార్టప్ ఫౌండర్ ఆన్‌లైన్ వేదికగా షేర్ చేసుకున్నాడు. ఇది దేశంలో ప్రస్తుతం ఉన్న పరిస్థితికి అద్దం పడుతున్నది. అవినీతి, అసమర్థత అనేవి.. దేశంలోని చిన్న వ్యాపారాలను ఎలా నిర్వీర్యం చేస్తాయో అన్న విషయాన్ని సదరు వ్యక్తి తన పోస్ట్‌లో వివరంగా రాసుకొచ్చాడు. తన జీఎస్టీ దరఖాస్తు 63 రోజులు నిలిచిపోయిందని వివరించాడు. సంబంధిత విభాగం నుంచి తనకు ఎలాంటి అప్‌డేట్‌లు, ప్రతిస్పందనలూ రాలేదని పేర్కొన్నాడు. అయితే, 'రూ.5000 లంచం' తర్వాత.. జీఎస్టీ రిజిస్ట్రేషన్ ప్రక్రియను రాత్రికిరాత్రే వేగవంతం చేసిందని ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశాడు.

'బతకాలంటే లంచాలు కావాల్సిందే'

తన స్టార్టప్ ప్రయాణంలోని ఈ ఒక్క చిన్న ఘటన.. ఈ దేశంలోని వ్యవస్థ పని చేస్తున్న తీరుపై తనకున్న నమ్మకాన్ని పూర్తిగా దెబ్బతీసిందని వివరించాడు. "నేను ఒక అమాయకపు వ్యక్తిలా నా జీఎస్టీ రిజిస్ట్రేషన్ దరఖాస్తును దాఖలు చేశాను. నిర్దిష్ట సమయంలోనే పనవుతుందనుకున్నాను. అయినా.. ఏమీ జరగలేదు" అని ఆవేదన వ్యక్తం చేశాడు. దీంతో సదరు వ్యక్తి జీఎస్టీ ఆఫీసుకే నేరుగా వెళ్లాలని నిర్ణయించుకున్నాడు. అయితే, అక్కడ ఆయనకు అసలు విషయం బోధపడింది. లంచాన్ని సమర్థిస్తూ కార్యాలయంలోని ఒక అధికారి చెప్పిన మాటలు.. ఆయనను షాక్‌కు గురి చేశాయి. "మేము బతకాలంటే లంచాలు కావాల్సిందే.

మాకు జీతాలు సరిపోవు" అని సదరు అధికారి.. స్టార్టప్ ఫౌండర్‌తో వెల్లడించటం గమనార్హం. దీంతో సదరు స్టార్టప్ ఫౌండర్‌కు మరో మార్గం కనిపించలేదు. అయిష్టంగానూ రూ.5వేలు లంచంగా చెల్లించాడు. ఆ తర్వాతి రోజు జీఎస్టీ రిజిస్ట్రేషన్ అప్రూవ్ కావటం గమనార్హం.

'చైనాతో పోటీ ఈ విధంగానేనా?'

ఈ మొత్తం తతంగం ఆయనను తీవ్ర నిరాశలోకి నెట్టేసింది. భారత్‌ను 'వ్యాపార అనుకూల దేశం'గా మార్చేది ఇలాగేనా? చైనా, వియత్నాంతో పోటీ పడేది ఈ విధంగానేనా? అని ఆందోళన వ్యక్తం చేశాడు. తాను తన బిజినెస్‌ను వియత్నాం లేదా యూఏఈకి మార్చాలనుకుంటున్నానను వివరించాడు.

భారత్‌కు సవాల్‌గా అవినీతి

అవినీతి అనే మకిలి.. భారత్‌కు పెద్ద సవాల్‌గా మారిందని నిపుణులు అంటున్నారు. వ్యాపారవేత్తలుగా మారుదామనుకుంటున్న కొందరు యువ ఔత్సాహికవేత్తల ఆశలను అడియాశలు చేసేలే ఈ జాఢ్యం అనేక ప్రభుత్వ కార్యాలయాల్లో వేళ్లూనుకున్నదని అంటున్నారు. అవినీతి రహిత పాలన, పారదర్శకత అంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాటలు చెప్తున్నా.. పాలసీలు తీసుకొస్తున్నా.. క్షేత్రస్థాయిలోని వాస్తవ పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయని వివరిస్తున్నారు.

బిజినెస్



ఐదు లక్షల స్మార్ట్ ఏసీల విక్రయ లక్ష్యం

- శ్రీసిటీ ప్లాంట్‌ను విస్తరిస్తాం
- రూ.200 కోట్ల పెట్టుబడులు :

బ్లూస్టార్ ఎండీ త్యాగరాజన్ వెల్లడి

నవతెలంగాణ- బిజినెస్ బ్యూరో

ప్రముఖ ఎయిర్ కండీషనింగ్ ఉత్పత్తుల కంపెనీ బ్లూస్టార్ లిమిటెడ్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25)లో 5 లక్షల యూనిట్ల స్మార్ట్ ఏసీలను విక్రయించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇంతక్రితం ఏడాది 70,000 యూనిట్ల అమ్మకాలు చేసినట్లు బ్లూస్టార్ మేనేజింగ్ డైరెక్టర్ బి త్యాగరాజన్ తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లో ఆయన నూతన శ్రేణీ ఎసిలను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా మీడియాతో మాట్లాడుతూ.. తమ కంపెనీ 0.8 టీఆర్ నుంచి 4 టీఆర్ సామర్థ్యం కలిగిన 150 ఏసీలను కొత్తగా అందుబాటులోకి తెచ్చిందన్నారు. వీటి ధరలు రూ.28,990 నుంచి ప్రారంభం అవుతాయన్నారు. ఇందులో 40 మోడళ్ల స్మార్ట్‌వైఫై ఎసిలని వెల్లడించారు.

గది ఏసీల్లో తమకు 13.75 శాతం మార్కెట్ వాటా ఉందన్నారు. వచ్చే ఏడాది దీన్ని 14.5 శాతానికి చేర్చుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. రూ.100 కోట్లతో ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీసిటీ ప్లాంట్‌ను విస్తరించనున్నామన్నారు. 2025-26లో మొత్తంగా రూ.200 కోట్ల మూలధన వ్యయం చేయనున్నామన్నారు. ప్రస్తుతం తమ అన్ని ప్లాంట్ల ఉత్పత్తి సామర్థ్యం 14 లక్షల యూనిట్లుగా ఉందని.. క్రమంగా దీన్ని 18 లక్షల యూనిట్లకు చేర్చాలని నిర్దేశించుకున్నామన్నారు. శ్రీసిటీ ఉత్పత్తి సామర్థ్యం 6.5 లక్షల యూనిట్లుగా ఉందని.. వచ్చే ఏడాదిలో 8.25 లక్షల యూనిట్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

బ్లూస్టార్ వైస్ ప్రెసిడెంట్ (మార్కెటింగ్) గిరిష్ హింగోరని మాట్లాడుతూ.. స్మార్ట్ ఏసీల్లో వాయిస్ కమాండింగ్, ఎఐ ఫీచర్లు కలిగిన ఉత్పత్తులను అందుబాటులోకి తెచ్చామన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మొత్తంగా 15 లక్షల యూనిట్ల అమ్మకాలను అంచనా వేస్తున్నామన్నారు. 2023-24లో 10 లక్షల యూనిట్ల విక్రయాలు చేశామన్నారు. స్మార్ట్ ఏసీ విక్రయాలపై ప్రధాన దృష్టి కేంద్రీకరిస్తోన్నామన్నారు.



రూ.89వేలకు బంగారం ధర

న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అనిశ్చితి నిర్ణయాలు బంగారం ధరలకు ఆజ్యం పోస్తున్నాయి. మంగళవారం ఒక్కరోజే 99.9 శాతం స్వచ్ఛత గల 10 గ్రాముల బంగారం ధర రూ.1,100 పెరిగి రూ.89వేల మార్క్‌కు చేరుకుందని ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ తెలిపింది. 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం ధర రూ.1,100 ఎగిసి రూ.88,600 వద్ద ముగిసింది. కిలో వెండిపై రూ.1,500 పెరిగి రూ.98,000లకు చేరింది.

కెన్‌స్టార్ నుంచి బీఎల్‌డీసీ మ్యాక్స్ కూలర్లు



హైదరాబాద్: ప్రముఖ ఎయిర్ కూలర్ కంపెనీ కెన్‌స్టార్ కొత్తగా బీఎల్‌డీసీ మ్యాక్స్ కూలర్‌ను ఆవిష్కరించినట్టు తెలిపింది. ఈ అత్యాధునిక కూలర్ భారతీయ గృహాలకు అత్యుత్తమ సామర్థ్యం, ఎక్కువ జీవితకాలం, మెరుగైన విశ్వసనీయతను అందిస్తుందని ఆ కంపెనీ తెలిపింది. దీనికి ప్రముఖ నటి రమ్య కృష్ణన్ బ్రాండ్ అంబాసీడర్‌గా వ్యవహరించనున్నారని కెన్‌స్టార్ సీఈఓ సునీల్ జైన్ పేర్కొన్నారు. అత్యుత్తమ 5 సంవత్సరాల మోటార్ వారంటీ, 3 సంవత్సరాల పంప్ వారంటీతో అత్యంత మన్నిక, సుస్థిరమైన పని తీరును కలిగి ఉన్నాయన్నారు.

సామ్‌సంగ్ నుంచి మూడు కొత్త స్మార్ట్‌ఫోన్లు

గూర్‌గావ్ : సామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ కొత్తగా గెలాక్సీ ఎ56, గెలాక్సీ ఎ36, ఎ26 మోడళ్లను విడుదల చేసింది. ఇవి మల్టీ టాస్కింగ్ కోసం మెరుగైన పనితీరును కలిగి ఉంటాయని ఆ కంపెనీ తెలిపింది. ఆధునిక ఎఐ ఫీచర్లతో వీటిని అందిస్తోన్నట్లు పేర్కొంది. ఈ మూడు ఫోన్లు కూడా 6జిబి నుంచి 12జిబి ర్యామ్ వరకు, స్టోరేజీ 128 జిబి నుంచి 256 జివి వరకు కలిగి ఉంటాయని తెలిపింది. ఎ56, ఎ36 ఫోన్లు 12 ఎంపి సెల్ఫీ కెమెరా, ఎ26 మాత్రం 13 ఎంపి కెమెరాతో లభిస్తుందని పేర్కొంది. మూడింటిలోనూ 50 ఎంపి ప్రధాన కెమెరా ఉంటుందని తెలిపింది. ఎ56 ప్రారంభ ధర రూ.41,999గా, ఎ36 ధర రూ.32,999గా నిర్ణయించింది.

సెర్బియా పార్లమెంట్‌లో గందరగోళం

- పొగబాంబులు విసిరిన ప్రతిపక్షం
- ముగ్గురు ఎంపీలకు గాయాలు



బెల్గ్రేడ్ : సభలో పొగ బాంబులు విసరడంతో మంగళవారం సెర్బియా పార్లమెంట్‌లో గందరగోళ దృశ్యాలునెలకొన్నాయి. ఈ సందర్భంగా ముగ్గురు పార్లమెంట్ సభ్యులు గాయపడగా వారిలో ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. విశ్వవిద్యాలయ విద్యకు నిధుల పెంపునకు ఉద్దేశించిన చట్టంపై ఓటింగ్ జరగాల్సి వుంది. కానీ ఈ సమావేశమే చట్ట విరుద్ధమైనదని వాదిస్తూ ప్రతిపక్ష పార్టీలు, ముందుగా ప్రధాని మిలోస్ వుసెవిక్ ఆయన ప్రభుత్వం రాజీనామా చేయాలని డిమాండ్ చేశాయి. సమావేశం ప్రారంభమైన గంట తర్వాత పార్లమెంట్‌లో గందరగోళం నెలకొంది. సెర్బియా ఎదుగుతోంది, పాలన క్షీణిస్తోంది అని రాసి వున్న బ్యానర్‌ను చేబూని, ఈలలు ఊదుతూ ప్రతిపక్ష సభ్యులు సభలో నినాదాలు చేశారు. దీంతో ఎంపీల మధ్య తొలుత ఘర్షణ మొదలైంది. ఆ వెంటనే పొగ బాంబులు విసురుకున్నారని బయటకు వచ్చిన వీడియోలను బట్టి తెలుస్తోంది. గ్రుడ్లు, నీళ్ళ సీసాలను కూడా ఒకరిపై ఒకరు విసురుకున్నారు. ఈ అల్లర్లలో ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారని అధికారులు తెలిపారు. ప్రతిపక్షం తీవ్రవాదులుగా వ్యవహరిస్తోందని పార్లమెంట్ స్పీకర్ అనా బ్రనబిక్ విమర్శించారు. ఈ సంఘటనతో దేశంలో రాజకీయ సంక్షోభం ఎంతలా నెలకొందో స్పష్టమవుతోంది. నెలల తరబడి కొనసాగుతున్న అవినీతి వ్యతిరేక నిరసనలతో ప్రభుత్వం అట్టుడికిపోతోంది. ఆందోళనలు ఉధృతం కావడంతో ప్రధాని వుసెవిక్ తన పదవికి జనవరిలో రాజీనామా చేశారు. పార్లమెంట్ ఇంకా దాన్ని ఆమోదించాల్సి వుంది.

విద్యలో నాణ్యత ఏది?

చట్టంలో లోపాలను ఎత్తిచూపిన నివేదిక | ప్రక్షాళన అవసరమంటున్న విద్యావేత్తలు



న్యూఢిల్లీ : చారిత్రక విద్యా హక్కు చట్టం వచ్చి పదిహేను సంవత్సరాలు గడిచాయి. ఇప్పుడు భారతీయ విద్యా వ్యవస్థ కీలకమైన సవాలును ఎదుర్కొంటోంది. దేశంలో విద్యా వ్యవస్థ తీరుతెన్నులపై జనవరిలో ఓ నివేదిక విడుదలైంది. అది ఈ రంగంలో దేశం సాధించిన ప్రగతిని ప్రశంసిస్తూనే కొన్ని లోపాలను ఎత్తిచూపింది. 6-14 సంవత్సరాల మధ్య వయసున్న పిల్లల్లో 98.4 శాతం మంది పాఠశాల విద్యను అభ్యసిస్తున్నారని నివేదిక తెలిపింది. అయితే విద్యా నాణ్యత నాసిరకంగా ఉన్నదని అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ నివేదిక ప్రకారం...మూడో తరగతి చదువున్న వారిలో మూడో వంతు మంది మాత్రమే ప్రాథమికమైన తీసివేతలు చేయగలుగుతున్నారు. ఐదో తరగతి విద్యార్థుల్లో సగం మంది కూడా రెండో తరగతి పుస్తకాలు చదవలేకపోతున్నారు.

బడిలో చేర్చితే సరిపోదు

విద్యా హక్కును అమలు చేస్తున్నామని చంకలు గుద్దుకుంటే సరిపోదని, విద్యార్థులు పాఠశాలలో చేరిన తర్వాత వారికి ఎంత నాణ్యమైన చదువు లభిస్తోందన్నది కూడా ముఖ్యమేనని నివేదిక తెలిపింది. సైకిల్ ఉంటే సరిపోదు...దానిని తొక్కే సమర్థత కూడా ఉండాలని ప్రముఖ ఆర్థికవేత్త అమర్త్యసేన్ చెప్పిన సూక్తిని ఈ సందర్భంగా గుర్తుకు తెచ్చుకోవాల్సిన అవసరం ఉంది. విద్య యొక్క విలువ బడికి వెళ్లడంపై ఆధారపడి ఉండదు.

అక్కడ నేర్చుకోవడం, ఎదగడంపై ఆధారపడి ఉంటుంది. చిన్నారులను తరగతి గదికి చేర్చే విషయంలో మన దేశం విజయం సాధించినప్పటికీ వారికి సమర్ధ వంతంగా విద్యను అందించడంలో మాత్రం వెనుకబడి పోయింది.ఇందుకు విద్యా హక్కు చట్టాన్ని కూడా నిందించాల్సి ఉంటుంది.

నిబంధనలకు నీళ్లు

దేశంలోని అనేక పాఠశాలల్లో మౌలిక వసతులు కూడా లేవు. ప్రతి స్కూలులో గ్రంథాలయం ఉండాలన్న నిబంధన అమలుకు నోచుకోవడం లేదు. కాలం చెల్లిన పాఠ్య పుస్తకాలతో కుస్తీ పట్టడంతోనే విద్యార్థుల సమయం గడిచిపోతోంది. ప్రతి ప్రైవేటు పాఠశాలలో నాలుగో వంతు సీట్లను ఆర్థికంగా వెనుకబడిన తరగతులు, అట్టడుగు వర్గాల ప్రజల పిల్లలకు కేటాయించాలన్న నిబంధన కూడా ఎక్కడా అమలవుతున్న దాఖలాలు లేవు.

ఇక్కడ మరో లోపం కూడా కన్పిస్తోంది. 'ఉచిత విద్య' కింద ప్రైవేటు పాఠశాలల్లో 8వ తరగతి వరకూ ప్రవేశం పొందే విద్యార్థులు 12వ తరగతి వరకూ ఎలాంటి ఫీజులు చెల్లించనవసరం లేకుండా విద్యాభ్యాసాన్ని కొనసాగించవచ్చు. అయితే ఈ నిబంధన కూడా అమలు కావడం లేదు.

డిటెన్షన్‌తో భయం...భయం

విద్యా హక్కు చట్టానికి 2019, 2024 సంవత్సరాలలో చేసిన సవరణల ప్రకారం డిటెన్షన్ విధానం మళ్లీ అమలులోకి వచ్చింది. 16 రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలతో పాటు కేంద్రం నిర్వ హించే పాఠశాలలు డిటెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాయి. దీంతో పరీక్ష ఫెయిలయితే మళ్లీ అదే తరగతి చదవాల్సి ఉంటుందన్న భయం విద్యార్థుల్లో పెరిగిపోతోంది. ఈ సవరణల కారణంగా విద్యా హక్కుకు అర్థమే లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో విద్యా హక్కు చట్టంలో పలు మార్పులు చేయాల్సిన అవసరం ఉన్నదని విద్యావేత్తలు సూచి స్తున్నారు. విద్యార్థులు విద్యాభ్యాసాన్ని ఆనందోత్సాహాలతో కొనసాగించేలా చూడా లని, వారిలో విషయ పరిజ్ఞానాన్ని, సృజ నాత్మకతను పెంచాలని వారు కోరారు. విద్యాబోధన మాత్రమే ఉచితం కాకూడదని, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫారా లు కూడా ఉచితంగానే అందించాలని చెప్పారు.డిటెన్షన్ విధానానికి స్వస్తి చెప్పాలని, విద్యార్థుల్లో భయాన్ని దూరం చేయాలని సూచించారు.

నిధుల కేటాయింపును పెంచండి

- ప్రీ బడ్జెట్ సమావేశంలో అటవీ, దేవాదాయ, పర్యావరణ శాఖ మంత్రి విజ్ఞప్తి :
- సానుకూలంగా స్పందించిన ఆర్థిక మంత్రి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో



వచ్చే ఆర్థిక సంవత్సర బడ్జెట్ (2025-26)లో అటవీ, దేవాదాయ, పర్యావరణ శాఖలకు నిధుల కేటాయింపును పెంచాలని ఆ శాఖ మంత్రి కొండా సురేఖ డిప్యూటీ సీఎం, ఆర్థిక, విద్యుత్ శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్కకు విజ్ఞప్తి చేశారు. వచ్చే ఏడాది తమ శాఖ పరిధిలో అనేక ప్రతిష్టాత్మక వేడుకలు, జాతరలు నిర్వహించాల్సి ఉన్నదనీ, గోదావరి పుష్కరాలు కూడా వస్తున్నందున ఆ ఏర్పాట్లు కూడా చూడాల్సి ఉందని వివరించారు. మంగళవారంనాడిక్కడి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఆర్థిక మంత్రి అధ్యక్షతన ప్రీ బడ్జెట్ సమావేశం జరిగింది. దీనికి మంత్రి కొండా సురేఖతో పాటు స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, అటవీశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అహ్మద్ నదీం, దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్, అటవీశాఖ చీఫ్ కన్జర్వేటర్ డోబ్రియాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమ శాఖల బడ్జెట్ ప్రతిపాదనలను అధికారులు ఆర్థికమంత్రికి వివరించారు. వచ్చే ఏడాది సమ్మక్క, సారలమ్మ జాతర, గోదావరి పుష్కరాలు ఉన్నాయనీ, దీనికి సంబంధించిన పనులకు శాశ్వత ప్రాతిపదికన చేపడితే, భవిష్యత్‌లో నిర్వహణ ఖర్చు తగ్గే అవకాశాలు ఉన్నాయని అధికారులు వివరించారు. అలాగే ఎకో టూరిజం అభివృద్ధి ప్రణాళికలను మంత్రి కొండా సురేఖ వివరించారు. టైగర్ రిజర్వ్ ప్రాంతాల అభివృద్ధి, పురాతన దేవాలయాల పునరుద్ధరణ చేపట్టాల్సి ఉందని వివరించారు. ఈ సందర్భంగా ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ అటవీ నిర్మూలన పరిహార నిధి నిర్వహణ, ప్రణాళికా విభాగం (కంపా), ఉపాధి హామీ పథకాన్ని వినియోగించుకోవాలని సూచించారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో అర్బన్ పార్కుల అభివృద్ధిని ప్రస్తావించారు. సోలార్ విద్యుత్ ద్వారా గిరిజన రైతులు పంపుసెట్ల వినియోగం వంటి వాటిపై ఇంధనశాఖ అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేస్తామన్నారు.

ఉక్రెయిన్ మిలటరీ సాయానికి ట్రంప్ బ్రేక్



వాషింగ్టన్ : ఉక్రెయిన్‌కు అమెరికా అందిస్తున్న అన్ని రకాల మిలటరీ సాయాన్ని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నిలిపివేశారు. గత వారం ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో జరిగిన ఘర్షణ నేపథ్యంలో ఈ పరిణామం చోటు చేసుకుంది. కాగా దీనిపై ఉక్రెయిన్ అధ్యక్ష కార్యాలయం వెంటనే స్పందించలేదు. "కేవలం శాంతిపైనే దృష్టి కేంద్రీకరించినట్టు అధ్యక్షుడు స్పష్టం చేశారు. మన భాగస్వాములు కూడా ఈ లక్ష్యానికి కట్టుబడి వుండాల్సి వుంది. ఒక పరిష్కార మార్గానికి దోహదపడేలా ప్రస్తుతానికి మనమందించే సాయాన్ని నిలిపివేస్తూ,ఈ మొత్తం వ్యవహారంపై సమీక్ష జరుపుతున్నాం." అని వైట్‌హౌస్ అధికారి ఒకరు వెల్లడించారు. యుద్ధం ముగిసే సమయం ఇంకా చాలా చాలా దూరంలో వుంది అంటూ జెలెన్‌స్కీ చేసిన వ్యాఖ్యలను ఉటంకిస్తూ ట్రంప్, గతంలో అమెరికా అందించిన తోడ్పాటును ఉక్రెయిన్ కలకాలం గుర్తుంచుకోవాలని పునరుద్ఘాటించారు. 'జెలెన్‌స్కీ చేసిన అత్యంత అధ్వాన్నమైన ప్రకటన ఇది. అమెరికా దీర్ఘకాలం దీన్ని సహించలేదు.' అని ట్రంప్ ట్రూత్ సోషల్‌లో పేర్కొన్నారు. ఉక్రెయిన్‌తో కుదుర్చుకోవాలనుకున్న ఖనిజాల ఒప్పందం కథ ఇక ముగిసినట్లేనని భావిస్తున్నారా అని ప్రశ్నించగా అలా అనుకోవడం లేదని ట్రంప్ బదులిచ్చారు.

గోగూండాల దాడిలో ఒకరి మృతి

హర్యానా : హర్యానాలోని పాల్వాల్‌లో గోగూండాలు ఓ ట్రక్కు డ్రైవర్‌ని, కండక్టర్‌ని దారుణంగా కొట్టారు. దీంతో, కండక్టర్ మరణించాడు. ఈ ఘటనలో హర్యానా పోలీసులు ఐదుగురు నిందితులను అరెస్టు చేశారు. ఈ ఘటనపై డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ మనోజ్ వర్మ మాట్లాడుతూ.. 'ఫిబ్రవరి 22వ తేదీన సందీప్, బాల్‌కిషన్ రాజస్థాన్ నుంచి లక్నోకి రెండు ఆవుల్ని ట్రక్కులో అక్రమంగా రవాణా చేస్తున్నారంటూ... గోగూండాలు మోటార్ బైక్‌లపై వారిని వెంటాడి, లాఠీలు, కత్తులు, సుత్తితో దాడికి పాల్పడ్డారు. ఆపై వారు చనిపోయారని భావించి గురుగ్రామ్‌లోని సోహ్నాలోని కాలువలోకి విసిరేశారు. వారిలో డ్రైవర్ బాల్‌కిషన్ కాలువ నుంచి ఈదుకుంటూ ప్రాణాలతో బయటపడ్డాడు. బాలకిషన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించాం' అని తెలిపారు. సహాయక బృందం నిర్వహించిన రెస్క్యూ ఆపరేషన్‌లో ఆదివారం సంఘటనా స్థలానికి 15 కిలోమీటర్ల దూరంలో కండక్టర్ సందీప్ మృతదేహాన్ని వెలికితీశారు. పాల్వాల్‌కు చెందిన పంకజ్, నిఖిల్, దేవరాజ్... గురుగ్రామ్, నుహ్ నివాసితులు పవన్, నరేష్‌లను పోలీసులు అరెస్టు చేశారు. మృతి చెందిన సందీప్ రాజస్థాన్‌లోని గగానగర్ నివాసిగా పోలీసులు తెలిపారు. ఆరు నెలల క్రితం ఫరీదాబాద్‌లో కూడా ఇలాంటి ఘటనే జరిగింది. ఆవును తరలిస్తున్నాడంటూ ఒక యువకుడిని, అతని స్నేహితుల్ని ఐదుగురు గోగూండాలు కొన్ని కిలోమీటర్లు వెంబడించి మరీ దాడి చేశారు. ఈ దాడిలో ఒకరు మరణించిన విషయం తెలిసిందే.

విద్యుత్ రంగానికి ఉజ్వల భవిష్యత్

- ఎస్ఏసీ మీటింగ్‌లో టీజీఈఆర్సీ చైర్మెన్ జస్టిస్ డీ నాగార్జున

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలో విద్యుత్ రంగానికి ఉజ్వల భవిష్యత్ ఉన్నదని తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి (టీజీఈఆర్సీ) చైర్మెన్ జస్టిస్ డీ నాగార్జున తెలిపారు. 2003 విద్యుత్ చట్టం వల్ల ఆ రంగంలో పోటీతత్వం పెరిగి, వినియోగదారులకు తక్కువ ధరకు నాణ్యమైన విద్యుత్ లభిస్తుందని అభిప్రాయపడ్డారు. టీజీఈఆర్సీ రాష్ట్రస్థాయి సలహా మండలి సమావేశం మంగళవారంనాడిక్కడి విద్యుత్ నియంత్రణ భవన్‌లో చైర్మెన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రిడ్ స్థిరత్వం, సమన్వయ సవాళ్లను ప్రస్తావించారు. ఎలక్ట్రిసిటీ స్టోరేజీ, పంప్డ్ స్టోరేజ్, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ విభాగాల్లో పెట్టుబడుల అవకాశాలను వివరించారు. వివిధ విభాగాల నుంచి సమావేశానికి హాజరైన సలహామండలి సభ్యులు విద్యుత్ సరఫరా, కొనుగోళ్లు, ప్రభుత్వ నిర్ణయాలు తదితర అంశాలపై మాట్లాడారు. సమావేశంలో టీజీట్రాన్స్‌కో సీఎమ్‌డీ డీ కృష్ణభాస్కర్, జేఎమ్‌డీ సీ శ్రీనివాసరావు, టీజీఎన్పీడీసీఎల్ సీఎమ్‌డీ కే వరుణ్‌రెడ్డి, సెస్ సిరిసిల్ల మేనేజింగ్ డైరెక్టర్ పీ విజేందర్‌రెడ్డి, టీజీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- టీజీఎస్‌ఆర్టీసీ ఎస్‌డబ్ల్యుయూ డిమాండ్



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఆర్టీసీ కార్మికుల సమస్యల్ని తక్షణం పరిష్కరించాలని టీజీఎస్‌ఆర్టీసీ ఎస్‌డబ్ల్యుయూ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. మంగళవారంనాడిక్కడి ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో హైదరాబాద్ రీజినల్ కౌన్సిల్ సమావేశం ప్రధాన కార్యదర్శి కే రాజిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కొన్ని సమస్యల్ని పరిష్కరించినా, ఇంకా అనేకం పెండింగ్‌లోనే ఉన్నాయని చెప్పారు. ఈనెల 24వ తేదీలోపు ప్రభుత్వం మిగిలిన సమస్యలు పరిష్కరించాలనీ, లేనిపక్షంలో ఈనెల 25వ తేదీ జరిగే తమ సంఘం జనరల్‌బాడీ సమావేశంలో భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయం తీసుకొని ప్రకటిస్తామన్నారు. సమావేశంలో యూనియన వైస్ చైర్మెన్ అబ్రహం, అడిషనల్ జనరల్ సెక్రటరీ డి.గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

శాసనసభకు కేసీఆర్ రాకపోవడంపై పిల్

పిటిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసిన హైకోర్టు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



ప్రతిపక్ష నేత కె.చంద్రశేఖర్‌రావు అసెంబ్లీ సమావేశాలకు గైర్హాజరు కావడంపై పిల్ దాఖలు చేసిన పిటిషనర్‌పై హైకోర్టు ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. శాసనసభ పరిధిలోని అంశంపై పిల్ ఎలా వేస్తారని ప్రశ్నించింది. ఈ విషయంలో కోర్టులు ఎలా జోక్యం చేసుకోగలవని పిటిషనర్‌ను ప్రశ్నించింది. వివరణ ఇచ్చేందుకు పిటిషనర్ లాయర్ గడువు కోరడంతో విచారణ ఏప్రిల్ 9వ తేదీకి వాయిదా వేసింది. కేసీఆర్ అసెంబ్లీకి హాజరయ్యేందుకు చర్యలు తీసుకునేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరుతూ తెలంగాణ ఫెడరేషన్ ఆఫ్ ఫార్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డి.విజయ్‌పాల్‌రెడ్డి వేసిన పిల్‌ను యాక్టింగ్ చీఫ్ జస్టిస్ సుజయ్‌పాల్, జస్టిస్ యారా రేణుకలతో కూడిన డివిజన్‌బెంచ్ మంగళవారం విచారించింది. పిటిషనర్ గడువు కోరడంతో విచారణ వచ్చే నెల రెండో వారానికి వాయిదా వేసింది.

ఎన్‌వోసీ ఎలా ఇస్తారు? :కలెక్టర్ చర్యను తప్పుపట్టిన హైకోర్టు

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం రాయదుర్గ్ నౌకల్సా గ్రామంలో 25 ఎకరాల్లో భాగమైన 200 చదరపు గజాలకు జిల్లా కలెక్టర్ ఎన్‌వోసీ ఇవ్వడాన్ని హైకోర్టు తప్పుపట్టింది. ఇది పలు సందేహాలకు తావిస్తోందని వ్యాఖ్యానించింది. దీనిపై ప్రభుత్వం వివరణ ఇవ్వకపోతే సీబీఐ, ఈడీలతో దర్యాప్తునకు ఆదేశిస్తామని హెచ్చరించింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం రాయుదుర్గ్ నౌకల్యాలోని ప్రశాంతిహిల్స్ సర్వే నెం 68/2లోని 200 చదరపు గజాలకు 2023 సెప్టెంబర్ 9న కలెక్టర్ ఎన్‌వోసీ ఇవ్వడాన్ని ఆళ్లగడ్డ చెన్నమ్మ హైకోర్టులో సవాలు చేశారు. దీనిపై హైకోర్టు మంగళవారం విచారించి ప్రభుత్వానికి నోటీసులు ఇచ్చింది. విచారణను ఈనెల 20కి వాయిదా వేస్తూ జస్టిస్ భాస్కర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

ఇద్దరు పిల్లల నిబంధనపై జోక్యానికి హైకోర్టు నిరాకరణ

పిటిషనర్‌కు రూ.25 వేల జరిమానా

స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఇద్దరు పిల్లలే ఉండాలన్న నిబంధనపై జోక్యానికి హైకోర్టు నిరాకరించింది. దీనిపై చట్టసభలో విధాన పరమైన నిర్ణయం తీసుకోవాల్సివుందని వెల్లడించింది. ఈ అంశంపై ప్రజాహిత వ్యాజ్యం దాఖలు చేయడాన్ని తప్పుపట్టింది. ఇందులో ప్రజాప్రయోజనం ఏముందని పిటిషనర్‌ను ప్రశ్నించింది. బాధితులు కానివారు పిల్ ఎలా దాఖలు చేస్తారని ప్రశ్నించింది. పిటిషనర్‌కు రూ.25 వేలు జరిమానా విధించింది. ఈ మొత్తాన్ని రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీకి చెల్లించాలని ఆదేశించింది. ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలున్న వారు స్థానిక సంస్థల పదవులకు పోటీ చేయరాదన్న పంచాయతీరాజ్ చట్ట నిబంధనను సవాలు చేస్తూ నల్లగొండ జిల్లాకు చెందని ఆవుల నాగరాజు పిల్ దాఖలు చేశారు. పంచాయతీ రాజ్ చట్టం 2018లోని సెక్షన్ 21(3)ని చట్టసభలు పున్ణపరిశీలించాల్సిన అవసరం ఉందని పిల్‌లో పేర్కొన్నారు. ఆ నిబంధనను ఎత్తివేసేలా ప్రభుత్వానికీ, రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఉత్తర్వులు ఇవ్వాలనే పిల్‌కు నెంబర్ కేటాయించేందుకు హైకోర్టు రిజిస్ట్రీ నిరాకరించింది. రిజిస్ట్రీ అభ్యంతరాలపై హైకోర్టు యాక్టింగ్ చీఫ్ జస్టిస్ సుజోయ్ పాల్, జస్టిస్ రేణుకా యారా లతో కూడిన డివిజన్ బెంచ్ విచారించింది. ఈ నిబంధనను సుప్రీంకోర్టు 2003లోనే సమర్థించిందని హైకోర్టు గుర్తు చేసింది. దీనిపై పిటిషనర్ న్యాయవాదిపై ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. ఇందులో ప్రజాప్రయోజనం లేదని, వ్యక్తిగత ప్రయోజనం మాత్రమే ఉందని వ్యాఖ్యానించింది.

ఎస్‌ఎల్‌బీసీ ఘటనపై విచారణకు హైకోర్టు నిరాకరణ

ఎస్ఎల్‌బీసీ ప్రమాద ఘటనపై విచారణ అవసరం లేదని హైకోర్టు పేర్కొంది. రాష్ట్రం తీసుకున్న చర్యలు సంతృప్తికరంగా ఉన్నాయని అభిప్రాయపడింది. సొరంగం ప్రమాదంపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి అడ్వకేట్ జనరల్ ఏ. సుదర్శన్‌రెడ్డి ఇచ్చిన వివరాలను హైకోర్టు రికార్డుల్లో నమోదు చేసింది. ప్రమాద ఘటనపై నమోదైన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై విచారణ ముగించింది. సొరంగంలో చిక్కుకున్న 8 మందిని సురక్షితంగా తీసుకురావాలంటూ జాతీయ వలస కార్మికుల సంఘం ఉపాధ్యక్షుడు పీవీకేకే భార్గవ్ దాఖలు చేసిన పిల్‌ను యాక్టింగ్ చీఫ్ జస్టిస్ సుజోయ్ పాల్, జస్టిస్ రేణుకా యారా లతో కూడిన డివిజన్ బెంచ్ విచారించింది.

ప్రమాదం జరిగి 10 రోజులవుతున్నప్పటికీ కార్మికుల ఆచూకీ లేదనీ, సొరంగ నిర్మాణాన్ని నిలిపివేసేందుకు ఉత్తర్వులు ఇవ్వాలని పిల్‌లో పిటిషనర్ కోరారు. ఎస్ఎల్‌బీసీ శిథిలాల్లో చిక్కుకున్న కార్మికులను బయటకు తీసుకొచ్చేందుకు తీసుకున్న చర్యలు జాప్యం అవుతున్నాయని పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు వెంటనే పరిహారం చెల్లించేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. దీనిపై ఏజీ వాదిస్తూ, 44 కిలోమీటర్ల పొడవైన సొరంగం పనుల్లో చాలా వరకు పూర్తయ్యిందని చెప్పారు. సహాయక చర్యల్లో సైన్యం, నేవీ, సింగరేణి రెస్క్యూ టీం, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, హైడ్రా తదితర సంస్థలు పనిచేస్తున్నాయని కోర్టుకు వివరించారు. దీనిపై స్పందించిన హైకోర్టు, ప్రభుత్వం చెప్పిన సహాయక చర్యల్లో లోటుపాట్లు జరిగితే పిటిషనర్ తిరిగి హైకోర్టుకు రావచ్చునని స్పష్టం చేసింది.



కుతుబ్‌షాహి టుంబ్స్ రక్షణకు తీసుకున్న చర్యలేంటి

రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించినహైకోర్టు

కుతుబ్‌షాహి టుంబ్స్ రక్షణకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు వివరించాలని రాష్ట్ర ప్రభుత్వంతోపాటు ఆగాఖాన్ ట్రస్టును హైకోర్టు ఆదేశించింది. నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని నోటీసులు ఇచ్చింది. కుతుబ్‌షాహి టుంబ్స్ పరిరక్షణకు రూ.100 కోట్లను వెచ్చించేందుకు ఆగాఖాన్ ట్రస్టు ముందుకొచ్చింది. అయితే చర్యలు లేవంటూ కాంగ్రెస్ నాయకుడు మధుయాష్కీ గౌడ్ లేఖ రాశారు. యునెస్కో గుర్తించిన వారసత్వ నిర్మాణ రక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని కోరారు. నిధుల దుర్వినియోగంపై దర్యాప్తు చేపట్టేలా రాష్ట్రానికి ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. లేఖను సుమోటోగా ప్రజాహిత వ్యాజ్యంగా పరిగణించిన హైకోర్టు యాక్టింగ్ చీఫ్ జస్టిస్ సుజోయ్‌పాల్, జస్టిస్ రేణుకా యారాలతో కూడిన డివిజన్ బెంచ్ విచారించింది. ప్రతివాదులైన పురావస్తు శాఖ ముఖ్య కార్యదర్శి, డైరెక్టర్ జనరల్, పురపాలక, పట్టణాభివృద్ధి, యువజనాభివృద్ధి, పర్యాటక, సాంస్కృతిక శాఖల ముఖ్య కార్యదర్శులకు, జీహెచ్ఎంసీ కమిషనర్, కుతుబ్ షాహి టుంబ్స్ రక్షణ బాధ్యతను చూస్తున్న ఆగా ఖాన్ ట్రస్ట్‌కు నోటీసులు జారీ చేసింది. విచారణను 4 వారాలకు వాయిదా వేసింది.

కోతుల బెడదపై పిల్

రాష్ట్రంలో కోతుల బెడద నివారణకు ఏం చర్యలు చేపట్టారో చెప్పాలని ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ వ్యవహారంపై గతంలోని పిల్‌తో తాజా పిల్‌ను జత చేయాలని రిజిస్ట్రీని ఆదేశించింది. విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది. కోతుల కారణంగా పంటలకు నష్టం వాటిల్లుతోందనీ, ఇండ్లలోకి జొరబడి జనంపై దాడులు చేస్తుంటే ప్రభుత్వం రక్షణ చర్యలు తీసుకోవడం లేదంటూ తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి అధ్యక్షులు ఎం. మల్లన్న రాసిన లేఖను హైకోర్టు సుమోటో ప్రజాహిత వ్యాజ్యంగా పరిగణించి విచారణ చేపట్టింది. యాక్టింగ్ చీఫ్ జస్టిస్ సుజోయ్ పాల్, జస్టిస్ రేణుకా యారా ధర్మాసనం ఎదుట ప్రభుత్వ న్యాయవాది పూర్ణచందర్‌రావు వాదిస్తూ, గతంలో ఇదే తరహా పిల్ విచారణలో ఉందన్నారు. రాష్ట్రంలో ఉన్న మూడు కోట్ల కోతులు పంటలను పాడుచేస్తున్నాయనీ, ఇండ్లల్లో దూరి మనుషులపై దాడుల చేస్తున్నాయని లేఖలో పేర్కొన్నారు. ప్రజలు బయటికి వెళ్లాలంటేనే భీతిల్లే పరిస్థితి ఉందన్నారు. వేల ఎకరాల్లో పంటలు నాశనం అయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు,

అక్రమ మైనింగ్‌పై పిల్

ఖమ్మం జిల్లాలో అక్రమ మైనింగ్ జరుగుతోందంటూ అందిన లేఖను హైకోర్టు సుమోటో ప్రజాహిత వ్యాజ్యంగా పరిగణించి సోమవారం విచారణ చేపట్టింది. కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, గనులు, భూగర్భశాఖ, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్య కార్యదర్శి, అటవీ శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్‌లకు నోటీసులు జారీ చేసింది. అక్రమ మైనింగ్ జరగకుండా చూడాల్సిన అధికారులు ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారని ఎన్.శ్రీరాములు హైకోర్టుకు లేఖ రాశారు. అనుమతిపొందిన ప్రాంతాల్లోనే కాకుండా అనుమతి లేని ప్రాంతాల్లో కూడా మైనింగ్ చేస్తున్నారనీ, ఫలితంగా పర్యావరణంపై ప్రతికూల ప్రభావం పడుతోందన్నారు. అక్రమ మైనింగ్‌కు పాల్పడుతున్న వాళ్లతో అధికారులు చేతులు కలిపినందున ప్రభుత్వానికి ఆర్థికంగా నష్టం వస్తోందన్నారు. ఈ పిల్‌ను యాక్టింగ్ చీఫ్ జస్టిస్ సుజోయ్ పాల్, జస్టిస్ రేణుకా యారా డివిజన్ బెంచ్ విచారించి ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.

కృష్ణాజలాలపై తెగని జగడం

- తెలంగాణకు ఆశనిపాతం
- ఏపీకి ఫలహారం
- ఇదీ పాలకుల వైఫల్యం



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

దేశంలోని నదుల్లో నాలుగో పెద్దనది కృష్ణ. మహారాష్ట్ర, కర్నాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ గుండా ప్రవహిస్తున్న ఈ నది పొడవులో గంగ, బ్రహ్మపుత్ర, గోదావరి నదులు తరువాతి స్థానంలో ఉంటుంది. దాదాపు 1300 కిలోమీటర్లు ప్రవహించే ఈ నది, మహారాష్ట్ర నుంచి కర్నాటక, అక్కడి నుంచి తెలంగాణ, ఆ తరువాత ఏపీలోకి ప్రవహిస్తుంది. సుమారు 90 కిలోమీటర్ల దూరం తెలంగాణలో ప్రవహించి, రెండు తెలుగు రాష్ట్రాల సరిహద్దుగా ఉంది. ఆలంపూర్ నుంచి మక్తల్ వరకు ఈ నది రెండు రాష్ట్రాలకు సరిహద్దు. ఆ తరువాత పూర్తిగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రవహించి సముద్రంలో కలుస్తుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌గా ఉన్నప్పుడు మహారాష్ట్ర, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ మధ్య నీటి పంపకాల వివాదాలు ఉండేవి. ఒకే రాష్ట్రంలో ఉన్నప్పటికీ, తెలంగాణ, ఏపీ మధ్య కూడా కృష్ణా నీటి విషయంలో పంచాయితీ ఉంది. కృష్ణానదిపై శ్రీశైలం, నాగార్జునసాగర్, పులిచింతల ప్రాజెక్టులు తెలంగాణ, ఆంధ్రాలకు ఉమ్మడిగా ఉన్నాయి. ఈ ప్రాజెక్టులకు కుడివైపున ఏపీ ఉండగా, ఎడమవైపున తెలంగాణ ఉంది. వీటికి ఎగువన ఉన్న జూరాల ప్రాజెక్టు తెలంగాణ భూభాగంలో ఉండగా, దిగువన ఉన్న ప్రకాశం బ్యారేజీ ఏపీలో ఉంది. ఇవేకాక అనేక లిఫ్టులు ఉన్నాయి. రెండు రాష్ట్రాల అవసరాలను ఈ ప్రాజెక్టులు తీరుస్తున్నాయి.

తాజాగా కృష్ణాజలాల నీటివాటాల వివాదం మళ్లీ వేడెక్కింది. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఏండ్ల తరబడి ఉన్న వివాదం.. తెలంగాణలో అధికార, ప్రతిపక్షాల మధ్య ప్రచ్ఛన్నయుద్ధానికి కారణమవుతున్నది. బీఆర్ఎస్ పాలకుల విధాన వైఫల్యం మూలంగానే కృష్ణాజలాలు ఏపీకి అధికంగా తరలి వెళ్లాయనీ కాంగ్రెస్, కాదు కాదు గురువు కోసం శిష్యుడు త్యాగం చేస్తున్నాడంటూ బీఆర్ఎస్ చంద్రబాబు, రేవంత్‌కు మధ్య లింక్ పెట్టే ప్రయత్నం చేస్తున్నది. గతంలో ఏపీ నీటి దోపిడీకి బీఆర్ఎస్ సహకరించిందని కాంగ్రెస్ విమర్శలు గుప్పిస్తుంటే, అలా కాదు ఇప్పుడు ఏపీ జలచౌర్యం చేస్తుంటే, తెలంగాణ నిద్రపోతున్నదని బీఆర్ఎస్ ఆరోపిస్తున్నది. ఇలా పాలకులు, ప్రతిపక్షాల ఆరోపణలు, విమర్శల పర్వం కొనసాగుతోంది.

రాష్ట్రాల మధ్య నీటి పంపకం కోసం కేంద్ర ప్రభుత్వం 1969 ఏప్రిల్‌లో ఒక ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేసింది. నదినీళ్లు రాష్ట్రాల మధ్య పంచడమే ఈ ట్రిబ్యునల్ పని. దీనికి ఆర్ఎస్ బచావత్ అధ్యక్షులుగా, డీఎం భండారి, డీఎం సేన్ సభ్యులుగా ఉన్నారు. కృష్ణా నీటి వివాద ట్రిబ్యునల్ పేరుతో పనిచేసిన ఈ బృందం 1976 మేలో తమ తీర్పును అందించింది. వాస్తవానికి 1973లోనే ఈ తీర్పు వచ్చినా, కేంద్రం మాత్రం 1976లో ప్రకటించింది. ఇప్పటికీ నది నీటిలో 75 శాతం నీటిని లెక్కేసి పంపిణీ చేశారు. కృష్ణానదిలో మొత్తం 2060 టీఎంసీల నీరు నికరంగా ఉంటుందని లెక్కించి, అప్పటి మూడు రాష్ట్రాలకు ఆ నీటిని పంచారు. అందులో 560 టీఎంసీలు మహారాష్ట్రకు, 700 టీఎంసీలు కర్నాటకకు, 800 టీఎంసీలు ఉమ్మడి ఏపీకి కేటాయించారు. ఈ నీళ్లను నదిలో ఎక్కడి నుంచైనా, ఏ ప్రాజెక్టు ద్వారానైనా వాడుకోవచ్చని చెప్పారు. ఇక నదిలో మిగులు జలాలు 330 టీఎంసీలుగా అంచనా వేశారు. మిగులులో మహారాష్ట్రకు 25 శాతం, కర్నాటకకు 50 శాతం, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 25 శాతం ఇస్తారు. ఇప్పుడు కృష్ణా ట్రిబ్యునల్ బ్రిజేష్‌కుమార్ ఆధ్వర్యంలో నడుస్తున్నది.

ఇదిలా వుండగా గత పదేండ్లుగా తెలంగాణ, ఏపీ నీటి వినియోగాన్ని పరిశీలిస్తే మాత్రం తెలంగాణకు అన్యాయం జరిగినట్టుగానే కనిపిస్తున్నది. కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) లెక్కల ప్రకారం.. 2014-15 నుంచి 2024-25 వరకు ప్రతియేటా ఏపీ ఒప్పందం కంటే ఎక్కువగా నీటిని తరలించినట్టు స్పష్టమవుతున్నది. ఇటీవల బీఆర్ఎస్ అనుసరించిన విధానంపై తెలంగాణ సీఎం రేవంత్, నీటి పారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తరచుగా విమర్శలకు దిగుతున్నారు. ఇటీవల ప్రధాని, కేంద్ర మంత్రులకు సైతం ఫిర్యాదు చేశారు. కృష్ణా నది తెలంగాణలో 70 శాతం పరివాహక ప్రాంతముందనీ, ఆ మేరకు 70 శాతం జలాలు తెలంగాణకు దక్కాలనే డిమాండ్‌ను ముందుకు తెచ్చారు. కాగా 2014లో ఏపీ విభజన తర్వాత రెండు రాష్ట్రాల మధ్య జల వివాదాల సమస్య మళ్లీ ముందుకొచ్చింది. బేసిన్ల లెక్కల ప్రకారం చూస్తే తెలంగాణ రాష్ట్రంలో కృష్ణా బేసిన్ 68 శాతం ఉండగా, నీటి వాటా 37 శాతం, ఏపీలో 32 శాతం ఉంటే, నీటి వాటా 64 శాతం వచ్చింది.

ఉమ్మడి రాష్ట్రానికి ముందు నుంచి ఉన్న 811 టీఎంసీల నీటిని రెండు రాష్ట్రాలు పంచుకున్నాయి. ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు అనుకున్నారు. 2015లో ఇది తాత్కాలిక సర్దుబాటు ఒప్పందం మాత్రమే. దాన్నే ఏపీ హక్కుగా వాడుకుంటున్నది. కృష్ణా బేసిన్ వెలుపలి అవసరాలకు నీటిని తరలిస్తున్నారు. ఇకపై ఆ నిష్పత్తిని అంగీకరించేది లేదని ఏడాది క్రితం అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కారు ఘంటాపథంగా చెబుతున్నది. 50:50 వాటా కోసం కేంద్రానికి ఫిర్యాదు చేస్తే, కేఆర్ఎంబీలోనే తేల్చుకోవాలని చెప్పింది. అనుమతులు లేకుండా ఏపీ చేపడుతున్న గోదావరి-బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టు ఇతర ప్రాజెక్టుతోపాటు ఇతర ప్రాజెక్టులపై రాష్ట్రం కేంద్రానికి చెప్పింది. కాగా పోతిరెడ్డిపాడు, రాయలసీమ, ముచ్చుమర్రి ప్రాజెక్టులకు నీటిసామర్థ్యం పెంచుకున్నా కేసీఆర్ సహకరించారనేది కాంగ్రెస్ ప్రభుత్వం విమర్శిస్తున్నది. ఉమ్మడి రాష్ట్రంలో శ్రీశైలం జలాశయం నుంచి 727 టీఎంసీలు తీసుకుంటే, తెలంగాణ వచ్చిన తర్వాత బీఆర్ఎస్ పదేండ్ల కాలంలో 120 టీఎంసీలు మాత్రమే తీసుకోగలిగింది. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లుగా నీటిపారుదలపై రూ.1.81 లక్షల కోట్లు ఖర్చు చేసి 199 టీఎంసీలు మాత్రమే వాడింది. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చే నాటికి అప్పటికే కొనసాగుతున్న ప్రాజెక్టులకు పూర్తిచేసి ఉంటే ఎస్ఎల్‌బీసీ 40 టీఎంసీలు, కల్వకుర్తి 40 టీఎంసీలు, నెట్టెంపాడు 25 టీఎంసీలు, పాలమూరు-రంగారెడ్డి 95 టీఎంసీలు, డిండి 30 టీఎంసీలు నీళ్లు వచ్చేవని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతున్నది. నీటి కేటాయింపుల్లో జీవో నెంబరు 203 ద్వారా ప్రతిరోజూ మూడు టీఎంసీలు నీటిని తరలించేలా ఏపీ మాజీ సీఎం జగన్‌కు బీఆర్ఎస్ సహకరించిందని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం కోసం అపెక్స్ కౌన్సిల్ సమావేశాన్ని వాయిదా కేసీఆర్ వాయిదా వేయించారనేది మరో ఆరోపణ. నీటి వాటాలను ఎప్పటికప్పుడు ఏపీ పెంచుకుంటూ పోయింది. కేఆర్ఎంబీ లెక్కలే ఇందుకు సాక్ష్యం. కాగా 2015 నుంచి 50:50 నిష్పత్తిలో నీటి వాటా పంచాలని ప్రభుత్వం అడుగుతున్నది. 2024-25 ఏడాది పరివాహక ప్రాంతం ఆధారంగా కాంగ్రెస్ సర్కారు 71:30 వాటాను తెలంగాణకు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేస్తున్నది.

జీఆర్ఎంబీ వాయిదా

గోదావరి నదీ యాజమాన్య బోర్డు(జీఆర్ఎంబీ) సమావేశం వాయిదా పడింది. బుధవారం జరగాల్సిన 17వ జీఆర్ఎంబీ భేటిని వాయిదా వేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరింది. దీంతో సమావేశాన్ని వాయిదా వేస్తూ ఎప్పుడు నిర్వహించేది త్వరలో తెలియజేస్తామని జీఆర్ఎంబీ సభ్యకార్యదర్శి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఏడాది	నీటి వాడకం(టీఎంసీల్లో) ఏపీ	టీఎస్	ఒప్పంద శాతం ఏపీ	టీఎస్	వినియోగ శాతం ఏపీ	టీఎస్
2014-15	529.33	227.74	63.13	36.87	69.92	30.08
2015-16	124.96	69.69	63.13	36.87	64.20	35.80
2016-17	282.51	153.39	63.13	36.87	64.81	35.19
2017-18	359.90	183.90	66.00	34.00	66.18	33.82
2018-19	426.61	207.28	66.00	34.00	67.30	32.70
2019-20	653.06	278.33	66.00	34.00	70.12	29.88
2020-21	629.07	248.23	66.00	34.00	71.71	28.29
2021-22	621.84	265.05	66.00	34.00	70.11	29.89
2022-23	681.11	277.61	66.00	34.00	71.04	28.96
2023-24	211.79	121.13			63.62	36.38
2024-25	662.58	236.13	66.00	34.00	73.7	26.27

సహకరించిన అందరికీ కృతజ్ఞతలు

- ఓటేసిన ఉపాధ్యాయ, అధ్యాపకులకు ధన్యవాదాలు : ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి తాను పోటీలో ఉండి గత నాలుగు నెలలుగా ప్రచారం చేస్తున్న సందర్భంలో తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. తనను ఆదరించి ఓటేసి రెండోస్థానంలో నిలబెట్టిన ఉపాధ్యాయులు, అధ్యాపకులకు ధన్యవాదాలు ప్రకటించారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తన ప్రచార అంశాలను ప్రింటు, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రచురించి, ప్రసారం చేసిన మీడియా మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటి క్యాంపెయిన్‌లో పాల్గొన్న ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. టీఎస్‌యూటీఎఫ్, టీపీటీఎఫ్‌తో పాటు ఇతర ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల నాయకులు, కార్యకర్తలు నాలుగు నెలలుగా అన్ని రకాల క్యాంపెయిన్‌లలో పాల్గొన్నారనీ, వారికి కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థిని ఆత్మహత్యాయత్నం ఆందోళనకరం

- బీసీ కమిషన్ చైర్మెన్ నిరంజన్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వికారాబాద్ జిల్లాలో విద్యార్థిని ఆత్మహత్యాయత్నం ఆందోళనకరమని బీసీ కమిషన్ చైర్మెన్ నిరంజన్ తెలిపారు. ఆ జిల్లాలోని కొత్తగడి సాంఘిక సంక్షేమ హాస్టల్‌లో ఉపాధ్యాయుల వేధింపులతో సబిత అనే పదో తరగతి విద్యార్థిని ఆత్మహత్యాయత్నం చేసుకున్న విషయం విదితమే. ఆ ఘటనను సీరియస్‌గా తీసుకున్న బీసీ కమిషన్, వికారాబాద్ జిల్లా కలెక్టర్‌కు, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్స్ సొసైటీ కార్యదర్శి అలుగు వర్షినికి మంగళవారం ఒక లేఖ రాశారు. ఈ సంఘటనపై విచారణ జరిపి పది రోజుల్లోపు కమిషన్‌కు నివేదిక సమర్పించాలని ఆదేశించారు. రాష్ట్రంలో తరచుగా ఇలాంటి సంఘటనలు జరగడం ఆందోళనకరమని తెలిపారు. సరైన కారణాలు తెలుసుకుని దిద్దుబాటు చర్యలు తెలుసుకొనే విధంగా ప్రయత్నాలు చేపట్టాలని సూచించారు.


విద్యుద్ఘాతంతో యువకుడు మృతి

- చేపల వేటకు వెళ్లిన సమయంలో ప్రమాదం
- మహబూబాబాద్ జిల్లా పురుషోత్తమాయగూడెంలో ఘటన

నవతెలంగాణ -మరిపెడ



వాగులో చేపలు పట్టేందుకు వెళ్లిన యువకుడు విద్యుద్ఘాతానికి గురై మృతి చెందిన సంఘటన మహబూబా బాద్ జిల్లా మరిపెడ మండలంలోని పురుషోత్తమాయ గూడెం వద్దనున్న ఆకేరు వాగులో మంగళవారం చోటుచేసుకుంది. ఎస్ఐ సతీష్ వివరాల ప్రకారం.. పురుషోత్తమాయ గూడెం గ్రామానికి చెందిన జర్పుల కోట, అరుణ దంపతులకు సందీప్, శశి(20) ఇద్దరు కుమారులు న్నారు. దంపతులు వ్యవసాయ కూలీలుగా జీవనం సాగిస్తున్నారు. కాగా చిన్న కుమారుడు శశి ఇంటర్ పూర్తి చేసి ఇంటివద్దే ఉంటున్నాడు. బంధువులతో కలిసి గూడెం సమీపంలోని ఆకేరు వాగులో చేపలు పట్టేందుకు వెళ్లారు. కరెంటు తీగతో చేపలు పట్టేందుకు చేసిన ప్రయతం విఫలమై విద్యుద్ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ సతీష్ తెలిపారు.



మామునూర్ ఎయిర్‌పోర్ట్ భూ సర్వే

- ఆర్‌డీఓ, తహసీల్దార్లను అడ్డుకున్న రైతులు

నవతెలంగాణ-వరంగల్

మామునూర్ ఎయిర్‌పోర్ట్ భూ సర్వేకి వచ్చిన ఆర్‌డీఓ సత్యపాల్ రెడ్డి, ఎమ్మార్వో నాగేశ్వరరావు, రెవెన్యూ అధికారులను రైతులు అడ్డుకున్నారు. సరైన పరిహారం, ప్రత్యామ్నాయ రోడ్డు మార్గాలు చూపెట్టిన తర్వాతే సర్వే నిర్వహించాలని, అప్పటివరకు ఇటువైపు రావద్దంటూ 200 మంది రైతులు ఆందోళన చేపట్టారు. అదేవిధంగా ఎయిర్‌పోర్ట్‌కు భూమి కోల్పోతున్న గుంటూరు పల్లి, గాడిపెల్లి రైతులు ప్రత్యామ్నాయ రోడ్డు కావాలని కోరారు. మార్కెట్ ధరకి తగినట్టుగా పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా భారీగా పోలీసులు మోహరించారు. ధర్నాకు అనుమతి లేదని రైతులతో పోలీసులు వాదించారు.

నిజాంపేటలో ఆక్రమణల తొలగింపు

ఏడెనిమిది కాలనీల్లో తప్పిన ట్రాఫిక్ ఇబ్బందులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నిజాంపేట మున్సిపాలిటీలో వార్డ్ నంబర్ 12లోని బాలాజీహిల్స్, ఇందిరమ్మ కాలనీ రహదారుల ఆక్రమణలను మంగళవారం హైడ్రా తొలగించింది. రహదారులను ఆక్రమించి నిర్మించిన అపార్ట్‌మెంట్ ర్యాంపులు, రోడ్డు మీదకు జరిపి మొక్కల కోసం ఏర్పాటు చేసిన ఫెన్సింగ్‌లను, పై అంతస్తులకు చేరేందుకు ఏర్పాటు చేసిన ఐరన్ ఫ్రేమ్ మెట్లను హైడ్రా తొలగించింది. ఇందిరమ్మ కాలనీలో రహదారులను ఆక్రమించి దుకాణాల ఏర్పాటు, అదనంగా గదులు నిర్మించడంతో ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడుతున్నాయని హైడ్రాకు ఫిర్యాదులందాయి. ముఖ్యంగా వెంకటరాయ నగర్, బాలాజీ కాలనీ, కేఎస్ఆర్ కాలనీ, కొలను తులసి రెడ్డి (కేటీఆర్) కాలనీలకు వెళ్లే దారిలో నిత్యం ట్రాఫిక్ సమస్య ఎదురవుతోందని హైడ్రాకు స్థానికులు ఫిర్యాదు చేశారు. ఓల్డ్ ఏజ్ హోం నుంచి మియాపూర్ మెట్రో స్టేషన్‌కు నిజాంపేట రహదారుల మీదుగా వెళ్లే వాహనాలతో నిత్యం ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఫిర్యాదు రావడంతో కిలో మీటరుకు పైగా ఆక్రమణలు తొలగించారు. ఆక్రమణలను తొలగించాలని సదరు నిర్మాణదారులకు రెండు నెలల గడువు ఇచ్చినా ఫలితం లేకపోవడంతో నిజాంపేట మున్సిపల్ అధికారుల సమక్షంలో హైడ్రా చర్యలు తీసుకుంది. బాలాజీ హిల్స్ కాలనీలోని పలు రహదారులతో పాటు ఇందిరమ్మ కాలనీ దారుల్లోనూ కబ్జాలు తొలగించారు. కూల్చివేతలకు స్థానికులు, కాలనీ వాసులు సహకరించారు. అక్రమ నిర్మాణాలతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయంటూ ఇందిరమ్మ కాలనీ వాసులకు హైడ్రా అధికారులు నచ్చజెప్పారు. మెట్రో రైలుతో పాటు, ప్రధాన రహదారికి సులభంగా చేరుకునే అవకాశం లభించుందంటూ బాలాజీ హిల్స్ కాలనీ వాసులు ఆనందం వ్యక్తం చేశారు. దీనిపై బాలాజీ హిల్స్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు చిరంజీవి మాట్లాడుతూ.. "రహదారుల ఆక్రమణలపై రెండున్నరేండ్లుగా పోరాడుతున్నాం. కోర్టును కూడా ఆశ్రయించాం. ఆక్రమణలను తొలగించాలని కోర్టు తీర్పు కూడా ఉంది. మున్సిపాలిటీ అధికారులకు ఫిర్యాదు చేశాం. అయినా ప్రయోజనం లేకపోవడంతో హైడ్రాను ఆశ్రయించాం. వెంటనే విచారణ చేపట్టి.. ఆక్రమణదారులకు రెండు నెలల కిందట నోటీసులు ఇచ్చింది. ఎవరూ స్పందించక పోవడంతో కూల్చివేతలు చేపట్టారు" అని తెలిపారు.

రెండు దఫాలా? ఒకేసారా?

అసెంబ్లీ సమావేశాలపై తర్జనభర్జన

- రేపు రాష్ట్ర మంత్రివర్గ సమావేశం
- కులగణన, ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత, బడ్జెట్‌పై చర్చించనున్న క్యాబినెట్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీసీ కుల గణనతోపాటు ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించటం, రాబోయే ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌ను ప్రతిపాదించటం... రాష్ట్ర ప్రభుత్వానికి రాబోయే రెండు మూడు వారాల్లో ఇవి కీలకాంశాలు. ఇందుకోసం అసెంబ్లీ సమావేశాలను నిర్వహించాలి. ఈ మేరకు ఇటీవలే శాసనసభ, మండలిని ప్రొరోగ్ చేస్తూ గవర్నర్ గెజిట్ నోటిఫికేషన్‌ను జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఈనెల మొదటి వారంలోనే అసెంబ్లీని సమావేశపరుస్తారని అందరూ భావించారు. కానీ ఆ దిశగా ప్రభుత్వంలో ఇప్పటిదాకా కదలికల్లేకపోవటం గమనార్హం. ముఖ్యమంత్రి రేవంత్ ఉన్నత స్థాయి సమీక్షలు, ఢిల్లీ పర్యటనలతో బిజీగా ఉండగా, మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, జూపల్లి తదితరులు ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదానికి సంబంధించిన సహాయక చర్యలపై పూర్తి స్థాయిలో దృష్టి సారించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క... బడ్జెట్‌కు ముందు వివిధ శాఖలతో నిర్వహించే ప్రతిపాదిత సమావేశాలతో బిజీగా ఉన్నారు.

వాస్తవానికి కులగణన, ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించేందుకు వీలుగా ఈనెల మొదటి వారంలోనే అసెంబ్లీని నిర్వహిస్తామంటూ ప్రభుత్వం గత నెలాఖరులో ప్రకటించింది. అందుకనుగుణంగా క్యాబినెట్ భేటీ ఉంటుందని తెలిపింది. ఆ మేరకు గురువారం ముఖ్యమంత్రి రేవంత్ అధ్యక్షతన మంత్రివర్గ సమావేశాన్ని నిర్వహించనున్నారు. కులగణన, ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత, దానికి న్యాయపరంగా ఎలాంటి చిక్కుల్లేకుండా చూసుకోవటం తదితరాంశాలపై క్యాబినెట్‌లో కూలకుశంగా చర్చిస్తారని సమాచారం. ఆ తర్వాత ఈ రెండింటి చట్టబద్ధత కోసం త్వరలోనే (ఈనెల పదిలోపు) అసెంబ్లీని సమావేశపరుస్తారని ఒక అధికారి తెలిపారు. ఈ రెండింటికీ అసెంబ్లీలో చట్టబద్ధత కల్పించిన తర్వాత సభను ఒక వారంపాటు వాయిదా వేస్తారని సమాచారం. అనంతరం సీఎం ఢిల్లీకి వెళ్లి ప్రధానిని కలుస్తారనే చర్చలు కూడా కొనసాగుతున్నాయి. కులగణన, ఎస్సీ వర్గీకరణపై తాము తీర్మానం చేసిన



దరిమిలా...కేంద్రం కూడా పార్లమెంటులో ఆ మేరకు తీర్మానించాలంటూ ఆయన ప్రధానిని కోరనున్నారని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఈనెల 10 నుంచి పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు తిరిగి ప్రారంభం కానున్న నేపథ్యంలో దానికి కొద్ది రోజులు అటుఇటుగా (15 నుంచి 20లోపు) మళ్లీ అసెంబ్లీని సమావేశపరిచి...బడ్జెట్‌ను ప్రతిపాదించేందుకు సీఎం సమాలోచనలు చేస్తున్నారని వినికిడి. అయితే వీటన్నింటికి సంబంధించి అటు అసెంబ్లీ వర్గాల నుంచి గాని, ఇటు ముఖ్యమంత్రి కార్యాలయం వైపు నుంచి గానీ ఎలాంటి స్పష్టత రాలేదు. గురువారం నాటి క్యాబినెట్ తర్వాత దీనిపై మరింత క్లారిటీ వచ్చే అవకాశముంది.

అమెరికాపై టారిఫ్ వార్

(మొదటిపేజీ తరువాయి)

విదేశీ కంపెనీలు అమెరికాలోనే ఫ్యాక్టరీలు ఏర్పాటు చేయాలని.. తమ దేశం నుంచే కార్యకలాపాలు నిర్వహిం చాలన్నారు. అప్పుడైతే సుంకాలు ఉండవన్నారు.

యూఎస్ రక్షణ రంగ ఉత్పత్తులు బ్లాక్

ముఖ్యంగా అమెరికా నుంచి తమ దేశంలోకి దిగుమతి అయ్యే చికెన్, గోధుమ, పత్తి, కార్న్‌పై అదనంగా 15 శాతం సుంకాలు విధిస్తామని చైనా వాణిజ్య శాఖ స్పష్టం చేసింది. సోయా, పోర్క్, బీఫ్, సముద్ర ఉత్పత్తులు, పండ్లు, కూరగాయలు, డైరీ ఉత్పత్తులపై ప్రస్తుతమున్న సుంకాలను 10 శాతం మేర పెంచుతున్నట్టు వెల్లడించింది. అదే విధంగా అమెరికాకు చెందిన 10 రక్షణ రంగ సంస్థలను బ్లాక్‌లిస్ట్‌లో పెడుతున్నట్టు చైనా తెలిపింది. ఫలితంగా అమెరికా సంస్థలు చైనాలో పెట్టుబడులు పెట్టేందుకు అవకాశం ఉండదు.

కెనడా ఏకంగా 25 శాతం వడ్డింపు..

ట్రంప్ సుంకాల పెంపు నిర్ణయాన్ని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో తీవ్రంగా ఖండించారు. కెనడా నుంచి దిగుమతి చేసుకునే పలు ఉత్పత్తులపై 25శాతం, చమురు, సహజవాయువు, విద్యుత్తుపై 10 శాతం టారీఫ్‌లు విధిస్తున్నట్లు ట్రంప్ ప్రకటనకు ధీటుగా ట్రూడో ప్రతికార చర్యలు తీసుకున్నారు. తాము కూడా అమెరికా దిగుమతులపై 25 శాతం టారిఫ్‌లను విధించనున్నట్టు స్పష్టం చేశారు. కొన్ని ఉత్పత్తులపై సుంకాల పెంపు తక్షణమే అమల్లోకి వస్తుందన్నారు. మరికొన్ని వస్తువలపై రాబోయే రోజుల్లో విధిస్తామని హెచ్చరించారు. అమెరికా నుంచి దిగుమతి చేసుకునే ఆల్కహాల్, పండ్లు సహా 107 బిలియన్ డాలర్ల విలువ చేసే ఉత్పత్తులపై తాము కూడా 25 శాతం టారిఫ్‌లను విధించనున్నట్టు. ఇవి తక్షణమే అమల్లోకి వస్తోందని ట్రూడో వెల్లడించారు.

త్వరలో గల్ఫ్ అమరుల సభ

- మాజీ ఎమ్మెల్యే అనిల్ ఈరవత్రి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

గల్ఫ్ దేశాల్లో మరణించిన కార్మికుల కుటుంబాలతో త్వరలో 'గల్ఫ్ అమరుల సభ'ను నిర్వహిస్తామని మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ అనిల్ ఈరవత్రి వెల్లడించారు. అమరుల కుటుంబాలతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహపంక్తి భోజనం చేయను న్నారని ఒక ప్రకటనలో తెలిపారు. 'చనిపోయిన వారిని స్మరించండి... బతికున్న వారి కోసం పోరాడండి' అనే స్ఫూర్తితో గల్ఫ్ దేశాల్లో ఏ కారణంగా చనిపోయినా... విధి నిర్వహణలో మరణం (ఆన్‌డ్యూటీ డెత్)గా పరిగణించి రాష్ట్ర ప్రభుత్వం రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా ఆర్థిక సహాయం అందజేస్తు న్నదని తెలిపారు. ఇది దేశ చరిత్రలోనే ప్రథమమని పేర్కొన్నారు. భారత దేశ సరిహద్దులు దాటి ఎడారి దేశాల్లో పనిచేస్తూ మరణిం చిన కార్మికులు సైనికుల్లాంటి వారని తెలిపారు. విదేశీ మారక ద్రవ్యాన్ని పంపిస్తూ ఆర్థిక జవాన్లుగా సేవలందించిన వారిని 'గల్ఫ్ అమరులు'గా స్మరించుకోవాలని సీఎం సూచించారని గుర్తు చేశారు. ఇప్పటివరకూ 94 మంది గల్ఫ్ మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున రూ.4.70 కోట్ల ఎక్స్‌గ్రేషియా చెల్లించామని పేర్కొన్నారు.



పంటల కొనుగోళ్లలో జోరు

గతేడాది కంటే పెరిగిన వైనం

21 కేంద్రాల్లో పొద్దుతిరుగుడు కేంద్రాల ఏర్పాటు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో కంది, సోయా, జొన్న, పొద్దుతిరుగుడు తదితర పంటల కొనుగోళ్లు ఊపందుకున్నాయి. గతేడాది కంటే ఎక్కువ పరిమాణంలో పంటలను రాష్ట్ర ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తోంది. మార్కెట్లో మద్దతు ధర ఆశించిన స్థాయిలో లేనప్పుడు ఆయా రాష్ట్రాల్లో ఉత్పత్తి అయిన పంటలను కేంద్రం 25 శాతం కంటే ఎప్పుడూ ఎక్కువ కొనుగోలు చేసిన దాఖలాలు లేవు. ఈ క్రమంలో కేంద్రంతో సంబంధం లేకుండానే కాంగ్రెస్ సర్కార్ ఏడాది కాలం నుంచి పంటలకు మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేస్తుండటం గమనార్హం. పొద్దుతిరుగుడు సేకరణకు మార్క్‌ఫెడ్ ద్వారా రాష్ట్రంలోని 21 చోట్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే ఐదు చోట్ల ఏర్పాటు చేసింది. పంట కోతను బట్టి మిగతా కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

2021 నుంచి రాష్ట్రంలో పంటల కొనుగోళ్ల వివరాలు

సంవత్సరం	మద్దతు ధర	కొన్న పరిమాణం (మెట్రిక్ టన్నుల్లో)
కంది		
2021-22	6,300	1,833
2022-23	కొనలేదు	.....
2023-24	7,000	382.72
2024-25	7,550	4,625.10
సోయాబీన్		
2020-21	కొనలేదు	....
2021-22	కొనలేదు	....
2022-23	కొనలేదు	....
2023-24	4,600	6,025.950
2024-25	4,892	81,119.720
జొన్న		
2020-21	2,620	37,560
2021-22	2,738	25,860
2022-23	2,970	37,073
2023-24	3,180	93,900.53
ప్రొద్దుతిరుగుడు		
2020-21	కొనలేదు	....
2021-22	కొనలేదు	....
2022-23	6,400	8,957
2023-24	6,760	8,775.58
2024-25	7,280	21 కేంద్రాల్లో కొనుగోళ్ల ప్రారంభం

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరిస్తాం

- ప్రజావాణి ఇన్‌చార్జి జి.చిన్నారెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర వ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న నాలుగు వేల మంది మినీ అంగన్‌వాడీ టీచర్ల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని ప్రజావాణి ఇన్‌చార్జి చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ హామీ ఇచ్చారు. హైదరాబాద్‌లోని మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి అంగన్‌వాడీలు భారీగా తరలివచ్చి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. పెండింగ్ సమస్యలపై సర్కార్ సానుకూలంగా ఉందని వారికి అధికారులు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. మంగళవారం ప్రజావాణికి మొత్తం 401 దరఖాస్తులు అందాయి. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 60, విద్యుత్ శాఖకు సంబంధించి 38, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 40, ఇందిరమ్మ ఇండ్ల పథకం కోసం 216 దరఖాస్తులు వచ్చాయి. ఇతర శాఖలకు సంబంధించి 47 దరఖాస్తులు అందినట్టు అధికారులు తెలిపారు.



తెలంగాణ ఐవీఎఫ్ అడ్వకేట్, లీగల్ సెల్ కన్వీనర్‌గా శ్రీధర్

నవతెలంగాణ-నాగోల్

అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ శాఖ అడ్వకేట్, లీగల్ కన్వీనర్‌గా కోటగిరి శ్రీధర్, కో కన్వీనర్లుగా బాదం జగదీష్, హేమంత్ ప్రవీణ్‌లను నియామకం చేసినట్లు అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాక అధ్యక్షుడు భూపాల శ్రీనివాస గుప్తా తెలిపారు. ఈ మేరకు ఐవీఎఫ్ న్యూ ఢిల్లీ అధ్యక్షుడు అశోక్ అగర్వాల్, ఐవీఎఫ్ అడ్వైజరీ బోర్డ్ చైర్మెన్ గంజి రాజమౌళి గుప్తలతో కలిసి శ్రీనివాస గుప్త మంగళవారం వారికి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీధర్ అడ్వకేట్‌గా 20 సంవత్సరాలు పేదలకు, బడుగు వర్గాలకు చేసిన కృషికి ఫలితంగా గుర్తింపుగా, ఈ పదవీని ఇస్తున్నట్లు తెలిపారు.



నిత్యావసర సరుకులు పంపిణీ

నవతెలంగాణ -చంపాపేట్

రంజాన్ మాసం సందర్భంగా చంద్రయాన్‌గుట్ట హుడా కాలనీలోని హిందూ, ముస్లిం నిరుపేదలకు 150 కిలోల రేషన్, నిత్యావసర సరుకులతో పాటు నగదును మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా అల్ - ఖురేషి వెల్ఫేర్ సొసైటీ చైర్మెన్ అదిల్ ఖురేషి, అధ్యక్షులు అబ్దుల్ ఎల ఖురేషిలు మాట్లాడుతూ రంజాన్ పర్వదినాన్ని అందరూ కలిసి ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని కోరారు. తమవంతుగా షహీన్ నగర్, వాడి - ఈ - ముస్తఫా కాలనీలో నిత్యావసర సరుకులతో పాటు నగదును అందజేసినట్టు తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వ హిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ ఖలుద్, ఆల్ ఖురేషి, వాలంటీర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాలలో పురుషులతో పోటీ పడుతున్న మహిళలు

రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు



నవతెలంగాణ-నాగోల్

అన్ని రంగాలలో పురుషులతో సమానంగా మహిళలు పోటీపడుతూ ముందుకు వెళ్తున్నారని రాచకొండ కమిషనరేట్ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాచకొండ కమిషనరేట్, రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను నాగోల్‌లోని పీబీఆర్ కన్వెన్షన్ హాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కమిషనర్ సుధీర్ బాబు మాట్లాడుతూ.. మహిళలను గౌరవించే చోట దేవతలు కొలువై ఉంటారని అన్నారు. మహిళల్లో సంకల్ప శక్తి ఎక్కువగా ఉందని, వారు ఏదైనా సాధించగలరని అన్నారు. తమ జీవితంలో ఎన్నో రకాల వివక్షలను ఎదుర్కొంటూ, వారి ప్రతిభను ప్రదర్శించడంలో ఎదురైన అవరోధాలను అధిగమిస్తూ అన్ని రంగాల్లోనూ ఉన్నత స్థాయికి చేరుకుంటున్నారని పేర్కొన్నారు. మన దేశంలో అన్ని రంగాల్లో పురుషుల కంటే మహిళలు మెరుగ్గా రాణిస్తున్నారని, లాయర్లుగా, పోలీసు అధికారులుగా, ఇంజనీర్లుగా, డాక్టర్లుగా, శాస్త్రవేత్తలుగా, విద్యావేత్తలుగా, మరెన్నో ఇతర రంగాల్లో పని చేస్తూ తమ విజ్ఞానాన్ని, నైపుణ్యాన్ని దేశాభివృద్ధికి అందిస్తున్నారని కొనియాడారు. మన దేశంలోనే కాక పొరుగు దేశాలైన శ్రీలంక, బంగ్లాదేశ్ మరియు పాకిస్తాన్‌లలో కూడా స్త్రీలు అధ్యక్ష, ప్రధాని పదవులు నిర్వహించే స్థాయికి చేరుకున్నారని గుర్తు చేశారు.

పురుషుల కంటే స్త్రీలకు నిబద్ధత ఎక్కువ..

మహిళలకు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లోనూ సమాన హక్కులు ఉన్నాయని, మహిళా అధికారులందరూ తమ పూర్తి శక్తితో పని చేయాలని, తమ కలల సాకారం కోసం అహర్నిశలూ పాటుపడాలని సూచించారు. పురుషుల కంటే స్త్రీలకు నిబద్ధత ఎక్కువ అని, రాచకొండ పోలీసు కమిషనరేట్‌లో పలు విభాగాల్లో వందల మంది మహిళలు సమర్థవంతంగా పని చేయడం పట్ల కమిషనర్ హర్షం వ్యక్తం చేశారు. రిసెప్షన్ వంటి క్లరికల్ బాధ్యతలు మాత్రమే కాక ఎస్ఓటీ, ట్రాఫిక్, క్రైమ్ వంటి విభాగాల్లో కూడా క్లిష్టమైన బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని, గృహ హింస మరియు వైవాహిక వివాదాలలో బాధితులైన మహిళలకు కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు అనేక రకాల విధులను మహిళా పోలీసు అధికారులు నిర్వహిస్తున్నారని అభినందించారు. మహిళా అధికారులందరూ పోలీసు శాఖలో భాగమై సమాజానికి చేస్తున్న సేవను పేర్కొంటూ, మహిళలు పలు రంగాలలో సాధిస్తున్న విజయాలు రానున్న తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని, మహిళా అధికారులందరూ ధైర్యంగా ఉండాలని, తమ వృత్తిపరమైన బాధ్యతలను గౌరవంగా నిర్వహించాలని సూచించారు. రాచకొండ కమిషనరేట్ మహిళా సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీపీ మల్కాజిగిరి పద్మజ ఐపీఎస్, డీసీపీ యాదాద్రి రాజేష్ చంద్ర ఐపీఎస్, డీసీపీ ఎల్బీనగర్ ప్రవీణ్ కుమార్ ఐపీఎస్, డీసీపీ అడ్మిన్ ఇందిర, డీసీపీ మహేశ్వరం సునీత రెడ్డి, డీసీపీ రోడ్ సేఫ్టీ మనోహర్, డీసీపీ ట్రాఫిక్ 1 మల్లారెడ్డి, డీసీపీ ట్రాఫిక్ 2 శ్రీనివాసులు, డీసీపీ ఉమెన్ సేఫ్టీ ఉషా విశ్వనాథ్, డీసీపీ సైబర్ క్రైమ్ నాగలక్ష్మి, చీఫ్ కోఆర్డినేటర్ సావిత్రిలతో పాటు పలువురు రాచకొండ కమిషనరేట్ మహిళా పోలీసు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థిపై ప్రిన్సిపాల్ దాడి

- పాఠశాల ఎదుట విద్యార్థులు, తల్లిదండ్రుల ఆందోళన
- ప్రిన్సిపాల్‌ను తొలగిస్తున్నట్టు యాజమాన్యం ప్రకటన



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్

బొట్టు పెట్టుకున్నాడని ఓ విద్యార్థిపై ప్రిన్సిపాల్ దాడి చేసినట్టు ఆరోపణలు రావడంతో అతన్ని పాఠశాల యజమాన్యం తొలగించింది. ఈ ఘటన రంగారెడ్డి జిల్లాలోని అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, పెద్ద అంబర్‌పేటలోని క్యాండర్ ష్రైన్ హై స్కూల్‌లో చోటుచేసుకుంది. బాధితుడు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. క్యాండర్ ష్రైన్ హై స్కూల్‌లో చదువుతున్న ఓ విద్యార్థి మంగళవారం రోజూలాగే పాఠశాలకు వచ్చి అసెంబ్లీలో నిలబడి ఉన్నాడు. అయితే అతని నుదుటి పై ఉన్న బొట్టును చూసిన ప్రిన్సిపాల్ లక్ష్మయ్య దాన్ని చేరిపివేయాలని, బాత్ రూంకి వెళ్లి కడుక్కోవాలన్నాడు. ఈ క్రమంలో అతనిపై దాడి కూడా చేశాడని విద్యార్థి ఆరోపిస్తున్నాడు. దాంతో విద్యార్థి తల్లిదండ్రులు, స్థానికులు అక్కడకు చేరుకుని ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కూడా పాఠశాల ప్రాంగణంలో ఇలాంటి పలు ఘటనలు చోటుచేసుకున్నా విద్యా శాఖ అధికారులు పట్టించుకోలేదని ఆరోపించారు. నిబంధనలను అతిక్రమిస్తున్న పాఠశాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గొడవ పెచ్చుమీరుతుండడంతో విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఈ క్రమంలో పాఠశాల యాజమాన్యం స్పందిస్తూ.. జరిగిన ఘటనకు చింతిస్తూ క్షమాపణ చెప్పుకొచ్చారు. ప్రిన్సిపాల్‌ను పాఠశాల విధుల నుంచి తొలగిస్తున్నట్టు ప్రకటించారు.

చెమట రావడంతో తుడుచారు

పాఠశాలలో విద్యార్థుల అసెంబ్లీ జరుగుతుండగా ఆ విద్యార్థికి చెమట రావడంతో నుదుటిపై ఉన్న బొట్టు కారడం వలన బాత్ రూంకు వెళ్లి ముఖం కడుక్కోవాలని ప్రిన్సిపాల్ చెప్పారు. ఈ విషయం వివాదస్పదం కావడం బాధాకరం. ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహిస్తున్న లక్ష్మయ్య విద్యాబోధనలో చాలా అనుభవం ఉన్న వారు. ఇక నుంచి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పాఠశాల యాజమాన్యం తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

ఎంఈఓ వెంకట్‌రెడ్డి

విద్యా హక్కులు కాలరాస్తున్న పాఠశాల

క్యాండర్ ష్రైన్ హై స్కూల్ యాజమాన్యం విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ..విద్యార్థుల హక్కులను కాలరాస్తుంది. నిబంధనలకు విరుద్ధంగా కొత్త అడ్మిషన్స్ నిర్వహిస్తూ, అధిక ఫీజులతో దోపిడీ చేస్తోంది. అధిక ఫీజులను అరికట్టి, విద్యా దోపిడీని నిలువరించాలి. స్కూల్‌పై విద్యాశాఖ అధికారులు దృష్టి పెట్టి, చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి.

ఎస్ఎఫ్ఐ నాయకులు శివకుమార్

అంగన్‌వాడీ పిల్లలకు సోషల్ మీడియా కన్వీనర్ సాయం



నవతెలంగాణ- బడంగ్‌పేట్

అంగన్‌వాడీ కేంద్రాలలో ఉన్న చిన్నారులకు తన వంతు సహాయం చేయడం ఆనందంగా ఉందని మహేశ్వరం నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ సాంబశివ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని జల్‌పల్లి మున్సిపాలిటీ రాయల్ కాలనీలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు 25 కిట్లను ఆయన మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ చిన్నారుల అవసరాలను గుర్తించి, వారికి సాయం అందించడం సమాజానికి స్ఫూర్తిదాయకం అని అన్నారు. ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేయడం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అలీ సిద్ధికి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

డీఎఫ్ఓను కలిసిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



నవతెలంగాణ - ఎల్బీనగర్

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కాలనీ సంక్షేమ సంఘం నాయకులతో కలిసి సైఫాబాద్‌లోని అరణ్యభవన్‌లో ఉన్న డీఎఫ్ఓ సుధాకర్ రెడ్డిని మంగళవారం కలిశారు. గత కొన్ని రోజులుగా వాట్సాప్ గ్రూపులలో ప్రచారం అవుతున్న బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్ నగర్ కలన్ 201/1 సర్వే నెంబర్‌లో రిజిస్ట్రేషన్లు నిలిపి వేయాలని గుర్రం గూడ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నుంచి వనస్థలిపురం సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్‌కు ఉత్తరం రావడంతో సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ రిజిస్ట్రేషన్లు నిలిపివేశారని కాలనీవాసులు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు. ఈ విషయంపై ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సంబంధిత ఫారెస్ట్ అధికారులు డీఎఫ్ఓ సుధాకర్ రెడ్డితో కలిసి ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్ రెడ్డిలకు ఫోన్ చేసి ఈ ల్యాండ్ స్వరూపాన్ని వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇది అటవీ భూమి కాదని, గతంలో హుడా లేఔట్ కోసం 77 ఎకరాలు ఫారెస్ట్ ఎన్ ఓ సి కూడా ఇచ్చారని గుర్తుచేశారు. అలాగే 118 జీఓ కింద కూడా ఈ కాలనీవాసులకు కన్వినియన్స్ డీడులు కూడా ఇచ్చారన్నారు. అలాగే రిజిస్ట్రేషన్స్ పునరుద్ధరణ కోసం డీఎఫ్ఓకి అడ్రెస్ చేస్తూ ఒక లెటర్ కూడా కాలనీవాసులతో పంపుతున్నట్టు తెలిపారు.

కాలనీవాసులు ఎవరు కూడా ఆందోళన పడాల్సిన అవసరం లేదని 201/1 సర్వే నెంబర్లలోని బీఎన్‌రెడ్డినగర్, ఎస్.కే.డి నగర్, శ్రీరామనగర్, బీఎన్‌రెడ్డి నగర్ ఫేస్ 3 కాలనీలకు కోర్ట్ కేసు వర్తించదని, కేవలం 102 ఎకరాల ఫారెస్ట్ ల్యాండ్ పైనే ప్రైవేట్ వ్యక్తులు కోర్టులో కేసు వేశారాని, కేసు వేయడం వలన సంబంధిత ఫారెస్ట్ అధికారులు ఈ ల్యాండ్ అన్యాక్రాంతం కాకుండా ముందు జాగ్రత్త చర్యగా ఫారెస్ట్ అధికారులు 201/1 రిజిస్ట్రేషన్ చేయకూడదని సబ్ రిజిస్టర్‌కి లేఖ రాస్తే సబ్ రిజిస్ట్రార్, 201/1 రిజిస్ట్రేషన్స్ ఆపడం జరిగిందని వివరించారు.

ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని డీఎఫ్ఓ, ఎఫ్ఆర్ఓతో మాట్లాడి 102 ఎకరాల ఫారెస్ట్ ల్యాండ్ వరకు మాత్రమే రిజిస్ట్రేషన్స్ ఆపి మిగతా కాలనీల్లో రిజిస్ట్రేషన్స్ పునరుద్ధరించాలని కోరినట్టు తెలిపారు. కొద్దీ రోజుల్లో సమస్య పరిష్కారం అవుతుందని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. దయచేసి పుకార్లు నమ్మొద్దని తెలిపారు. ఈ విషయంలో ఎలాంటి అవగాహన లేనివారు కూడా మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. ప్రతి ఒక్క ఇంటికి కన్వీనెన్స్ డీడ్ ఇప్పించే బాధ్యత తనదే అని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే విజ్ఞప్తి మేరకు సమస్య తీవ్రతను గుర్తించిన డీఎఫ్ఓ సానుకూలంగా స్పందించారని, రిజిస్ట్రేషన్స్ పునరుద్ధరణ కోసం తాను ఇంకొక లెటర్‌ను ఎఫ్ఆర్ఓకి, వనస్థలిపురం సబ్ రిజిస్ట్రార్‌కి రాస్తానని తెలిపినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఎస్‌రెడ్డి నగర్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్ రెడ్డి, బీఎన్‌రెడ్డినగర్ కాలనీ అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, సెక్రెటరీ ధనరాజ్, ఎస్.కె.డీ.నగర్ కాలనీ గౌరవ అధ్యక్షులు అమరేందర్ రెడ్డి, సెక్రెటరీ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుట్టు మిషన్‌తో జీవనోపాధి, ఆర్థికాభివృద్ధి

టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస గుప్త



నవతెలంగాణ-నాగోల్

ఉచిత కుట్టు మిషన్ల పంపిణీతో పేద మహిళలకు జీవనోపాధితో పాటు ఆర్థిక అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్య నిర్వహణ అధ్యక్షుడు, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస గుప్త అన్నారు. నాగోల్ డివిజన్ పరిధిలోని పోచంపల్లి బలవంత్ రెడ్డి కన్వెన్షన్ హాల్లో జరిగిన మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా ఐదు మంది పేద మహిళలకు ఐవీఎఫ్ సహకారంతో ఉప్పల శ్రీనివాస గుప్తా ఆధ్వర్యంలో కేఫ్ కేఫ్ నీలోఫర్ బాబురావు చేతుల మీదుగా కుట్టు మిషన్లను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ అభినందనీయమన్నారు. కుట్టు మిషన్లతో పేద మహిళలకు జీవనోపాధి, వారి కుటుంబానికి ఆసరాగా నిలుస్తుందని అన్నారు. అనంతరం ఈ కుట్టు మిషన్లను ఉచితంగా అందజేసిన ఐవీఎఫ్ వైస్ ప్రెసిడెంట్ వికారాబాద్ సంతోష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐవీఎఫ్ ప్రథమ మహిళ ఉప్పల స్వప్న, ఐవీఎఫ్ మహిళ అధ్యక్షురాలు మంజుల, మహిళలు రోజా, సుమ, గీత శ్వేతా, విద్య తదితరులు పాల్గొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో 17 కేసులు నమోదు



నవతెలంగాణ-చంపాపేట్

ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ కర్మన్‌ఘాట్ చౌరస్తా, రత్నదీప్ వద్ద రాచకొండ డీసీపీ శ్రీనివాసులు, ట్రాఫిక్ ఏసీపీ ఆదేశం మేరకు ట్రాఫిక్ సీఐ కే.మల్లారెడ్డి ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ మాట్లాడుతూ ఈ తనిఖీల్లో సుమారు 17 కేసులను నమోదు చేసినట్టు మద్యం సేవించి వాహనాలు నడిపిన 17 మంది ద్విచక్ర వాదారులపై కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ మల్లారెడ్డి హెచ్చరించారు. ఎన్ని అవగాహన కార్యక్రమాలను నిర్వహించినా వాహనదారుల్లో ఎలాంటి మార్పు రావడం లేదన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఎల్బీనగర్ ట్రాఫిక్ ఏఎస్ఐలు, ట్రాఫిక్ పోలీసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని కలిసిన ఉద్యమకారులు



నవతెలంగాణ-తుర్కయంజాల్

తిరుమల హిల్స్‌లోని ఎమ్మెల్యే నివాసంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని టీయూఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ ఉద్యమకారులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొంతం యాదిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు ఇంటి స్థలాలను వెంటనే ఇవ్వాలని కోరుతూ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి లేఖ రాసినట్టు తెలిపారు. ఉద్యమకారులకు ఇండ్ల స్థలాలు ఇచ్చేలా కృషి చేయాలని ఎమ్మెల్యేను కోరారు. స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఉద్యమకారుల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. తెలంగాణ ఉద్యమానికి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుంచి ఎంతోమంది నాయకులు వెన్నుదన్నుగా నిలిచి, తమ ఆస్తులను సైతం పోగొట్టుకున్నారన్నారని అన్నారు. అలాంటి వారికి న్యాయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఉద్యమకారులకు ఇండ్ల స్థలాలు ఇప్పించే బాధ్యత తాను తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు డబ్బికార్ శ్రీనివాస్, బోసుపల్లి వీరేశ్‌కుమార్, నారాయణరెడ్డి, నక్క జంగయ్యగౌడ్, దుగ్గాని శ్యామల, మహేందర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

'చలివేంద్రాలు ఏర్పాటు చేయండి'



నవతెలంగాణ-బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని చౌరస్తాలలో చలి వేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరుతూ కమిషనర్ సరస్వతికి బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ 1,2 అధ్యక్షులు రాళ్లగుడం రామకృష్ణారెడ్డి, రామిడి వీరకర్ణా రెడ్డిల ఆధ్వర్యంలో మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని పలు చోట్ల చలి వేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రజలు, ప్రయాణీకులకు తాగునీటి అవసరం ఎంతో ఉందన్నారు. ముఖ్యంగా ప్రజలు ఎక్కువగా సంచరించే ప్రధాన చౌరస్తాల్లో తాగునీటి సౌకర్యం అందుబాటులో లేకపోవడం వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్పొరేషన్‌లో అన్ని ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. వినతి అందజేసిన వారిలో కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు చిత్రం శ్రీనివాస్, మహిళా మోర్చా నాయకురాలు నివేదిత, అగ్రిసెట్టి సైదులు, ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దేశ ప్రతిష్టలో ఇంజినీర్ల కృషి అపారమైనది

ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ అఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ జి.రామేశ్వర్ రావు

నవతెలంగాణ-సిటీబ్యూరో

దేశ ప్రతిష్టలో ఇంజనీర్ల కృషి అపారమైనదని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ అఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ జీ.రామేశ్వర్ రావు తెలిపారు. యునెస్కో మరియు ప్రపంచ ఇంజనీరింగ్ సంస్థల సమాఖ్య (వరల్డ్ ఫెడరేషన్ అఫ్ ఇంజనీరింగ్ ఆర్గనైజేషన్ (డబ్ల్యూఎఫ్ఈఓ) ప్రతి ఏటా మార్చ్ 4న ఇంజనీరింగ్ రోజుగా జరుపుకోవాలని ప్రతి ఇంజనీర్ గుర్తుంచుకోవాలన్నారు. ఈ సంవత్సరం ప్రపంచ ఇంజనీరింగ్ డే థీమ్ 'ఇంజనీరింగ్ ద్వారా మన స్థిరమైన భవిష్యత్తును రూపుదిద్దుకోవడం' అంటే, ప్రతిదేశం సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను చేరుకోవాలంటే ఇంజనీర్ల పాత్ర అత్యంత కీలకమైనదని గుర్తుంచుకోవాలన్నారు. ఇంజనీరింగ్ విద్యలో ఇప్పటికే ఎన్నో విభాగాలున్నాయని, ప్రజలకు అవసరమైన మెరుగైన భవిష్యత్తును ఆవిష్కరించడంలో ఇంజనీర్లు పోషించే కీలక పాత్రను గుర్తించడానికి ఈ దినోత్సవాన్ని జరుపుకోవడంలోని గొప్పతనాన్ని గుర్తించాలని రామేశ్వర రావు అన్నారు. ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియాలో వివిధ డివిజన్స్‌కు చెందిన ఇంజనీర్లతో మంగళవారం జరిగిన సమావేశంలో పురాతన కాలంలో మనిషి చక్రం కనిపెట్టిన రోజునే ఇంజనీరింగ్ అనే ఒక నూతన ఆవిష్కరణ ఏర్పడిందన్నారు. గడిచిన వందల వేల సంవత్సరాల్లో ఈజిప్టు పిరమిడ్స్‌తో సహా వేలాది అద్భుతాలను ప్రపంచ వ్యాప్తంగా ఇంజనీర్లు సృష్టించారని, ఇంజనీరింగ్ మార్వెల్స్‌గా చెప్పుకునే అనేక సాక్ష్యాలు మనముందు ఉన్నాయన్నారు. సుస్థిర అభివృద్ధి సాధనలో కొత్త ఆవిష్కరణల కోసం నిత్యం కృషి చేస్తూనే, అనేక పరిష్కారాలకు కూడా దిక్సూచిగా వ్యవహరిస్తూ ప్రపంచ సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్లే ఇంజనీరింగ్ వ్యవస్థ భవిష్యత్తులో మరింత బలోపేతం చేయడానికి యువ ఇంజనీర్లు రావాల్సిన అవసరం ఉందన్నారు. మనిషికి అవసరమైన స్వచ్ఛమైన నీరు, సమర్థవంతమైన రవాణా, బలమైన మౌలిక వసతుల పరిష్కారాల అభివృద్ధిలో యువ ఇంజనీర్లు కృషి చేసి భారత దేశ ప్రతిష్టను ప్రపంచానికి చూపెట్టాలన్నారు. స్మార్ట్ ఇన్ఫ్రా స్ట్రక్చర్‌పై జీ. నరేష్, క్లయిమేట్ ఛేంజ్‌పై అనిత అగర్వాల్, అడ్వాన్స్ టెక్నాలజీపై డాక్టర్ సాగర్, డిజిటల్ ట్రాన్స్‌ఫర్ మేషన్ పై పీ. సాయి కిశోర్, స్మార్ట్ బిల్డింగ్స్ అండ్ రోడ్స్‌పై సీ.హెచ్ తిలక్, క్లీన్ ఎనర్జీపై ఎం. శ్రీకాంత్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీపై జ్యోతి, సౌమ్య, ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ మెషిన్ లెర్నింగ్‌పై మోహన్, వాటర్ రిసోర్స్‌పై డాక్టర్ మోహన్ తదితరులు మాట్లాడారు. ఈ సమావేశంలో ఇంజనీర్లు కె.జె. అమరనాథ్, డి.శ్రీధర్ బాబు, డాక్టర్ కృష్ణ మోహన్ రావు, రాజశేఖర రెడ్డి, డాక్టర్ చంద్రకళ, డాక్టర్ రాజారావు తదితరులు పాల్గొన్నారు.



'పాతబస్తీ అభివృద్ధికి రూ.10వేల కోట్లు కేటాయించాలి'



నవతెలంగాణ-చంపాపేట్

పాతబస్తీ అభివృద్ధికి రూ.పదివేల కోట్ల ప్యాకేజీని వచ్చే బడ్జెట్ సమావేశాల్లోనే కేటాయించాలని సీపీఐ(ఎం) హైదరాబాద్ సౌత్ జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. మంగళవారం సీపీఐ(ఎం) పార్టీ హైదరాబాద్ సౌత్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మహమ్మద్ అబ్బాస్ మాట్లాడుతూ ఎంతో పురాతన చరిత్ర కలిగిన మహానగరం అని చెప్పుకోవడం తప్ప.. ఆ చరిత్రకు ఉన్న ఆనవాలు సైతం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా అభివృద్ధికి ఆమడ దూరంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ చార్మినార్, ఫలక్‌నుమా ప్యాలెస్, చౌమొహల్లా ప్యాలెస్, గోల్కొండ, సాలార్జంగ్ మ్యూజియం, కులీకుతుబ్ షాహి టూంబ్స్ వంటి చారిత్రక ప్రదేశాలు నామమాత్రంగా పర్యాటకులకు ఉపయోగపడుతున్నాయని అన్నారు. వీటి అభివృద్ధి కోసం ప్రత్యేక ప్యాకేజీని కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంతాలన్నీ పాతబడ్డ ప్రాంతాలుగా, రోడ్డు- రవాణా అసౌకర్యంగా ఉండడం ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ఎన్నో ఏళ్ల నుంచి పాతబస్తీ పట్ల వివక్ష కొనసాగుతుందన్నారు. అధికారంలోకి రావడం కోసం ఎన్నో హామీలు ఇచ్చి.. వాటిని అమలు చేయడానికి ప్రత్యేక శ్రద్ధ పెట్టడం లేదని దుయ్యబట్టారు. చిన్న చిన్న వృత్తులు, ఫుట్‌పాత్ వ్యాపారాలు, ఆటో డ్రైవర్లు, మెకానిక్‌లు, గృహ పరిశ్రమ వంటి అసంఘటిత కార్మికులున్నారని, వీరి ఆర్థిక పరిస్థితి మెరుగు పరిచేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో పని చేయాలన్నారు. పాతబస్తీలో ఇండ్లు లేని వారికి వెంటనే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని కోరారు. లేని పక్షంలో రాబోయే రోజుల్లో ఉద్యమాలు, పోరాటాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. జీవిటల్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి. నాగేశ్వర్, ఎల్. కోటయ్య ఎం. మీనా, ఎం. శ్రావణ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ సత్తార్, అబ్దుల్ లతీఫ్, కిషన్, కృష్ణ, బాలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
బుధవారం | మార్చి 05, 2025 | www.navatelangana.com

'ఆరెకటికల సమస్యలను పరిష్కరించాలి'



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

దేశానికి స్వాతంత్య్రం వచ్చి 76 ఏండ్లు గడుస్తున్న విద్య, ఉద్యోగ, ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో అత్యంత వెనుకబడ్డ ఆరెకటిక సామాజిక వర్గాన్ని ఏ ప్రభుత్వం పట్టించుకోలేదని, వారు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ఆరెకటిక సంఘం జాతీయ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్ చెకోలేకర్ శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అన్ని రంగాలలో వెనుకబడ్డ ఆరెకటికల సమస్యల డిమాండ్ల సాధనకై 10న నగరంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆరెకటికలకు ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని, ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.200 కోట్ల నిధులను విడుదల చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని, జీయాగూడలోని మండీని అభివృద్ధి చేయాలని, అలాగే మూసీవేసిన వాటిని తిరిగి పునరుద్ధరించాలని ఆయన కోరారు. 10న నిర్వహించే బహిరంగ సభను ఆరెకటికలు అధిక సంఖ్యలో పాల్గొని, విజయవంతం చేయాలని ఆయన సూచించారు.

స్థానిక సమస్యల పరిష్కారాన్ని కృషి



నవతెలంగాణ-అంబర్‌పేట

స్థానిక సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నానని అంబర్‌పేట కార్పొరేటర్ ఇ.విజయ్‌కుమార్‌గౌడ్ అన్నారు. మంగళవారం అంబర్‌పేట డివిజన్ న్యూ పటేల్‌నగర్, నరేంద్ర నగర్‌లో అంబర్‌పేట కార్పొరేటర్ ఇ.విజయ్‌కుమార్ గౌడ్ స్థానిక అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ స్థానిక బస్తీ ప్రజలతో సంబంధిత అధికారులతో కలిసి స్థానిక సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ న్యూ పటేల్ నగర్‌లో నూతన సీసీ రోడ్డు పనులను ప్రారంభించాలని అందుకు కావాల్సిన ఏర్పాట్లను త్వరితగతిన పరిశీలించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఈ ప్రశాంతి, ఏఈ శ్రీగంధ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ దుర్గ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు డివిజన్ మాజీ అధ్యక్షులు మల్లేష్ యాదవ్, డివిజన్ అధికార ప్రతినిధి మహేష్ ముదిరాజ్, వంగల శేఖర్, శివ, లక్ష్మణ్, రేణుకా, మేకల మారుతి, ప్రణయ్, అరుణమ్మ, కలమ్మ, తదితరులు పాల్గొన్నారు.



పీఎం విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగించుకోవాలి

- జిల్లా బీసీ అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు ఆశన్న



నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లాలోని అర్హులైనవారు పీఎం విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు ఆశన్న కోరారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని ఆయన కార్యాలయంలో బీసీ కుల సంఘాలు, ఎన్‌జీవోస్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పీఎం విశ్వకర్మ పథకం గురించి అలాగే ఎలా దరఖాస్తు చేసుకోవాలనీ దానిపై వారికి అవగాహన కల్పించారు. అనంతరం ఆశన్న మాట్లాడుతూ చేతి వృత్తులు, పనిముట్లతో పనిచేస్తూ, కుటుంబ సాంప్రదాయ వృత్తులలో నిమగ్నమైన హస్తకళాకారుడు లేదా వృత్తికళాకారుడు పీఎం విశ్వకర్మ పథకానికి అర్హులనీ, లబ్ధిదారునికి రిజిస్ట్రేషన్ తేదీ నాటికీ కనీసం 18 ఏండ్ల వయసు ఉండాలన్నారు. రిజిస్ట్రేషన్ తేదీ నాటికీ పై వృత్తులలో ఉండాలనీ, గత 5 ఏండ్లలో స్వయం ఉపాధి, వ్యాపార అభివృద్ధికి కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వ పథకాల కింద రుణంపొంది ఉండకూడదన్నారు. కుటుంబంలో ఒకరికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుందనీ, దరఖాస్తుదారునికి పాన్‌కార్డు తప్పనిసరిగా ఉండాలన్నారు. పైఅర్హతలు కలిగిన కుల వృత్తుల వారు కామన్ సర్వీస్ సెంటర్‌కు వెళ్లి.. పీఎం విశ్వకర్మడార్ట్‌జీఓవీ డార్ట్‌ఇన్‌వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. దరఖాస్తు దారులకు పీఎం విశ్వకర్మ పథకం ద్వారా ప్రభుత్వం 5 రోజులు శిక్షణ ఇస్తుందనీ, శిక్షణ సమయంలో రోజుకు రూ.500 స్టైఫండ్ అందిస్తుందన్నారు. భోజన వసతులు ఉచితంగా అందిస్తామనీ, వృత్తికి సంబంధించిన రూ.15వేలు విలువ చేసే కిట్‌ను అందిస్తామన్నారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్ ఇస్తామనీ, సర్టిఫికెట్ పొందిన వారికి కేంద్ర ప్రభుత్వం, పీఎం విశ్వకర్మ పథకం ద్వారా రెండు విడతలలో రుణ సహాయం అందిస్తుందన్నారు. మొదటి విడతలో రూ.లక్ష రుణ సహాయం, రెండవ విడతలో రూ.2లక్షలు రుణం అందిస్తుందన్నారు. వడ్డీ చెల్లించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ పవన్ కుమార్, జిల్లా పరిశ్రమల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ హేమ లత, సహాయ అభివృద్ధి అధికారులు ఎం.వినోద్ కుమార్, బి.చక్రవర్తి, కృష్ణమాచారి తదితరులున్నారు.

బస్తీలలో మౌలిక సదుపాయాలకు చర్యలు తీసుకుంటాం

- ఎమ్మెల్యే ముఠా గోపాల్



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గంలోని బస్తీలో మౌలిక సదుపాయాలు కల్పించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ తెలిపారు. మంగళవారం జెమినీ కాలనీ, దయారా మార్కెట్, మనమ్మ గల్లి, సాగర్లాల్ హాస్పిటల్ రోడ్, పాదయాత్ర నిర్వహించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జెమినీ కాలనీవాసులు కలుషిత నీటి సరఫరా జరుగుతుందని రోడ్లు అధ్వానంగా ఉన్నాయని ఫిర్యాదు చేశారు. వీధి దీపాలు పనిచేయడం లేదని దయారా మార్కెట్‌లో రోడ్లతో ఇబ్బందులు పడుతున్నామని దుమ్మి ధూళి సమస్య వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడానికి వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. స్థానికంగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని పరిరక్షించాలని కోరారు. మణమ్మ గల్లీలో డ్రయినేజీ పైప్‌లైన్ ఏర్పాటు కోసం వెంటనే పనులు ప్రారంభించాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డీఇలు సన్నీ, గీత, వాటర్ వర్క్స్ డీజీఎం మోహన్ రాజ్, జీఎం శివ సాయి, బీఆర్ఎస్ నాయకులు ముఠా జై సింహా, డివిజన్‌ల అధ్యక్షులు కొండ శ్రీధర్ రెడ్డి, శంకర ముదిరాజ్, మీడియా ఇన్‌చార్జీ ముచ్చుకుర్తి ప్రభాకర్, దీన్ దయాల్ రెడ్డి, అరుణ్ కుమార్, డేవిడ్ రాజ్, బల్ల శ్రీనివాస్ రెడ్డి, కడప సురేందర్, నేత శ్రీనివాస్, మహమ్మద్ ఖదీర్, సురేందర్, ధర్మేందర్, సత్యనారాయణ బాబు, పూస గోరఖ్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

అంబర్‌పేట ఫ్లైఓవర్ కింద అగ్నిప్రమాదం

- ఎగిసి పడిన మంటలు



నవతెలంగాణ-అంబర్‌పేట

అంబర్‌పేట చే నంబర్ వద్ద ఫ్లైఓవర్ కింది భాగంలో నిర్మాణ సామగ్రి ఉంచిన ప్రదేశంలో మంగళవారం ఉదయం అగ్ని ప్రమాదం సంభవించింది. ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తి కావడంతో క్రింది భాగంలోని నిర్మాణ సామాగ్రిని సిబ్బంది తరలిస్తున్నారు. వెల్డింగ్ చేసే క్రమంలో ఒక్కసారిగా షార్ట్ సర్క్యూట్ ఏర్పడి మంటలు చెలరేగాయి. దట్టమైన పొగతో మంటలుఎగిసిపడుతుండడంతో స్థానిక ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. దీంతో అంబర్‌పేట, కాచిగూడ పోలీసులు హుటాహుటిన అక్కడికి చేరుకొని వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని నీళ్లను చల్లి మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణా నష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

72 కుటుంబాలకు 'డబుల్' ఇండ్ల పట్టాలు ఇవ్వాలి

సీపీఐ(ఎం) డివిజన్ కార్యదర్శి కృష్ణ నాయక్..



నవతెలంగాణ-ధూల్‌పేట్

72 కుటుంబాల పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్ల పట్టాలు ఇవ్వాలని, కనీస సౌకర్యాలు కల్పించాలని సీపీఐ(ఎం) డివిజన్ కార్యదర్శి కృష్ణ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) జంగంమేట్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సమస్యలపై సమావేశం నిర్వహించారు. జంగంమేట్ ఎంసీహెచ్ కాలనీలో జరిగిన ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. స్థానికులకు పట్టలివ్వకుండా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. పట్టా సర్టిఫికెట్, కరెంటు, మంచి నీరు సమస్యలను పరిష్కరించాలని గత ప్రభుత్వం క్వార్టర్ ఉన్న స్థలాన్ని ఖాళీ చేయించి ఇప్పటికే 10 ఏండ్లయిందన్నారు. గత ప్రభుత్వం పట్టాలు ఇవ్వకుండా ప్రజలను మోసం చేశారన్నారు. దీంతో ప్రస్తుతం 72 కుటుంబాలకు అద్దెలు కట్టలేక, పూట గడవని పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. ఈ ప్రభుత్వం కూడా పేదవాళ్ళను పట్టించుకోవడం లేదని అర్హులైన వారు రోజువారీగా ఆందోళన చెందుతున్నారన్నారు. డబుల్ బెడ్ రూమ్ నిర్మాణం పూర్తి 5ఏండ్లు గడుస్తున్నప్పటికీ పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రస్తుత ప్రభుత్వం పట్టాలు జారీ చేసే విషయంలో నిర్లక్ష్యం చేయొద్దని వెంటనే 72 కుటుంబాలకు పట్టాలతో పాటు మంచి నీరు, కరెంటు సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, నాయకులు రాంకుమార్, జంగయ్య, శ్రీను, వీరమ్మ, సంగీత, సబిత, పార్వతమ్మ, లావణ్య, సుగుణ, నరి, స్వప్న, అనిత, అనురాధ, తదితరులున్నారు.

ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలి



నవతెలంగాణ-ముషీరాబాద్

సంక్షేమ బోర్డు పథకాలను ప్రయివేట్ కార్పొరేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించాలని ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని సంక్షేమ బోర్డు ద్వారానే ఆ పథకాలను అమలు చేయడానికి మరింత నిర్మాణాత్మక చర్యలు చేపట్టాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్ తెలంగాణ భవన ఇతర నిర్మాణ రంగ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.అనురాధలు లేబర్ డిపార్ట్మెంట్ ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐఎఫ్‌టీయు జాతీయ కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం చిక్కడపల్లిలోని లేబర్ ఆఫీసులో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ అధికారి గంగాధర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మిక ప్రతినిధులు శ్రీనివాస్, అనురాధలు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం తీవ్రంగా నిర్లక్ష్యాన్ని అలసత్వాన్ని ప్రదర్శిస్తుందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం 50 సంవత్సరాలు నిండిన ప్రతి భవన నిర్మాణ కార్మికుడికి రూ.10వేల పెన్షన్ ఇవ్వాలని ప్రమాదాలకు గురైన కార్మికు లందరికీ అయ్యే వైద్యం ఖర్చులను బోర్డు భరించాలన్నారు. కార్మికులకు ఈఎస్ఐపీఎఫ్ సౌకర్యాలు కల్పించడానికి కృషి జరుగుతుందని అడ్డాల వద్ద కార్మికులకు మంచినీటి సౌకర్యం, టాయి లెట్ సౌకర్యం, షెడ్‌ల ఏర్పాటుకు చర్యలు చేపడతామని డిప్యూటీ కమిషనర్ గంగాధర్ హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు అరుణ, సహాయ కార్యదర్శి పి.శివ బాబు, భవన ఇతర నిర్మాణ రంగా కార్మిక సంఘం నాయకులు ఈ మన్యం బి.సత్య నారాయణ, బి.నరసింహ, డి.యాదన్న, జై.బాలరాజు తదితరులున్నారు.

బస్తీలోని సమస్యలను పరిష్కరించాలి

కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్‌కు దోబి ఘాట్ బస్తీ వాసుల వినతి



నవతెలంగాణ-ముషీరాబాద్

గాంధీనగర్ డివిజన్,అశోక్ నగర్ సమీపంలోని దోభీ ఘాట్ బస్తీ వాసులు తమ బస్తీలోని సమస్యలను పరిష్కరించాలని మంగళవారం గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్‌ని తన కార్యాలయంలో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. దోభిఘాట్ బస్తీ వాసులు బస్తీలో శబాద్ బండల ఏర్పాటు, సేవరేజీ, మంచినీటి నూతన పైప్ లైన్లు ఏర్పాటు చేయాలని, అలాగే స్థానికుల అవసరం మేరకు బస్తీలో ఒక మంచినీటి నల్లా ఏర్పాటు చేయాలని వీటితో పాటు దోభి ఘాట్‌లో తమ బస్తీ వాసుల కొరకు కమ్యూనిటీ హాల్ నిర్మించి ఇవ్వాలని కార్పొరేటర్ కోరారు. సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ పావని బస్తీ వాసులతో మాట్లాడుతూ ప్రజల అవసరాలు వినతి మేరకు ధోభి ఘాట్‌లో కావాల్సిన అభివృద్ధి పనులపై వెంటనే సంబంధిత అధికారులతో చర్చించి త్వరలో పనులను ప్రారంభించే దిశగా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ధోభి ఘాట్ బస్తీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, శ్రీ శాంతి రజక సహకార సంఘం ప్రతినిధులు నాగేష్,రమేష్, మల్లికార్జున్, సురేష్, నాగరాజ్,పలువురు బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

'మహిళలపై హింసను నిరోధించడానికి నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలి'

- ఎఫ్ఐజీఓ కోశాధికారి డా.ఎస్.శాంతా కుమారి



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

మహిళలపై హింసను నిరోధించడానికి ఖచ్చితమైన, నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలని ఎఫ్ఐజీఓ కోశాధికారి, ఫోగ్సీ అధ్యక్షురాలు డాక్టర్ ఎస్.శాంతా కుమారి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసింది. మంగళవారం హైదర్ గూడ, ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో 8న నిర్వహించే సభకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్.శాంతా కుమారి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని 8న హైదరాబాద్ ప్రసూతి, గైనకాజీకల్ సొసైటీ, ఫోగ్సీ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఉదయం 6 గంటలకు నెక్లెస్ రోడ్‌లోని ప్రసాద్ ఐమాక్స్ థియేటర్ ప్రక్కన ఉన్న హెచ్ఎండీఏ మైదానంలో 'ధీరా మహిళలపై హింసకు నో' అనే అంశంపై బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పాల్గొంటారని, అలాగే ఐటీఈ అండ్ సీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఐఏఎస్ జయేష్ రంజన్, యశోద ఆస్పత్రి ఎండీ డాక్టర్ సురేంద్ర రావు తదితరులు పాల్గొంటారని చెప్పారు. అనంతరం వాక్ థాన్ కార్యక్రమం ఉంటుందని, ఇందులో అన్ని వర్గాలకు చెందిన 1,000 మందికి పైగా పాల్గొంటారని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో ఓజీఎస్ హెచ్ అధ్యక్షురాలు, ధీర కో-ఆర్డినేటర్ డాక్టర్ జి.జము నాదేవి, కార్యదర్శి డాక్టర్ మంజులరావు పాల్గొన్నారు.

ఉపాధి కోల్పోయిన ఉద్యమ కళాకారులను ఆదుకోవాలి



- కవులు-కళాకారుల విస్తృత రాష్ట్ర స్థాయి రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

నవతెలంగాణ-ముషీరాబాద్

సాంస్కృతిక సాంప్రదాయాన్ని చాటిచెప్పి, తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రియాశీలకంగా ఉన్న తెలంగాణ ఉద్యమ కవులు, కళాకారుల వృత్తులు దెబ్బతిని ఉపాధి కోల్పోయిన వారిని ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమ కవులు, కళాకారులను అన్నిరకాలుగా ఆదుకోవాలని తెలంగాణ కళాకారుల వేదిక(టీకేవీ) వ్యవస్థాపక అధ్యక్షులు, శ్రమశక్తి అవార్డు గ్రహీత కామల్ల అయిలన్న డిమాండ్ చేశారు. మంగళవారం బాగ్ లింగంపల్లి, సుందరయ్య విజ్ఞాన కేంద్రం, సోయబ్ హాల్‌లో కవులు-కళాకారుల విస్తృత రాష్ట్ర స్థాయి రౌండ్ టేబుల్ సమావేశం టీకేవీ రాష్ట్ర కన్వీనర్ మోహన్ బైరాగి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అయిలన్న మాట్లాడుతూ తెలంగాణ సామాజిక సాంస్కృతిక రాజకీయ అస్తిత్వాన్ని ముందువరుసలో నిలబడి, ఉద్యమ జెండానే తెలంగాణ ఏజెండాగా ఎత్తిపట్టింది తెలంగాణ కళాకారులేనని స్పష్టం చేశారు. తెలంగాణ సాంస్కృతిక పాలసీని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ప్రకటించాలని, కళాకారుల కుటుంబాలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు కనీసం రూ. 1000 కోట్లు కేటాయించాలని కోరారు. 55 సంవత్సరాలు నిండిన వృద్ధ కళాకారులకు ఆర్థిక భరోసాగా నెలకు రూ.5వేల పెన్షన్ ఇవ్వాలని, ప్రభుత్వ గుర్తింపు కార్డులను జారీ చేయాలని, గుర్తించిన ప్రతి కళాకారుని కుటుంబానికి ఆరోగ్య భద్రతను అందించాలని, ఆరోగ్య భద్రత కార్డులను జారీ చేసిన వారి కుటుం బాలకు హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులను అందించాలని డిమాండ్ చేశారు. సంక్షేమ అభివృద్ధి ప్రచార కార్యక్రమాల్లో తెలంగాణ కళా కారులకు రిజర్వేషన్ల కోటలో భాగంగా ఆకాశాలు కల్పించాల న్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నలిగంటి శరత్, స్కైలాబ్ బాబు, భూపతి, రత్నం, తుమ్మల ప్రఫుల్ రాంరెడ్డి, సూర వెంక టయ్య, షేక్ షావలి, ఎర్రమల్లె, సిహెచ్ సాయి కిరణ్, పూలమ్మ రమా, శ్రావణి, ఆర్.రజిత, ఎం.బాగ్య, జె.సుజాత, వై.రాము, శ్రీనివాస్, సోమశేఖర్, గంగరాజు, మురళీధర్ దేశిపాండే, వెంకటాచారి, అంజినేయులు, ప్రకాష్, రషీద్, రాజేంద్రప్రసాద్, కెసిఎస్ ప్రసాద్ తదితర కవులు, కళాకారులు, రచయితలు, ప్రజాసంఘాల నేతలు పాల్గొన్నారు.

వేసవికాలంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

వేసవికాలంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని డాక్టర్ సాయి ప్రియ అన్నారు. రోజు రోజుకూ ఎండలు మండుతు న్నాయని మధ్యాహ్నం వేళ ఎండ ఎక్కువగా ఉన్నప్పు డు బయటకు వెళ్లకుండా ఉంటే మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. వేసవి తాపానికి వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. ఎండకు వెళ్లే ప్రజలు డీహైడ్రేషన్‌కు గురయ్యే అవకాశం ఉందని మేతర్ బస్తీ సూర్య నగర్ బస్తీ దవాఖాన డాక్టర్ సాయి ప్రియ అన్నారు. మంగళవారం బస్తీ దవాఖా నాలో ఆమె మాట్లాడుతూ.. వేసవి కాలంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు. పిల్లలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎండల్లో తిరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఒకవేళ ఏదైనా పని మీద వెళితే టోపీ పెట్టుకొని వెళ్లాలని అరగంటకోసారి నీరు, ఏమాత్రం అవకాశం ఉన్న కొబ్బరినీళ్ల , పండ్ల రసాలు, మజ్జిగ ఎక్కువగా తీసుకోవాలని తెలిపారు. తల నొప్పి, కళ్లమంటలు, నీరసంగా అనిపిస్తే వడదెబ్బకు సంకేతంగా గుర్తించుకోవాలన్నారు. వెంటనే వైద్యుని సంప్రదించాలని తెలిపారు. ఎండలో తిరిగి తిరిగి ఇంటికి రాగానే ఫ్రిడ్జ్‌లోని చల్లని నీరు తాగ కూడదన్నారు. విశ్రాంతి తీసుకున్న తరువాత కుండలో నీరు తాగితే మంచిదని చెప్పారు. ఈ సీజన్‌లో అతిసార, కలరా వంటివి సోకుతుంటాయని చెప్పారు. వీటికి కారణం ఆహార కల్తీ ముఖ్య కారణమన్నారు. రోడ్ల పక్కన విక్రయించే పానీపురి, బజ్జీలు వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఈసీజన్ లో కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్



గన్ ఫౌండరీ డివిజన్‌లో పలు అభివృద్ధి పనులను గోషామహల్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి.రాజా సింగ్, స్థానిక కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓంప్రకాష్ భీష్మతో ప్రారంభించారు. మంగళవారం ఇసామియా బజార్‌లో రూ. 8.50 లక్షలతో 3 సీసీ రోడ్ల పనులను ప్రారంభించారు. కోఠి ఆంధ్ర బ్యాంకు వద్ద రూ.12 లక్షలతో వాటర్ పైప్ లైన్ ప్రారంభించినట్లు తెలిపారు. గన్ ఫౌండ్రీ లో రూ.7.8 లక్షలతో సీసీ రోడ్డు, భారతీయ విద్యా భవన్ జర్మన్ బేకరీ వద్ద రూ.11 లక్షలతో డ్రయినేజీ లైన్, నేతాజీ నగర్ కాలనీలో రూ.5 లక్షలతో డ్రయినేజీ పైప్ లైన్, బిర్లా మందిర్‌లో రూ.10 లక్షలతో కమ్యూనిటీ హాల్ రెనోవేషణ్ పనులను, చౌదరిబాగ్‌లో రూ.4.60 లక్షలతో కమ్యూనిటీ హాల్ రెనోవేషణ్ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, రాకేష్, వివేక్, జ్ఞానేశ్వర్, నిర్మల్, సంజయ్ గనాటే, నితిన్, దీపక్, విజయ్ సింగ్, రాజేష్, రంజిత్, సురేష్, రంజిత్ ప్రకాష్, దేవరాజె తదితరులున్నారు.

చెత్తను స్వచ్ఛ ఆటో వారికివ్వాలి



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రతగా పాటించడం మనందరి బాధ్యత అని జీహెచ్ఎంసీ గోషామహల్ సర్కిల్-14 అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ (ఏఎంహెచ్ఓ) డాక్టర్ వెంకట రమణ అన్నారు. మంగళవారం అబిడ్స్‌లోనే మూడవ అంతస్తులో గల ఆయన ఛాంబర్‌లో మాట్లాడుతూ.. సర్కిల్ పరిధిలోని ఆరు డివిజన్‌ల ప్రజలు, ఇంటి యజమానులు, వ్యాపారస్తులు, చిరు వ్యాపారస్తులు చెత్తను ఎక్కడపడితే అక్కడ రోడ్ల పైన ఖాళీ స్థలాల్లో, ఫుట్‌పాత్‌పై ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద, నాలాల్లో చెత్త వేయకూ డదని, ఇలా చేయడం వల్లన దోమలు ఈగలు అభివృద్ధిచెంది, ప్రాణాంతకమైన అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందన్నారు. చెత్తను వీధికి వచ్చే స్వచ్ఛ ఆటోల వారికే అందజేయాలని, నెల వారి డబ్బులు చెల్లించాలన్నారు. సర్కిల్ పరిధిలోని ప్రయి వేట్ ఆస్పత్రులు, డయాగ్ని సెంటర్లు, ప్రభుత్వ ఆస్పత్రులకు ప్రత్యే క వాహనాలు పెట్టి అందులోని వ్యర్థాలను తరలిస్తామన్నారు. ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యమని పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అని తెలిపారు. గోషామహల్ సర్కిల్‌ను స్వచ్ఛ సర్కిల్‌గా తీర్చిదించడానికి నగరంలో నెంబర్ వన్‌గా చేయడానికి ప్రజలందరూ సహకరించాలన్నారు. ఇంటర్మీడియట్ పరీక్ష జరు గుతున్న కళాశాలల వద్ద ఎప్పటికప్పుడు చెత్తను తీసివేసి వేస్తూ పరిశుభ్రంగా ఉంచుతున్నామన్నారు.

'భారతీయ కిసాన్ సంఘ్'

రైతుల సంక్షేమానికి పనిచేసే సంస్థ

- భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర నాయకులు మాదిరెడ్డి రాజిరెడ్డి



నవతెలంగాణ-నాగోల్

భారతీయ కిసాన్ సంఘ్ రాజకీయ పార్టీల కు అతీతంగా నిరంతరం రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తూ రైతులందరిని ఒకే తాటిపై తెచ్చేందుకు పనిచేస్తుందని భారతీయ కిసాన్ సంఘ్ తెలంగాణ సంఘటన మంత్రి మాదిరెడ్డి రాజిరెడ్డి అన్నారని భారతీయ కిసాన్ సంఘ్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి నోముల గోవర్ధన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం రం గారెడ్డి జిల్లా కందుకూరు, మహేశ్వరం మం డలాలకు సంబంధించిన రైతులు పండించిన కూరగాయలు అమ్ముకునే ఫలక్నుమా రైతు బజార్ సందర్శించి వారి సమస్యల్ని తెలుసుకొని భారతీయ కిసాన్ సంఘ్ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాజిరెడ్డి మాట్లాడుతూ భారతీయ కిసాన్ సంగ్ ఆవశ్యకతను వివరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు బజార్ సెక్రటరీ శ్రీ ఆరిఫ్, రంగారెడ్డి జిల్లా మహిళా ప్రముఖ్ శ్రీ రామేశ్వరి దేవి, కార్యవర్గ సభ్యులు రవిందర్ రెడ్డి, బండ ఆంజనేయులు, కందుకూ రు మండల కార్యదర్శి ఈశ్వర్ గౌడ్,ట్రెసరర్ జె.కె శ్రీనివాస్, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు శ్రీ శంకర్ రెడ్డి, భారతీయ కిసాన్ సంఘ్ కార్యకర్తలు, రైతులు పాల్గొన్నట్లు గోవర్ధన్ రెడ్డి తెలిపారు.

డిప్యూటీ డైరెక్టర్ సమావేశం..

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

బీసీ కార్పొరేషన్ డిప్యూటీ డైరెక్టర్ ఆశన్న మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. ప్రధానమంత్రి విశ్వకర్మ మార్గదర్శకాలు వాటి అమలులో వస్తున్న కళా నైపుణ్య, వృత్తులను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ సంప్రదాయ వృత్తుల వారికి ఆధునిక దృకృతంతో ఆర్థిక పుష్టిని కలిగించి వ్యాపార అభివృద్ధి చేయడమే లక్ష్యమన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు మొగిలిగిద్ద వినోద్ కుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బి.చక్రవర్తి, రాష్ట్ర నాయకులు యు శ్రీనివాస్, పి.శివకుమార్, పి.దేవేందర్ బీసీ కార్పొరేషన్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

అవకాశం ఇస్తే ప్రజా సేవ చేస్తా..



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ప్రజాసేవ చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని గన్ ఫౌండ్రి డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రమోహన్‌యాదవ్ అన్నారు. మంగళవారం హనుమాన్ టెక్డిలోని ఆయన కార్యా లయంలో మాట్లాడుతూ.. గోషామహల్ నియోజకవర్గంలోని గన్ ఫౌండ్రి డివిజన్ నుంచి రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో తాను పోటీకి సిద్ధంగా ఉన్నానని తనకు రాష్ట్ర పెద్దల ఆశీస్సులు ఉన్నట్లు తెలిపారు. డివిజన్‌లోని అన్ని వర్గాల ప్రజలతో మంచి సత్సం బంధాలు ఉన్నాయని తనకు ప్రజలకు సేవ చేయడం భాగ్యంగా భావిస్తానన్నారు. డివి జన్‌లో గతంలో పోటీ చేసి కొంత శాతంలో ఓటమి చూసానని, ఇప్పుడు ప్రజలు ఆ సానుభూతితో తనను గెలిపిం చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. పార్టీ అవ కాశం కల్పిస్తే ఖచ్చితంగా గెలిచి పార్టీకి అంకితం చేస్తానని తెలిపారు. ఎప్పటికప్పుడు ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్నానని తెలిపారు. ప్రజలకు ఏ అవసరం ఉన్న తనకు సమా చారం అందిస్తే వారి సమస్య పరిష్కారం అయ్యే విధంగా పనిచేస్తున్నానని తెలిపారు. కాంగ్రెస్ మంత్రులు, పార్టీ పెద్దల ఆశీస్సులు తనకు ఉన్నాయన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
11
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్
బుధవారం | మార్చి 05, 2025 | www.navatelangana.com

8న జాతీయ లోక్ అదాలత్



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు.. కూకట్‌పల్లి కోర్ట్ కాంప్లెక్స్‌లో నెల 8న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్టు మండల లీగల్ సర్వీస్ సంస్థ న్యాయ అధికారి మూడవ అదనపు జిల్లా జడ్జి బి. తిరుపతి మంగళవారం తెలియజేశారు. ఈ లోక్ అదాలత్‌లో 9 బెంచీలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. కోర్టు పెండింగ్‌లో ఉన్న అన్ని సివిల్ కేసులు, భార్యా, భర్తల తగాదాలు, 498 ఏ, డీవీసీ, మనీ రికవరీ, చెక్ బౌన్స్ కేసులు, రాజీ చేసుకోదగిన క్రిమినల్ కేసులు రాజీ చేసుకోవాలన్నారు. ఈ నేషనల్ లోక్ అదాలత్‌లో కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకొని వారి కేసులు రాజీ మార్గాలలో పరిష్కరించుకోవాలని తెలియజేశారు.

తీవ్ర అస్వస్థతకు గురై కార్మికుడు మృతి

నవతెలంగాణ - బాలానగర్

పరిశ్రమలో పనిచేస్తున్న ఓ కార్మికుడు అస్వస్థతతో మృతి చెందిన ఘటన బాలానగర్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ టి.నర్సింహ రాజు తెలిపిన వివరాల ప్రకారం జగద్గిరిగుట్ట ప్రాంతంలోని రంగుబస్తీకి చెందిన హీరాలాల్ యాదవ్(52) బాలానగర్ టిబ్ కాన్ పరిశ్రమలో గత కొన్నేండ్లుగా మెషిన్ ఆపరేటర్ పనిచేస్తున్నాడు. గత జనవరిలో అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరి చికిత్స తీసుకున్నాడు. ఇటీవల 15 రోజులుగా విధులకు వెళ్తున్నాడు. కాగా సోమవారం యథావిధిగా ఉదయం కంపెనీకి వెళ్లగా మధ్యాహ్నం భోజనం తర్వాత అకస్మాత్తుగా రక్తం వాంతులతో ఇబ్బంది పడుతుండడంతో తోటి కార్మి కులు సమీపంలోని ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరీక్షించి అప్పటికే అతను మతి చెందినట్టు ధ్రువీకరించారు. మతుడి భార్య సరోజిని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మతుడికి కుమారుడు ఉన్నట్టు తెలిపారు.

నాలాల్లోకి వ్యర్థ రసాయన జలాలు



- గ్రేటర్ నాలాల్లో వ్యర్థ రసాయనాలతో ఘాటు వాసనలు
- ఉక్కిరిబిక్కిరవుతున్న నాలా పరివాక ప్రాంత ప్రజలు

నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలానగర్, ఫతేనగర్ జంట సర్కిళ్లలో జల, వాయు, రసాయన వ్యర్థాల వల్ల ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. స్థానికంగా ఉన్న పరిశ్రమల నుంచి కొందరు నిర్వాహకుల వల్ల అక్రమంగా రసాయనాల ప్రవాహంతో పలు రూపాల్లో కాలుష్యం వెలువడుతోంది. దాంతో పారిశ్రామికవాడల పరిసర ప్రాంతాల్లో ఊపిరి పీల్చుకోవడం కష్టంగా మారింది. ప్రధానంగా రాత్రి పూట విషవాయువుల ప్రభావంతో పాటు ఈ ప్రాంతంలో ద్రవ రూపంలో వదులుతున్న రసాయన వ్యర్థాలు, రహదారులపై పారిశ్రామిక వ్యర్థాలు పెరిగిపోవడం స్థానిక నివాసిత ప్రాంతాల్లో ప్రజారోగ్యంపై ప్రభావం చూపుతున్నాయి. శివారు నగరంలోని ప్రాంతాలతో పాటు సనత్‌నగర్, ప్రశాంత్‌నగర్, గాంధీనగర్, బాలానగర్, ఫతేనగర్ తదితర ప్రాంతాల్లో గాలిలో ధూళి కణాలు ఎక్కువగా విడుదలవుతున్నాయని కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) అధికార వర్గాలు వెల్లడిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా పరిశ్రమలు పారిశ్రామికవాడలో గతంలో 120 భారీ, మధ్యతరహా, చిన్నతరహా పరిశ్రమలు కొనసాగాయి. ఆ తరువాత మౌలిక సదుపాయాలు సరిపడా లేక కొన్ని పరిశ్రమలు తరలిపోగా, మరికొన్ని రసాయన పరిశ్ర మలు, చుట్టు పక్కల పార్మాస్యూటికల్, ల్యాబ్‌లు, పెయింట్ తయారీ పరిశ్రమలు పరిసర ప్రాంతాలలో ఉండిపోయాయి. చుట్టుపక్కల ప్రాంతా ల్లోని రసాయన, ఫార్మాస్యూటికల్ పరిశ్రమల్లో సాధారణంగా వినియోగించే మిథనాల్, రసాయన సాల్వెంట్లు, యాసిడ్, ఎసిటిక్ నైట్రేట్ తదితర పదార్థాల వ్యర్థాలను జీడిమెట్ల లేదా రసాయన శుద్ధి ప్లాంట్లకు తరలించాల్సి ఉండగా పరిశ్రమల నిర్వాహకులు ఖర్చు అధికమవుతుందని సమీప రహదారులు, నాలాల్లోనే వ్యర్థాలను రహస్యంగా డంపు చేస్తున్నారు.

నిబంధనల ప్రకారం గ్రీన్ జోన్‌గా మారిన పారిశ్రామికవాడలో పరిశ్రమలు ఉండకూడదు. ఆర్ అండ్ యూనిట్లకు మాత్రం అనుమతి ఉంటుంది. దీనికి విరుద్ధంగా ఔషధ ఉత్పత్తి, పెయింట్ల తయారీతో పాటు పలు రసాయన పరిశ్రమలు కొనసాగుతున్నాయి. ఇక్కడి కొన్ని పరిశ్రమ నిర్వాహకులు రోజూ రాత్రి వేళల్లో వాయురూపంలో ధూళి వెలువడుతూ స్థానిక నివాసితుల ఆరోగ్యంపై ప్రభావం చూపుతోంది. రసాయనాలను శుద్ధి చేసే ప్లాంట్లకు లక్షల్లో ఫీజు చెల్లిం చాల్సి ఉండటంతో పరిశ్రమల నుంచి రాత్రి పూట ఫతేనగర్, జింకలవాడ, ఇందిరాగాంధీపురం ప్రాంతాల్లో రసాయ నాలను, ద్రవరూప వ్యర్థాలను దొంగచాటుగా నాలాల్లో వదిలిపెడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. డంపింగ్ యార్డులా మారిన పారిశ్రామికవాడను నిర్మాణ వ్యర్థాలు పారబోసే డంపింగ్ యార్డుగా వినియోగించు కుంటున్నారని ప్రజలు తెలుపుతునారు. పారిశ్రామికవాడలోని రహదా రులపై అర్ధరాత్రి లారీల్లో తరలిస్తున్న నిర్మాణ వ్యర్థాలు, చెత్తను పారబోస్తున్నారు. పీసీబీ వెనుక వైపు లేన్, మెటాలికా ఇండస్ట్రీస్ లేన్, ఆగ్రో ఇండస్ట్రీస్ లేన్లలో రోడ్డుకు ఇరువైపులా నిర్మాణ వ్యర్థాలు, చెత్త కుప్పలు, పారిశ్రామిక వ్యర్థాలను కుప్పలుగా పోస్తున్నారు. తుప్పు పట్టిన వాహ నాలు పేరుకుపోయాయని, పారిశ్రామికవాడ రహదారులపై ఇక్కడి రసాయన, ద్రవరూప వ్యర్థాలు వర్షపు నీటి కాల్వ ద్వారా ఫతేనగర్ రైల్వే ట్రాక్ కింద ఉన్న కల్వర్టు నుంచి బాలానగర్ నాలాలో కలుస్తున్నాయని, కొందరు పారిశ్రామిక వాడలోని డ్రెయిన్లలో విడిచిపెడుతుండటంతో రసాయన ఒత్తిడికి గతంలో మ్యాన్ హోళ్లు పేలిన సందర్భాలు ఉన్నాయని పలువురు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా కాలుష్య నియమంత్రణ మండలి బోర్డు అధికారులు డంపింగ్ కేంద్రాలపై నిఘా పెట్టి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఘాటు వాసనతో జనం ఉక్కిరిబిక్కిరి...

పరిశ్రమలు వదులుతున్న రసాయన జలాల నుంచి వెలువడుతున్న వ్యర్థ పదార్థాలను వదలడంతో మురుగు నీటి నాలా నుంచి ఘాటు వాసనలు వెదజల్లడం వల్ల తమను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. కొందరు పరిశ్రమ దారులు అక్రమంగా రసాయన జలాలను, వ్యర్థాలను నాలాల్లో వదులుతుండడంతో ఈ సమస్య తలెత్తుతున్నదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫతేనగర్ డివిజన్ పరిధిలోని నాలా నుంచి అర్ధరాత్రి వాసనలు వెలువడుతున్నాయని, దీంతో దీనదయాళ్ నగర్, జింకలవాడ, సమతానగర్ తదితర ప్రాంతాల్లో నాలా పరివాహక ప్రాంత వాసులు ఊరిపి తీసుకోలేక పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా కేవలం శని, ఆదివారాల్లో వాసనలు వెదజల్లు తున్నాయని దీనదయాళ్ నగర్ వాసులు వాపోయారు. తరచుగా ఘాటు వాసనలు వస్తుండడంతో స్థానికులకు రాత్రి వేళల్లో కంటిమీద కునుకు ఉండడం లేదని, వాటివల్ల అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డివిజన్ పరిధిలోని కార్మికనగర్, జింకలవాడ, సమతానగర్ తదితర ప్రాంతాల్లో కొందరు గుట్టుచప్పుడు కాకుండా రాత్రిళ్లు వ్యర్థ రసాయన జలాలను నాలాల్లోకి డంపింగ్ చేస్తుండడంతోనే ఈ సమస్య తలెత్తుతుందని పలువురు పేర్కొంటున్నారు. ఈ అక్రమ వ్యర్థ, రసాయన జలావ వ్యవహారంలో కొందరు స్థానిక నేతల పాత్ర ఉందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొందరు స్థానిక వ్యక్తుల సహకారంతోనే ఇదంతా జరుగుతున్నదని, నెలవారీ మామూళ్ల కక్కుర్తితో ఈ వ్యవహారంలో భాగస్వాములై దగ్గరుండి నడిపిస్తున్నారని, ఈ విషయంలో దీనిపై పోలీసులు, పీసీబీ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

జల కాలుష్యంతో స్థానికులు ఉక్కిరి బిక్కిరి



కలుషిత జల నీటి కాలుష్యం వల్ల బాలానగర్, ఫతేన గర్ డివిజన్ పరిధిలోని పరిసరాల ప్రాంతంలో ప్రజలకు అనేక రోగాలు సంభవిస్తున్నాయి. చట్టం ప్రకారం నీటి శుద్ధి చేసిన తర్వాత నాలాలో వదలకుండా నీటి శుద్ధి కర్మాగారాలకు తరలించాలి కానీ బాలానగర్ ఇండస్ట్రియల్ ఏరియాలో చట్టాలకి విరుద్ధంగా కెమికల్ వాటర్‌ను నాలాలోకి వదులుతున్నారు. పీసీబీ అధికా రులు అలాంటి కంపెనీలపైన చర్యలు తీసుకుం టే. కొంతలో కొంచెం మనం వాటర్ పొల్యూ షన్ కంట్రోల్ చేసుకోగలుగుతాం.

\- చింతల శ్రీను.
సామాజిక కార్యకర్త హైదరాబాద్

కాలుష్య కార్యకాలతో ప్రజారోగ్యానికి పెను ముప్పు



మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని దీన దయాళ్ నగర్ బస్తీ వాసు లు నిత్యం కాలుష్య కారకాలతో పలు సమస్యలు ఎదుర్కొం టున్నారు. ఇక్కడి పరిశ్రమలు వెదజల్లే గాలి, నీరు కాలుష్యం కారణంగా ఆరోగ్యానికి పెను ముప్పుగా మారుతోంది. పలు వ్యాధులు, ముందస్తు మరణాలకు అతిపెద్ద కారణం ఇక్కడి పర్యావరణం. నాలాల్లో పలు పరిశ్రమలు వెదజల్లుతున్న కెమికల్ కలుషితాల వల్ల స్థానిక పరివాహ ప్రజలు నిద్రాహారాలు మానుకుని దినదిగండంగా కంటిమీద కునుకు లేకుండా కాలం గడుపుతున్నారు. ఈ కలుషితాలను వాడిన వారు అంగవైకల్యానికి గురై ఎలాంటి పనులు చేసుకోలేక పోతున్నారు. కాలుష్య నియంత్రణ మండలి అధికారులు కాలుష్యం నివారణకు తక్షణమే తగు చర్యలు తీసుకోవాలి.

\-కాసు మహేందర్
దీన దయాళ్ నగర్ బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు

నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

- 25వ వరకు నిర్వహణ
- మేడ్చల్-మల్కాజిగిరి ఇంటర్మీడియట్ అధికారి కిషన్

నవతెలంగాణ-సిటీబ్యూరో

నేటి నుంచి ఈ నెల 25వ తేదీ వరకు ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షలు నిర్వహించనున్నట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కిషన్ తెలిపారు. ఇందు కోసం అన్ని రకాల ఏర్పాట్లు పూర్తయినట్టు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 150 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. ఇందులో ప్రభుత్వ కాలేజీల్లో 4 కేంద్రాలు, మిగతా 141 ప్రయివేటు సెక్టార్లలో ఏర్పాటు చేసినట్టు తెలిపారు. మొదటి సంవత్సరంలో 64,107 మంది, రెండో సంవత్సరంలో 62,316 మందితో కలిపి జిల్లా మొత్తం 1,26,423 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్టు తెలిపారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రిన్సిపాల్ హిమైతుల్లా, సీనియర్ లెక్చరర్ విద్యాసాగర్‌రెడ్డి ఆధ్వర్యంలో హై పవర్ కమిటీ పని చేస్తుందని తెలిపారు. 4 ఫ్లైయింగ్ స్క్వాడ్ టీంలు, 5 సిట్టింగ్ స్క్వాడ్ల టీంలు పని చేస్తాయని చెప్పారు. వీటితోపాటు డిస్ట్రిక్ ఎగ్జామినేషన్ కమిటీ ఉంటుం దనీ, దీనికి నిర్వాహకులుగా కూకట్‌పల్లి కాలేజీ ప్రిన్సిపాల్ బి.వెంకటయ్య, కుత్బుల్లాపూర్ కాలేజీ ప్రిన్సిపాల్ డి.నాగేందర్, మల్కాజిగిరి కాలేజీ ప్రిన్సిపాల్ ఉమాదేవి, సీనియర్ అధ్యాపకులు ఉపేందర్, శోభారాణి వ్యవహరిస్తారని తెలిపారు. వీరితోపాటు హెల్త్, ఆర్టీసీ, ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంట్ల సహకారంతో పరీక్షలు సజావుగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రెవెన్యూ, పోలీస్, ఆరోగ్య ఎలక్ట్రిసిటీ, ఆర్టీసీ శాఖలతో సమన్వయ సమావేశం నిర్వహించినట్టు తెలిపారు. పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు 8:30 వరకు చేరుకోవాలనీ, పరీక్షలను ప్రశాంతంగా నిర్వహిస్తామని కిషన్ తెలిపారు.



యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

- మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్
- 'సెయింట్ మార్టిన్'లో యోగాసనాలపై సిటీ లీగ్ ప్రోగ్రామ్

నవతెలంగాణ-దుండిగల్

యోగాతో ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు. దూలపల్లిలోని సెయింట్ మార్టిన్ ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం ఖేలో ఇండియా తెలంగాణ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్‌తో కలిసి యోగాసన సిటీ లీగ్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంపీ ఈటల రాజేందర్, గౌరవ అతిథిగా మేడ్చల్ ఎమ్మెల్యే సీఎచ్ మల్లారెడ్డి హాజరై మాట్లాడారు. క్రీడల ప్రాధాన్యతను విద్యార్థులకు వివరిస్తూ ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపడంలో యోగాసనాలు కీలక పాత్ర పోషిస్తాయని, విద్యార్థులు క్రీడల ద్వారా ఆరోగ్యవంతమైన జీవితాలను కొనసాగించేలా చైతన్యపరిచారు. ఎటువంటి ఆరోగ్య సమస్యలకైనా ధ్యానం ఉత్తమ ఔషధం అని తెలిపారు. అనంతరం కళాశాల ప్రొఫెసర్ గ్రూప్ డైరెక్టర్ డా.పి.సంతోష్ కుమార్ పాత్ర మాట్లాడుతూ విద్యార్థులు యోగాసనాలకి రోజుకు అరగంట సమయం కేటాయించాలని సూచించారు. చాలా మంది సెలబ్రిటీలు యోగాసనాలు వేయడం ద్వారా శారీరక ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నారన్నారు. కళాశాల చైర్మెన్ మర్రి లక్ష్మణ్ రెడ్డి మాట్లాడుతూ రన్నింగ్, సైక్లింగ్, స్విమ్మింగ్‌లో నిత్యం పాల్గొనడం ద్వారా వ్యక్తిగత ఆరోగ్యవంతమైన జీవితానికి రోల్ మోడల్‌గా నిలవచ్చని కొనియాడారు. ఈ సందర్భంగా కార్యక్రమం గురించి వివరిస్తూ విద్యార్థులందరికీ క్రీడలు స్పోర్ట్స్ ఫర్ ఎక్సలెన్స్‌ను ప్రోత్సహించడానికి పాన్-ఇండియన్ స్పోర్ట్స్ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్ వారు ఆటల్లో ప్రతిభ కనబరిచిన వారికి ఏటా అన్ని క్రీడలలో అత్యంత ప్రతిభావంతులైన 1000 మంది ఆటగాళ్లకు నిధులను ప్రదానం చేస్తారని తెలిపారు. ఈ విధానం ద్వారా క్రీడా క్రమశిక్షణలో ప్రతిభను గుర్తించడం, అభివృద్ధి చేయడం ప్రోత్సహించడం ద్వారా క్రీడా సంస్కృతి అభివద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో 700 మంది పాల్గొన్నారు. అనంతరం ముఖ్య అతిథి గౌరవ అతిథులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ మర్రి లక్ష్మణ్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, జి. చంద్ర శేఖర్ యాదవ్, ప్రొఫెసర్ గ్రూప్ డైరెక్టర్, డా.పి.సంతోష్ కుమార్ పాత్ర , జి.శ్రీధర్ రావు , ట్రైసా తమిళనాడు ఇన్‌చార్జి ప్రెసిడెంట్, నందనం కపాకర్ , నేషనల్ సెక్రటరీ యోస్నాన కృపాకర్ , పాల్గొన్నారు.

ఇసుక వ్యాపారస్తులను ఇబ్బందులు పెట్టొద్దు

కలెక్టర్‌కు లేఖ రాసిన ఎమ్మెల్యే కృష్ణారావు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఇసుక వ్యాపారం చేసుకుని బతుకుతున్న వారిని ఇబ్బందులకు గురిచేయొద్దని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కలెక్టర్‌కు లేఖ రాశారు. కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని పర్వతనగర్ తదితర ప్రాంతాల్లో ఇసుక వ్యాపారం చేసుకొని జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారులు మంగళవారం ఎమ్మెల్యేను వారి క్యాంపు కార్యాలయంలో కలిసి తమ ఇబ్బందులను తెలియజేశారు. అనేక సంవత్సరాలుగా తాము ఇసుక వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, ఇన్నేండెంలగా ఏ నాడు ఎవరూ తమను ఇబ్బంది పెట్టలేదని, ఇటీవల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశించిందని పోలీసులు, రెవెన్యూ అధికారులు, వచ్చి తమ వాహనాలను, ఇసుక కుప్పలను సీజ్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతే కాకుండా వేలాది రూపాయలు ఫైన్ విధిస్తున్నారని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. తమకు న్యాయం చేయాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. వారి ఆవేదనను అర్థం చేసుకున్న ఎమ్మెల్యే, వెంటనే జిల్లా కలెక్టర్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్‌లకు లేఖ రాశారు. కేసులు నమోదు చేసి ఇబ్బందులు పెట్టొద్దని, ప్రభుత్వ ఆదేశాలపై ముందుగా, ప్రజలకు చిరు వ్యాపారులకు అవగాహన కల్పించాలని సూచించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా స్వయం ఉపాధితో బతుకుతున్న ప్రజలను ప్రభుత్వం లక్ష్యంగా చేసుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

పిల్లల విద్యపై తల్లిదండ్రులు సమయాన్ని కేటాయించాలి

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

పిల్లల విద్యపై తల్లిదండ్రులు కొంత సమయాన్ని కేటాయిస్తే వారు ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని బీఆర్ఎస్ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. 129 - సూరారం డివిజన్ షాపూర్ నగర్ రైతు బజార్ వద్ద గల ఎం.జె.గార్డెన్స్ నందు సోమవారం నిర్వహించిన "సాయి లతా మోడల్ హై స్కూల్" వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులతో పాటు, తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, నాయకులు మధుమోహన్, సాజిద్, తాటి రవి కుమార్, జైపాల్, అంజి గౌడ్, నవీన్, పాఠశాల కరస్పాండెంట్ జె.దయాకర్, వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

రెయిన్ బో రైసింగ్ స్కూల్‌లో సైన్స్ ఫెయిర్



నవతెలంగాణ-దుండిగల్

దుండిగల్ మున్సిపల్ పరిధిలోని బహదూర్ పల్లి గ్రీన్ హిల్స్ లో గల రెయిన్ బో రైసింగ్ స్కూల్‌లో మంగళవారం ఘనంగా సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ అంబాదాస్, ప్రిన్సిపాల్ భారతి మాట్లాడుతూ పిల్లల సజనత్మక శక్తిని వెలికితీయడానికి సైన్స్ ఫెయిర్స్ ఎంతో దోహదపడతాయని తెలిపారు. అలాగే విద్యార్థులచే సైన్స్ నమూనాలు, ప్రయోగాలు ప్రదర్శింపజేశారు. విద్యార్థులు చిన్నప్పటినుంచే సర్ సివి రామన్ ను స్ఫూర్తిగా తీసుకొని, సైన్స్ పట్ల అభిరుచి పెంచుకొని శాస్త్రీయ దకృథం అలవర్చుకోవాలని సూచించారు. తద్వారా భవిష్యత్తులో ఉన్నతంగా ఎదిగి భావి భారత శాస్త్రవేత్తలు కావాలని ఆకాంక్షించారు. సైన్స్ ప్రాముఖ్యతను తెలియజేసేలా విద్యార్థులు ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

జీహెచ్‌ఎంసీ పార్కులో ఎంట్రీ ఫీజా..?

- నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి
- హెచ్‌సీఎఫ్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్ష కార్యదర్శులు ఎం.శ్రీనివాసరావు, వీరయ్యలు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

జిహెచ్‌ఎంసి పార్కులో ఎంట్రీ ఫీజు వసూలు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని హైదరాబాద్ సిటిజన్స్ ఫోరం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్ష కార్యదర్శులు ఎం.శ్రీనివాసరావు,వీరయ్యలు అన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ కె.పి.హెచ్.బి కాలనీ ఫేజ్ -5లో పేరుకు మాత్రమే పబ్లిక్ పార్క్ అని.. వాకింగ్ కోసం ఆహ్లాదం కోసం పార్కులోకి వెళ్లాలంటే రూ.11 లు చెల్లించాల్సిందేనని.. పార్కుల మెయింటెనెన్స్ కూడా చేయలేనంత దుస్థితిలో జీహెచ్‌ఎంసి ఉన్నదా అని ప్రశ్నించారు. మెయింటెనెన్స్ కోసం ప్రయివేటుకు అప్పగించే చర్యలను ఖండించాలన్నారు. గతంలో ఇందిరాపార్క్, బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య పార్కు మొదలగు పార్కులలో ఇలాంటి నిర్ణయాలనే తీసుకొని వాకర్స్ నిరసనలతో ఉపసంహరించుకున్నారన్నారు. కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ఖర్చు చేసి నిర్మించిన పార్కులలో ప్రజలకు ప్రవేశం కల్పించకుండా నిరోధించే ఇలాంటి ఆలోచనలు స్వార్థపూరితం అన్నారు. కొంతమంది అధికారుల స్వార్థపూరిత, అనాలోచిత నిర్ణయాల వలన ఇలాంటి ప్రజా వ్యతిరేక నిర్ణయాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ప్రజలంతా ఈ చర్యలను నిరసించాలన్నారు. ఆ పార్కును రోజూ వాడుకునే పాదచారులు వెంటనే నిరసన వ్యక్తం చేయటం ఆహ్వానించదగిన పరిణామమన్నారు. ప్రజా ప్రతినిధి కూడా అండగా నిలవడం ఆహ్వానించదగినదన్నారు. కానీ చివరకు ఎంట్రీ ఫీజు వసూలుకు స్వస్తి చెప్పినప్పుడే నిజమైన న్యాయం జరుగుతుందన్నారు. ఆ దిశగా అధికారులు నిర్ణయాలు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

ఎన్నికల ఫలితాలను సీఎం సమీక్షించుకోవాలి



- సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఈ.ఉమామహేష్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ప్రస్తుత ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార పార్టీ కాంగ్రెస్ ఆశించిన ఫలితాలు రాలేవని ఎందుకో గల కారణాలును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించుకోవాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఈ.ఉమామహేష్ అన్నారు. మంగళవారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి,మగ్దూం నగర్ సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు గతంలో అధికారంలో ఎవరుంటే వారికే అనుకూలంగా ఫలితాలు వచ్చేవని కానీ నేడు అది తలకిందులుగా మారి ప్రతిపక్షాలు గెలచుకోవడం ప్రజల్లో వస్తున్న మార్పును చూపిస్తున్నదని,దీనిపై సీఎం సమీక్షా చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా గత ఎన్నికల సందర్భంగా ఉద్యోగులకు ఇచ్చిన ఓల్డ్ పెన్షన్ స్కీం హామీపై మాట్లాడక పోవడం వల్ల ఉపాధ్యాయులు నేడు తిరస్కరించారాని కావున హామీలను అమలు చేయాలని కోరారు. అలాగే కబ్జాదారులు దర్జాగా కబ్జాలను చేస్తున్నారని ఇది ముమ్మాటికి పాలకుల నిర్లక్ష్యమేనన్నారు. ప్రజల్లో గత బీఆర్ఎస్‌కు, నేటి కాంగ్రెస్ ప్రభుత్వానికి తేడా లేదని భావిస్తున్నారని దీని వల్ల బీజేపీ బలపడే ప్రమాదం ఉందన్నారు. సీఎం వెంటనే ప్రభుత్వ భూములను, చెరువులను కబ్జాదారుల నుండి వెన్నకి తీసుకోవడం,అలాగే గత హామీలను అమలు చేస్తేనే రాబోయే ఎన్నికల్లో గెలుస్తారని చెప్పారు. సమయం ఉన్నపుడల్లా సీపీఐ నాయకులతో సమావేశాలు ఏర్పాటు చేసి కార్మికులు,రైతులు,నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలిసుకొని తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే గత ఎన్నికల సమయంలో సిపిఐ మిత్రపక్షానికి 2 ఎమ్మెల్సీ స్థానాలు ఇస్తామని ఇచ్చిన హామీని నిలపెట్టుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యవర్గ సభ్యులు వి. హరినాథ్ రావు,వంగాల శ్రీనివాస్,కౌన్సిల్ సభ్యులు సామెల్,రవి,ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని చూడలేక బీఆర్ఎస్ ఆరోపణలు

- బాలానగర్ కాంగ్రెస్ నేతలు



నవతెలంగాణ - బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమమే జరగలేదంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం పైన బీఆర్ఎస్ నాయకులు, స్థానిక ఎమ్మెల్యే చేస్తున్న విమర్శలను కాంగ్రెస్ కూకట్ పల్లి నాయకులు తిప్పికొట్టారు. బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు చేస్తున్న విమర్శలపై కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, ఏ బ్లాక్ అధ్యక్షుడు పటోళ్ల నాగిరెడ్డి, ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, ఏఐసీసీ ప్రోటోకాల్ ప్రతినిధి సూరజ్ కుమార్ తివారి, డివిజన్ ప్రెసిడెంట్ మాజీ కౌన్సిలర్ కుక్కల రమేష్, తదితరులు మంగళవారం బాలానగర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అబాసుపాలు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే కష్టారావు ఎన్నికల ముందు 90 శాతం అభివద్ధి చేశామని గొప్పలు చెప్పి నేడు పార్కులు, స్మశానాలు తిరుగుతూ వాటిని అభివద్ధి చేయాలని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఎమ్మెల్యే చేసిన అభివద్ధి ఏమీ లేకపోవడంతో ఆయన ఇప్పుడు నిద్రలేచి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గాన్ని అభివృద్ధి పరచడంలో విఫలమైందని అవాస్తవాలు చెప్పడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే తో పాటు కార్పొరేటర్లు సైతం ముఖ్యమంత్రిపై రాష్ట్ర ప్రభుత్వంపై స్థాయికి మించి ఆరోపణలు చేస్తున్నారని, ఇలాంటివి మానుకోవాలని లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అభివృద్ధి జరిగిందంటే అది కేవలం కాంగ్రెస్ హయాంలోనే జరిగిందన్నారు. నియోజకవర్గ పరిధిలో బీఆర్ఎస్ చెందిన ఓ కార్పొరేటర్ శవాల మీద పేలాలు ఏరుకుని తిన్నట్టు బాలానగర్‌లో ఓ కంపెనీలో జరిగిన ప్రమాదంలో ఓ వ్యక్తి మరణిస్తే అతని కుటుంబానికి ఇచ్చిన రూ.7 లక్షల చెక్కును ఇవ్వకుండా వేధిస్తుండడంతో పోలీసుల జోక్యం చేసుకుంటే కానీ చెక్కును మృతుడి కుటుంబ సభ్యులకు ఇవ్వలేదని విమర్శించారు. గత 10 సంవత్సరాలలో చేయని అభివద్ధి కేవలం సంవత్సరంలోనే చేసి చూపించామన్నారు. నాళాలు, చెరువులు, కుంటలు స్మశాన వాటిక స్థలాలు కబ్జా చేసిన బీఆర్ఎస్ నాయకులు సిగ్గులేకుండా కాంగ్రెస్‌పై విమర్శలు చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు మధు గౌడ్, హమీద్ భాయ్, నవాబ్, అజాజ్, క్రాంతి, టైగర్ యాదగిరి, నరేందర్, రాజ్ కుమార్, కష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

పట్నంలో పాలమూరు బిడ్డలు వైద్య శిబిరానికి విశేష స్పందన



నవతెలంగాణ-కూకట్‌పల్లి

పట్నంలో పాలమూరు బిడ్డలు ఆధ్వర్యంలో వాసన్ ఐ కేర్ సౌజన్యంతో ఎల్లమ్మ బండలోని పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమ సంఘం కార్యాలయంలో, మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపక సభ్యులు ఎంఏ. కరీమ్, గోపాస్ రవీందర్, కుమార్, గోపాస్ చంద్రశేఖర్, బంగారి శ్రీను, శ్రీకాంత్, వాసన్ ఐ కేర్ సిబ్బంది బాల శివ కుమార్, ఆప్తమాలజిస్ట్ జాకీర్, సుశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రసన్నాంజనేయ ధ్వజస్తంభ ప్రతిష్టాపనలో పాల్గొన్న బండి రమేష్



నవతెలంగాణ - బాలానగర్

బాలానగర్ డివిజన్ పరిధిలోని చెరబండ రాజు కాలనీలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో శ్రీ సంకట హర గణపతి సహిత విజయ దుర్గ ధ్వజస్తంభం ప్రతిష్టాపన కార్యక్రమాలు గత మూడు రోజులుగా ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, హెూమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ కూకట్ పల్లి ఇన్‌చార్జి బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బండి రమేష్ ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు. ఏ బ్లాక్ అధ్యక్షులు పటోళ్ల నాగిరెడ్డి, మాజీ వైస్ చైర్మన్ మల్లిగారి లక్ష్మయ్య, ఏ బ్లాక్ ఉపాధ్యక్షులు మాది రెడ్డి యుగేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ పుష్పా రెడ్డి, మాజీ కౌన్సిలర్ కుక్కల రమేష్, బోయినపల్లి మార్కెట్ డైరెక్టర్ నాలోల రాజేందర్, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చీటకోరు కృష్ణ, బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఆకుల నరేందర్, అనిల్, స్థానిక మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన కార్పొరేటర్



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

బోరబండలోని భారత్‌నగర్‌లో నూతనంగా చేపడుతున్న రూ.23 లక్షల సీసీ రోడ్డు పనులను బోరబండ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసివుద్దీన్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బస్తీ అధ్యక్షులు సయ్యద్ ఖయ్యుమ్, ఇమ్రాన్, శ్రీధర్ రెడ్డి, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ భద్రత దినోత్సవం సందర్భంగా ఉచిత సేవలు



నవతెలంగాణ-బంజారాహిల్స్

దేశ రక్షణ కోసం కంటిమీద కునుకు లేకుండా కష్టపడుతూ ప్రాణాలు కూడా లెక్కచేయకుండా ప్రాణాలనూ పనంగా పెట్టే వీర జవాన్ల జాతీయ భద్రత దినోత్సవాన్ని పురస్కరించుకోని సామాజిక సేవకుడు కోడిచెర్ల ఆకుతోటపల్లి రమేష్ తన వంతు సహాయంగా యూసుఫ్ గూడలోనీ ఆశ్రమంలో మతిస్థిమితం లేనటువంటి పిల్లలకు కటింగ్స్ (కేశ ఖండన) చేశారు. దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన ప్రతి ఒక్క జవాన్ ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్టు ఆయన తెలిపారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-బేగంపేట్

సికింద్రాబాద్ 150 డివిజన్, ఈస్ట్ మారేడ్‌పల్లి హనుమాన్ టెంపుల్ లైన్, నర్సరీ పార్క్ ఎదరుగా మంగళవారం రూ.60 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే శ్రీగణేష్, ఎంపీ ఈటెల రాజేందర్, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతా శోభన్ రెడ్డి శంఖుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ.. ఎన్నో ఏండ్లుగా ఇక్కడ సరైన రోడ్డు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కంటోన్మెంట్ అభివృద్ధికి కట్టుబడి ఉందని అన్నారు. కంటోన్మెంట్ ప్రాంతంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆహ్వానం మేరకు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనడం సంతోషంగా ఉందని, నగర అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ప్రతి నెలా రూ.300 కోట్లు కేటాయిస్తుందని మేయర్ గద్వాల విజయలక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు డీసీ సమ్మయ్య, ఈఈ సుబ్రమణ్యం, ఏఈ చంద్రశేఖర్‌తో పాటు, స్థానిక కార్పొరేటర్, 150 డివిజన్‌కు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు దీపిక, మాజీ బోర్డు సభ్యుడు బానుక మల్లికార్జున్, పిట్ల నాగేష్, సంతోష్, వెంకటేశ్వర్లు, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



ఓయూ స్విమ్మింగ్ పూల్ సిద్ధం

- జోరుగా రిజిస్ట్రేషన్స్
- అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్వహణ
- రక్షణ కోసం ప్రత్యేక చర్యలు
- నిబంధనలు పాటించాలి : అధికారులు.
- ఓయూ విద్యార్థులకు అతి సాధారణ ఫీజు



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఓయూ స్విమ్మింగ్ పూల్‌ను ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొ.బి.సునీల్ కుమార్, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ప్రొ.రాజేష్ కుమార్, స్విమ్మింగ్ పూల్ ఇన్‌చార్జి ప్రొ.కె.దీప్ల ప్రారంభించారు. మంగళవారం నుండి స్విమ్మింగ్ పూల్ సేవలు అందుబాటులో వచ్చాయని వారు తెలిపారు. స్విమ్మింగ్ పూల్‌కు వచ్చే వారు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని సూచించారు. అన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ స్విమ్మింగ్ పూల్‌ను నడిపిస్తున్నట్టు పేర్కొన్నారు.

నిబంధనలు...

స్విమ్మింగ్ పూల్ కాస్ట్యూమ్స్ తప్పనిసరి ఉండాలని, శవర్ బాత్ తప్పనిసరి అని సూచించారు. విధిగా మెడికల్ రిపోర్ట్ సర్టిఫికెట్స్ కావాలని కోరారు.

ప్రత్యేకంగా రక్షణ చర్యలు..

స్విమ్మింగ్ పూల్‌కు వచ్చే వారి సంరక్షణకు పెద్దపీట వేస్తున్నట్టు అధికారులు తెలిపారు. దానిలో భాగంగానే అన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో స్విమ్మింగ్ పూల్‌ను నిర్వహిస్తున్నట్టు అధికారులు పేర్కొన్నారు. ఒక మెన్, ఒక ఉమెన్ కోచ్‌లను పూల్‌లో అందుబాటులో ఉంచామని, ఇక పది మంది లైఫ్ గార్డ్స్‌ను అందుబాటులో ఉంచామని స్విమ్మర్స్ కూడా కాస్త స్వీయ రక్షణ చర్యలు పాటించాలని సూచించారు.

ఉదయం 4, సాయంత్రం 3 సెషన్స్..

ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకు, మొత్తం నాలుగు సెషన్స్, సాయంత్రం 3-30 నుండి 5 - 45 వరకు మూడు సెషన్స్‌లలో స్విమ్మింగ్ నిర్వహించనున్నారు. ప్రతి సెషన్‌కు 40 నిమిషాల సమయం ఇచ్చారు. ఇక గర్ల్స్‌కు ఉదయం 8- 15 నుండి 9 గంటల వరకు అవకాశం కల్పించారు.

ఫీజుల వివరాలు..

ఓయూ విద్యార్థులు రూ.100 చెల్లించి దరఖాస్తు ఫామ్ ను స్విమింగ్ పుల్ నుండి స్వీకరించాలని, ఓయూ విద్యా ర్థులకు నెలకు రూ 100, ఔటర్స్‌కు నెలకు రూ 2000, అఫి యేటెడ్ కాలేజ్ విద్యార్థులు రూ 700, ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉద్యోగులకు నెలకు రూ.500 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. అందరికీ మొదటి నెలలో మాత్రమే ప్రత్యేక ఫీ 50 రూపాయలు చెల్లించాలని సూచించారు. ఫీజును ఫిజికల్ ఎడ్యుకేషన్ ట్రెజరీ ఎకౌంట్ నెంబర్ 52198267279, IFSC కోడ్ SBIN 0020071, OU SBI బ్రాంచ్ పేరు మీద చెల్లించాలని కోరారు.

సూచిక బోర్డు ఏర్పాటు



- నిర్దేశిత సమయంలోనే భారీ వాహనాలు రావాలి
- ఏసీపీ శంకర్ రాజ్



నవతెలంగాణ-కంటోన్మెంట్

భారీ వాహనములు హైదరాబాద్ నగరంలోని ప్రవేశించకుండా ఉండేవిధంగా మంగళవారం నార్త్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజ్ తిరుమలగిరి ట్రాఫిక్ సీఐ మధుబాబు ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు సూచిక బోర్డు ఏర్పాటు ఏర్పాటు చేశారు. తిరుమలగి శివారులోని హకీంపేట్ నేషనల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ అకాడమీ వద్ద ఈ సూచక ఏర్పాటు చేసినట్టు చెప్పారు. అక్కడి నుండి భారీ వాహనదారులు నగరములోనికి వారి ఇష్టానుసారంగా రావడం వలన ట్రాఫిక్ అంతరాయం కలుగుతుందని అలాగే ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని సూచిక బోర్డులను ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల వల్ల ఆ కుటుంబం మొత్తం కూడా రోడ్డున సంఘటన లేకపోలేదని అన్నారు. ఈ భారీ వాహనాలు వల్ల ట్రాఫిక్ జామ్ ఏర్పడి అత్యవసర సమయాల్లో ప్రయాణికులు వారి గమ్యస్థానాలకు చేరుకోలేకపోతున్నారని ఏసీపీ శంకర్ రాజ్ చెప్పారు. హైదరాబాద్ కమిషనర్ భారీ వాహనముల ప్రవేశమును నిషేధిస్తూ ఉత్తర్వులను జారీ చేయటంతో అందులో భాగంగా హకీంపేట్ గ్రామ శివారులో పెద్ద సూచిక బోర్డు ఏర్పాటు చేశామన్నారు. స్పష్టంగా వాహనముల యొక్క ప్రవేశ నిషిద్ధ సమయాలు ఆ బోర్డుపై పేర్కొన్నారు. భారీ వాహనముల యజమానులు డ్రైవర్లు సూచిక బోర్డు అనుసరించి తమ వాహన కేటగిరీని బట్టి వారికి నిర్దేశించిన సమయాలలో మాత్రమే హైదరాబాద్ నగరంలోకి ప్రవేశించాలని తిరుమల్గిరి పోలీస్ పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ శ్రీరెడ్డి నాయక్, హెడ్ కానిస్టేబుల్ దీను ప్రకాష్, కానిస్టేబుల్ రవి కాంత్, వెంకట రమణ మహేష్ పాల్గొన్నారు.

డిప్యూటీ మేయర్‌ను కలిసిన ఈఈ



నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ సర్కిల్ జీహెచ్ఎంసీ ఇంజినీర్ విభాగ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా (ఈఈ) బాధ్యతలు స్వీకరించిన కవిత గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు శోభన్ రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ తార్నాక డివిజన్, సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలో ఉన్న సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు కృషి చేయాలని డిప్యూటీ మేయర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ ఇంజినీర్ సువర్ణ, అసిస్టెంట్ ఇంజినీర్ వేణు పాల్గొన్నారు.

సుమన్ కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే

- డ్రయినేజీ సమస్య సత్వరమే పరిష్కరిస్తాం
- ఎమ్మెల్యే శ్రీగణేష్



నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ నియోజకవర్గం సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన బస్తీ పర్యటనలో భాగంగా మంగళవారం ఎమ్మెల్యే శ్రీగణేష్ మారేడ్‌పల్లిలో పర్యటించారు. ఈస్ట్ మారేడ్‌పల్లి మెయిన్ రోడ్‌లోని సుమన్ కాలనీ వాసులు ఎంతో కాలంగా ఎదుర్కొంటున్న డ్రయినేజీ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఎమ్మెల్యే జీహెచ్ఎంసీ వాటర్‌వర్క్స్ డీజీఎం విద్యాసాగర్ కంటోన్మెంట్ హెల్త్ సూపరింటెండెంట్ దేవేందర్‌లతో కలిసి కాలనీలోని సమస్యను పరిశీలించారు. అధికారులతో చర్చించిన ఎమ్మెల్యే వెంటనే తగు చర్యలు తీసుకొని డ్రయినేజీ సమస్యను పరిష్కరిస్తానని హామి ఇచ్చారు. ఈ బస్తీ పర్యటనలో కాలనీ వాసులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

బస్తీలలో పర్యటించిన సీపీఐ(ఎం) నాయకులు



- సమస్యలు పరిష్కరించాలని కోరిన స్థానికులు

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

బోరబండ సైట్ 3 లోని వీకర్ సెక్షన్ బస్తీ, అంబేద్కర్ నగర్, జ్యోతి నగర్, సంతోష్ నగర్‌లో జూబ్లీహిల్స్ జోన్ సీపీఐ(ఎం) నాయకులు రెండవ రోజు పర్యటించి సర్వే చేసి స్థానిక ప్రజల ఎదుర్కొనే సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంతోష్ నగర్‌లో ఎస్సీ కార్పొరేషన్ నిర్మించిన దుకాణ సముదాయాలు దశాబ్దాలుగా కొంతమందికే ఇస్తున్నారని, ప్రతి రెండు మూడు ఏండ్లుగా వేలంపాట వేయకుండానే నిత్యం వేరే ప్రాంతాల్లో ఉన్న దళితులకు ఇస్తున్నారని, ఆ దుకాణ సముదాయం పక్కనే ఉన్న బస్తీల్లో నివసించే నిరుద్యోగులైన విద్యావంతులకు కేటాయించటం లేదని స్థానికులు తెలియజేశారు. అంబేద్కర్ నగర్‌కు సంబంధించి రాధ అనే మహిళా మాట్లాడుతూ.. తమ కుటుంబంలో నలుగురు పిల్లలు ఉంటే వారిని రేషన్ కార్డులో కొత్తగా చేర్చటానికి ఎనిమిది ఏండ్లు పట్టిందని, అయినా కూడా ఇప్పటికీ పిల్లల పేర్లు నమోదు అయినట్టు తెలియని పరిస్థితి అని, అధికారులు ఏ సంగతి చెప్పటం లేదని పేర్కొంది. పొదుపు గ్రూపు మహిళలు మాట్లాడుతూ.. లోన్లు పొందాలంటే అనేకసార్లు జీహెచ్ఎంసీ ఆఫీస్‌కి, బ్యాంకులకు తిరగవలసి వస్తుందని తెలిపారు. జోన్ నాయకులు టీ.సాయి శేషగిరిరావు మాట్లాడుతూ.. ప్రజలు అనేక సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తున్నారని, కొన్ని సమస్యలు అధికారులు పట్టించుకుంటే వెంటనే పరిష్కారం అవుతాయని, కొన్ని దీర్ఘకాలిక సమస్యలు అలానే మిగిలి ఉన్నాయని, వీటన్నిటిమీద ఒక కార్యాచరణ రూపొందించి, ప్రజలతో కలిసి పరిష్కారానికై పోరాటం చేస్తామని, ప్రతి రోజు కూడా ఏదో ఒక బస్తీలో పూర్తిస్థాయిలో సర్వే చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మద్దిలేటి, బాలయ్య, లాలమ్మ తిరుపతమ్మ జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బీఎస్ఎఫ్ 5వ రాష్ట్ర మహాసభ విజయవంతం చేయండి



- డాక్టర్ పిడమర్తి రవి

నవతెలంగాణ-ఓయూ

బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ (బీఎస్ఎఫ్) ఐదవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని బీఎస్ఎఫ్ వ్యవస్థాపకులు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ డా.పిడమర్తి రవి పిలుపునిచ్చారు. మంగళవారం ఓయూ ఆర్ట్స్ కాలేజీ ఆవరణంలో బీఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్ ఆధ్వర్యంలో బీఎస్ఎఫ్ ఐదవ రాష్ట్ర మహాసభ కరపత్రం విడుదల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. మార్చి 15న భారతదేశ బహుజన సిద్ధాంతకర్త బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్య శ్రీ కాన్షిరం జయంతిని పురస్కరించుకుని నిర్వహించ తలపెట్టిన బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ ఐదవ రాష్ట్ర మహాసభ ఓయూ ఆర్ట్స్ కాలేజ్, న్యూ సెమినార్ హాల్లో నిర్వహిస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జేఏసీ చైర్మెన్ రాపోలు రాములు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కన్వీనర్ డా.మీసాల మల్లేశం, మాదిగ విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డా.రామగల్ల సుందర్, ముస్లిం జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ రహీం, బీఎస్ఎఫ్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మొగిలిగిద్ద ప్రసాద్, టీబీఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాదుగుల శివ, బీఎస్ఎఫ్ ఓయూ ఇన్‌చార్జి కల్వకుర్తి శ్రీశైలం, బీఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు ఆరెకంటి శ్రీకాంత్, గోవిక్, సాయిలు, ఉదయ్, రమేష్, సైదులు, మోహన్ పాల్గొన్నారు.

పాటను నమ్మిన కళాకారులం.. పాటతోనే పాతరేయగలం

- తెలంగాణ నిరుద్యోగ కళాకారుల సంఘం



నవతెలంగాణ-బంజారాహిల్స్

పాటను నమ్మిన కళాకారులం.. పాటతోనే పాతరేయగలం అని నిరుద్యోగ కళాకారుల సంఘం అంటుంది. తమని ఆదుకోండంటూ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. లేని పక్షంలో అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించింది. మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు అనవోజు వెంకన్న మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో ముందుండి పోరాడిన కళాకారుడికి రాష్ట్ర ఏర్పాటు జరిగి పదేండ్ల పరిపాలనలో వెనుక వరుసలో కళాకారులను ఉంచిందని విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం కళాకారులను గుర్తించి కోటి రూపాయలతో పాటు భూములను కేటాయిస్తూ సన్మానించడం అభినందనీయమని అలాగే తమను కూడా గుర్తించి నిరుద్యోగులుగా గత ప్రభుత్వం సారథి ఆధ్వర్యంలో పలువురిని భర్తీ చేసి సుమారు 33 జిల్లాల నుండి 1000కి పైచిలుకు నిరుద్యోగులను విస్మరించిందని అన్నారు. తామందర్నీ ఉద్యోగంలోకి తీసుకొని ప్రభుత్వం చేసే ప్రతి సంక్షేమ ఫలాల్లో భాగస్వాములు చేసుకోవాలని తమ కుటుంబా ఆర్థిక, సామాజిక, విద్యా, వ్యవస్థలు చిన్నాభిన్నమవుతున్నాయని ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆలోచించి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని తమకు న్యాయం చేయాలన్నారు. లేని పక్షంలో అసెంబ్లీ ముట్టడించడానికి తాము వెనుకాడబోమని హెచ్చరించారు. పాటలు పాడే తాము గత ప్రభుత్వాన్ని పాతరేసినట్టే ఈ ప్రభుత్వాన్ని కూడా పాతరేసే పరిస్థితి తీసుకురావద్దని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కళ వేదిక సభ్యులు కిరణ్ కుమార్, ప్రతాప్, ప్రవీణ్ కుమార్, రాజు, రమేష్, సత్యనారాయణ, మహిళా నాయకురాలు కవిత, శారద, నర్మదా, హైమద్, సలీం, భూమయ్యలు పాల్గొని మద్దతు తెలిపారు.

నేడు కుల సంఘాలతో సమావేశం

- సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు కోటజీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

అరెస్టులు చేసినా తమ పోరాటం ఆగదని అంగన్‌వాడీ వర్కర్లు తేల్చి చెప్పారు. మినీ అంగన్‌వాడల్లో ఏడాది నుంచి జీతాలు ఇవ్వడం లేదని యూసఫ్‌గూడలోని ఐసీడీఎస్ ప్రజావాణిలో వినతిపత్రాలు అందజేయాలని అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా వెళ్తున్న అంగన్‌వాడీలను ఎక్కడిక్కడ అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా కీసర, జవహర్‌నగర్, మల్కాజిగిరి, నేరెడ్‌మెట్‌తో మరికొన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అరెస్టులు జరిగాయి. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి బి.శోభారాణి మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు ఏడాది కాలంగా వేతనాల్లేకుండా పని చేస్తూ, వేతనం కోసం అడగటానికి వెళ్లిన వారిని అరెస్టులు చేయించడం కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శనం అన్నారు. ప్రజాపాలన పేరుతో ప్రజల సమస్యలను తీరుస్తామంటూ చెబుతున్న ప్రభుత్వానికి అంగన్‌వాడీ టీచర్లు ప్రజల్లా కనిపించడం లేదా..? వారి సమస్యలు ప్రభుత్వానికి పట్టవా..? ఇదేనా ప్రజా పాలన అంటే..? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ నిర్బంధ పాలనకు తెరతీస్తోందన్నారు. తమది ప్రజా పాలన అని చెప్పుకుంటున్న సీఎం రేవంత్‌రెడ్డి.. అంగన్‌వాడీలను అరెస్టులు చేయడమేంటని ప్రశ్నించారు. అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అక్రమంగా అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లలో పెట్టడం, నిర్బంధాన్ని ప్రయోగించడం చేయడం వల్ల సమస్య పరిష్కారం కాదన్న సంగతి ప్రభుత్వం గ్రహించాలన్నారు. జిల్లాలోని మల్కాజిగిరి, మేడ్చల్, జవహర్‌నగర్, కీసర శామిర్‌పేట, నేరెడ్‌మెట్, మేడిపల్లి, అల్వాల్ తదితర మండలాల్లో అరెస్ట్ చేసిన అంగన్‌వాడీలను వెంటనే భేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అల్వాల్ ప్రాజెక్టు పరిధిలో డ్యూటీలో ఉన్న అంగన్‌వాడీని అరెస్టు చేయడం అత్యంత శోచనీయం అన్నారు. అరకొర జీతాలతో పనిచేస్తూ ప్రజలకు సేవలందించే మహిళా కార్యకర్తలపై ఇలాంటి ఘటనలు చేయడం ప్రభుత్వం సిగ్గుపడే విషయంగా పరిగణించాలన్నారు.

అంగన్‌వాడీల అక్రమ అరెస్టులను ఖండించండి : ఉన్నికృష్ణన్

అంగన్‌వాడీల అక్రమ అరెస్టులను ఖండించాలని సీఐటీయూ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కోశాధికారి ఉన్నికష్ణన్ అన్నారు. ఏడాది కాలంగా పెండింగ్‌లో ఉన్న మినీ అంగన్‌వాడీల వేతనాలను విడుదల చేయాలనీ, పెరిగిన వేతనాలను వెంటనే అమలు చేయాలని తమ గోడును విన్నవించుకోవడానికి, తమ సమస్యల పరిష్కారం కోసం వినతి పత్రం ఇవ్వడానికి వెళ్తున్న మినీ అంగన్‌వాడీలను ప్రభుత్వం పోలీసులతో అక్రమ అరెస్టులకు పాల్పడుతోందన్నారు. అంగన్‌వాడీలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించడం, హౌస్ అరెస్టులు చేయడం సరికాదన్నారు. అంగన్‌వాడీలపై సర్కార్ నిర్బంధ కాండను ఆపాలని కోరారు. ఏడాది కాలంగా జీతాల్లేకుండా ఏ సీఎం, మంత్రులైనా, ఎమ్మెల్యేలైనా పని చేస్తారా అని ప్రశ్నించారు.

నాచారం దళిత సంఘాల జేఏసీ కన్వీనర్‌గా కరాటే శ్రీరామ్



నవతెలంగాణ - చర్లపల్లి

ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం కృషి చేస్తున్న దళిత సంఘాల జేఏసీ డీఎస్ జేఏసీ సంస్థను విస్తరింపజేసే దిశలో భాగంగా నాచారం డివిజన్ కన్వీనర్‌గా కరాటే శ్రీరామ్‌ను నియమిస్తూ దళిత సంఘర్షణ సమితి వ్యవస్థాపకులు నల్ల రాధాకృష్ణ ఉత్తర్వు జారీ చేశారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ.. సామాజిక పరివర్తన ఉద్యమమార్గ దర్శకులు అయిన సంత్ గురు రవిదాస్, మహాత్మ జ్యోతిరావు పులే, డా.బి ఆర్. అంబేద్కర్, డా.బాబు జగ్జీవన్ రామ్, మాన్యశ్రీ కాన్షిరామ్‌ల ఆశయాలకనుగుణంగా పనిచేస్తూ వారి సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

కాన్షీరాం జయంతికి ఘనంగా ఏర్పాట్లు

నాచారం దళిత సంఘాల జేఏసీ కన్వీనర్‌గా నాచారం డివిజన్ వీరారెడ్డి నగర్ కాలనీకి చెందిన కరాటే శ్రీరామ్ ఎన్నుకోవడం పట్ల ఆయన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కరాటే శ్రీరామ్ మాట్లాడుతూ.. ఉప్పల్ నియోజకవర్గంలో దళిత సంఘాల జేఏసీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. మార్చి 10న సావిత్రిబాయి పూలే వర్ధంతి, 15న మాన్యశ్రీ కాన్షీరామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తామన్ని, త్వరలోనే పూర్తిస్థాయి కమిటీని ఏర్పాటు చేస్తామని తెలిపారు.

చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- జీహెచ్ఎంసీ పద్మశాలి సంఘం కన్వీనర్ పాశికంటి మల్లేష్



నవతెలంగాణ - చర్లపల్లి

చేతి వృత్తులకు ఆదరణ కరువై ఆత్మహత్యలకు పాల్పడుతున్న చేనేత కార్మికులకు అండగా నిలుస్తామని గ్రేటర్ హైదరాబాద్ తెలంగాణ పద్మశాలి సంక్షేమ సంఘం కన్వీనర్ పాసికంటి మల్లేష్ అన్నారు. గత కొన్నేండ్లుగా పద్మశాలీల సంక్షేమం కోసం కృషి చేస్తున్న మల్లేష్ సేవలను గుర్తించి ఆయనను గ్రేటర్ హైదరాబాద్ జీహెచ్ఎంసీ కన్వీనర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్రం వచ్చి 75ఏండ్లు దాటినా పద్మశాలీల ఆత్మహత్యలు ఆగడం లేదన్నారు. పద్మశాలిల పట్ల గత ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరించాయన్నారు. పద్మశాలీల సంక్షేమానికి ప్రభుత్వాలు పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల విద్యార్థుల ఉన్నత విద్యకు ఆర్థిక సహకారం అందిస్తానని స్పష్టం చేశారు. పేద యువతులకు వివాహాలకు అండగా నిలుస్తామన్నారు. తనకు పదవి కట్టబెట్టిన పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వలకటి రాజ్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు పాశికంటి మల్లేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వేముల బాలరాజు, చీఫ్ అడ్వైజర్ డాక్టర్ మారుత రమేష్, ప్రధాన కార్యదర్శి అప్పం శ్రీనివాస్ కోశాధికారి బింగి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

వంతెన పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ - చర్లపల్లి

నాచారంలోని వంతెన నిర్మాణం నాణ్యతతో నిర్మించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అధికారులకు సూచించారు. నాచారం భవానీ నగర్ రోడ్డులో అంబేద్కర్ విగ్రహం వద్ద ఉన్న నాచారం పెద్ద నాలాపై రూ.94 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులను మంగళవారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ అధికారులు నాలాకి అడ్డుగా ఉన్న మంచినీటి పైపు తొలగించాల్సిందిగా జలమండలి వారికి తెలియచేసినా రావడం లేదని తెలిపారు. దీంతో అప్పటికప్పుడు జలమండలి జీఎంతో మాట్లాడి తక్షణమే అడ్డుగా ఉన్న మంచినీటి పైపులైన్ తొలగించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఈ నాగేందర్, డీఈ బాలకృష్ణ, ఏఈ కీర్తి, వర్క్ ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్, జలమండలి మేనేజర్ సిరాజ్, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆడపిల్ల పుడితే 'ఆడపిల్లనా..' అంటూ సాగదీస్తుంటారు. ఇక రెండో సారీ అమ్మాయే అయితే 'మళ్లీ ఆడపిల్లేనే' అని జాలిగా చూస్తుంటారు. ఆడపిల్ల పుడితే ఆమెకు పెళ్లి, పిల్లలు ఇలా చాలా బాధ్యతలు ఉంటాయి. ఓ ఇంటికి పంపే వరకూ చాలా కేర్‌తో చూసుకోవలసి ఉంటుందనే ధోరణి ఇప్పటికీ చాలా మంది తల్లిదండ్రుల్లో ఉంది. అదే మగపిల్లవాడు పుట్టగానే వంశోద్ధారకుడు పుట్టాడని తెగ సంబరపడిపోతుంటారు. అదే ఆడపిల్ల పుట్టిందనే సరికి ఒకింత ఢీలా పడిపోతారు. ఇలా ఎందుకు ఆలోచిస్తున్నారు..? దీనికి కారణం ఏంటీ? తల్లిదండ్రుల పెంపకంలో మార్పు రావాలి. సమాజం ఆలోచించే ధోరణిలో మార్పు రావాలి. మరి కొద్ది రోజుల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోబోతున్న నేపథ్యంలో ఆ మార్పు ఎలా ఉండాలో చూద్దాం...

పెంపకంలో మార్పు అవసరం





పూర్వపు రోజుల్లో ఆడవారికి పరిమితులు విధించి వారు ఈ పనులు మాత్రమే చేయగలరనే ఆలోచనలు ఉండేవి. వారిని కేవలం నాలుగ్గోడలకే పరిమితం చేసేవారు. ముఖ్యంగా మన భారతదేశంలో ఈ పరిస్థితి బాగా ఉండేది. ఆడపిల్లకు చదువు నిషేదం. బయట అడుగుపెట్టకూడదు. అదే మగపిల్లవాడి విషయానికి వచ్చే సరికి కుటుంబాన్ని పోషిస్తాడని.. బాధ్యతలను పంచుకుంటాడని ఆలోచించేవారు. అదే ధోరణి ఇప్పటికీ చాలా చోట్ల చూస్తున్నాం. ఆడపిల్ల పుడితే ఆమెకు పెండ్లి చేసి ఓ ఇంటికి పంపించాలి. కట్నకానుకలు భారీగా ఇవ్వాలి. ఆస్తి పంపకాల విషయంలోనూ, నచ్చిన చదువును చదివించడానికి మగపిల్లాడికి ఉన్న ప్రాధాన్యం ఆడపిల్లకి తక్కువే అని చెప్పాలి. ఈ ధోరణి మారాలంటే అసలు ఏం చేయాలనే కోణాన్ని తీసుకుంటే చిన్నతనం నుండి పిల్లలకు స్త్రీ, పురుష సమానత్వం గురించి తల్లిదండ్రులు చెబుతూ ఉండటం వల్ల పెరిగేకొద్దీ పిల్లలు లింగవివక్ష అనే పదానికి దూరంగా ఉంటారు.

ప్రతి పనిలోనూ...

మనం చేసే, చేయించే పనులతోనే స్త్రీ, పురుషులను వేరు చేయడం మొదలవుతుంది. కాబట్టి మొదట దాన్ని దూరం చెయ్యాలి. ఆడపిల్ల చేసే పనులు, మగ పిల్లాడు చేసే పనులు అంటూ విభజించి పనులు అప్పగించకూడదు. ఇంటిపని, వంటపని, బయట పనుల్లోనూ ఇద్దరు పిల్లల్ని భాగస్వామ్యం చేయాలి. ఇద్దరినీ ప్రతి పనిలోనూ భాగస్వామ్యం చేసి ప్రోత్సహించే బాధ్యత తల్లిదండ్రుల మీద మాత్రమే ఉంటుంది.

కథలు ద్వారా చెప్తే

మంచి కథలను ఎంచుకుని పిల్లలకి ఆసక్తి కలిగించేలా చెప్పాలి. అందులో ఎంచుకునే కథాంశం కూడా లింగవివక్ష, ధీరవనితల గురించి మగపిల్లలుకు కథలు అల్లి చెప్పడం వల్ల పిల్లలకు సరదాగా ఉంటుంది. అవి భవిష్యత్‌లో వారికి ఆడవారిపట్ల గౌరవంతో మెలిగేలా చేస్తాయి. అందుకే కథలతో పిల్లలను ఆలోచింప జేయాలి.



కుటుంబమే ఉదాహరణ

సమానత్వం అనే విషయం గురించి మాటల్లో చెబితే అర్థం కాకపోవచ్చు, పాటించకపోవచ్చు. అందుకే ఇంట్లో తల్లిదండ్రులు సమానత్వం అనే విషయాన్ని అనుసరిస్తూ పిల్లల్ని ప్రేరేపించాలి. ఆడ పిల్ల మగ పిల్లవాడనే తేడా చూపకుండా ఇద్దరినీ సమానంగా చూసినప్పుడు వారిలో లింగవివక్షత అనే భావనే కలగదు.

గౌరవించడం నేర్పాలి

ప్రతి ఒక్కరినీ గౌరవించాలని పిల్లలకు చెప్పాలి. ఇంట్లో పెద్దవారి పట్ల ఎలా మసులుకోవాలో వారికి నేర్పించాలి. ఏదైనా నేర్పేముందు, చెప్పేముందు మనం ఆచరిస్తే దానినే సులువుగా పిల్లలు ఫాలో అవుతారు.

పంచుకోవడం...

ఏ వస్తువు కొన్నా మొదటగా ఆడపిల్లకు పంచాకే మగవారికి ఇచ్చే అలవాటు చేయాలి. ఇలా చేయడం వల్ల మగపిల్లాడికి ఆడపిల్ల పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ ఇంట్లో చూపుతున్నారని అర్థం అవుతుంది. ఇక నుంచి తను కూడా అలా చూసేందుకు అలవాటు పడతాడు. ఎక్కువ తక్కువ లేకుండా అన్నిటినీ ఆడపిల్లలు, మగపిల్లలు సమానంగా పంచుకునే అలవాటు అలవడుతుంది.

- ఎదుటివ్యక్తులు ఏ జెండర్ వారు అయినా వాళ్ళను ఏ విషయంలోనూ ఎప్పుడూ జడ్జ్ చేయకూడదనే విషయం పిల్లలకు చెప్పాలి. సమానత్వం అనేది పిల్లల ఆలోచనలను నిలకడగా ఉండేలా చేస్తుంది. అందుకే అన్ని విషయాలలో సమానత్వాన్ని ప్రోత్సహించండి.
- ఇంట్లో భార్యాభర్తలు ఎక్కువ తక్కువ అనే విషయాన్ని వదిలెయ్యాలి. భార్యాభర్తలు ఇద్దరూ ఉద్యోగస్తులు అయినా కాకపోయినా ఎవరిపని వాళ్ళు బాధ్యతగా చేస్తుంటారు. కాబట్టి ఒకరికి ఒకరు గౌరవం ఇచ్చుకుంటే పిల్లలకు అదే అలవాటు అవుతుంది.
- ఎదుటివారి ఎమోషన్స్‌ను, వారి పరిస్థితులను అర్థం చేసుకోవాలి. దానివల్ల ఎదుటి వ్యక్తులకు గౌరవం ఇచ్చినట్టు అవుతుంది. తల్లిదండ్రులు పిల్లలు ఏ జెండర్ అయినా సొంత నిర్ణయాలు తీసుకోవడానికి అవకాశం ఇవ్వాలి. అవసరమైతే సలహాలు సూచనలు ఇవ్వచ్చు.
- తప్పు చేసినా, తప్పుగా ప్రవర్తించినా, ఏదైనా సమస్యలో చిక్కుకున్నా దాన్ని బయటకు చెప్పి ఒప్పుకునే మనస్తత్వాన్ని పెంచాలి. దీనివల్ల భవిష్యత్తులో అన్నింటినీ అంగీకరించే మానసిక సామర్థ్యం పెరుగుతుంది.

చిన్నపాటి చర్చలు అవసరం

పిల్లలతో చిన్న చర్చలు చేయాలి. దేశంలో జరుగుతున్న పరిస్థితుల గురించి, వాటి కారణాలు, పరిష్కారాల గురించి ఆ చిన్ని మెదళ్లు ఏం చేబుతాయనేది విని కాస్త చర్చించాలి. చుట్టూ జరుగుతున్న విషయాల గురించి మాట్లాడాలి. ఇది వారికి ప్రతి విషయాన్ని గమనించే శక్తిని ఇస్తుంది.

పైన చెప్పుకున్నట్టు పిల్లలకు తల్లిదండ్రులు ఇంటి నుండే నేర్పించాల్సిన విషయాలు ఎన్నో ఉన్నాయి. ఈ పద్ధతిని అందరూ పాటిస్తే సమాజంలో లింగ వివక్షత అనే పెద్ద విషయాన్ని పరిష్కరించి లింగసమానత్వాన్ని సాధించవచ్చు.

ఆద్యంతం మగువే



ప్రతి గాయాన్ని గేయంగ
పురాణ గానాలుగ
మౌన వ్రతాలుగ
అప్పగింతల వంతనలుగ
కూడా పాడుకునే
స్త్రీలు కదూ
సహనంలో మిమ్ము
మించి లేరెవరు మరి !!

శారీరక బలాన్ని మించిన
మనోధైర్యంతో సాగి
నాడు వనారణ్యంలో
నేడు నాగరికతారణ్యంలో
అన్నింటా మేమే నంటూ
పరిగెత్తే మహిళలు కదూ
పురుషుని కంటే ఎక్కువ కాక
ఏమవుతారు మరి !!

ఎన్ని తరాలు కన్నారు
ఎన్నెన్ని వంశాలు పెంచారు
ఐనా మీకు ఇంటిపేరు ఎందుకని
అంతకుమించిన ప్రకృతివని
ప్రత్యేకంగ నిలిపిన
మాతలు కదూ
వికృతి కంటే ప్రకృతి ఎక్కువ
కాక ఏమవుతుంది మరి !!

జ్ఞానమనే దీపాన్ని ఆర్పుకొని
కొవ్వొత్తిలా కరిగిపోయే మీకు
మనోపూర్వక అనుభవాలు
ఎందుకని
భౌతిక అలంకారానికి
మాత్రం మిగిలిన
తనూలతలు కదూ
మకరందాన్ని, మాధుర్యాన్ని
అందించక
మీకు సాటి రాని వారి గురించి
పోటీ ఎందుకు
మీరెప్పుడూ ఎక్కువే మరి !!

మానం తీసేదొకరు
పరువు పోతుందని
ప్రాణం తీసేదొకరు
చివరకు మీ బొమ్మను చూపక
ప్రతిష్ట కాపాడేదొకరు
ఇన్ని యుద్ధాలు, వ్యాపారాలు
స్త్రీల గురించే జరిగాయంటూ
కితాబిచ్చేదొకరు ఐనా మీరు
స్థిర చిత్తంతో ఉండక
మీ ఉనికిని నిలబెట్టే
స్త్రీత్వాన్ని మరిచిపోయి కయ్యానికి
కాలు దువ్వడమెందుకు
నిరూపణ అవసరమే
లేని మీరు
ఎప్పటికీ ఎక్కువే మరి !!

దేశ కాలమాన వృద్ధిలో
మిమ్ము సమిధను చేసి
కొలమానం లేని
సామర్థ్యం మీదని
ఏ జీతమిచ్చినా తక్కువేనని
కరణేషు మంత్రిగ పొగిడి
ఆదివారం కూడా సెలవెరుగని
కార్యేషు దాసిగ
గణతికెక్కిన మీరు
వర్ణించలేనంత ఎక్కువే మరి !!

- మృదుల, 7093470828



ప్రయివేటు చేతికి యుద్ధ విమానాల తయారీ

(మొదటిపేజి తరువాయి)

పెంచాల్సిన అవసరాన్ని ఐఎఎఫ్ నొక్కి చెప్పింది. ఎల్‌సీఏ ప్రోగ్రామ్‌లోని లొసుగులు, లోపాలను నిర్మూలించేందుకు, వాయుసేన నిర్వహణా సామర్థ్యాన్ని పెంపొందించేందుకు పలు స్వల్పకాల, మధ్య, దీర్ఘకాలిక చర్యలను కమిటీ ప్రతిపాదించింది. ప్రభుత్వ రంగానికి చెందిన హిందూస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్‌ఏఎల్)పై ఆధారపడడాన్ని తగ్గిస్తూ, తేలికపాటి యుద్ధ విమానాల తయారీని వేగిరిపరిచేందుకు ప్రయివేటు రంగ కంపెనీల పాత్రను కూడా పెంచాల్సి వుందని కమిటీ కీలకమైన సిఫారసు చేసింది. రక్షణ ప్రభుత్వ రంగ సంస్థలు, డీఆర్‌డీఓ సమన్వయంతో ప్రయివేటు రంగం పాత్రను విస్తరించాల్సిన ఆవశ్యకతను నివేదిక నొక్కి చెప్పింది. భారత వైమానిక దళం రానున్న 10ఏండ్లలో వివిధ వేరియంట్లకు చెందిన 350 తేలికపాటి యుద్ధ విమానాలను వినియోగించాలని భావిస్తోంది. కానీ అమెరికా నుంచి ఇంజన్లు రావడంలో జరుగుతున్న ఆలస్యంతో పురోగతి దెబ్బతింటోంది. దీనివల్ల ఈ విమానాలను వాయు సేనలోకి సకాలంలో తీసుకోవడం కూడా ప్రభావితమవుతోంది.

రక్షణ తయారీలో స్వావలంబను సాధించాలన్న భారతదేశ లక్ష్యాన్ని ఈ నివేదిక నొక్కి చెప్పింది. భారత వైమానిక దళం తన నిర్వహణా అవసరాలను ఎదుర్కొనడానికి వీలుగా సకాలంలో విమానాలు అందుతాయని కూడా హామీ కల్పించింది.ఎయిర్ చీఫ్ మార్షల్ వ్యక్తం చేసిన ఆందోళనలను కమిటీ తన నివేదికలో నొక్కి చెప్పింది. కీలకమైన ప్రాధాన్యతా రంగాలను కమిటీ గుర్తించిందని రక్షణ మంత్రిత్వ శాఖ కూడా ఒక ప్రకటనలో నిర్ధారించింది. ఏరోస్పేస్ రంగంలో స్వావలంబన ప్రాముఖ్యతను నొక్కి చెప్పిందని పేర్కొంది. ఐఏఎఫ్ స్క్వాడ్రన్‌లను అవసరాలకు తగినట్లుగా నిర్వహించాలంటే ఏటా కొత్తగా 35 నుండి 40 యుద్ధ విమానాల అవసరం వుందని ఎయిర్‌చీఫ్ మార్షల్ చెప్పారు. 42 స్క్వాడ్రన్‌లు అవసరం కాగా, ప్రస్తుతం ఎయిర్ ఫోర్స్ వద్ద కేవలం 31 యుద్ధ స్క్వాడ్రన్‌లే వున్నాయి. దీంతో ఐఎఎఫ్ యుద్ధ సంసిద్ధత పట్ల ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. హెచ్ఏఎల్‌లో జాప్యమవుతుందనే నెపంతో..ప్రయివేటుకు కట్టబెట్టడానికి మోడీ సర్కార్ ప్రయత్నిస్తున్నదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రక్షణరంగంలోకి ప్రయివేటు అనుమతించటం సరైంది కాదని రక్షణ రంగ నిపుణులు హెచ్చరిస్తున్నారు. కేవలం కాషాయ నేతలు కమీషన్ల కోసమే ఇలాంటి ప్రయివేటు మార్గాలను అన్వేషిస్తున్నారని పేర్కొంటున్నారు.

15 నెలల్లో 400 మంది రైతుల ఆత్మహత్య

మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంగ్రెస్ 15 నెలల పాలనలో రాష్ట్రంలో 440 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్‌తో కలిసి మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యుత్, సాగునీరు, రైతుభరోసా అందక పోవడంతో అన్నదాతలు బలవన్మరణాలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుబీమా, రైతుబంధు పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. ఏడాదికి రూ.1500 కోట్లకు గాను రెండో విడత కాంగ్రెస్ ప్రభుత్వం రూ.750 కోట్ల ప్రీమియం చెల్లించని కారణంగా ఏడు వేలకు పైగా కుటుంబాలకు రైతు భీమా పరిహారం పెండింగులో ఉందని గుర్తు చేశారు. రైతుబంధు ఎప్పుడు చెల్లిస్తారో తెలియని ఆయోమయ పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. పంటల సాగుకు సైతం వ్యవసాయ మంత్రికి, అధికారులకు మధ్య సమన్వయం లేదని విమర్శించారు. గోదావరిలో నీళ్లున్నా ఎత్తిపోయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఆరోపించారు.

బడ్జెట్లో మేమెక్కడ..?

(మొదటిపేజి తరువాయి)

ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద తెలంగాణకు 2,50,084 ఇండ్లను మంజూరు చేసినట్టు ప్రకటిం చింది. వీటిలో ఇప్పటి వరకూ 2.24 లక్షల ఇండ్లు పూర్త యినట్టు, అందులో 1.24 లక్షల ఇండ్లను లబ్దిదారులకు పంపిణీ చేసినట్టు కేంద్రం పార్లమెంటులో ప్రకటించింది. కానీ వాటిని ఎక్కడ పంపిణీ చేసింది.. ఎవరికి పంపిణీ చేసిందనే వివరాలను ఇప్పటి వరకూ చెప్పకపోవటం గమనార్హం. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ సర్కారు సైతం ప్రతీ నియోజకవర్గానికి 3.500 ఇండ్ల చొప్పున 110 నియోజకవర్గాలకు 4.5 లక్షల ఇండ్లను నిర్మిస్తామని హామీ ఇచ్చింది. ఇది జరిగి 14 నెలలు గడిచినప్పటికీ ఇంతవరకూ అతీగతీ లేదు. ప్రజా పాలన, సమగ్ర కుటుంబ సర్వే పేరిట పలుమార్లు దరఖాస్తులు స్వీకరించారేగానీ ఇండ్లను తమకు మంజూరు చేయటం లేదని లబ్దిదారులు వాపోతున్నారు. 2024-25 బడ్జెట్‌లో ప్రభుత్వం గృహ నిర్మాణానికి రూ.7,740 కోట్లు కేటాయించింది. ఇవి ఏ మూలకూ సరిపోలేదని అధికారవర్గాలు తెలిపాయి. ఈ క్రమంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఈసారి ఎన్ని నిధులు కేటాయిస్తారో వేచి చూడాలి. కేసీఆర్ హయాంలో పదేండ్ల కాలంపాటు రాష్ట్రంలో రేషన్ కార్డులను జారీ చేయలేదు. ఆ క్రమంలో తాము అధికారంలోకి వస్తే కొత్త రేషన్ కార్డులను జారీ చేస్తామని కాంగ్రెస్ ప్రకటించింది. దీంతో గత 15 నెలల కాలంలో దాదాపు 11 లక్షల మంది రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. గతంలో రాష్ట్రంలో 87.55 లక్షల రేషన్ కార్డులుండగా, వీటి ద్వారా 2.79 కోట్ల మంది లబ్దిపొందుతున్నారు.

వీటిలో కేంద్రం 53.30 లక్షల కార్డులను మాత్రమే ఆమోదించగా, మిగతా 34.25 లక్షల కార్డులను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. వీటిపై ఒక్కో మనిషికి నెలకు ఆరు కిలోల చొప్పున బియ్యం ఇస్తుండగా, అవి సరిపోకపో వటంతో అదనంగా కిలోకు రూ.50 నుంచి రూ.70 వరకు వెచ్చించి పేదలు బియ్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. మిగతా నిత్యావసర వస్తువుల ధరలు సైతం ఆకాశాన్ని అంటటంతో వారిపై తీవ్ర భారాలు పడుతున్నాయి. 2024-25 బడ్జెట్‌లో ప్రజా పంపిణీ వ్యవస్థకు ప్రభుత్వం రూ.3,836 కోట్లను మాత్రమే కేటాయించింది. కొత్తగా దరఖాస్తు చేసుకున్న పదకొండు లక్షల మందికి రేషన్ కార్డులిచ్చేందుకు ఈసారి ఎక్కువ మొత్తంలో నిధులు అవసరమవుతాయని ఆర్థికశాఖ అంచనా వేసింది. మరోవైపు రాష్ట్రంలోని వివిధ శాఖల్లో గత 25 ఏండ్లుగా సేవలందిస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, టైమ్ స్కేల్ ఉద్యోగులు, సిబ్బంది వెతలు పాలకులకు పట్టటం లేదు. దాదాపు లక్షన్నర మంది సిబ్బంది తమను క్రమబద్ధీకరిం చాలంటూ రెండున్నర దశాబ్దాలుగా పోరాడుతు న్నారు. తాము అధికారం లోకి వస్తే తెలంగాణలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ వ్యవస్థను పూర్తిగా రద్దు చేస్తామంటూ 2014 ఎన్నికల్లో హామీనిచ్చిన బీఆర్ఎస్...పదేండ్ల పాటు కాలయాపన చేసి దాన్ని అటకెక్కించింది. వారందర్నీ పర్మినెంట్ చేస్తామంటూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ హామీనిచ్చింది. అయితే ఇంతవరకూ కార్యాచరణ రూపొందించకపో వటంతో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది తీవ్ర నిరాశలో కూరుకుపోయారు. తమను రెగ్యులరైజ్ చేయటానికి అడ్డంకిగా ఉన్న 2/94 చట్టాన్ని, కాంట్రాక్టు ఏజెన్సీ విధానాన్ని రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. దీంతోపాటు ప్రతీనెలా వేతనాలు చెల్లించకపోవట ంతో ఆయా ఉద్యోగులు, సిబ్బంది తమ కుటుంబాలను పోషించలేక సతమతమవుతు న్నారు. గిరిజన సంక్షేమశాఖలోని ఔట్‌సోర్సింగ్ కార్మికులకు గత రెండేండ్లుగా వేతనాలు చెల్లించటం లేదు. ఆశ్రమ పాఠశాలలు, హాస్టళ్లలోని సిబ్బందికి 11 నెల్ల వేతనాలు బకాయి పడ్డాయి. ఈ సమస్యలన్నిం టినీ పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అందుకనుగుణంగా రాబోయే బడ్జెట్‌లో నిధులు కేటాయించాల్సిన అవసరముంది.

ప్రభుత్వ భూముల అమ్మకానికి సర్కారు కుట్ర

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రభుత్వ భూముల అమ్మకానికి రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పన్నుతోందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఒక ప్రకటనలో విమర్శించారు. అసెంబ్లీ సాక్షిగా ప్రజలను తప్పుదోవ పట్టించిన సర్కార్ వెంటనే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. "ప్రభుత్వ భూములంటే పెద్దలిచ్చిన ఆస్తి. తెలంగాణ జాతి సంపద. ఆ భూములను అమ్మితే భవిష్యత్‌లో శ్మశానాలు నిర్మించాలంటే కూడా భూమి లేకుండా పోతుందని నాడు పీసీసీ అధ్యక్షుడి హెూదాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మొసలి కన్నీరు కార్చిండు. తాము అధికారంలోకి వస్తే ఇంచు ప్రభుత్వ భూమిని కూడా అమ్మబోమంటూ ఎన్నికల సమయంలో వాగ్దానాలు చేసిండు. ప్రస్తుతం రూ.20 వేల కోట్ల విలువైన భూములను వేలం వేసేందుకు తెరలేపిండు" అని హరీశ్‌రావు విమర్శలు గుప్పించారు. నిధుల సమీకరణ పేరుతో కారు చౌకగా భూములను అమ్ముతుండటం కాంగ్రెస్ ద్వంద్వ ప్రమాణాలకు నిదర్శనమని ఆరోపించారు. మాస్టర్ ప్లాన్ పేరిట వేలం పాట నిర్వహించేందుకు కన్సల్టెంట్ నియామకానికి (ఆర్‌ఎఫ్‌పీ) గత నెల 28న టెండర్లు పిలవడం ప్రభుత్వ దిగజారుడు తనానికి పరాకాష్ట అని వ్యాఖ్యానించారు. "కంచ గచ్చిబౌలి గ్రామం సర్వే నంబర్ 25 పరిధిలోని 400 ఎకరాలను బ్యాంకర్లకు తనఖా పెట్టిన సమయంలో ప్రభుత్వం రూ. 25 కోట్లకు ఎకరం చొప్పున రూ.10వేల కోట్లు ఇప్పటికే సమీకరించింది. బ్యాంకులో తనఖా పెట్టిన అవే భూములనే వేలం వేసి అమ్ముకోవడం ప్రభుత్వ దివాలాకోరు తనానికి నిదర్శనం" అని ఆయన విమర్శించారు.

అసెంబ్లీని తప్పుదోవ పట్టించారు.

"జూన్ 26, 2024న విడుదల చేసిన జీవో ఎంఎస్ 54తో ఎకరానికి రూ. 75 కోట్ల చొప్పున మొత్తం 30వేల కోట్ల విలువైన భూములను అమ్ముతున్నారని నేను అసెంబ్లీలో నిలదీస్తే.. అలాంటిదేమి లేదని, టీజీఐఐసీకి చేస్తున్న భూ బదలాయింపు మాత్రమేనని బుకాయించారు.

నిండు సభలో ముఖ్యమంత్రి సహా మంత్రులు తప్పుడు సమాధానం చెప్పి, సభను, సభ్యులను తప్పుదోవ పట్టించారు. అసెంబ్లీ అయ్యిందో, లేదో వెంటనే అదే భూమిని తనఖా పెట్టి రూ. 10వేల కోట్ల రుణం తెచ్చుకున్నరు. తిరిగి అసెంబ్లీ మొదలయ్యే లోపే ఇప్పుడు అదే భూమి అమ్మకానికి టెండర్లు పిలుస్తున్నారు. భూముల అమ్మకంపై అసెంబ్లీని తప్పుదోవ పట్టించారు. సర్కార్ భూముల అమ్మకం ప్రక్రియను వెంటనే ఉపసంహరించుకోవాలి" అని హరీశ్ డిమాండ్ చేశారు.

రాష్ట్రాల తీరువల్లే వైద్యం అందట్లే

ప్రయివేటు ఆస్పత్రులకు ప్రోత్సాహకంగా మారింది

ఔషధ ధరలు పెరిగాయి : సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ: అందుబాటు ధరల్లో వైద్య సంరక్షణ, సదుపాయాలు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యమే ప్రయివేటు ఆస్పత్రులకు ప్రోత్సాహకంగా మారిందని వ్యాఖ్యానించింది. ప్రయివేటు ఆస్పత్రులన్నీ రోగులు, వారి బంధువులతో బలవంతంగా అధిక ధరలతో కూడిన మందులను కొనుగోలు చేయిస్తున్నాయని ఆరోపిస్తూ దాఖలైన పిటిషన్‌పై తాజాగా సుప్రీంలో విచారణ జరిగింది. తమ ఫార్మసీల నుంచే ఔషధాలు కొనుగోలు చేయాలని రోగులను బలవంతం చేయకుండా ప్రయివేటు ఆస్పత్రులకు ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్ కోరారు.నియంత్రణ చర్యలు తీసుకోవడంలో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని, దానివల్ల రోగులు దోపిడీకి గురవుతున్నారని పేర్కొన్నారు. పిటిషనర్ వాదనతో సుప్రీం ధర్మాసనం ఏకీభవించింది. రోగులకు సూచించిన ఔషధం వేరే చోట తక్కువ ధరకు లభిస్తున్నప్పుడు, దానిని తమ ఫార్మసీలోనే కొనుగోలు చేయాలని ప్రయివేటు ఆస్పత్రులు బలవంతం చేయకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది. ముఖ్యంగా సమాజంలోని పేద వర్గాలకు ప్రాణాధార ఔషధాలు అందుబాటు ధరల్లో లభించడం కష్టమైపోయిందని వ్యాఖ్యానించింది. పౌరులు ఈ రకమైన దోపిడికీ గురికాకుండా రక్షించేందుకు తగిన మార్గదర్శకాలు రూపొందించాలని కేంద్రాన్ని ఆదేశించింది.

ఫోర్త్ సిటీ పేరుతో భూములు గుంజుకుంటుండ్రు

(మొదటిపేజి తరువాయి)

రైతులతో కలిసి జాన్‌వెస్లీ పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఫార్మాసిటీ బాధిత రైతుల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం జాన్‌వెస్లీ మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి ఫార్మాసిటీ ఏర్పాటుపై స్పష్టమైన వైఖరిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఫోర్త్ సిటీ పేరుతో దొడ్డి దారిన రైతుల అనుమతి లేకుండా భూములను గుంజుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరలోనే ఫార్మా బాధిత గ్రామాలైన మేడిపల్లి, నానక్‌నగర్, తాడిపర్తి, కుర్మిద్ద గ్రామాలతో పాటు కందుకూరు మండలంలో పర్యటించి, సదస్సులు నిర్వహించి రైతుల సమస్యలపై నివేదికను తయారుచేసి ప్రభుత్వానికి అందిస్తామని తెలిపారు. రైతులందరినీ ఒక వేదికపైకి తీసుకొచ్చి వారి సమస్యల పరిష్కారానికి సీపీఐ(ఎం) పోరాడుతుందని అన్నారు. ఎన్నికలకు ముందు ఫార్మాసిటీని రద్దు చేస్తామని చెప్పిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చాక మాట మార్చిందని విమర్శించారు. రైతుల పేర్లను రికార్డుల్లో నుంచి తొలగించి అటు ప్రభుత్వం, ఇటు అధికారులు రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. రైతుల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తక్షణమే ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి రైతులందరికీ న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ప్రభుత్వం హైకోర్టు ఆర్డర్‌ను వెంటనే అమలు చేసి నిషేధిత జాబితాలో ఉన్న రైతుల పేర్లు తొలగించి, వారికి రైతు భరోసా, రైతు బీమా, పంట లోన్లు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. లేకుంటే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరుబాట నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి. మధుసూదన్ రెడ్డి, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ, జిల్లా కమిటీ సభ్యులు పి. అంజయ్య, పార్టీ మండల కార్యదర్శివర్గ సభ్యులు పి. బ్రహ్మయ్య, ఆలంపల్లి జంగయ్య, చందు నాయక్, మండల కమిటీ సభ్యులు పిరాటి వెంకటయ్య, దంతుక పెద్దయ్య, కావలి జగన్, ముచ్చర్ల లాజర్, మండల బాలరాజ్, ఎండీ జాంగిర్, విప్లవ కుమార్, ఫార్మా బాధిత రైతులు తదితరులు పాల్గొన్నారు.

సీతారామ ప్రాజెక్ట్ కాలువ పరవళ్ళు

(మొదటిపేజి తరువాయి)

కొత్తగూడెం జిల్లా అశ్వాపురంలో పంప్ హౌజ్ ప్రారంభించడంతో సీతారామ ప్రాజెక్ట్ కాలువలో నీళ్ళు ఏరులై పారుతున్నాయి. నూతన మండలం అయిన అన్నపురెడ్డిపల్లి మండలానికి మంగళవారం ఉదయం 6 గంటల సమయంలో నీళ్ల రావడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నీళ్ళు లేక పంటలు ఎండిపోతున్న సమయంలో ఒక్కసారిగా నీళ్ళు రావడంతో గ్రామాల్లో ప్రజలు సీతారామ కాలువను చూడటానికి వందల సంఖ్యలో చేరుకున్నారు. ఇది అంతా ఒక ఎత్తు అయితే స్థానిక సంస్థల ఎన్నికలు పంచాయతీ ఎన్నికల దగ్గర పడటంతో రాజపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సీతారామ ప్రాజెక్ట్ కాలువలో గోదావరి జలాలకు ఉదయం పసుపు, కుంకుమ చల్లి కొబ్బరికాయలు కొట్టారు. సాయంత్రం సమయంలో బీఆర్ఎస్ నాయకులు కేసీఆర్ చిత్రపటం కెనాల్‌లో పెట్టి పాలాభిషేకం చేసి గోదావరి జలాలు పల్లెలోకి తీసుకువచ్చి పంట పొలాలకు అందించిన ఘనత కేసీఆర్‌కి దక్కుతుందంటూ పార్టీల ప్రతాపాన్ని చూపించారు.

పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో సుప్రీం నోటీసులు


(మొదటిపేజి తరువాయి)

మంగళవారం సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిస్‌ల నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరపు సీనియర్ న్యాయవాది అర్యమ సుందరం, నాయుడు, మోహిత్ రావులు, స్పీకర్ కార్యాలయం తరపు సీనియర్ న్యాయవాదులు అభిషేక్ మనుసింఘ్వి, ముకుల్ రోహిత్గిలు హాజరయ్యారు. వాద ప్రతివాదనల అనంతరం ఫిరాయింపులపై నిర్ణయానికి సంబంధించి స్పీకర్ కార్యాలయానికి నోటీసులు జారీ చేస్తున్నట్టు ధర్మాసనం స్పష్టం చేసింది. స్పీకర్ కార్యాలయంతో పాటు, స్పీకర్ సెక్రెటరీ, రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల సంఘం, ప్రతివాదులకు నోటీసులు ఇస్తున్నట్టు ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ నెల 22లోగా వివరణ ఇవ్వాలని, తదుపరి విచారణ 25కు వాయిదా వేస్తున్నట్టు స్పష్టం చేసింది.

రెజ్లర్ సుశీల్‌కు బెయిల్

మర్డర్ కేసులో మల్లయోధుడికి ఊరట

న్యూఢిల్లీ : భారత స్టార్ రెజ్లర్, ఒలింపిక్ పతక విజేత సుశీల్ కుమార్‌కు ఎట్టకేలకు న్యాయస్థానం నుంచి ఊరట లభించింది. 2021లో న్యూఢిల్లీలోని ఛత్రశాల్ స్టేడియంలో జరిగిన ఘర్షణలో జాతీయ మాజీ జూనియర్ చాంపియన్ సాగర్‌ను తీవ్రంగా కొట్టి చంపిన కేసులో సుశీల్ కుమార్ ఏ1 ముద్దాయి. సుశీల్ కుమార్ మూడున్నర సంవత్సరాలుగా జైల్లోనే మగ్గుతున్నాడని. 222 మంది సాక్షులలో ఇప్పటివరకు 21 మందిని మాత్రమే విచారించారని... ఈ కేసులో విచారణ పూర్తయ్యేందుకు సుదీర్ఘ సమయం పడుతుందని జాప్యం కారణంగా సుశీల్‌కుమార్‌కు బెయిల్ మంజూరు చేయాలని ఆయన తరఫున న్యాయవాది ఆర్ఎస్ మాలిక్, సుమీత్ షోకీన్‌లు వాదించారు. 2021 మేలో సుశీల్ కుమార్‌ను అరెస్టు చేయగా మోకాలు శస్త్రచికిత్స నిమిత్తం ఓ వారం రోజుల మధ్యంతర బెయిల్‌పై హాస్పిటల్‌లో చేరాడు. ఢిల్లీ హైకోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయటంతో మూడున్నరేండ్ల తర్వాత సుశీల్ కుమార్ జైల్ నుంచి బయటకు రానున్నాడు.



ఆసీస్‌ను దంచేసి.. ఫైనల్లో అడుగేసి

- సెమీఫైనల్లో భారత్ ఘన విజయం
- ఛేదనలో కోహ్లి, శ్రేయస్, హార్దిక్ జోరు
- ఐసీసీ 2025 చాంపియన్స్ ట్రోఫీ

2023 ఐసీసీ వన్డే వరల్డ్‌కప్ పరాజయానికి టీమ్ ఇండియా ప్రతీకారం తీర్చుకుంది. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ సెమీఫైనల్లో ఆస్ట్రేలియాను చిత్తుగా ఓడించి ఇంటికి పంపించింది. ఛేదనలో విరాట్ కోహ్లి (84), శ్రేయస్ అయ్యర్ (45) సహా కెఎల్ రాహుల్ (42 నాటౌట్) రాణించటంతో 265 పరుగుల లక్ష్యాన్ని భారత్ 48.1 ఓవర్లలోనే ఛేదించింది.

చాంపియన్స్ ట్రోఫీలో రోహిత్‌సేన అజేయ జైత్రయాత్ర కొనసాగుతుంది. గ్రూప్ దశలో హ్యాట్రిక్ విజయాలు సాధించిన భారత్.. సెమీఫైనల్లో ఆసీస్‌పై 4 వికెట్ల తేడాతో గెలుపొందింది. 2017 చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో నిరాశచెందిన భారత్.. ముచ్చటగా మూడోసారి టైటిల్ పోరుకు చేరుకుంది. న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా సెమీస్ విజేతతో భారత్ ఆదివారం ఫైనల్లో తలపడనుంది.

నవతెలంగాణ-దుబాయ్

ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ సెమీఫైనల్లో ఆస్ట్రేలియాపై భారత్ 4 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. 265 పరుగుల ఛేదనలో విరాట్ కోహ్లి (84, 98 బంతుల్లో 5 ఫోర్లు) సూపర్ అర్థ సెంచరీతో కదం తొక్కగా.. శ్రేయస్ అయ్యర్ (45, 62 బంతుల్లో 3 ఫోర్లు), కెఎల్ రాహుల్ (42 నాటౌట్, 34 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) సమయోచిత ఇన్నింగ్స్‌లతో అదరగొట్టారు. అహ్మదాబాద్‌లో వన్డే వరల్డ్‌కప్ ఫైనల్ తర్వాత భారత్, ఆస్ట్రేలియా తలపడటం ఇదే తొలిసారి కాగా.. ఆ ఓటమికి రోహిత్‌సేన దీటుగా బదులిచ్చింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 49.3 ఓవర్లలో ఆలౌటైంది. కెప్టెన్ స్టీవ్ స్మిత్ (73, 96 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్), అలెక్స్ కేరీ (61, 57 బంతుల్లో 8 ఫోర్లు, 1 సిక్స్) అర్థ సెంచరీలతో రాణించారు. ఛేదనలో చెలరేగిన విరాట్ కోహ్లి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు. సెమీఫైనల్లో భారత్ విజయం సాధించటంతో చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్ సైతం దుబాయ్‌లోనే జరుగనుంది.

ఛేదంచేశారు :

ఛేదనలో మొనగాడు విరాట్ కోహ్లి (84) అంచనాలను అందుకున్నాడు. సవాల్‌తో కూడిన లక్ష్య ఛేదనలో ఐదు ఫోర్లతో మెరిసిన కోహ్లి.. 84 పరుగులు సాధించాడు. కెప్టెన్ రోహిత్ శర్మ (28), శ్రేయస్ అయ్యర్ (45)తో కలిసి విలువైన భాగస్వామ్యాలు నిర్మించిన కోహ్లి.. భారత్‌ను రేసులో నిలిపాడు. అర్థ సెంచరీ ముంగిట శ్రేయర్ నిష్క్రమించినా.. అక్షర్ పటేల్ (27), కెఎల్ రాహుల్ (42 నాటౌట్) జతగా గెలుపు దిశగా తీసుకెళ్లాడు. ఆఖర్లో కోహ్లి అవుటైనా.. హార్దిక్ పాండ్య (28, 24 బంతుల్లో 1 ఫోర్ 3 సిక్స్‌లు) ధనాధన్ మెరుపులతో మ్యాచ్‌ను ముందుగానే ముగించాడు. ఒత్తిడిలో కెఎల్ రాహుల్ అజేయ ఇన్నింగ్స్‌తో మెరిశాడు. రెండు ఫోర్లు, రెండు సిక్సర్లతో కీలక ఇన్నింగ్స్ నమోదు చేశాడు. రవీంద్ర జడేజా (2 నాటౌట్)తో కలిసి మరో 11 బంతులు ఉండగానే రాహుల్ లాంఛనం ముగించాడు.



ఆసీస్ బౌలర్లలో ఎల్లిస్, జంపాలు రెండేసి వికెట్లు తీసుకున్నారు.

మెరిసిన స్మిత్, అలెక్స్ :

టాస్ నెగ్గిన ఆస్ట్రేలియా తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. ఓపెనర్ ట్రావిశ్ హెడ్ (39) షమి రిటర్న్ క్యాచ్ చేజార్చటంతో దూకుడు చూపించాడు. ఐదు ఫోర్లు, రెండు సిక్సర్లతో చెలరేగాడు. మరో ఓపెనర్ కూపర్ (0)ను షమి డకౌట్‌గా సాగనంపి భారత్‌కు బ్రేక్ ఇచ్చాడు. కెప్టెన్ స్మిత్ (73)తో కలిసి రెండో వికెట్‌కు 50 పరుగులు జోడించిన ట్రావిశ్ హెడ్‌ను మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి తొలి బంతికే సాగనంపాడు. హెడ్ నిష్క్రమణతో ఆసీస్ దూకుడు అమాంతం తగ్గింది. లబుషేన్ (29)తో కలిసి స్మిత్ మరో అర్థ సెంచరీ భాగస్వామ్యం నెలకొల్పాడు. స్పిన్‌ను ఎదుర్కొంటూ ఈ జోడీ వికెట్ల మధ్య తెలివిగా పరుగులు సాధించింది. నాలుగు ఫోర్లతో 68 బంతుల్లో అర్థ సెంచరీ సాధించిన స్మిత్‌ను షమి సాగనంపాడు. లబుషేన్‌తో పాటు జోశ్ ఇంగ్లిశ్ (11), గ్లెన్ మాక్స్‌వెల్ (7)లను త్వరగా అవుట్ చేసిన భారత్‌ను అలెక్స్ కేరీ (61) విసిగెత్తించాడు. లోయర్ ఆర్డర్‌లో ధనాధన్ జోరు చూపించిన అలెక్స్ డెత్ ఓవర్లలో దంచికొట్టాడు. అలెక్స్ మెరుపులతో ఆసీస్ 264 పరుగులు చేయగల్గింది. భారత బౌలర్లలో మహ్మద్ షమి (3/48), వరుణ్ చక్రవర్తి (2/49), రవీంద్ర జడేజా (2/40) రాణించారు.

స్కోరు వివరాలు

ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ : ట్రావిశ్ హెడ్ (సి) గిల్ (బి) వరుణ్ 39, కూపర్ (సి) రాహుల్ (బి) షమి 0, స్మిత్ (బి) షమి 73, లబుషేన్ (ఎల్బీ) జడేజా 29, ఇంగ్లిశ్ (సి) కోహ్లి (బి) జడేజా 11, అలెక్స్ (రనౌట్) 61, మాక్స్‌వెల్ (బి) అక్షర్ 7, బెన్ (సి) శ్రేయస్ (బి) వరుణ్ 19, జంపా (బి) హార్దిక్ 7, ఎల్లిస్ (సి) కోహ్లి (బి) షమి 10, తన్వీర్ నాటౌట్ 1, ఎక్స్‌ట్రాలు : 7, **మొత్తం :(49.3 ఓవర్లలో ఆలౌట్) 264.**

వికెట్ల పతనం : 1-4, 2-54, 3-110, 4-144, 5-198, 6-205, 7-239, 8-249, 9-262, 10-264.

బౌలింగ్ : మహ్మద్ షమి 10-0-48-3, హార్దిక్ పాండ్య 5.3-0-40-1, కుల్దీప్ యాదవ్ 8-0-44-0, వరుణ్ చక్రవర్తి 10-0-49-2, అక్షర్ పటేల్ 8-1-43-1, రవీంద్ర జడేజా 8-1-40-2.

భారత్ ఇన్నింగ్స్ : రోహిత్ శర్మ (ఎల్బీ) కూపర్ 28, శుభ్‌మన్ (బి) బెన్ 8, విరాట్ కోహ్లి (సి) బెన్ (బి) జంపా 84, శ్రేయస్ అయ్యర్ (బి) జంపా 45, అక్షర్ పటేల్ (బి) ఎల్లిస్ 27, కెఎల్ రాహుల్ నాటౌట్ 42, హార్దిక్ పాండ్య (సి) మాక్స్‌వెల్ (బి) ఎల్లిస్ 28, జడేజా నాటౌట్ 2, ఎక్స్‌ట్రాలు : 3, **మొత్తం : (48.1 ఓవర్లలో 6 వికెట్లకు) 267.**

వికెట్ల పతనం : 1-30, 2-43, 3-134, 4-178, 5-225, 6-259.

బౌలింగ్ : బెన్ 7-0-39-1, నాథన్ ఎల్లిస్ 10-0-49-2, కూపర్ 8-0-37-1, ఆడం జంపా 10-0-60-2, తన్వీర్ సంగా 6-0-41-0, గ్లెన్ మాక్స్‌వెల్ 6.1-0-35-0, ట్రావిశ్ హెడ్ 1-0-6-0.

సఫారీ, కివీస్ అమీతుమీ

- లాహోర్‌లో రెండో సెమీస్ నేడు
- మ॥ 2.30 నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో..

లాహోర్ (పాకిస్థాన్)

ప్రపంచ క్రికెట్‌లో సత్తా, సామర్థ్యం ఉన్నప్పటికీ ఐసీసీ వైట్‌బాల్ టైటిల్ సాధించని జట్లు దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్. ఇటీవల న్యూజిలాండ్ నిలకడగా ఐసీసీ ఈవెంట్లలో టైటిల్ పోరుకు చేరుకుంటూ ఆకట్టుకుంటోంది. దక్షిణాఫ్రికా సైతం టీ20 వరల్డ్‌కప్‌లో ఫైనల్‌కు చేరి చరిత్ర తిరగరాసేందుకు ప్రయత్నం చేసింది. 2015 వన్డే వరల్డ్‌కప్‌లో న్యూజిలాండ్, 2024 టీ20 వరల్డ్‌కప్‌లో దక్షిణాఫ్రికా భంగపాటు తప్పలేదు. చాంపియన్స్ ట్రోఫీని మాత్రం ఇరు జట్లు సాధించినా.. అప్పటికి ఆ టోర్నమెంట్ పేరు నాకౌట్ కప్‌గా ఉండేది. గతాన్ని మరిపిస్తూ.. ఐసీసీ టైటిల్ వేటలో సరికొత్త శకానికి నాంది పలికేందుకు ఇటు దక్షిణాఫ్రికా, అటు న్యూజిలాండ్ ఎదురుచూస్తున్నాయి. ఐసీసీ వరల్డ్‌కప్ దక్కకపోయినా.. ఐసీసీ మినీ వరల్డ్‌కప్‌ను సొంతం చేసుకునే దిశగా నేడు కివీస్, సఫారీలు నేడు లాహోర్‌లో సెమీఫైనల్లో అమీతుమీ తేల్చుకోనున్నాయి.

సమవుజ్జీల సమరం

కాగితంపై న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా సమవుజ్జీలు. బ్యాటింగ్, బౌలింగ్‌లో ఈ రెండు జట్లకు పెద్దగా వ్యత్యాసం చూపించలేము. స్పిన్ విభాగంలో న్యూజిలాండ్‌ది కాస్త పైచేయి కనిపించినా... బ్యాట్‌తో ఎదురుదాడి చేయటంలో దక్షిణాఫ్రికా ముందంజలో ఉంది. హెన్రిచ్ క్లాసెన్, డెవిడ్ మిల్లర్ సహా రికెల్టన్‌లు దక్షిణాఫ్రికా బ్యాటింగ్‌ను దుర్భేద్యంగా మార్చారు. తెంబ బవుమా, ఎడెన్ మార్‌క్రామ్‌లు స్లో పిచ్‌లపై గొప్పగా రాణించగలరు. మార్కో జాన్సెన్, కగిసో రబాడ, లుంగిసాని ఎంగిడి రూపంలో నిప్పులు చెరిగే పేస్ త్రయం సఫారీల సొంతం. కేశవ్ మహరాజ్‌కు తోడుగా మార్‌క్రామ్ స్పిన్ బాధ్యతలు పంచుకునే వీలుంది. న్యూజిలాండ్ శిబిరంలో కేన్ విలియమ్సన్, రచిన్ రవీంద్రలకు తోడు టామ్ లేథమ్ మంచి ఫామ్‌లో ఉన్నారు. మాట్ హెన్రీ, కైల్ జెమీసన్‌లు కొత్త బంతితో ఎవరినైనా ఇబ్బంది పెట్టగలరు. పరుగుల వరద పారనున్న మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా ఫేవరేట్‌గా బరిలోకి దిగుతోంది. 2017 నుంచి కివీస్, సఫారీలు ద్వైపాక్షిక వైట్‌బాల్ సిరీస్‌లో పోటీపడలేదు. కానీ 2019, 2023 ప్రపంచకప్‌లో తలపడి చెరో మ్యాచ్‌లో నెగ్గారు. ఇటీవల పాకిస్థాన్‌లో ముక్కోణపు వన్డే సిరీస్‌లోనూ ఈ రెండు జట్లు ఢీకొన్నాయి. ఐసీసీ టోర్నమెంట్లలో దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్ 11 మ్యాచుల్లో పోటీపడగా కివీస్ ఏడింట విజయాలు సాధించింది.



పిచ్, వాతావరణం

లాహోర్‌లో ఈ ఏడాది ఐదు వన్డేలు జరిగాయి. సగటు తొలి ఇన్నింగ్స్ స్కోరు 316.5 పరుగులు. ఏ ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేశామనే అంశంతో సంబంధం లేకుండా ఫలితాలు ఉన్నాయి. సెమీఫైనల్‌కు పరుగుల పిచ్‌ను సిద్ధం చేసినట్టు తెలుస్తోంది. సోమవారం ఇక్కడ చిరు జల్లులతో కూడిన వర్షం కురిసింది. కానీ నేడు మ్యాచ్‌కు వర్షం సూచనలు లేవని వాతావరణ శాఖ తెలిపింది. టాస్ నెగ్గిన జట్టు ఛేదనకు మొగ్గు చూపవచ్చు!.

తుది జట్లు (అంచనా) :

దక్షిణాఫ్రికా : తెంబ బవుమా (కెప్టెన్), రియాన్ రికెల్టన్, వాండర్ డసెన్, ఎడెన్ మార్‌క్రామ్, హెన్రిచ్ క్లాసెన్ (వికెట్ కీపర్), డెవిడ్ మిల్లర్, వియాన్ ముల్డర్, మార్కో జాన్సెన్, కేశవ్ మహరాజ్, కగిసో రబాడ, లుంగి ఎంగిడి.

న్యూజిలాండ్ : విల్ యంగ్, రచిన్ రవీంద్ర, కేన్ విలియమ్సన్, డార్లీ మిచెల్, టామ్ లేథమ్ (వికెట్ కీపర్), గ్లెన్ ఫిలిప్స్, మైకల్ బ్రాస్‌వెల్, మిచెల్ శాంట్నర్ (కెప్టెన్), మాట్ హెన్రీ, కైల్ జెమీసన్, విలియం ఓరౌర్క్.

పారదర్శకంగా ఐపీఎల్ టికెట్ల విక్రయం

హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు

నవతెలంగాణ-హైదరాబాద్:

ఐపీఎల్-18వ సీజన్ టికెట్ల విక్రయం పూర్తి పారదర్శకంగా చేపడతామని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అధ్యక్షుడు అర్శనపల్లి జగన్ మోహన్ రావు వెల్లడించారు. మంగళవారం ఉప్పల్ స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ యాజమాన్యంతో హెచ్‌సీఏ అపెక్స్ కౌన్సిల్ సభ్యులు స్టేడియంలో ఐపీఎల్ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. టిక్కెట్ల విక్రయం పూర్తి పారదర్శకంగా జరగాలని, స్టేడియంలో విక్రయించే ఆహార పదార్థాలు నాణ్యత బాగుండాలని, అధిక రేట్లకు విక్రయించవద్దని సన్‌రైజర్స్‌కు జగన్ సూచించారు. డ్రెసింగ్ రూమ్స్, కార్పొరేట్ బాక్సుల్లో జరుగుతున్న పనులను ఉపాధ్యక్షుడు దల్జిత సింగ్, సహాయ కార్యదర్శి బసవరాజు, కోశాధికారి సీజే శ్రీనివాస్, కౌన్సిలర్ సునీల్ కుమార్ తో కలిసి జగన్ మోహన్ రావు పర్యవేక్షించారు. ఈ సమావేశంలో బీసీసీఐ నుంచి వైభవ్, యువరాజ్, హెచ్‌సీఏ సీఈఓ సునీల్, ఎస్ఆర్‌హెచ్ నుంచి శరవణన్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.



నా కెరీర్‌లో గుర్తు పెట్టుకునే క్యారెక్టర్ చేశా



రాజేంద్రప్రసాద్

హీరో నితిన్ హైలీ యాంటిసిపేటెడ్ హీస్ట్ కామెడీ ఎంటర్‌టైనర్ 'రాబిన్‌హుడ్'. శ్రీలీల కథానాయికగా నటించింది. వెంకీ కుడుముల దర్శకత్వం వహించిన ఈ సినిమాని మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. ఈ చిత్రంలో రాజేంద్రప్రసాద్ కీలక పాత్ర పోషించారు. ఈ సినిమా ఈనెల 28న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో రాజేంద్రప్రసాద్ మీడియాతో పలు విశేషాలను షేర్ చేసుకున్నారు.

■ సినిమా ఇండస్ట్రీకి వచ్చి 48 ఏళ్ళు అయ్యింది. 'రాబిన్‌హుడ్' చేశాక యాక్టర్‌గా నామీద నాకు కాన్ఫిడెన్స్ లెవల్ పెరిగింది. ఈ సినిమా చూసాక నేను హీరోగా చేసిన ఎంటర్‌టైనింగ్ సినిమాలు, ఆనాటి రోజులు ఆడియన్స్‌కి గుర్తుకు వస్తాయి. క్యారెక్టర్, పెర్ఫార్మెన్స్ పరంగా సినిమా చాలా ఎంటర్టైనింగ్‌గా ఉంటుంది. దర్శకుడు వెంకీ అద్భుతంగా రాశాడు, తీశాడు. ఈ సినిమా, క్యారెక్టర్ పట్ల చాలా హ్యాపీగా ఉన్నాను.

■ ఇందులో ఇండియాలోనే హయ్యస్ట్ సెక్యూరిటీ ఏజెన్సీ నాది. నా ఏజెన్సీలో పని చేయడానికి హీరో వస్తాడు. ఇంతకంటే కథ చెప్పకూడదు(నవ్వుతూ). నితిన్, నా కాంబినేషన్ చాలా అద్భుతంగా ఉంటుంది. ఇందులో నా టైమింగ్ నితిన్ ఫాలో అవ్వాలి, నితిన్ టైమింగ్‌ని నేను ఫాలో అవ్వాలి. క్యారెక్టర్స్ అలా డిజైన్ చేశారు. మేము ఇద్దరం వెన్నెల కిశోర్‌కి దొరక్కుడదు. సినిమా చూసినప్పుడు భలే గమ్మత్తుగా ఉంటుంది. ఇలాంటి ఎంటర్‌టైనింగ్ సినిమా చేసి చాలా కాలమైంది.

■ 'జులాయి' తర్వాత 'సన్నాఫ్ సత్యమూర్తి, నాన్నకు ప్రేమతో, శ్రీమంతుడు, ఓ బేబీ, ఎఫ్2' చిత్రాల్లో నా పాత్రలని ఎలా అయితే గుర్తుపెట్టుకున్నారో.. రాబిన్‌హుడ్‌లో చేసిన క్యారెక్టర్ కూడా నేను గ్యారెంటీగా గుర్తుపెట్టుకునే క్యారెక్టర్ అవుతుంది.

నవచిత్రం

అనుబంధాల నేపథ్యంలో..



మనీషా ఆర్ట్స్ అండ్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్, అన్నపరెడ్డి స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించిన తాజా చిత్రం 'ఎల్ ఎఫ్ వై - లవ్ యువర్ ఫాదర్'. ఈ సినిమా ప్రేక్షకులను మంత్రముగ్దులను చేసేందుకు సిద్ధంగా ఉంది. పవన్ కేతరాజు దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో శ్రీ హర్ష, కశికా కపూర్ జంటగా నటించగా, గాయకుడు ఎస్.పి.చరణ్ హీరోకి తండ్రిగా నటించారు.

కుటుంబ సంబంధాలను, ప్రేమను సమర్థవంతంగా చూపించే ఈ కుటుంబ కథా చిత్రం ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంటుందనే నమ్మకాన్ని మేకర్స్ వ్యక్తం చేస్తున్నారు. ఈ సినిమాలోని 'హే మధుమతి' పాటను ఇటీవల మల్లా రెడ్డి ఇంజనీరింగ్ కాలేజీలోని మెయిన్ క్యాంపస్‌లో చామకూర షాలిని రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, 'మా స్టూడెంట్ శ్రీ హర్ష ఈ సినిమాలో నటించారు. ఈ సినిమా ఆయనకు మంచి పేరు తెచ్చిపెట్టాలని కోరుకుంటున్నాను' అని తెలిపారు.

'సినిమా అద్భుతంగా వచ్చింది. మార్చి చివరివారంలో ప్రేక్షకుల ముందుకు ఈ సినిమా వెండి తెరపైకి రానుంది' అని దర్శకుడు పవన్ కేతరాజు చెప్పారు. హీరో శ్రీ హర్ష మాట్లాడుతూ, "మణిశర్మ ఈ సినిమాకి అద్భుతమైన సంగీతం అందించారు. సకుటుంబ సపరివార సమేతంగా చూడదగ్గ చిత్రమిది' అని అన్నారు. భద్రం, షకలక శంకర్, నవాబ్ షా, రఘు బాబు, ప్రవీణ్, ఛత్రపతి శేఖర్, జబర్దస్త్ శాంతి కుమార్ తదితరులు కీలక పాత్రల్లో నటించిన ఈ చిత్రానికి కెమెరా - శ్యామ్.కే.నాయుడు, మ్యూజిక్ - మణిశర్మ, నిర్మాతలు కిషోర్ రాఠీ, ఎ. సామ్రాజ్యం.

విజువల్ వండర్



మ్యూజిక్ డైరెక్టర్‌గా, నటుడిగా, నిర్మాతగా, హీరోగా జీవీ ప్రకాష్ కుమార్ రాణిస్తున్నారు. ఆయన తాజాగా 'కింగ్‌స్టన్' మూవీతో థియేటర్లలోకి రావడానికి సిద్ధమవుతున్నారు. ఫస్ట్ సీ అడ్వెంచర్ ఫ్యాంటసీ మూవీగా రూపొందుతున్న ఈ మూవీలో 'బ్యాచిలర్' తరువాత మరోసారి దివ్యభారతి, జీవీ ప్రకాష్ జంటగా కనిపించబోతున్నారు. ఈ మూవీకి కమల్ ప్రకాష్ దర్శకత్వం వహించగా, జీవీ ప్రకాష్ కుమార్ మ్యూజిక్ డైరెక్టర్‌గా, నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. జీ స్టూడియోస్‌తో పాటు జీవీ ప్రకాష్ కుమార్ తన సొంత బ్యానర్ ప్యారలల్ యూనివర్స్ పిక్చర్స్ పై ఈ మూవీని నిర్మిస్తున్నారు. తమిళ, తెలుగు భాషల్లో ఈ సినిమా ఈ నెల 7న రిలీజ్ చేయబోతున్నారు. గంగ ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత మహేశ్వర్ రెడ్డి తెలుగులో సినిమాను విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా మేకర్స్ నిర్వహించిన చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు హీరో నితిన్, డైరెక్టర్లు వెంకీ కుడుముల, వెంకీ అట్లూరి, మైత్రి మూవీ మేకర్స్ అధినేత రవిశంకర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా హీరో నితిన్ మాట్లాడుతూ, 'ట్రైలర్ స్టన్నింగ్‌గా ఉంది. విజువల్స్ ఫెంటాస్టిక్‌గా ఉన్నాయి. ట్రైలరే ఇలా ఉంటే, ఇంక సినిమా ఎలా ఉంటుందో అనే ఆతృత పెరిగింది' అని తెలిపారు.

'ఈ మూవీని రిలీజ్ చేయబోతున్న గంగ ఎంటర్టైన్మెంట్స్ మహేశ్వర్ రెడ్డికి థ్యాంక్స్. 'కింగ్స్టన్' మూవీ ఒక బిగ్ డ్రీమ్. నిర్మాతగా ఇది నా ఫస్ట్ మూవీ. 'హ్యారీ పోటర్' లాంటి మల్టీ యూనివర్స్ సినిమాలు చూసినప్పుడు డ్రీమ్‌లోకి వెళ్లినట్టుగా అనిపిస్తుంది. అలాంటి సినిమాలను చూసి ఇన్స్పైర్ అయ్యి ఈ మూవీని తీసాను. 'కింగ్స్టన్' దానికి కేవలం స్టార్టింగ్ పాయింట్. త్వరలో చాలా పార్ట్స్ రాబోతున్నాయి' అని జీవీ ప్రకాష్ కుమార్ చెప్పారు. మైత్రి డిస్ట్రిబ్యూటర్ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, 'ట్రైలర్‌ని చూసాము. అద్భుతంగా ఉంది. స్క్రీన్ పై సినిమాని చూసి ప్రేక్షకులు అద్భుతంగా ఫీల్ అవుతారు' అని అన్నారు.

చిన్నారులకు సాయం అందించండి



వరలక్ష్మీ శరత్‌కుమార్, నికోలయ్ సచ్‌దేవ్

వరలక్ష్మీ శరత్ కుమార్ బర్త్ డే సందర్భంగా కుటుంబంతో కలసి హైదరాబాద్‌లోని లెప్రా సొసైటీ ఆర్ఫానేజ్‌కి వెళ్లి చిన్నారులతో సమయాన్ని గడిపి, వారికి గిఫ్ట్ అందించారు. అనంతరం భర్త నికోలయ్ సచ్‌దేవ్‌తో కలసి డొనేషన్ అందజేశారు.

ఈ సందర్భంగా వరలక్ష్మీ శరత్‌కుమార్ మాట్లాడుతూ, 'నేడు(బుధవారం) నా బర్త్ డే. ఈ చిన్నారులతో కలవడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. మా వంతుగా డొనేషన్ ఇచ్చాం. ఇది చిన్నదే. అయితే ఈ చిన్న సాయం కూడా వారికి పెద్ద సంతోషాన్ని ఇస్తుంది. అందరూ ఈ చిన్నారులకు సాయం అందించండి. నా ప్రతి బర్త్ డేకి నావంతు సాయంగా సోషల్ సర్వీస్ చేస్తాను. చెన్నై నుంచి మొత్తంగా హైదరాబాద్ షిఫ్ట్ అయ్యాను కాబట్టి ఈసారి హైదరాబాద్‌లో ఏదైనా మంచి కార్యక్రమం చేయాలని అనుకున్నాను. ఈ ఆర్ఫనేజ్‌లో చాలామంది ఆడబిడ్డలు ఉన్నారు. ఈ బ్రాంచ్‌లో 62 మంది చిన్నారులు ఉన్నారు. దయచేసి అందరూ హెల్పింగ్ హ్యాండ్స్ అందించండి' అని తెలిపారు.

కపుల్స్‌కి 1+1 టికెట్ ఆఫర్



మౌనిక రెడ్డి

ఆమని, వికాస్ వశిష్ఠ, మౌనిక రెడ్డి, ప్రగతి, సునయన, కేదార్ శంకర్, ప్రమోదినీ తదితరులు కీలక పాత్రల్లో నటించిన సినిమా 'నారి'. మహిళల్ని గౌరవించాలి, ఆడపిల్లలు అన్ని రంగాల్లో ఎదిగేందుకు సహకరించాలి, ఇప్పుడున్న సామాజిక పరిస్థితుల్లో 13-20 ఏళ్ల పిల్లలు ప్రమాదంలో ఉన్నారనే విషయాన్ని చెబుతూ దర్శకుడు సూర్య వంటిపల్లి ఈ చిత్రాన్ని రూపొందించారు. శ్రీమతి శశి వంటిపల్లి నిర్మించారు. ఈ సినిమా మహిళా దినోత్సవం సందర్భంగా ఈనెల 7న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ఓ బంపర్ ఆఫర్ అనౌన్స్ చేశారు.

ఈ నెల 7, 8 తేదీల్లో ఈ సినిమా చూసే కపుల్స్ కోసం టికెట్స్ పై వన్ ప్లస్ వన్ ఆఫర్ ప్రకటించారు. 7, 8వ తేదీల్లోని అన్ని షోస్‌కు ఈ ఆఫర్ వర్తించనుంది. అందరూ తమ టికెట్స్ సమీపంలోని థియేటర్లలో, బుక్ మై షో ద్వారా బుకింగ్ చేసుకోవచ్చు అని మేకర్స్ తెలిపారు.

'ఈ సినిమా నుంచి రిలీజ్ చేసిన కంటెంట్, పాటలు సెన్సేషన్ క్రియేట్ చేస్తున్నాయి. సింగర్ సునీత పాడిన 'హవాయి హవాయి హవాయి', రమణ గోగుల పాడిన 'గుండెలోన ఏదో గట్టి సప్పుడైనదే' పాట మిలియన్స్ వ్యూస్ సాధిస్తూ సూపర్ హిట్ అయ్యాయి. ఈ సినిమా అందర్నీ అలరిస్తుందనే నమ్మకం ఉంది' అని నిర్మాత శశి వంటిపల్లి అన్నారు.

సరికొత్తగా 'రా రాజా'



పద్మ సమర్పణలో శ్రీ పద్మిణి సినిమాస్ బ్యానర్ మీద బి.శివ ప్రసాద్ తెరకెక్కించిన చిత్రం 'రా రాజా'. మొహాలు చూపించకుండా సినిమాను తీయడం అనేది మామూలు సాహసం కాదు. ఆర్టిస్టుల్ని చూపించకుండా కేవలం కథ, కథనాల మీదే నడిచే సినిమా ఇది. ఈ చిత్రానికి బూర్లే హరి ప్రసాద్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా, కిట్టు లైన్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఈనెల 7న భారీ ఎత్తున రిలీజ్ చేయబోతున్నారు.

ఈ సందర్భంగా దర్శకుడు బి. శివ ప్రసాద్ మాట్లాడుతూ, 'నిర్మాతగా సినిమాలు చేస్తున్న టైంలో నా మైండ్‌లోకి వచ్చిన పాయింట్‌ను కథగా మార్చాను. అలా అనుకోకుండానే నేను దర్శకుడిగా మారిపోయాను. ఈ సినిమా చాలా బాగా వచ్చింది. ఇప్పటి వరకు చూసిన వారంతా మెచ్చుకున్నారు. ఈ చిత్రం ఈనెల 7న రాబోతోంది. అందరూ చూసి ఆదరించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

'ఈ చిత్రానికి మంచి మ్యూజిక్ ఇచ్చే స్కోప్ దక్కింది. శివ ప్రసాద్ నాకు నిర్మాతగా ఎప్పటి నుంచో తెలుసు. ఈ కథ గురించి ఆయన చెప్పారు. కానీ అప్పుడు నిర్మాతగా చెబుతున్నారని అనుకున్నా.. కానీ దర్శకుడిగా కథ చెబుతున్నారని తరువాత అర్థమైంది. కథ చాలా బాగుంది. సినిమా బాగా వచ్చింది' అని మ్యూజిక్ డైరెక్టర్ శేఖర్ చంద్ర చెప్పారు.

'టుక్ టుక్' రిలీజ్‌కి రెడీ



వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో, ఫ్రెష్ కంటెంట్‌తో రాబోతున్న చిత్రం 'టుక్ టుక్'. హర్ష రోషన్, కార్తికేయ దేవ్, స్టీవెన్ మధు, సాన్వీ మేఘన, నిహాల్ కోధాటి ముఖ్యతారలుగా రూపొందుతున్న ఈ చిత్రానికి సి.సుప్రీత్ కృష్ణ దర్శకుడు. చిత్రవాహిని, ఆర్‌వైజి సినిమాస్ పతాకంపై రాహుల్ రెడ్డి, లోక్కు శ్రీ వరుణ్, శ్రీరాముల రెడ్డి, సుప్రీత్ సి కృష్ణ నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఈనెల 21న ప్రపంచవ్యాప్తంగా మేకర్స్ విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఈ చిత్ర టీజర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. ఈ సందర్భంగా శాన్వీ మేఘన మాట్లాడుతూ "పుష్పక విమానం' తరువాత నేను చేసిన చిత్రమిది. టీజర్ అందరికి నచ్చిందని అనుకుంటున్నాను. ఈ సినిమాలో సూపర్ నేచురల్, మ్యాజికల్ పవర్ ఎలిమెంట్స్ ఉన్నాయి. ఈ సినిమాలో ఉన్న చాలా సర్‌ప్రైజెస్‌ని ఎంజాయ్ చేయడానికి అందరూ ఈ సినిమాను థియేటర్‌లో చూడాలి' అని అన్నారు. 'ముగ్గురు యువకుల ప్రయాణం. వాళ్ల జీవితంలో వచ్చిన మ్యాజికల్ ఎలిమెంట్స్‌ను ఎలా ఫేస్ చేశారనేదే ఈ సినిమా' అని రోషన్ చెప్పారు. కార్తికేయ మాట్లాడుతూ, 'ఈ సినిమాలో ఎమోషన్, ఎంటర్‌టైన్‌మెంట్ అన్నీ ఉన్నాయి' అని తెలిపారు. 'థియేటర్‌లో ఎక్స్‌పీరి యన్స్ చేయాల్సిన సినిమా ఇది. త్వరలో ఈ సినిమా గురించి ఓ బిగ్గెస్ట్ సర్‌ప్రైజ్ రాబోతుంది. అది చూసి అందరూ షాక్ అవుతారు' అని దర్శకుడు సుప్రీత్ కృష్ణ చెప్పారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.